12-04Pg1fVS:Layout 1 4/12/23 12:38 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
12-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 71, పేజీలు : 10+6 వెల : 6.50


వచ్చే ఎన్నికల్లో 300పైగా స్థానాలు బిజెపికే: అమిత్‌షా 13

రైతు కొడుకును పెళ్లాడితే వధువుకు రూ.2లక్షలు

# బిడ్డింగ్‌పై బిఆర్ఎస్‌కు అవగాహన ఉందా?



## విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు మా ప్రభుత్వం వ్యతిరేకం

## విశాఖ ఉక్కు ఎప్పటికీ ఆంధ్రుల హక్కు: మంత్రి అమర్నాథ్

**విజయవాడ,ఏప్రిల్11, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని ఏపీ పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేసారు. ఈ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. ఇప్పటికే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సీఎం జగన్ కేంద్రానికి లేఖలు రాసారన్నారు.ఏపీ అసెంబ్లీ సైతం ఈ అంశంపై తీర్మానం చేసిందన్నారు.మంగళవారం విశాఖస్టీల్ ప్లాంట్ అంశంపై అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీనేతలు ఏమి మాట్లాడుతున్నారో,వారికైనా అవగాహన ఉందా?అన్నారు.ఆ పార్టీ విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు అనుకూలమో,వ్యతిరేకమోస్పష్టం చేయాలన్నారు.ప్రైవేటీకరణకు వ్యతిరేకమైతే బిడ్డింగ్‌లో ఎలా పాల్గొంటారన్నారు. విశాఖస్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి నిబంధనలను అతిక్రమించి ≫2

# సంపూర్ణ సాక్షరతే లక్ష్యం

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో రాష్ట్రంలో అందరికి విద్య,సంక్షేమం,సమాన హక్కులు,మహిళా సాధికారత కల్పించేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. అసమానతలు లేని వ్యవస్థకోసం,స్త్రీలతో సహ సమస్త జనం అక్షరాశ్యులు కావాలని పరితపించిన మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమన్నారు. మంగళవారం తన కార్యాలయ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి జగన్ నివాళు లర్పించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం,అందరికి చదువులు, మహిళా సాధికారత వంటి అనేక అంశాలపై ఆయన ఉద్యమించిన తీరు మొత్తం వ్యవస్థలో మార్పుకు నాంది పలికిందన్నారు.ఆ మహా నీయుని ఆశయాలే స్ఫూర్తిగా ప్రభుత్వం అడుగులు ముందుకు వెళ్తుం దన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి,స్త్రీ విద్యకు బాటలు వేసిన మహనీయులు మహాత్మాజ్యోతి రావు పూలేని సీఎం జగన్ అన్నారు. పేద విద్యార్థులు ముఖ్యంగా బాలిక చదువును ప్రోత్సహించేందుకు ప్రాథమిక విద్యనుంచి ఇంటర్ విద్యవరకు తల్లులకు అమ్మఒడి కింద రూ.15వేలు ఇస్తున్నామన్నారు,ఈ విధంగా చేయడం వలన అమ్మలు బిడ్డలను చదువుకు ప్రోత్సహిస్తారన్నారు.బాలికలు,యువతలు రక్షణ కోసం దిశ చట్టం,యాప్ అందుబాటులోకితెచ్చామన్నారు.బీసీ వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.మహిళలు ఆర్థికం నిలద్రొక్కునేందుకు వైఎస్సార్ చేయుత,వైఎస్సార్ ఆసరా, కాపు నేస్తం పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇబీసీ ≫2

## మహిళలందరికి చదువు, సాధికారత అదే పూలేకి సమర్పించే నిజమైన నివాళి: సిఎం జగన్



మంగళవారం జ్యోతిరావు పూలే చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న జగన్

# పర్యాటకానికి కొత్త ఊపు

## టెంపుల్ టూరిజంలో ఎపికి దేశంలోనే మూడవస్థానం: మంత్రి రోజా

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా గుర్తు చేసేలా పర్యాటకశాఖాపరంగా విశేష కృషి చేస్తున్నట్లు ఏపీ క్రీడా సాంస్కృతిక,పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. కళాకారులకు ప్రోత్సహంగా అనేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు.పర్యాటకశాఖా పరంగా భారీ నిధులతో పలు టూరిజం స్పాట్లను అభివృద్ధి చేసామన్నారు.పర్యాటకరంగ పరంగా రాష్టానికి ఆదాయం పెరిగిందన్నారు.టెంపుల్ టూరిజంలో ఏపీ దేశంలోనే మూడవ స్థానంలో ఉందన్నారు.జాతీయ,అంతర్జాతీయ రంగాల్లో మంచి పర్యాటక ప్రాంతాలున్న రాష్ట్రంగా ఏపీని అభివృద్ధి చేస్తున్నామన్నారు.మంత్రిగా ఎంతో నమ్మకంతో సీఎం జగన్ అప్పగించిన బాధ్యతలను కచ్చితంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయన అందిస్తున్న సహకారంతో మంత్రిగా తాను ఏడాది కాలం పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.సీఎం జగన్ రాష్ట్రంలోనేకాక, జాతీయస్థాయిలో యూత్ ఐకాన్‌గా ఉన్నారన్నారు.విజయవాడలో బెర్మపార్క్‌లో



పర్యాటక అధికారులతో మంత్రి రోజా తమ శాఖల పరంగా అధికారులతో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఏడాది కాలంలో పర్యాటకశాఖలో జరిగిన అభివృద్ధిపై అధికారులతో ఈ సమీక్షలో ఆమె చర్చించారు.మంత్రిగా ఆమె ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అధికారులు ఆమెను అభినందించారు.ఆమె కేక్‌ను కోయించారు. మంత్రిగా ఈ ఏడాదికాలంలో మిగిలిన మంత్రులతోపోల్చుకుంటే తనకు ప్రశంసలు దక్కాయన్నారు.ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ రాష్ట్రక్రీడాకారు ≫2



## విశాఖ ఉక్కుపై సిఎం నోరు విప్పాలి పిసిసి చీఫ్ గిడుగు

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** విశాఖ స్టీల్ ప్రయివేటీకరణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నోరు విప్పి ప్రజలకు సమాధానం చెప్పాలని ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ≫2

# పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

## గ్రామాల్లో ఇంటర్నెట్, డిజిటల్ వ్యవస్థలు పటిష్టం: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్11ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ సచివాలయ వ్యవస్థలో మెరుగైన సేవలను అందించేందుకు సంస్కరణలు చేపడుతున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగంతోపాటు పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు.ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పనితీరుబాగుండేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసామన్నారు. సచివాలయాల్లో సేవలకు సంబంధించి ప్రజాఫిర్యాదులను నేరుగా 1902 నంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల వద్ద ఆ నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు. అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ధి,ఇతర అంశాల్లో తమకు ≫2




MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

•Offer includes consumer offer, retail support, exchange bonus, and ISL/ corporate offer (wherever applicable) on select models/ Variants. •Terms & Conditions apply. Creative visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass Shade on the mirror is due to lightning effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 30th April 2023.

12-04Pg2exHMNWJQE:Layout 1 4/12/23 12:38 AM Page 1





మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రీయ సైనిక్‌బోర్డు సమావేశంలో పాల్గొన్న రక్షణమంత్రి రాజ్‌నాథ్

# పర్యాటకానికి కొత్త ఊపు

≫లకు ఎన్నో రకాలుగా ప్రోత్సాహం ఇస్తున్నామన్నారు.ఒక కళాకారిణిగా తోటి కళాకారులకు తనవంతు సాయంగా జగనన్న సంబరాలు నిర్వహించామన్నారు.పర్యాటక విభాగంలో విశాఖ జీవీఎంసీ కుదుర్చుకున్న ఎంవోయులు, గ్రౌండ్ లెవల్‌లో కార్యచరణ దిశగా ఉన్నాయన్నారు.ఒబెరాయ్ హోటల్స్‌కు త్వరలో శంకు స్థాపన చేయనున్నట్లు మంత్రి రోజా తెలిపారు. తిరుపతి టెంపుల్ టూరిజంతో పాటు విశాఖలో నేవల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. త్వరలో 50 ప్రాంతాల్లో నూతనంగా బోటింగ్ సదుపాయం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. టెంపుల్ టూరిజంలో ఏపీ దేశంలోనే మూడవ స్థానంలో ఉందన్నారు.టూరిజం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. చంద్రబాబు వల్ల ఎంతో మంది కళాకారులు ఇబ్బంది పడ్డారని ధ్వజమెత్తారు.ఏపీ నుంచి అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ కావాలనే ప్రపోజల్ రాలేదని పీటీ ఉషా ఎలా అన్నారో తెలియదన్నారు.పీటీ ఉషా తొలిసారి ఏపీకి వచ్చారు.ఆమె ఈ విధంగా వ్యాఖ్యానించడం బాధగా ఉందన్నారు.సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ గురించి తనకు చెబితే తాను డిస్కస్ చేసేదాన్ని అన్నారు.ఈ ఏడాది కాలంలో ఎన్నో ఫంక్షన్లు,ఈవెంట్స్ జరిగాయన్నారు.ఎన్నో ప్రసిద్ధ దేవాలయాల్లో ప్రసాదం స్కీమును స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆవిష్కరించామన్నారు. క్రీడా,కళాకారులలో ఉన్న వాళ్ళని గుర్తించామన్నారు. రాష్ట్రంలోని శిల్పారామాలకు 13లక్షల మంది పర్యాటకులు వచ్చారన్నారు.డ్రగ్స్, ఈవ్ టీజింగ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.కాలేజీల్లో సదస్సులు పెట్టామన్నారు. గండికోట, పిచ్చుల్లంక, తిరుపతి, విశాఖ వంటి ప్రదేశాల్లో నిర్మాణం జరుగుతోందన్నారు.కూచిపూడి ఖ్యాతిని మరింత వ్యాప్తి చేసామన్నారు. క్రీడారంగంలో టెన్నిస్ కోసం అకాడమీలు ఏర్పాటుకు స్థలాలు ఇచ్చామన్నారు.చంద్రబాబు ఓటుకు రూ.కోట్లు కేసులో ఇరుక్కుని ఉన్న పళంగా ఏపీకి రావడంవల్ల అనేక సదుపాయాలు కోల్పోయామని విమర్శించారు.ఏపీని అన్ని విధాలుగా చంద్రబాబు తన హయంలో నిర్వీర్యం చేసాడన్నారు. రాష్ట్రాభివృద్దిని అడ్డుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడన్నారు.రాష్ట్రంలో జగనన్నే మా భవిష్యత్తే మా కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేని స్థితిలో చంద్రబాబు ఉన్నాడన్నారు.నారా లోకేష్ పాదయాత్రకు జనం లేక ఏమీ మాట్లాడు తున్నాడో కూడా తెలియక మాట్లాడుతున్నాడన్నారు. వైనాట్ 175 మాటకు కట్టుబడే తాము ఎన్నికలకు వెళ్తా మన్నారు.ప్రజలు తమని నమ్ముతున్నారని,తాము వారిపై విశ్వాసంతో ఉన్నామన్నారు.

# సంపూర్ణ సాక్షరతే లక్ష్యం

≫నేటి కార్యక్రమంలో అగ్రవర్ణపేదవర్గాలకు చెందిన పేద మహిళలకు ఏడాదికి రూ.15వేలు అందజేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ బీసీ,ఈబీసీల సంక్షేమం కోసం ప్రభుత్వ పూలే స్ఫూర్తితో అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.పరిపాలన అనేది ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే సంక్షేమం, అభివృద్ధి వారికి నేరుగా అందుతుందని భావించామన్నారు.క్షేత్ర స్థాయి నుంచి పాలనా వ్యవస్థ పటిష్టంగా ఉండాలనే ఉద్దేశంతో వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని ముందుకు వెళ్తున్నామన్నారు.అందులో భాగంగానే గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను ముందుకు తీసుకు వచ్చామన్నారు.దేవుని దయవలన,ప్రజల సహకారంతో రాష్ట్రంలో గ్రామ సచివాలయం,గ్రామ వాలంటీర్ వ్యవస్థ చక్కగా,సమర్ధవంతంగా పనిచేస్తు న్నాయన్నారు. అర్హత ఉండి కూడా లబ్దిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనం లభించకపోతే బాధ కలుగుతుందన్నారు. అందుకే ప్రతి లబ్దిదారునికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి నుంచి నేరుగా ఇక్కడే వెళ్లి సేవలు అందిస్తున్నామన్నారు..ఈ ఏడాది పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు..ఏడాది తిరగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నాయన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీర్‌ను నియమించామన్నారు.ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తు న్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షన్ కానుకలున్నికల ముందు 14నెలల పాటు పాదయాత్ర చేశానన్నారు.ఆ పాదయాత్రలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలతో మమేకమయ్యానన్నారు. వైద్య, విద్యా వ్యవస్థలను పటిష్టపరిచేందుకు ఎంత ఖర్చుకైనా ప్రభుత్వం వెనుకంజవేయదన్నారు.అనేక సంక్లిష్ట వ్యాధులకు తగిన వైద్య అందక పేద ప్రజలు మృత్యువాతపడిన ఘటనలెన్నింటినో తాను,విన్నానని,కొన్నింటిని ప్రత్యక్షంగా చూసానన్నారు.వారికి అవసరమైన వైద్యసహాయం అందించే విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగావ్యవహరించిందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. వైద్యం కోసం తగిన ఆర్ధిక స్తోమతలేని పేద,సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు వర్తించే విధంగా ఆరోగ్యశ్రీ పథకంలో మార్పులు చేసా మన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 11వైద్యకళా శాలలు, అనుసంధాన బోధనాస్పత్రులతో పాటే 27 మెడికల్ కాలేజీలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.తొమ్మిది రకాల సంక్లిష్ట వ్యాధులతో ఇబ్బందులు పడేవారికి వైద్యచికిత్స అనంతరం కుడా పూర్తిస్వస్థత లభించేంతవరకు నెలవారి పెన్షన్ ను అందిస్తున్నామన్నారు, బడుగు, బలహీన వర్గాలకు సంపూర్ణ ప్రయోజనం కల్పించే దిశలో అనేక కార్యక్రమాలను అమలు చేసామన్నారు. నామి నేటెడ్ పోస్టుల్లో పనుల్లో బీసీలకు,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీలకు 50శాతం ప్రయోజనం కల్పించా మన్నారు. ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50శాతానికిపైగా ప్రజాప్రాతి నిధ్య పదవులను కల్పిం చామన్నారు.మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు),గుడివాడ అమ ర్నాథ్, జోగిరమేష్,విడదల రజనీ,ఎమ్మెల్సీ జంగా కృష్ణ మూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంగళవారం కేంద్రహోంమంత్రి అమిత్‌షా అరుణాచలప్రదేశ్‌లోని వాలాంగ్‌వార్ మెమోరియల్‌ను సందర్శించిన చిత్రం

## మహాత్మా జ్యోతిరావు పూలేకి నివాళులర్పించిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.రాజ్‌భవన్‌లో జరిగిన జ్యోతిరావు పూలే వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గవర్నర్ జస్టిస్ నజీర్ నివాళులర్పించారు.స్త్రీ విద్య,బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి జ్యోతిరావు పూలే చేపట్టిన కార్యచరణ ప్రశంసనీయమన్నారు.ఆయన చూపిన మార్గంలో ఆధునిక భారత సమాజంలో అనేక అభ్యుదయ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రయత్నం చేసారు.ప్రతి మహిళ చదువుకోవాలన్నారు.ఆమె చదువు ఇంటికి వెలుగునిస్తుందన్నారు.చదువు సృజనాత్మకత పెరుగుతుందన్నారు.ప్రతి బాలిక బడికి పంపించే విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలన్నారు.చదువుకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రాధాన్యతను గుర్తించాలన్నారు.

## బిడ్డింగ్‌పై బిఆర్‌ఎస్‌కు అవగాహన ఉందా?

≫విశాఖ ఉక్కు పరిశ్రమనిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఈవోఐల్లో ఏదో పాల్గొంటున్నారు.బిఆర్‌ఎస్ బిడ్ (ట్రిక్స్ కట్) పెట్టలేదన్నారు.ఏపీలో రాజకీయాలు చేద్దామనుకుంటే చూసి ఊరుకునే స్థితిలో లేమన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం లేదనే విషయంపై బిఆర్‌ఎస్‌కు అసలు అవగాహన ఉందా?అన్నారు.07వ.ఏడాదిన్నర క్రితమే కేంద్ర ఆర్ధిక మంత్రిత్వ శాఖ మెమోరాండం జారీ చేసిందని తెలిపారు. ప్రైవేటీకరణకు తమ పార్టీ, ప్రభుత్వం తాము వ్యతిరేకమన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఇదే తమ ప్రభుత్వ నినాదమన్నారు.సీఎం జగన్, మా ప్రభుత్వానికి విశాఖ ఉక్కుకు సంబంధించి తమ విధానాలు తమకున్నాయన్నారు,విశాఖ మైన్స్ కేటాయింపు అంశం తదితరాలపై తమకు ఒక విధానం ఉందన్నారు. ప్లాంట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానాలున్నాయన్నారు. ఈ విషయంలో విపక్షాలు చేస్తున్న విమర్శలు, ప్రభుత్వ విధానాలపై ఆరోపణలు అవగాహన రాహిత్యమన్నారు.

## స్టీల్‌ప్లాంట్ తెలుగుప్రజల సెంటిమెంట్: సజ్జల



**విజయవాడ,ఏప్రిల్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ స్టీల్ ప్లాంట్‌పై సీఎం జగన్ నిర్మాణాత్మక ప్రతిపాదనలను చేసారని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.ఇందుకు సంబంధించి సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాటుగా, ప్రధాని మోదీతో కూడా చాలాసార్లు మాట్లాడారన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ చేసిన ప్రతిపాదనలనే ఇవాళ కేటీఆర్‌కూడా చెప్పారన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్‌లో తెలంగాణ పాల్గొంటోందా? అని ఆయన ప్రశ్నించారు. తాము స్టీల్ ప్లాంట్ అమ్మకాలను గురించే ఆలోచిస్తున్నామన్నారు. స్టీల్ ప్లాంట్ బెంచర్‌లో చాలా పరిమితులు న్నాయన్నారు.విశాఖ స్టీల్‌ప్లాంట్ తెలుగు ప్రజల సెంటిమెంట్ అని సజ్జల అన్నారు.సంక్షేమ పథకాలను విపక్షాలు ఓర్చుకోలేకపోతు న్నాయన్నారు. స్టీల్‌ప్లాంట్‌పై విపక్షాలు అసత్యప్రచారం చేస్తున్నాయని సజ్జల ఆగ్రహం వ్యక్తం చేసారు.విశాఖ ఉక్కు ప్లాంట్ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఈవోఐ ను ఆహ్వానించారు. దాని బిడ్డింగ్‌లో తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నది.తద్వారా విశాఖ ప్రైవేటీకరణను అడ్డుకోవచ్చని తెలంగాణ మంత్రి కెటిఆర్ ప్రకటించింది వారు.ఐతేవరకు బాగున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడున్న నిబంధనలను అనుసరించి బిడ్డింగ్‌లో పాల్గొనకూడదు.అందుకని సింగరేణి సంస్థలో అత్యధిక వాటాలున్న తెలంగాణ ఆ సంస్థ ద్వారా బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు సిద్ధపడుతుంది.బిడ్డింగ్ ఈనెల 15లోపు పూర్తిచేయాల్సివుంది.ఈ క్రమంలో వామపక్షాలు, టీడీపీ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. వీటన్నిం టిని సజ్జల తన మీడియా సమావేశంలో బలీయంగా తిప్పికొట్టారు.

# విశాఖ ఉక్కుపై సిఎం నోరు విప్పాలి

≫ సవాల్ విసిరారు. మంగళవారం విజయవాడ ఆం ధ్రరత్నభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ లక్షల మందికి జీవనోపాధి కల్పి స్తుందని, సుమారు 35వేల ఎకరాల్లో విస్తరించివున్న విశాఖ ఉక్కును రక్షించుకునే బాధ్యత మనందరి మీద ఉందని నొక్కి చెప్పారు. ప్రతియతమ ప్రధాని ఇందిరా గాంధి కల విశాఖ స్టీల్ ప్లాంట్ అని, ఇది ఇందిరాగాంధీ, పివి నరసింమారావు, డా.మన్మోహన్‌సింగ్’ల హయాంలో విస్తరించి దాదాపు రెండు లక్షల కోట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దాని వెనుక ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని మళ్ళీ కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తుందని, త్వరలోనే రాహుల్ గాంధీ విశాఖలో పర్యటిస్తారని, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఆయన భరోసా ఇస్తారని తెలిపారు. కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడ్డా యని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి విశాఖ ఉక్కుపై తీసుకున్న నిర్ణ యాన్ని వెనక్కి తీసుకోవాలని రుద్రరాజు సలహా ఇచ్చారు. ఈ విలేఖరుల సమావేశంలో అధ్యక్షులు రుద్రరాజుతో పాటు కార్య నిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లామ్ తాంతియా కుమారి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, కొలనుకొండ శివాజి, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్ జెర్రిపోతుల ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 786132
2nd Prize Rs.7000/- 97335
3rd Prize Rs.3500/-
02248 08106 10343 16354 45719
63754 68253 72473 74323 77318
4th Prize Rs.200/-
0362 0605 0733 1558 4600 5629 6144
6714 8695 9844
5th Prize Rs.100/-
1147 1418 2378 2431 2828 3258 3993
6530 6566 8844
6th Prize Rs.50/-
0077 1335 2965 4769 6711 8041 9465
0223 1386 3044 4863 6827 8083 9493
0318 1432 3173 5168 6831 8191 9594
0351 1705 3210 5448 6864 8219 9683
0375 1755 3665 5469 6921 8221 9711
0415 1828 3766 5608 6991 8563 9730
0588 1837 3887 6009 7032 8615 9747
0745 2144 4278 6153 7105 8692 9825
0772 2262 4313 6221 7145 9068 9832
0811 2291 4389 6375 7523 9131 9877
0961 2308 4399 6429 7559 9234
0982 2449 4471 6489 7636 9257
1088 2590 4537 6573 7726 9291
1149 2705 4546 6594 7752 9394
1275 2884 4615 6694 7822 9419

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 227584
2nd Prize Rs.7000/- 04241
3rd Prize Rs.3500/-
09551 11567 14612 19495 40834
44909 54325 67913 72464 75435
4th Prize Rs.200/-
0242 1152 3405 4154 4938 5704 5973
8515 9646 9874
5th Prize Rs.100/-
0396 1851 1942 2563 3693 5243 5978
6391 9329 9442
6th Prize Rs.50/-
0007 1523 3357 5165 6234 7494 9117
0106 1530 3414 5307 6236 7515 9149
0195 1584 3745 5382 6284 7995 9289
0231 1620 3960 5448 6508 8032 9392
0258 2058 3970 5558 6579 8107 9457
0450 2092 3990 5728 6741 8304 9669
0452 2202 4035 5756 6785 8327 9703
0682 2417 4063 5835 6864 8554 9717
0811 2507 4102 5838 6866 8707 9753
0891 2811 4149 5844 6897 8734 9788
0907 2870 4442 5853 6921 8741
0971 2917 4493 5874 6946 9078
1179 2996 4539 6069 6990 9097
1259 3209 4695 6076 7158 9104
1283 3355 4733 6131 7223 9112

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:11/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 916647
2nd Prize Rs.7000/- 82886
3rd Prize Rs.3500/-
19801 35238 36096 38417 43530
49670 53069 97916 98113 99835
4th Prize Rs.200/-
0984 1387 2665 3039 5802 5890 6703
6841 8400 9183
5th Prize Rs.100/-
0199 0405 1313 2941 4661 4922 5475
6123 7245 9638
6th Prize Rs.50/-
0017 1276 3009 4206 5940 7194 9260
0063 1300 3028 4342 6010 7447 9406
0119 1500 3094 4447 6154 7690 9463
0160 1509 3098 4680 6350 8058 9592
0208 1531 3216 4743 6352 8093 9598
0241 1656 3431 4759 6457 8200 9658
0292 1659 3461 5222 6503 8204 9714
0320 1797 3510 5241 6545 8252 9826
0402 1986 3578 5272 6631 8497 9892
0645 2068 3622 5334 6837 8934 9971
0717 2253 3659 5404 6851 9002
0992 2347 3762 5778 6957 9119
1020 2649 4033 5798 7072 9121
1055 2658 4166 5840 7146 9158
1060 2829 4204 5918 7186 9163

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 273169
2nd Prize Rs.7000/- 08242
3rd Prize Rs.3500/-
01327 24096 44350 62367 63590
67317 71729 72858 87821 98780
4th Prize Rs.200/-
2743 2771 2930 3440 5561 7116 7262
8943 9570 9897
5th Prize Rs.100/-
1279 1665 2786 3905 6457 7037 8140
8388 8576 9938
6th Prize Rs.50/-
0081 1739 3002 4095 6346 7652 9260
0230 1823 3037 4208 6520 7673 9362
0749 1888 3086 4280 6544 7675 9563
0795 2026 3312 4398 6598 7758 9564
0888 2399 3528 4418 6968 7850 9614
0891 2421 3645 4459 7014 7875 9639
0936 2430 3719 4673 7047 8325 9657
1069 2440 3762 4811 7293 8391 9670
1257 2457 3780 4848 7334 8691 9822
1357 2480 3810 5170 7366 8861 9999
1399 2601 3821 5255 7368 8875
1475 2610 3839 5466 7440 8890
1501 2736 3840 5514 7578 8911
1588 2748 3862 5672 7628 8961
1596 2862 4004 6325 7644 9161

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 489838
2nd Prize Rs.7000/- 29766
3rd Prize Rs.3500/-
12850 27670 50297 67971 81507
81970 89223 90304 90694 95889
4th Prize Rs.200/-
0090 0361 1547 1729 2734 3807 4273
4934 7503 8313
5th Prize Rs.100/-
1166 2079 4752 5368 6064 6122 6732
6741 7927 9509
6th Prize Rs.50/-
0164 1284 3365 4807 5917 7102 9289
0175 1571 3425 4833 6004 7108 9389
0200 1736 3469 4925 6081 7179 9423
0309 1814 3540 4948 6176 7196 9518
0425 1919 3729 4996 6296 7298 9525
0549 1991 3862 5013 6394 7484 9615
0692 2049 3898 5084 6486 7815 9909
0748 2269 4180 5248 6507 8214 9936
0767 2503 4292 5421 6534 8302 9977
0780 2745 4303 5502 6608 8422 9997
0802 2777 4307 5568 6613 8548
0933 3226 4329 5583 6743 8664
1031 3285 4385 5634 6794 8812
1064 3292 4510 5751 6973 9063
1188 3305 4721 5752 6974 9103

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 558723
2nd Prize Rs.7000/- 83070
3rd Prize Rs.3500/-
19116 28115 34839 35594 36626
83069 85500 87249 87519 89106
4th Prize Rs.200/-
0765 1288 2262 2886 5128 6406 6891
6917 8469 9128
5th Prize Rs.100/-
2040 2192 2936 3472 3998 4210 5107
5219 8857 9421
6th Prize Rs.50/-
0151 1466 2842 4012 5283 7444 9019
0153 1494 2854 4046 5498 7533 9086
0605 1569 2903 4262 5797 7646 9129
0743 1628 2985 4263 6057 7833 9168
0770 1752 2987 4271 6097 8029 9369
0780 1844 3057 4282 6323 8228 9442
0990 1861 3153 4586 6383 8254 9647
1018 1896 3204 4587 6418 8269 9661
1198 1903 3312 4735 6448 8411 9868
1262 1912 3344 4763 6566 8435 9929
1316 2287 3536 4827 6606 8685
1357 2394 3662 4935 6661 8791
1410 2428 3920 4980 6851 8849
1439 2439 3931 5083 7018 8921
1450 2566 3932 5266 7149 8930

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 326346
2nd Prize Rs.7000/- 73473
3rd Prize Rs.3500/-
03072 24799 39273 42739 55811
59685 61030 69534 94207 96533
4th Prize Rs.200/-
1629 2650 2806 3389 6320 7060 7836
8376 8670 8703
5th Prize Rs.100/-
0055 0602 2055 2994 3887 4249 4720
5196 9079 9641
6th Prize Rs.50/-
0015 1378 2619 3811 5992 7759 9216
0039 1620 2621 3980 6073 7787 9241
0195 1653 2748 4061 6130 7802 9435
0383 1739 2832 4070 6142 7953 9628
0488 1839 2974 4341 6257 8057 9689
0492 1859 3176 4383 6389 8075 9696
0541 1888 3192 4727 6586 8322 9764
0611 1990 3276 4902 6730 8356 9830
0748 2002 3299 5053 6828 8620 9858
0782 2219 3368 5164 6829 8676 9960
0844 2337 3402 5226 6885 8679
1058 2470 3433 5428 7013 8741
1150 2500 3508 5501 7103 8962
1252 2600 3593 5895 7377 9040
1359 2614 3665 5901 7419 9142

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 781599
2nd Prize Rs.7000/- 50861
3rd Prize Rs.3500/-
11743 21656 30323 32104 73399
76163 77196 82894 95149 98034
4th Prize Rs.200/-
0849 4093 4840 5558 5865 5950 6456
8348 8451 9786
5th Prize Rs.100/-
1146 1317 2739 4090 5290 5455 8422
8651 9470 9780
6th Prize Rs.50/-
0014 1766 3451 5089 6325 7303 8959
0107 1796 3692 5175 6333 7447 9084
0115 1832 3994 5255 6387 7819 9228
0220 1861 4013 5426 6443 7951 9232
0512 1872 4040 5493 6577 7973 9321
0558 2148 4353 5565 6662 8032 9599
0600 2171 4365 5592 6687 8220 9771
0687 2958 4397 5604 6818 8226 9819
1103 3052 4421 5622 6861 8299 9950
1257 3058 4630 5859 6921 8418 9975
1380 3143 4666 6128 6989 8557
1447 3272 4686 6140 6991 8561
1463 3359 4812 6209 7049 8822
1630 3364 4827 6272 7200 8843
1640 3393 4898 6289 7279 8885

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 452162
2nd Prize Rs.7000/- 43462
3rd Prize Rs.3500/-
08916 21639 23157 43560 46567
58075 59939 62493 73773 75251
4th Prize Rs.200/-
0009 0119 1920 2935 5226 5496 6684
7868 8116 9979
5th Prize Rs.100/-
1792 1884 2533 2581 3286 4542 4589
8377 8654 9272
6th Prize Rs.50/-
0090 1474 3022 4540 6206 7428 9282
0356 1536 3059 4581 6231 7656 9396
0381 1617 3218 4669 6275 7806 9456
0520 1694 3287 4740 6311 7847 9577
0621 1906 3421 5011 6316 7877 9765
0666 2034 3464 5043 6328 8110 9766
0720 2169 3625 5183 6500 8162 9819
0788 2327 3754 5276 6542 8506 9978
0812 2336 3794 5398 6586 8632 9981
0894 2711 3888 5516 6661 8637 9984
0949 2735 4176 5824 6835 8671
1093 2792 4238 5899 6965 8796
1168 2821 4435 5949 7066 8815
1287 2951 4511 6007 7246 8828
1357 2993 4517 6031 7295 9230

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 642908
2nd Prize Rs.7000/- 34742
3rd Prize Rs.3500/-
12735 20136 28404 45136 53161
56641 58974 86583 88934 95500
4th Prize Rs.200/-
0596 1349 1537 1874 3530 3869 4558
4694 6988 9835
5th Prize Rs.100/-
1919 2240 2669 3189 3482 5739 6687
6772 7327 9853
6th Prize Rs.50/-
0040 1271 2797 4720 6216 7749 9086
0125 1492 2820 4847 6582 7766 9194
0210 1535 2848 4961 6585 7841 9400
0232 1881 3360 5061 6782 7845 9457
0299 1900 3407 5288 6813 8061 9526
0391 2044 3435 5330 6865 8088 9599
0481 2145 3930 5353 6903 8103 9653
0520 2147 4065 5354 7090 8111 9715
0590 2283 4071 5423 7094 8201 9722
0634 2316 4204 5428 7135 8235 9971
0690 2433 4276 5475 7371 8315
0805 2596 4354 5572 7407 8618
0969 2656 4460 5784 7493 8625
0978 2668 4499 5884 7510 8661
1210 2792 4500 5945 7631 8971

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 351237
2nd Prize Rs.7000/- 84524
3rd Prize Rs.3500/-
16126 16649 27241 27785 38407
49441 51731 62505 73846 95428
4th Prize Rs.200/-
0959 1316 1362 1756 2357 4741 6911
7438 8598 8852
5th Prize Rs.100/-
3607 3891 4652 6813 6952 7459 8067
8168 8476 9845
6th Prize Rs.50/-
0107 1660 3161 4170 5411 7360 9143
0240 1732 3297 4227 5503 7474 9147
0270 2072 3351 4237 5677 7510 9160
0325 2137 3356 4376 5703 7714 9344
0366 2199 3402 4486 6065 7960 9402
0391 2255 3430 4492 6386 7974 9447
0703 2327 3480 4637 6415 8220 9545
0751 2503 3565 4715 6551 8288 9761
0999 2509 3596 4747 6581 8332 9843
1144 2589 3726 4752 6750 8604 9996
1158 2625 3930 4866 6808 8627
1221 2737 4016 5018 6998 8636
1250 2852 4089 5055 7003 8809
1397 2918 4109 5146 7037 8871
1603 3153 4152 5214 7078 8907

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 237994
2nd Prize Rs.7000/- 61499
3rd Prize Rs.3500/-
15217 26303 37512 48457 48574
59648 61912 72986 83435 94111
4th Prize Rs.200/-
0469 1165 1703 2169 2390 4581 4994
7323 9611 9932
5th Prize Rs.100/-
1768 2146 3181 3911 5093 5500 6023
6270 8089 9786
6th Prize Rs.50/-
0032 2009 3794 5355 6560 7794 9349
0295 2243 3899 5463 6678 8042 9551
0375 2261 3987 5567 6795 8064 9565
0470 2591 4143 5576 6906 8109 9582
0481 2663 4297 5683 6920 8150 9584
0567 2699 4310 5799 6955 8364 9680
0644 2885 4402 5844 7148 8586 9716
0784 2898 4553 5923 7179 8597 9937
0806 3008 4559 5924 7396 8601 9997
0946 3327 4772 6123 7438 8721 9998
0958 3356 4783 6227 7471 8797
1129 3505 4975 6415 7484 8931
1368 3514 5078 6494 7566 8956
1407 3612 5101 6495 7583 8995
1963 3627 5326 6525 7715 9026

# పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

≫ ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు,ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు.అందుకే ఈ టోల్‌ఫ్రీ నెంబరుపై వచ్చే ప్రతికాల్‌కు స్పందించాలన్నారు.ప్రజలు దృష్టికి తీసుకుని వచ్చి అంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల సమస్యలు, గ్రీవెన్స్ కోసం కూడా ఈ ఏర్పాటు. ఇది సచివాలయాల సిబ్బంది పనితీరుపై ఫీడ్‌బ్యాక్‌కు ఉపయోగపడుతుందన్నారు.పరిపాలన వ్యవస్థలో రా ష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణను ప్రణాళికబద్దంగా అమలు చేయడంలో అంకితభావంతో వాలంటీరుల నుంచి సచివాలయ సిబ్బంది. జిల్లా కలెక్టర్లు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. గ్రామీణ వ్యవస్థలో ఆర్థికంగాను,సాంకేతికతలో మంచి మార్పులుండాలని సీఎం జగనో ్మహనరెడ్డి భావిస్తున్నారు. సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలలో 90శాతానికి పైగా గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు.గ్రామీణ వ్యవస్థలో మౌలిక దిశలో మార్పులు అమలుకు స ంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు ఇస్తున్నారు.ఈ క్రమంలో అధికారులతో సీఎం జగన్మోహనరెడ్డి అనుసంధానమవుతూ రాష్ట్రం సుస్థిర సమగ్రాభివృద్ధిని సాధించేందుకు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 17లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నారు.ఈ లక్షా ్యలను చేరకునే క్రమంలో ఐక్యరాజ్యసమితి,అనుబంధ విభాగాలు సహా ప్రపంచస్థాయి సంస్థల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు.ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు.ఇందుకు .ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు.ఇందుకు అనుగుణంగా గ్రామ సచివాలయాల్లో డేటా క్రోడీకరణను ఒకరికి అప్పగించాలన్నారు.గ్రామ సచివాలయాల్లో ఉండే డిజిటల్ అసిస్టెంట్‌కు ఈ బాధ్యతలను అప్పగించాలన్నారు.

మండల స్థాయిలో ఉన్న ఉదో ్యగి దీన్ని పర్యవేక్షించాల్సి వుం టుందన్నారు.ఇది ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కీలకమైన నిరంతర ప్రక్రియగా జరగాల్సి వుం దన్నారు.రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు.రైతు భరోసా కేంద్రాల్లో చేస్తున్న ఇ- క్రాపింగ్ వంటి డేటాను కుడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు,ఇలా గ్రామాల్లోని ప్రభుత్వ వ్యవస్థల వద్ద ఇంటర్నెట్ పనితీరుపై అధికారులు కచి ్చతంగా పర్యవేక్షణ చేయాలన్నారు.పనితీరు సమర్ధవంతంగా ముందుకు సాగుతుందన్నారు.ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్.యునెస్కో వంటి సంస్థలతో కుడా భాగస్వామ్యాన్ని కలుపుకుని మనం ముందుకు నడవాల్సి వుందన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు.ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం,లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు.ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు.ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు.అయితే గ్రామసచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తు న్నారన్నారు. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక అడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాల న్నారు.పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు.లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు.

# వివేకా హత్యకేసు

## అవినాష్, భాస్కర్, పిటిషన్లపై విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తెలంగాణ హైకోర్టులో కడప ఎంపి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, వివే కానంద రెడ్డి వద్ద గతంలో పిఎగా పనిచేసిన కృష్ణా రెడ్డిలు వేరు వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై మంగళవారం విచారణ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణ అ ప్రూ వర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలం మేరకు సాగుతోందని, ఇది ఎంతమాత్రం సరికాదని వారు తమ పిటిషన్లో కోరడం తెలిసిందే. ఇదే సమయంలో దస్తగిరి బెయి ల్‌ను రద్దు చేయాలని, అతను బయట వుండడం వల్ల అనేక సమస్యలు తలెత్తే వీలుందని భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డిలు తెలిపారు. ఇక వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సా క్షిగా వున్న రంగన్న వాంగ్మూలాన్ని సిబిఐ పరిగణలోకి తీసుకోలేదని, ఇది కూడా సరికాదని వారు తమ పిటిషన్లలో కోరగా దీనిపైనా విచారణ జరిగింది.

మరోవైపు ఈ కేసులో సునీల్ యాదవ్ తల్లిని వివేకానంద రెడ్డి లైంగికంగా వేధించారని, అందుకే సునీల్ యాదవ్ వివేకాను హత్య చేశాడని భాస్కర్ రెడ్డి తన పిటిషన్‌లో తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

12-4-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
సప్తమి రా.02-36; మూల ఉ.11-08
వర్జ్యం ఉ.09-36 ల 11-08
తిరిగి వర్జ్యం రా.08-09 ల 09-39
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** చర్చలు ఫలిస్తాయి. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మిథునం:** ఉద్యోగంలో ప్రతికూలతలు ఉంటాయి. సహనంతో ఉండండి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త.

**సింహం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ధన లాభం.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఆత్మీయులను కలుసుకుంటారు.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. రుణాలు లభిస్తాయి.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ప్రశంసలు లభిస్తాయి.

**ధనస్సు:** సంతోషంగా గడుస్తుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**కుంభం:** ప్రశాంతంగా గడుస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మీనం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న కర్రోతు బంగార్రాజు తదితరులు

# విమానాశ్రయానికి మళ్లీ శంకుస్థాపనా?

## మళ్లీమళ్లీ శంకుస్థాపనలే వైఎస్సార్సీ విధానమా?

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు విమర్శ

**నెల్లిమర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి సిఎం జగన్‌మోహనరెడ్డి చేతుల మీదుగా మే3న శంకుస్థాపన జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రకటించడం సిగ్గుచేటని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు విమర్శించారు. నెల్లిమర్లలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. నాలుగేళ్ల కిందటే విమానాశ్రయానికి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా 2019 ఫిబ్రవరి 14న శంకుస్థాపన జరిగిందని ఆయన గుర్తు చేశారు. శంకుస్థాపన జరిగిన తర్వాత అధికారంలోనికి వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ల కాలం పూర్తయినా అంగుళం అభివృద్ధి పనులు జరగలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోనికి వచ్చిన తర్వాత రంగులు వేయడం, శంకుస్థాపనలు జరిగిన చోట మళ్లీ శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని ఎద్దేవా చేశారు. విమానాశ్రయానికి సంబంధించి ఇప్పటికీ 420 ఎకరాలకు సంబంధించిన రైతులకు నష్టపరిహారం జరగులేదని ఆయన వివరించారు. కేవలం 60 ఎకరాలకు సంబంధించిన వైసిపి బినామీ రైతులకు చెల్లింపులు క్లియర్‌చేశారని అన్నారు. సుమారు 150 ఎకరాలకు సంబంధించి కోర్టులో కేసులు వేయడం జరిగిందని ఆయన వివరించారు. గత నాలుగేళ్లలో కనీస అభివృద్ధి పనులు జరగలేదని ఆయన విమర్శించారు. మళ్లీ శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయడం హాస్యాస్పదంగా ఉందని బంగార్రాజు విమర్శించారు. మళ్లీ శంకుస్థాపన చేస్తే అయిన పెళ్లికి భాజాలు వాయించినట్లే ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు. మా నమ్మకం జగనన్నే అనే నినాదంతో గ్రామాల్లో ఇళ్ల స్టిక్కర్లు అతికిస్తున్నారని, విమానాశ్రయ నిరాశ్రయులకు జగనన్న నమ్మకం ఏది ? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష ం మూలంగా అన్నమో రామచంద్రా అంటూ భోగాపురం లింగాలవలస మెట్టపైన బిక్కు బిక్కు మంటూ బ్రతుకీడుస్తున్నారని ఆయన వివరించారు. మళ్లీ శంకుస్థాపన చేయడం అభివృద్ధి కిందకు రాదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి లీలావతి, పూసపాటిరేగ, డెంకాడ మండల కమిటిల అధ్యక్షులు మహంతి శంకరరావు, పల్లె భాస్కరరావు పార్టీ నాయకులు అట్టాడ శ్రీధర్, పసుపులేటి గోపి, వెంపడాపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర ప్రధానార్చకులుగా కరుణాకర్ గురుకుల్



## దశల వారీగా ఎదిగిన గురుకుల్

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రధానార్చకులుగా కరుణాకర్ గురుకుల్ పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆలయ ఇఒ వి కె సాగర్‌బాబు ఉత్తర్వులు జారి చేసారు. ప్రస్తుతం ప్రధానా ర్చకులుగా సంబంధంగురుకుల్ ఉన్నారు. ఉప ప్రదానార్చకులుగా ఉన్న కరుణాకర్ గురుకుల్‌కు పదోన్నతి లభించటంతో ఆలయానికి ఇద్దరు ప్రధా నార్చకులు ఉన్నారు. పదోన్నతి పొందిన కరుణాకర్ గురుకుల్‌ను పలువురు అభినందించారు. దశల వారిగా ఎదుగుతూ వచ్చిన కరుణాకర్ గురుకుల్‌కు మరో ఏడాది మాత్రమే ఉద్యోగవకాశం ఉన్నట్లుతెలిసింది.

**స్థానం కుటుంబం ఆశీర్వాదంతో దశల వారీగా :** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని పూజా విధానంలో విశిష్టత ఉంది. ఈ ఆలయాన్ని స్థానం కుటుంబం వంశపారంపర్యంగా పర్యవేక్షించారు. తమిళనాడులో శైవాగమం' చదువుతున్న రోజుల్లో కరుణాకర్ గురుకుల్ శ్రీకాళహస్తి వచ్చారు. 1961 అక్టోబర్ 1వ తేదిన జన్మించిన కరుణాకర్ గురుకుల్ స్వంత గ్రామం తమిళనాడు తిరువళ్ళూరు జిల్లాలోని కువ్వం గ్రామం. 1978లో శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని వంశపారంపర్యంగా పరిపాలిస్తున్న స్థానం పరశురాం గురుకుల్, కృష్ణమూర్తి, వెంకటేశ్వరగురుకుల్ హయాంలో వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారి సేవలో గడుపుతున్న కరుణాకర్‌కు ముఖ్యఅర్చకగా ప్రవేశం కల్పించారు. ఆయన ఇక్కడే ఉంటూ స్థానం వారి కుటుంబసేవలు చేసుకుంటూ ఆలయంలో విధులు నిర్వహించే వారు. 1983లో ఆయనకు ఆలయంలో అభిషేక గురుకుల్‌గా ఉన్న కన్నికేశుల్ గురుకుల్ కుమార్తె విజయలక్ష్మితో వివాహం చేసుకొని స్థిరపడ్డారు. ఆయనకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు. 2019లో ఆయనకు ఆలయ ఉపప్రధానార్చకులుగా పదోన్నతి లభించింది. వివాదాలు, విమర్శలకు అతీతుడగా ఆలయంలో పని చేస్తున్న కరుణాకర్ గురుకుల్‌కు ఆలయ ప్రధానార్చకులుగా పదోన్నతి లభించింది.

## ఆర్సీబితో హిమాలయ రోజ్‌ఫేస్ వాష్‌వుమెన్ ఐపిఎల్ వేడుక

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** అగ్రశ్రేణి వెల్‌నెస్ బ్రాండ్ హిమాలయ వెల్‌నెస్ కంపెనీ తమ తాజా ప్రోడక్ట్ విడుదలని ప్రకటించింది. హిమాలయ నేచురల్ గ్లో రోజ్ ఫేస్ వాష్ వుమెన్ ప్రీమియమ్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు బృందం సహకారంతో నడిపిన నాట్ ఫెయిర్ క్యాంపేన్ ద్వారా ఈ విడుదల మద్దతు ఇవ్వబడింది. మ్యాచ్‌లోని మొదటి రెండు రోజులు ఆర్సీబిఆటగాళ్లు నాట్‌ఫెయిర్ అనివారిహెడ్‌గేర్‌పై ఉండేటట్టుగా కనిపించారు.



# దేశ ప్రజలు సంతోషంగా ఉండాలి

## కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి

**తిరుమల, ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు కేంద్రపెట్రోలియంశాఖ మంత్రి హరదీప్‌సింగ్‌పూరి తెలిపారు. మంగళవారం వేకువజామున కుటుంబసభ్యులతో కలసి కేంద్రమంత్రి పూరి ఆలయం వద్దకు విచ్చేశారు. శ్రీవారి ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వాగతం పలికారు. తొలుత ఆలయంలోనికి చేరుకున్న పూరి కుటుంబసభ్యులు ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి ,ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బిసి కులగణనకు అధ్యయన కమిటీ

## పూలేకు ఘన నివాళిని అర్పించిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు

**విజయవాడ,ఏప్రిల్11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బీసీ కులగణనకు ప్రత్యేక కార్యాచరణ అధ్యయన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఏపీ బీసీ సంక్షేమ, సమాచారశాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ(వేణు) వెల్లడించారు. సీఎం జగన్ జనగణనతో పాటు రాష్ట్రంలో కులగణన జరగాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా విజయవాడలోని ఆయన కాంస్య విగ్రహానికి మంత్రి వేణుగోపాలకృష్ణ, గృహనిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఫైనాన్స్ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణువర్ధన్, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎంపీ మార్గాని భరత్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఫైబర్‌నెట్ ఛైర్మన్ గౌతమరెడ్డి, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం. శివరామకృష్ణ, బిసివెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ జి.జయలక్ష్మి,.ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీరావు తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిసిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీతుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బీసీ అమలుకాని వాగ్దానాలతో మోసం చేసాయన్నారు. సీఎం జగన్ ఎన్నికల వాగ్దానాలకు అనుగుణంగా బీసీ సంక్షేమానికి పలు చర్యలు తీసుకున్నారన్నారు, బీసీలకు మంత్రివర్గంలో 70శాతం వరకు ప్రాధాన్యతను ఇస్తే స్థానిక సంస్థల్లో 50శాతానికిపైగా ప్రాధాన్యతను ఇచ్చారన్నారు, బీసీ కులాల అభ్యర్ధన మేరకు బీసీల కులగణనను సీఎం జగన్ చేయించే దిశలో చర్యలు చేపట్టారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి, మోపీదేవి మహాత్మా జ్యోతిరావుపూలే ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



జ్యోతిరావు పూలే జయంతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి చెల్లుబోయిన, వేదికపై మంత్రి జోగి ఇన్‌సెట్ పూలే విగ్రహానికి నివాళి

# బడుగుల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిబా పూలే

## తెలంగాణ సాహిత్యఅకాడమీ అధ్యక్షుడు గౌరీశంకర్



**తిరుమల, ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని తెలంగాణా సాహిత్య అకాడమీ అధ్యక్షుడు గౌరీశంకర్ అభివర్ణించారు. మంగళవారం జ్యోతిబాపూలే జయంతి వేడుకలను తిరుపతి మహతి కళాక్షేత్రంలో టిటిడి ఘనంగా జరుపుకుంది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన తెలంగాణా సాహిత్యఅకాడమీ అధ్యక్షుడు గౌరీశంకర్ మాట్లాడుతూ మహారాష్ట్రలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన పూలే వర్ణ వ్యవస్థతతో కునారిల్లుతున్న సమాజానికి సంస్కారం నేర్పారని కొనియాడారు. అణగారిన వర్గాల ఎదుగుదలకు విద్య సరైన ఆయుధమని భావించి పాఠశాలలు నెలకొల్పారని, స్త్రీ విద్యను ప్రోత్సహించారని ,బాల్యవివాహాలను వ్యతిరేకించి వితంతు పునర్వివాహానికి నాంది పలికారని అన్నారు. కాకినాడకు చెందిన జర్నలిజం అధ్యాపకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబాటు, కులతత్వం తదితర అనేక కారణాల వల్ల భారతీయ సమాజం ఇతర సమాజాల కంటే సంక్లిష్టమైందన్నారు. గౌతమ బుద్ధుడు మొట్టమొదటి సామాజిక విప్లవకారుడని, తరువాత మహాత్మ జ్యోతిబాపూలే సామాజిక విప్లవకారుడుగా బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఇంకా బహుజనసమాఖ్య సంఘటన అధ్యక్షురాలు, విఆర్ఎస్ తీసుకున్న ఐఆర్ఎస్ అధికారిణి ప్రీతహరిత్, టిటిడి డిప్యూటీ ఇఒలు స్నేహలత, లోకనాథమ్, ఆనందరాజు, జగదీశ్వరి, అశ్వనీ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుసుమకుమారి, ఇఇ మనోహరం, ఎస్‌సి ఎస్టీ, బిసి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# 'అంజనాద్రి' మరింత అభివృద్ధి

## మే 14నుండి హనుమత్ జయంతి ఉత్సవాలు

**తిరుమల, ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని కలియుగ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై మరోదివ్యక్షేత్రం అంజనాద్రిని మరింత అభివృద్ధి చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇప్పటికే అంజనాద్రి పర్వతంపై అంజనాదేవి ఆంజనేయ స్వామికి జన్మనిచ్చిందని పురాణాల, శాస్త్రాల ఆధారంగా టిటిడి పండితులు పేర్కొన్నారు. గతరెండు సంవత్సరాలుగా అంజనాద్రిలోహనుమత్ జయంతిని వేడుకగా నిర్వహిస్తున్నారు. రానున్న మేనెలలో 14వతేదీ నుండి 18వరకు ఐదు రోజుల పాటు వేడుకగా అంగరంగవైభవంగా హనుమత్‌జయంతి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. మంగళవారం హనుమత్‌జయంతి ఏర్పాట్లు, నిర్వహణపై టిటిడి పరిపాలన భవనంలో జెఇఒ సదాభార్గవి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్వి వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి రాణిసదాశివమూర్తి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి కృష్ణమూర్తి, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ విభీషణశర్మ తదితరులతో సమీక్షించారు. తిరుమలలో ఆకాశగంగ వద్ద ఐదురోజులపాటు హనుమంతుని జన్మవిశేషాలు, ఆధ్యాత్మిక పరంగానే కాకుండా వైజ్ఞానికి కోణంలో కూడా పండితులతో ప్రసంగాలు ఏర్పాటుచేయాలన్నారు. తిరుమల వేదవిజ్ఞానపీఠంలో అఖండ పారాయణంతోబాటు యాగం నిర్వహించేలా చూడాలన్నారు. ఆహ్వానితులకు రవాణా, వసతి, దర్శనం తదితర సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలి చ్చారు. అఖండపారాయణం మే 16వతేదీ ఉదయం 6గంటల నుండి రాత్రి 11వరకు దాదాపు 18గంటల పాటు నిరంతరాయంగా కొనసాగు తుందన్నారు. సుందరకాండలోని మొత్తం 2,872శ్లోకాలను పండితులు సామూహంగా పఠిస్తారని తెలిపారు.



# తిరుమల పవిత్రతను కాపాడుదాం!

## పాదరక్షలకు కౌంటర్లు ఏర్పాటు



**తిరుమల,ఏప్రిల్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులు తమ పాదరక్షలను ఇకపై నిర్దేశిత ప్రాంతాల్లో స్టాండుల్లో భక్తులు భద్రపరచుకోవాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కోరారు. కొండపై భక్తులు పాదరక్షలు ఎక్కడబడితే అక్కడ ఇబ్బడిముబ్బడిగా వదిలే యకుండా 11చోట్ల ఏర్పాటుచేసిన స్టాండ్లలోనే ఉంచాలన్నారు. ఇందుకు అక్కడ విధుల్లో ఉండే శ్రీవారిసేవకులు భక్తుల పాదరక్షలకు నంబరు కార్డులు అందిస్తారన్నారు. ఉచితంగా ఈ స్టాండుల్లో భద్రపరచుకుని తిరుగు ప్రయాణంలో వీటిని అందుకోవచ్చున్నారు. తిరుమలపుణ్యక్షేత్ర మహిమను, పవిత్రతను మరింత పెంపొందించాలని కోరారు. ఉచితంగా పాదరక్షలు భద్రపరిచే కౌంటర్లు ఏర్పాటు కావడం భక్తులు వినియో గించుకోవాలన్నారు.

# సోషల్‌మీడియాలో పనికిరాని వారిని పోషిస్తున్నారు



## చంద్రబాబు పాపాలు పండిపోయాయి

## ప్రతిపక్షాలపై లక్ష్మీపార్వతి ఘాటు వ్యాఖ్యలు

**తిరుపతి, ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ వైఫల్యాలను చెప్పలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు బూతులు తిట్టడమే పనిగా పెట్టుకు న్నారని టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణలపై తెలుగుసంస్కృత అకాడమీ ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ఘాటుగా విమర్శించారు. అమరావతిలో ఇన్‌సైడర్ పేరుతో మోసాలు చేశాడని, పోలవరం పేరుతో మోసాలు చేశారని చంద్రబాబుపై ఆరోపించారు. సోషల్‌మీడియాలో పనికి మాలినవారిని పోషిస్తున్నారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం, పోస్టులు పెట్టడం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు సైకోఅని, ఆయన పాపాలు పండిపోయాయని అన్నారు. దుబాయ్ ,స్విట్జర్లాండ్‌లలో ఆయన ఐదు లక్షల కోట్లుదాచి పెట్టారని ఆరోపించారు. ప్రధాని మోడీ నల్లధనం బయటకు తెప్పించి స్వదేశానికి తెస్తానని అన్నారన్నారు. ప్రతి పక్షపార్టీ రోజు రోజుకూ దిగజారి పోతుందని, బాలకృష్ణ ఏం వ్యాఖ్యలు చేస్తారో ఆరు నెలలు అయినా అర్థంకాదన్నారు. హిందూపురం నియోజ కవర్గ ప్రజలకు కూడా ముఖ్యమంత్రి జగన్ అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయని లక్ష్మీపార్వతి పేర్కొన్నారు. మంగళవారం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో ప్రతిపక్షాలపై తీవ్ర ఆరోపణలు చేశారు.

# కొవిడ్ క్లిష్టపరిస్థితులను అధిగమించడంలో ప్రపంచానికే భారత్ ఆదర్శం

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం సేవలు అమోఘం

## కేంద్రగృహనిర్మాణ,పెట్రోలియంశాఖ మంత్రి పూరి

**తిరుమల, ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రధాని నరేంద్రమోదీ సమర్థనాయకత్వంలో భారతదేశం కోవిడ్ క్లిష్టపరిస్థితులను అధిగమించి, నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని కేంద్ర గృహనిర్మాణ, పెట్రోలియంశాఖల మంత్రి హర్దీప్‌సింగ్‌పూరి తెలిపారు. 224కోట్ల వ్యాక్సినేషన్‌లను మన దేశం ప్రస్తుతం తయారుచేస్తోందని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చిన్నపిల్లలకు గుండె శస్త్రచికిత్సలు, గుండె మార్పిడి సేవలు అందిస్తున్న వైద్యుల పనితీరు అమోఘమన్నారు. ప్రజల అభివృద్ధిలో ఆరోగ్యం, విద్య రెండు కీలకమైనవని అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కేంద్రమంత్రి పూరి అనంతరం మంగళవారం ఉదయం తిరుపతికి చేరుకుని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, బర్డ్ ఆస్పత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రి దేశానికే ఆదర్శమని ఉద్ఘాటించారు. నిరుపేదలకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు చేసి బాలింతలకు, చిన్నారులకు టిటిడి అందిస్తున్న సేవలపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నపిల్లలకు అందుతున్న వైద్యసేవలపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. బర్డ్ ఆస్పత్రిని సందర్శించి నిరుపేదలకు ఉచితంగా మోకాలికీళ్ళ మార్పిడి ,ఇతర ఎముకల సంబంధిత వ్యాధులకు అందుతున్న చికిత్సలను పరిశీలించారు. కేంద్రమంత్రి వెంట టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ గణపతి, బర్డ్‌వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్, ఇఇ కృష్ణారెడ్డి, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ నీలిమారావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు మార్కాపురానికి సిఎం జగన్

## ఇబిసి రెండవ విడత నిధుల విడుదల

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 12న ప్రకాశం జిల్లా మార్కాపురంలో పర్యటించనున్నారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో సతమయ్యే వారు ఎవరైనా వారిని ఆదుకోవడం కనీస ధర్మంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపులతో పాటు అగ్ర వర్ణాలల్లోని పేదలకు అండగా ఉండాలని ప్రభుత్వం ఈబీసీ నేస్తం కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చింది. ఈ కార్యక్రమం రెండవ విడుతగా ఈ నెల12న మార్కాపురంలో ప్రజల సమక్షంలో బటన్ నొక్కి సీఎం జగన్ ప్రారంభిస్తారు. ఇందుకోసం బుధవారం ఉదయం 9గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 9.55 గంటలకు మార్కాపురం చేరుకుంటారు. ఉదయం 10.15 మధ్యాహ్నం 12.05గంటలకు ఎస్వీకేపీ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభా వేదిక వద్ద వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. అనంతరం ఈబీసీ నేస్తం లబ్దిదారులకు నగదు జమచేయనున్నారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12.40 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.35గంటలకు తాడేపల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

# టిడిపి కార్యాలయానికి సిఐడి, పార్టీ ప్రధాన కార్యదర్శి పేరిట నోటీసులు

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి టీడీపీ కేంద్ర కార్యాలయానికి సీఐడీ అధికారులు వెళ్లారు. ఆ కార్యాలయంలో టీడీపీ జనరల్ సెక్రటరీ పేరిట సీఐడీ మంగళవారం నోటీసులు అందించారు. టీడీపీ అనుబంధ పత్రిక చైతన్యరథంలో వస్తున్న వార్తాకథనాలపై సీఐడీ వివరాలు సేకరించినట్లు సమాచారం. ఆ పత్రికఎడిటర్, నిర్వహణ ఎవరంటూ సీఐడీ ప్రశ్నించినట్లు సమాచారం. అక్కడి లాయర్ చేతికి నోటీసులు అందించారు. సీఐడీ అధికారులు, ఏపీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఫిర్యాదు మేరకు సీఐడీ కేసు నమోదు చేసుకున్నట్లు సమాచారం. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై చైతన్యరథం పత్రిక తప్పుడుకథనాలు ప్రచురించిందని ఆయన సీఐడీకి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికలు కమిషన్‌కి బుగ్గన సమర్పించిన అఫిడవిట్‌లో స్థిర, చర ఆస్తులపైనా వాస్తవాలను చైతన్యరథం పత్రికలో వక్రీకరించినట్లు బుగ్గన తన ఫిర్యాదులో ఆరోపించారు. ఆయన ఫిర్యాదుపైన సీఐడీ విచారణ చేపట్టింది. కేసువిచారణకు సంబంధించి టీడీపీ కేంద్రకార్యాలయంలోను, చైతన్యరథం నిర్వహణబాధ్యులు ఎవ్వరోతెలపాలని సీఐడీ నోటీసుల్లో కోరినట్లు సమాచారం. అంతేకాకుండా పత్రిక ఎడిటర్, ఇతరంశాలు వెల్లడించాలని నోటీసుల్లో పేర్కొంది.

## బిల్లుల చెల్లింపు కోసం కాంట్రాక్టర్ల ఆందోళన

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఆర్అండ్‌బి భవనం వద్ద ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్లు తమ రావాల్సిన బకాయి బిల్లులను చెల్లించాలని కోరుతూ మంగళవారం ఆందోళన చేపట్టారు. తాము చేసిన అనేక కాంట్రాక్టు పనులకు సుదీర్ఘకాలం నుంచి బిల్లులు మంజూరులో ప్రభుత్వం జాప్యం చేస్తోందని వారు ఆరోపిస్తున్నారు. సకాలంలో బకాయిలు ఇవ్వనందున తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇదే వైఖరితో ఉంటే తమకు ఆత్మహత్యే శరణ్యమనే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. సీనరేజ్, ఇసుక పాలసీలు క్రమబద్ధీరించదని వారు నినాదాలు చేసారు. కాంట్రాక్టర్లు ప్లకార్డులు పట్టుకుని లోపభూయిష్టమైన సీఎఫ్ఎంఎస్ ఫేస్2 మాడుల్ తక్షణం సరిచేయాలని కోరారు. కాంట్రాక్టర్లకుచెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలంటూ వారు డిమాండ్ చేసారు. కాంట్రాక్టర్లు ప్లకార్డులు ధరించి నిరసనలు తెలుపుతున్నారు. వారికి సర్ది చేపేందుకు అధికారులు ప్రయత్నం సాగించినా, తమకు బిల్లులు చెల్లించేదాకా ఆందోళనకొనసాగుతుందని కాంట్రాక్టర్లు స్పష్టంచేసారు. అయితేఅనుమతి లేకుండా ఆందోళన చేస్తే తగినచర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## విజయవాడలో పిచ్వాయి,తంజోర్, గోండు చిత్రలేఖనంపై

# 17 నుంచి 23వరకు వర్క్‌షాప్

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాచీన చిత్రలేఖనం, రంగుల అద్దకం పనులపై విజయవాడ నగరంలో ఈ నెల 17వ తేదీ నుండి 23 వరకు ప్రత్యేక శిక్షణ కార్యశాల(వర్క్‌షాప్)ను నిర్వహిస్తున్నారు. వందల ఏళ్ళ చారిత్ర విశిష్టత ఉన్న చిత్ర, రంగుల అద్దకం పనుల్లో నేటికి విస్తృతమైన గుర్తింపు కలిగిన పిచ్వాయి, తంజోర్ పద్ధతుల్లో ఈ వర్క్‌షాప్‌లో శిక్షణను ఇస్తారు. ఏపీ ప్రభుత్వంలో ఉన్నతాధికారులుగా వున్న వారి సతీమణుల ఆధ్వర్యంలో ఏర్పడిన క్రియేటివ్ సోల్ వ్యవస్థాపకులు సుమన్ మీనా, నేహాజైన్‌లు ఈ శిక్షణ గురించి వివరిస్తూ తమ సంస్థ గతంలో దసరా నవరాత్రలో దాండియా నృత్య రీతుల్లో శిక్షణ అందించిందన్నారు. యువతులు, ఇతర ఆసక్తి కలిగిన వారిలో ప్రాచీన చిత్రకళల్లో మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విజయవాడ రాజధాని ప్రాంతంలోని వారికి ఈ శిక్షణ ఏర్పాటు చేసామన్నారు. గోండు చిత్రలేఖ నంపై ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు, తంజోర్‌పై మధ్యాహ్నం మూడునుండి ఐదు గంటల వరకు, పిచ్వాయి చిత్రలేఖనంపై సాయంత్రం ఆరునుండి ఎనిమిది గంటల వరకు అభ్యాసం ఉంటుందన్నారు. శిక్షణకు అవసరం అయిన పూర్తి సామాగ్రిని క్రియేటివ్ సోల్ సమకూర్చుతుందని తెలిపారు. కేవలం నామమాత్రపు రుసుము చెల్లింపుపై శిక్షణను ఇస్తామన్నారు. చిత్రలేఖనంపట్లఆసక్తిగలకళాకారులు7893911717, 8008268885 సెల్ నెంబర్లలో సంప్రదించాలని సుమన్‌మీనా, నేహాజైన్‌లు తెలిపారు.

# రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ వర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా చలో విజయవాడ

## పలువురు నేతల అరెస్ట్, ఇది దుర్మార్గమని సిపిఐ రామకృష్ణ వ్యాఖ్య

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ ,మైనార్టీ వరా గ్గలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మంగళవారం వామపక్షపార్టీలు, దళిత, మైనార్టీ సంక్షేమ సంఘాలు చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిం చాయి. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుంచి తరలివస్తూ వామపక్షపార్టీ లు, దళిత, మైనార్టీ సంక్షేమ సంఘాలు నాయకులను పోలీసులు ఎక్కడిక్కడ అదుపులోకి తీసుకున్నారు. పలువురిని అరెస్ట్ చేసి జైళ్ళకు పంపారు. కొందరిని వద్దనున్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి చేరుకుని ఆయనకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు ప్రదర్శనకు సమాయత్తం అవుతుండగా పోలీసులు పర్యవేక్షణలో పోలీసులు అనుసరించిన తీరును సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఇది దుర్మార్గమైన చర్యని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం జగన్ సొంత జిల్లాలో రాష్ట్ర స్థాయి దళిత అధికారిని హత్య చేస్తే సీఎం ఎందుకు మౌనం వహించారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
నెం.01టి/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 01.04.2023
శ్రీకాకుళం జిల్లా, బూర్జ మండలం, నారాయణపురం గ్రామం వద్ద గల నారాయణపురం ఆనకట్ట సిస్టం ఎడమ ప్రధాన కాలువ రెగ్యులేటర్ షట్టర్ల పునరుద్ధరణ పనులు గూర్చి- రూ.32.60 లక్షలకు టెండర్లు పిలువబడమైనది. బిడ్ డాక్యుమెంటు లభించు చివరి తేది: 25.04.2023, సా.5గం.వరకు. వివరాలు: www.apeprocurement.gov.in ఫోన్: 9440814795.
సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ డివిజన్, శ్రీకాకుళం.
DIPR.No. 9122/CL/Advt/1/1/2022-23 తేదీ: 11.04.2023

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.Rc.EE-III/102727/2023, Dt: 11-04-2023
GGMP Grant - CC Roads, Drains, Steps and Landings, and Building (20 Works) - Est. Amount 252.72 Lakhs.
Download/Receipt of tenders 12.04.2023 to 15.04.2023
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of.
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in
Sd/- For COMMISSIONER

12-4Pg4 :Layout 1 4/12/23 12:39 AM Page 1



వార్త


మీ పిల్లలను నిజాయితీపరులుగా చేయగలగడం నిజమైన విద్యకు ప్రారంభం అవుతుంది.

-జాన్ రస్కిన్

# కొండెక్కిన ధరలు!

రాతు మెత్తనైతే గుర్రం మూడుకాళ్లతో నడుస్తుందంటారు. ఏ పార్టీలు అధికారంలో ఉన్నా ధరల నియంత్రణలో మెతక వైఖరి అవలంబిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన నాయకులే అధికారంలోకి వచ్చేసరికి స్వరం మార్చేస్తున్నారు. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ఒకరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఇలా ధరలు కొండెక్క డానికి గల కారణాలు ఏమిటో, కారకులు ఎవరో, ఎవరికి చెప్పుకోవాలో, చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కు తోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి ప్రజలు కూడా కొట్టుమిట్టాడుతున్నారు. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తుందంటే అదేమీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. రైతుల వద్ద పంటలునప్పుడు వాటి ధరలు విపరీతంగా పడిపోతు న్నాయి. వారివద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరిపోగానే వారు ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ఇష్టాను సారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఇదేదో ఇప్పుడు కొత్తగా మొదలైందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. కాకపోతే రానురాను పెరిగిపోతున్నది. ఇందులో కొందరు వ్యాపారస్తులు కీలకపాత్ర వహిస్తు న్నారనే విషయం కూడా జగమెరిగిన సత్యం. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్న విషయం కూడా ప్రజలకు తెలియందికాదు. చట్టంప్రకారం లైసెన్సులు పొందినా, నిబంధనలను అతిక్రమించి అటురైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు కూడా సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించవలసిన మార్కెట్ కమిటీలు అటు రైతుల, ఇటు వినియోగదారుల భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్నిచోట్ల వారితోనే కుమ్మక్కైపోతున్నట్లు ఆరోపణలున్నా యి. ఇందుకు ప్రధాన కారణం 'ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం' అంటూ వేదికలెక్కి అరిచే పెద్దలు మార్కెట్ కమిటీల విషయంలో మాత్రం ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎందుకు ప్రవేశపెట్టారోకానీ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతుప్రతి నిధులకు బదులు ఆశ్రితులను ఈ కమిటీల్లో నియమిం చుకుంటున్నారు. ఈ మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. పాలకుల దయా దాక్షిణ్యాలతో ఎంపికైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు. అవి దళారుల సంక్షేమమేధ్యేయంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రైతుల వద్ద నుంచి సరుకులు వచ్చినప్పుడు ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి మార్కెట్లో గుప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఉల్లి ధర పతనాంచుకు చేరింది. రవాణా ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇక ప్రస్తుతం వరి రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఒకపక్క వర్షాలు, మరొకపక్క కళ్లాల్లో పోసిన వరిపంటను కొనేవారు లేక వారు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఇంకొకపక్క బియ్యం రేట్లు మాత్రం పెరుగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ సమయంలో రైతుల ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికపై కొనాలనే నిర్ణయం ఆదివారం ప్రకటించడం ఆహ్వానించ దగిన పరిణామం. కానీ ఈ ధరల నియంత్రణ విషయంలో పాలకులు ఎందుకోఏమోకానీ సమర్థ వంతంగా వ్యవహరించలేకపోతున్నారు. అధికారగణం ప్రకటనలు ఇవ్వడానికే పరిమితమవుతున్నారు. వ్యాపారులు లాభాల కోసం వ్యాపారం చేస్తున్నారనేది వాస్తవం. అలాగే కమిషన్ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేది కూడా నిజం. అలా వారు వ్యవహరించడాన్ని తప్పుపట్ట లేక పోవచ్చేమో కానీ నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపంలో ప్రజాధనాన్ని భోంచేస్తున్న అధికారులను ఏమనాలి? కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, గ్యాస్లపై పెంచిన ధరలు కూడా సామాన్యులపై తీవ్ర భారం పడుతున్నది. 2014లో దేశీయ గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర 414 రూపాయలుంటే ఇప్పుడది 1155కు చేరుకున్నది. పెరిగిన ధరల కారణంగా దాదాపు రెండు కోట్ల మందికిపైగా గ్యాస్ వినియోగానికి దూరమై మళ్లీ కట్టెల పొయ్యి వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక పెట్రోల్, డీజిల్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అవి పెరగడం వల్ల అన్ని రంగాలతోపాటు వ్యవసాయరంగంపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. పెట్టుబడులు పెరిగిపోయాయి. అదుపులేకుండా పెరుగుతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. పేద బడుగు వర్గాలే కాదు. మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. పరిమితి లేని ఆదాయంగల వారి గురించి చింతలేదుకానీ రెక్కాడితే డొక్కాడని పేదలు నెలసరి జీతగాళ్లు, పరిమిత ఆదాయ వర్గాల పరిస్థితి అయోమయంగా తయారైంది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్ప సంసారాన్ని నడపలేని పరిస్థితులు దాపురించాయి. ఏదిఏమైనా అన్ని వర్గాలకు సంబంధించి ఈ ధరల పెరుగుదల సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించకతప్పదు.

> మనిషి తన తప్పులను సమర్థించుకోవడానికే ఆలోచనలను ఉపయోగిస్తాడు. తన ఆలోచనలను దాచిపెట్టుకోవడానికే ప్రసంగాలు చేస్తాడు.




వాల్టేర్

> మనిషికి, మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం.



అంబేద్కర్

# ప్రజావాక్కు



### ప్రజల ఆరోగ్యానికి తూట్లు

**కాయలను** ఒక్కరోజులోనే పండ్లుగా భ్రమింపచేయడానికి అక్రమ వ్యాపారులు విషపూరిత రసాయనాలను వాడి ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు. పక్వానికి రానిపచ్చి కాయలను తెంపి రంగుతెచ్చేందుకు కాల్షియం కార్బైండ్ను వినియోగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఒక్క రోజులోనే పండు రంగు వచ్చి, పచ్చికాయలు నిగనిగలాడుతూ ఆకర్షణీయంగా కనిపించ డంతో ప్రజలు కొనుగోలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. పక్వానికి రాకముందేమార్కెట్కు తీసుకొచ్చి రసాయనాలతో మగ్గబెట్టి అమ్ముతున్నారు. సహజంగా పండిన పండ్లు ఎంతోమధురంగాఉంటాయి. మందులతో మగ్గినపండ్లు పుల్లగా, పచ్చిగా ఉంటాయి. ఇలా కృత్రిమపద్ధతుల్లో మగ్గించిన పండ్లను తింటే రోగాలను కొని తెచ్చుకున్నట్లే అవుతుంది. డబ్బులు పెట్టిజబ్బులను కొంటున్నామన్నది పచ్చినిజం. ప్రకృతి సిద్ధంగా పండిన పండ్లు నేడు మార్కెట్లో కనపడడం లేదంటే ఏమాత్రం అతిశయోక్తి కాదు. అందుకే పండ్లను కొనేముందు బాగా పరిశీలించి కొనండి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### విశాఖ ఉక్కుపై సిఎం నిర్ణయం

**తెలుగు**వారందరూ ఎంతో శ్రమించి పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును కేంద్రప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులను విక్రయించాలని ముమ్మరంగా ప్రయత్నాలు చేయడాన్ని తొలి నుండి కార్మికులు, ప్రజలు, తెలంగాణ ముఖ్యమంత్రి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అయినా కేంద్రప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా దానిని అమ్మివేయడానికే సిద్ధపడడంఅమానుషం. తెలంగాణ ముఖ్యమంత్రి అనూహ్యమైనఆనందదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఉక్కు పరిశ్రమ బిడ్డింగ్లో తెలంగాణ ప్రభుత్వం పాల్గొని దానికి అవసరమయ్యే మూలధనాన్ని, ముడిసరుకులను, నిధులను సమకూర్చేందుకు సిద్ధపడినట్లు ఆదేశాలు జారీ చేయడం ఎంతో సంతోషకరం.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### వీధి కుక్కలపై నియంత్రణ చర్యలేవి?

**ఇటు** పట్టణాల్లో అటు పల్లెల్లో ఇటీవలి కాలంలో కుక్కలు రెచ్చిపోతున్నాయి. అభం, శుభం తెలియని చిన్నారులపై లేగ దూడలపై మూకుమ్మడిగా దాడి చేయడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంజరుగుతుంది. పిల్లలుస్కూళ్లకు వెళ్లడానికి భయపడుతున్నారు. కుక్కకాటు బాధితులసంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వీధి కుక్కలు నియంత్రణకు తగిన చర్యలు తీసుకొని చిన్నారుల లేగదూడల ప్రాణాలను కాపాడగలరు.

-తూలుగు రమణారావు, విజయనగరంజిల్లా

### ఎంసెట్ పగడ్బందీగా నిర్వహించాలి

**తాజాగా** ఎంసెట్ పరీక్షకి దరఖాస్తుల గడువు ముగియడంతో విద్యార్థులు ప్రిపరేషన్పై దృష్టి పెట్టారు. గత కొన్ని రోజులుగా వివిధ పరీక్ష పేపర్లు లీక్ కావడం, ఆ తర్వాత రద్దు కావడంతో ఎంసెట్ విద్యార్థుల తల్లిదండ్రుల్లో కూడాఆందోళన మొదలైంది. వచ్చే నెల 10 నుంచి మొదలయ్యే ఎంసెట్కి దాదాపు మూడు లక్షల మంది టీనేజ్ విద్యార్థులు హాజరు కానున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎంసెట్ పేపర్ కూడా లీకైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రస్తుతం ఎంసెట్ ఆన్లైన్లో నిర్వహిస్తున్నందున అనేక రకాల సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నందున ఇప్పట్నుంచే ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్పల్లి, జగిత్యాలజిల్లా

### మినరల్ వాటర్ దందా

**ప్రజావసరాలే** ఆసరాగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి వాటర్ప్లాంట్లు. ప్రమాణాలు పాటించక, నిర్వహణలేక పర్యవేక్షణ కొరవడి, నిఘాలోపించి అవిప్రజారోగ్యానికి హానికరంగా మారుతున్నాయి. మినరల్ వాటర్ప్లాంట్లనునమ్ముకొని తెచ్చుకుంటున్న డబ్బా నీళ్లతో అనారోగ్యం పాలవుతున్నారు. స్థానిక సంస్థలు, సంబంధిత అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో వ్యాపారులు ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది. మినరల్వాటర్ పేరుతో కొందరు వ్యాపారులు అన్నిజిల్లాల్లో అక్రమదందాను కొనసాగిస్తున్నారు. గుక్కెడు నీళ్లు గరళంగామారుతున్నాయి. ఒక్కోకుటుంబం నెలకు రూ.వందల్లో వెచ్చించాల్సి వస్తోంది. విచ్చలవిడిగా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లపై అధికారుల నిఘాకరవైంది. బిఎస్ఐ స్టాండర్డ్ గుర్తింపు లేకుండా నేప్లాంట్ల నిర్వాహకులు వ్యాపారం చేస్తున్నారు. అపరిశుభ్ర మైన నీళ్లలో కెమికల్స్ కలిపిజనాల గొంతులో విషంపోస్తున్నారు.

-కామిడి సతీష్రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రాజకీయ పార్టీలు ఆలోచించాలి

**పార్లమెంట్** అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. రాజకీయపార్టీల్లో సందడిమొదలైంది. అయితే రాజకీయపార్టీలు అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్త వహించాలి. నేటి రాజకీయం తెరచి ఉంచిన పెట్టే. ఎవరుపడితే వారు చేరుతున్నారు. హంత కులు బ్రోకర్లు, అవినీతిపరులు, సారా కాంట్రాక్టర్లు, బ్లాక్మార్కెట్ దార్లు ఇట్లాంటి వారికి రాజకీయ పార్టీలు టిక్కెట్లు ఇవ్వరాదు. వీరుగెలిస్తే ప్రజాసేవ చేస్తారా? అందువలన రాజకీయ పార్టీలు సాధ్యమైనంతవరకూ మంచిఅభ్యర్థులను ఎన్నికలలో నిలపాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి.

-సిరికొండ రవిప్రకాశ్రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కన్నడ కస్తూరి వరించేది ఎవరిని?

**కర్ణాటకలో గెలిచిన పార్టీకి తెలంగాణలో సానుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది. భారత రాష్ట్రసమితి కర్ణాటక ఎన్నికలలో పాల్గొనాలని తొలుత భావించినా పోటీ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంటుందని ఎన్నిక లలో పాల్గొంటే ప్రతికూల ఫలితాలు వస్తే ఆ ప్రభావం తెలంగాణ ఎన్నికలపై కూడా పడుతుందని భావించిన భారత రాష్ట్రసమితి ఎన్నికలలో పోటీపై వెనుకడుగు వేసింది. జెడిఎస్కి మద్దతు ఇచ్చే విషయంపై కూడా ఎటూ తేల్చలేదు.**



డాక్టర్ తిరునహరి శేషు

దక్షిణాది రాష్ట్రాల్లో సంక్లిష్టమైన రాజకీయ వాతావరణం కనిపిస్తుంది. 2024 లోక్సభ ఎన్నికలకు ముందు దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటికే కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలకి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. అయితే ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్లకి, ప్రాంతీయ పార్టీలైన బిఆర్ఎస్ జనతాదళ్ సెక్యూలర్ పార్టీలకి కీలకం కాబోతున్నాయి. ఒకనాడు కాంగ్రెస్ పార్టీకి బలమైన కోటలుగా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నేడు ఏ ఒక్కరాష్ట్రంలో కూడా అధికారంలో లేని దయనీయస్థితి నుండి పూర్వవైభవం పొందడానికి, కాంగ్రెస్ కర్ణాటకలో అధికారం నిలబెట్టుకుంటూ దక్షిణాది రాష్ట్రాలలో పార్టీని విస్తరించి ఉత్తరాది పార్టీ అనే ముద్రను చెరిపివేసుకోవడానికి, భారతీయ జనతాపార్టీ మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకొని దేశవ్యాప్తంగా విస్తరించాలని, భారత రాష్ట్ర సమితి ఎలాగైనా మరొకసారి కర్ణాటకలో అధికారంలోకి రావాలని, జనతా సెక్యూలర్ పార్టీ కర్ణాటక తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలనుపయోగించుకోవాలనే రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మే 10న జరగబోయే కర్ణాటక శాసనసభ ఎన్నికలు బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీల భవితవ్యాన్ని తేల్చబోతున్నాయి. దక్షిణాదిలో ఉన్న ఆరు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకనే. మరో చిన్న రాష్ట్రమైన పాండిచ్చేరిలో అధికారంలో ఉన్న రంగస్వామి నేతృత్వంలోని ఎన్ఆర్ కాంగ్రెస్కి భాగస్వామ్యపక్షంగా ఉంది. అయితే భారతీయ జనతాపార్టీ దక్షిణాదిలోని మిగతా రాష్ట్రాలకు విస్తరించాలంటే కర్ణాటకలో తన అధికారాన్ని నిలబెట్టుకోవాలి. 2004 శాసనసభ ఎన్నికల్లో 79శాసనసభ స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి 2008 నాటికి సొంత బలంతో కర్ణాటకలో యడ్యూరప్ప నాయకత్వంలో అధికారంలోకి వచ్చింది. కానీ 2013లో ఓడిపోయినా తిరిగి 2018 శాసనసభ ఎన్నికలలో 104 శాసనసభ స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించినాప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించలేకపోయింది. కాంగ్రెస్ జెడిఎస్లు కలిసి కుమారస్వామి నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. కానీ పార్టీ ఫిరాయింపులతో 2019లో యడ్యూరప్ప నేతృత్వంలో కర్ణాటకలో మరోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ ఈ నాలుగు సంవత్సరాల బిజెపి పాలనలో అవినీతి ఆరోపణలు 40 శాతం కమిషన్లు ముఖ్యమంత్రి మార్పు ముస్లింలకు ఇస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్ల తొలగింపు, హిజాబ్ లాంటి ఘటనలు బిజెపి గెలుపుపై ప్రభావం చూపించే అవకాశం లేకపోలేదు. కానీ మోడీ ఇమేజ్ డబుల్ ఇంజన్ సర్కార్ నినాదం ప్రధాన సామాజిక వర్గాలైన లింగాయత్ ఒక్కలిగ సామాజిక వర్గాల మద్దతులో సంఘపరివార్ సంస్థ గత బలంతో విజయతీరాలకు చేరగలమని బిజెపి భావిస్తుంది. 2013లో యడ్యూరప్ప లేకుండా అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొన్న బిజెపి దారుణమైన ఓటమిని చవిచూసింది. కాబట్టి 2021లో యడ్యూరప్పను అవమానకరంగా బలవంతంగా ముఖ్యమంత్రి పీఠం నుండి తప్పించినా బలమైన లింగాయత్ సామాజిక వర్గం మద్దతు కోసం మళ్లీ యడ్యూరప్పను ముందుపెట్టి బిజెపి ఎన్నికలను ఎదుర్కోబోతుంది. రిజర్వేషన్ల విధానంలో మార్పులు తెచ్చి బలమైన లింగాయత్ ఒక్కలిగ సామాజికవర్గాలకు రిజర్వేషన్లు పెంపు ద్వారా వాళ్ల మద్దతును పొంది గెలుపుసాధించాలని బిజెపి వ్యూహాలురచిస్తుంది. ఒకనాడు దక్షిణాదిలో అత్యంత బలమైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కరాష్ట్రంలో కూడా అధికారంలో లేని దయనీయ స్థితిలో ఉంది. కాంగ్రెస్ బలంగా ఉన్న రాష్ట్రాలలో కర్ణాటక ఒకటి. ఓబిసిలు దళితులు మైనార్టీలతో అహిందా సోషల్ ఇంజినీరింగ్తో 2018 కర్ణాటక శాసనసభ ఎన్నికలలో సిద్ధరామయ్య నాయకత్వంలోని కాంగ్రెస్ భారతీయ జనతాపార్టీ కంటే రెండు శాతం ఓట్లు అధికంగా సాధించినా 80 శాసనసభ స్థానాలు మాత్రమే గెలవడం వలన అధికారానికి దూరంకాక తప్పలేదు. అన్ని రాష్ట్రాలలో ఉన్నట్లుగానే కర్ణాటకలో కూడా సిద్ధరామయ్య డికె శివకుమార్ల



గ్రూప్ రాజకీయాల వలన కాంగ్రెస్ పెద్దగా బలం పుంజుకోలేదు. 2018లో ఓడిపోయినా కర్ణాటకలో కాంగ్రెస్ తీరు మారలేదు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి గెలుపు అవకాశాలు ఉన్నాయంటే అది బిజెపి ప్రభుత్వ తప్పిందం వల్లనే. కానీ కాంగ్రెస్ పార్టీ గొప్పతనం ఏమీ లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా బలమైన నాయకత్వం ఉండడం ప్రభుత్వ ప్రజావ్యతిరేకత ప్రభుత్వ అవినీతి ఓబిసిలు, దళితులు, మైనార్టీల మద్దతు, రాహుల్ భారత్ జోడోయాత్రకు వచ్చిన స్పందన, మల్లికార్జున ఖర్గే ద్వారా దళిత ఓటు బ్యాంకు ఎన్నికలలో కాంగ్రెస్ ఇస్తున్న ఉచిత విద్యుత్, నిరుద్యోగభృతి, మహిళలకు ఆర్థికసహాయం లాంటి హామీలు విజయం సాధించి పెడతాయని కాంగ్రెస్ పార్టీ ఆశిస్తుంది. కానీ ఎన్నికలలో గెలుపు ఓటములను ప్రభావితం చేసే లింగాయత్ ఒక్కలిగ సామాజిక వర్గాలలో తన ఓటు బ్యాంకుని పెంచుకోలేకపోవడం గత ఐదు సంవత్సరాలుగా సంస్థాగతంగా బలహీనపడడం శివకుమార్ సిద్ధరామయ్య వర్గాల గ్రూపు రాజకీయాలు కాంగ్రెస్ విజయ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. జనతాదళ్ నుండి విడిపోయి 1999లో జనతాదళ్ సెక్యూలర్ ఏర్పడిన తర్వాత 2006లో భారతీయ జనతాపార్టీ మద్దతుతో 2018లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కర్ణాటకలో జెడిఎస్ అధికారపగ్గాలు చేపట్టినా పూర్తి కాలం ఆ ప్రభుత్వాలు కొనసాగలేదు. జెడిఎస్ నుండి దేవగౌడ కుమారస్వామి ముఖ్యమంత్రి అయినా, దేవగౌడ దేశ ప్రధానమంత్రి అయినా జెడిఎస్ పార్టీ మైసూర్ రీజియన్లో నాలుగు జిల్లాలకే పరిమితమైన పార్టీగా మిగిలిపోయింది. ఒక్కలిగా సామాజిక వర్గం బలమైన మద్దతు ఉన్న జెడిఎస్ 2004 కర్ణాటక శాసనసభ ఎన్నికలలో గెలిచిన 58స్థానాలే ఇప్పటివరకు ఆ పార్టీ గెలిచిన అత్యధిక స్థానాలు 2004, 2018 కర్ణాటక శాసనసభ ఎన్నికలలో ఏ పార్టీకి మెజార్టీ రాని సందర్భంలో ప్రభుత్వ ఏర్పాటులో జెడిఎస్ కీలకంగా మారింది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో ఏ పార్టీకి మెజార్టీ రానిపక్షంలో మరొకసారి జెడిఎస్ కీలకంగా మారే అవకాశాలున్నాయి. జెడిఎస్కి ఉన్న బలం ప్రకారంగా 20 నుండి 40 స్థానాలలో గెలుపు అవకాశం ఉంటుంది. కాబట్టి ఏపార్టీకి మెజార్టీ రాని పక్షంలో జెడిఎస్ కింగ్ లేదా కింగ్ మేకర్ పాత్రను పోషించే అవకాశం ఉంది. గత ఐదుసంవత్సరాలుగా సంస్థాగతంగా బలహీనపడడం ఒక్కలిగా సామాజిక వర్గం మినహా మిగతా సామాజిక వర్గాల మద్దతు కూడగట్టుకోలేకపోవడం జెడిఎస్ బలహీనతగా కనిపిస్తుంది. ఒక్కలిగా సామాజికవర్గం మద్దతు రైతు అనుకూల విధానాలు కన్నడ ఆత్మగౌరవ నినాదాలతో ఎన్నికలలో బలం పెంచుకోవాలని జెడిఎస్ ప్రయత్నాలు చేస్తుంది. ఏ పార్టీకి మెజార్టీ రానిపక్షంలో జనతాదళ్ సెక్యులర్ పార్టీతోపాటు గాలి జనార్ధన్ రెడ్డి పార్టీ కళ్యాణ రాజ్యప్రగతి పక్ష, కర్ణాటక ప్రజ్ఞావంత జనతా పార్టీ స్వతంత్రులు కూడా కర్ణాటక శాసనసభ ఎన్నికలలో ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారబోతున్నారు. కర్ణాటక శాసనసభ ఎన్నికలు మూడు పార్టీలకు కీలకంగా మారబోతున్నాయి. కాబట్టిగెలుపు కోసం సర్వశక్తులొడ్డి పోరాడుతున్నాయి. శాసనసభ ఎన్నికలలో గెలిచి రాబోయే లోక్సభ ఎన్నికల నాటికి బలం నిలుపుకోవాలని బిజెపి, తన బలంపెంచుకోవాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకెళుతున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో గెలుపు ఓటములు 2024 డిసెంబర్లో జరిగే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలపై కూడా పడే అవకాశం లేకపోలేదు. కర్ణాటకలో గెలిచిన పార్టీకి తెలంగాణలో సానుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది. భారత రాష్ట్రసమితి కర్ణాటక ఎన్నికలలో పాల్గొనాలని తొలుత భావించినా పోటీ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంటుందని ఎన్నికలలో పాల్గొంటే ప్రతికూల ఫలితాలు వస్తే ఆ ప్రభావం తెలంగాణ ఎన్నికలపై కూడా పడుతుందని భావించిన భారత రాష్ట్రసమితి ఎన్నికలలో పోటీపై వెనుకడుగు వేసింది. జెడిఎస్కి మద్దతు ఇచ్చే విషయంపై కూడా ఎటూ తేల్చలేదు. బహుశా భారతరాష్ట్ర సమితి జెడిఎస్కి అంతర్గతంగా సహాయసహకారాలు అందించే అవకాశాలున్నాయని వార్తలు వస్తున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గెలుపు అవకాశాలు ఉన్నాయని అనేక జాతీయ ఎన్నికల సర్వే సంస్థలు ప్రకటిస్తున్నాయి. కానీ పొలిటికల్ సోషల్ ఇంజినీరింగ్లో పోల్ మేనేజ్మెంట్లో దిట్ట అయిన బిజెపిని ఎదుర్కొని గెలవడం కాంగ్రెస్కి అంతతేలికైన విషయం కాదు. కాంగ్రెస్కి గెలుపు అవకాశాలున్నాయి. కానీ ప్రస్తుతం అధికారంలో ఉండి 26 లోక్సభస్థానాల మద్దతు ఉన్న కర్ణాటకలో ఓటమిని అంత సులభంగా భారతీయ జనతాపార్టీ స్వీకరించదు. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో బిజెపికి ఓటమి ఎదురైతే దక్షిణాదిలో విస్తరించాలంటే తన ఎత్తుగడకి అవరోధమే కాదు. లోక్సభ ఎన్నికల నాటికి తన బలం కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. కాంగ్రెస్ గెలిస్తే తన ఖాతాలోకి మరొక రాష్ట్రం చేరటమేకాదు. తెలంగాణ మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్గఢ్ ఎన్నికలను ఎదుర్కోవడానికి నైతిక బలంతో పాటు పార్టీ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కాబట్టి కర్ణాటక శాసన సభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ●

# తప్పు ఎవరిది? శిక్ష ఎవరికి?

**సభావట్ కళ్యాణ్**

నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు మొదట్నుంచి మోసమే జరుగుతున్నది. ఉద్యోగాల భర్తీపై నాటి ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ చెప్పిన ఒక్కమాటా అమలైతలేదు. రాష్ట్రం వస్తే ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తాయని ఆశించి లక్షలమంది యువత ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ వచ్చాక అప్పులు చేసి కోచింగులు తీసుకుని, తినీ తినక ప్రిపేరవుతూ హైదరాబాద్లోనే ఉండిపోయారు. ఉద్యోగాలకోసం టిఎస్పిఎస్సీ వెబ్సైట్లో సుమారు 30లక్షల మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 2014లో అధికారం చేపట్టిన కెసిఆర్ 2018 నాటికి కనీసం 40వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదు. దీంతో తల్లిదండ్రులకు ఇంకా భారం కాలేక చాలామంది ప్రిపరేషన్ బంద్ పెట్టి చిన్నాచితకాప్రైవేట్ ఉద్యోగాల్లో చేరారు. నిరుద్యోగుల అసంతృప్తిని పసిగట్టిన సిఎం నిరుద్యోగులకు నెలకు రూ.3,016 చొప్పున భృతిఇస్తామని 2018 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. మళ్లీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రతి ఉద్యోగాన్నీ భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. కానీ తర్వాత కూడా నిరుద్యోగులను నిరాశకే గురిచేశారు. నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు 2019నాటి ఓట్ ఆన్అకౌంట్ బడ్జెట్లో కేటాయింపులు చేసినా ఇప్పటిదాకా ఏ ఒక్కరికీ సాయం చేయలేదు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్లో ఇటీవల పేపర్ లీకేజీ వ్యవహారం వ్యవస్థ నిర్వాకమే. కమిషన్ రోజువారీ వ్యవహారాల బాధ్యత కార్యదర్శిదే. ఫుల్ప్రూఫ్ మెకానిజం ఏర్పాటులో పర్యవేక్షణా లోపం జరిగింది. 2014లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం కార్యదర్శి, ఛైర్మన్, సభ్యుల బాధ్యతలపై స్పష్టత ఉన్నది. నిర్ణయాలు తీసుకునేది కమిషన్ ఛైర్మన్. అయినా వాటి అమలు బాధ్యత మాత్రం కార్యదర్శిదే. కీలకమైన విషయాలు కార్యదర్శి, ఛైర్మన్కు మాత్రమే తెలుస్తాయి. కంప్యూటర్ పాస్వర్డ్, షేరింగ్, తదితరాలన్నీ వీరిద్దరి పర్యవేక్షణలోనే ఉంటాయి. థర్డ్ పర్సన్కు తెలియదు. కానీ ఇద్దరు ఉద్యోగుల దగ్గరకి ఈ వివరాలు వెళ్లడం వ్యవస్థ వైఫల్యం. ఐటి చట్టం ప్రకారం సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ ఏర్పాటుకావాలి. ఒకవైపు కంప్యూటరీకరణ, డిజిటలైజేషన్, ఆన్లైన్ సర్వీసులు పెరుగుతున్నప్పుడు వాటిని పటిష్టంగా నిర్వహించడానికి సైబర్సెక్యూరిటీవ్యవస్థ అనివార్యం. కానీ చాలారాష్ట్రాలు దీన్ని పాటించడం లేదు. కమిషన్లోని సిబ్బంది చేతికిపాస్వర్డ్, ప్రశ్నప్రతాలు వెళ్లాయంటే సెక్రటరీ, ఛైర్మన్, పర్యవేక్షణ ఎంత లోపభూయిష్టంగా ఉన్నదో తెలుస్తున్నది. దీనికి ఆ ఇద్దరూ బాధ్యత వహించాలి. వీరిపైనప్రభుత్వానిదీ బాధ్యతఉన్నది. గత కమిషన్ పనిచేసిన ఆరేళ్లకాలంలో 120 పరీక్షలను నిర్వహించింది. ఒక్కటికూడా లీక్కాకుండా పకడ్బందీగా జరిగాయి. ఈ ఆరేళ్లకాలంలో కమిషన్పై ప్రజల్లో విశ్వసనీయత ఏర్పడింది. కానీ ఇప్పటి కమిషన్తో అది సన్నగిల్లింది. దాదాపు15 పరీక్షలు రద్దుపై అభ్యర్థుల్లో ఆందోళన నెలకొన్నది. ప్రతినోటిఫికేషన్ ఏదోరకంగా కోర్టు మెట్లుఎక్కడం వాయిదాలు పడడం, తర్వాత సవరించుకోవడం జరుగుతూనే ఉంది. దీనివల్ల ఎన్నో వ్యయప్రయాసలుపడి సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఆర్థికంగాకూడా ఇబ్బందులుపడుతున్నారు. దీనినివారణకు పటిష్టవ్యవస్థఅవసరం. అవసరమైతే కొత్త సంస్కరణలు తీసుకురావాలి. నిరుద్యోగ సమాజంలో నెలకొన్న అపోహాలు తొలగించాలి. అప్పుడే ప్రభుత్వం మీద, కమిషన్ మీద అనుమానపు తెరలు తొలగిపోతాయి. ●

# చేనేత వృత్తి మనుగడ ప్రశ్నార్థకం!

**బొల్లిముంత సాంబశివరావు**

చేనేత రంగం ఎడల గత పాలకులు, నేటి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, చేనేత వృత్తి దారులను, వృత్తిని తీవ్ర సంక్షోభానికి గురిచేసి, ఆ వృత్తి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నది. ఒకప్పుడు దేశీయ చేనేత హస్తకళాకారుల నైపుణ్యం ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచింది. మనదేశ చేనేత వస్త్రాలు అనేకదేశాల్లో పెద్దఎత్తున మార్కెట్లో కొనుగోళ్లు జరిగాయి. ఆయా దేశాల్లో ముఖ్యంగా ఇంగ్లాండ్లోని బట్టల మిల్లులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదాన్ని గ్రహించిన బ్రిటిష్ వలసపాలకులుమన దేశ చేనేత వృత్తిని సంక్షోభంలోకి నెట్టేందుకు అనేకఆంక్షలు, నిర్బంధాలు విధించారు. వలస పాలకుల నుంచి అధికారాన్ని చేతులు మార్చుకున్న దేశీయ పాలకులు చేనేత రంగంలో వలసపాలకుల విధానాలనే అనుసరించారు. 1980లో జాతీయ జౌళివిధానాన్ని ప్రవేశపెట్టింది. ఇది జౌళి రంగంలో అనేక మార్పులుతెచ్చింది. సంస్కరణలు మొదలయ్యాయి. ఈరంగంలో పవర్లూం రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. పైకిమాత్రం చేనేత రంగాన్ని ఆదుకుంటున్నట్లు నాటక మాడింది. అందులో భాగమే నూలుమిల్లులు 50 శాతం చిలపల నూలును ఉత్పత్తి చేయాలని, 22రకాలను కేవలం చేనేతరంగం లోనే ఉత్పత్తిచేయాలని 1985లోనే చట్టం చేయడం జరిగిందని పాలకులు చెప్పారు. చట్టాన్ని వ్యతిరేకిస్తూ మిల్లు యజమానులు కోర్టుకు వెళ్లగా 1993లో రిజర్వేషన్లకు కోర్టు ఆమోదం తెలిపింది. అయినా చేనేతరకాల రిజర్వేషన్లు, నూలు ఉత్పత్తి శాతం అమలు కాలేదు. చేనేతకు కేటాయించిన రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోకుండా మిల్లు, పవర్లూం, లాబీల ఒత్తిడికి లొంగిన పాలకులు చేనేత వస్త్రాల కేటాయింపులపై తిరిగి 1996లో మీరాసేథీ కమిటీని నియమించింది. ఈ కమిటీ చేనేతకు కేటాయించిన 22 రకాలను 11కు తగ్గించింది. దీనికి వ్యతిరేకంగా చేనేత వృత్తిదారులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. చేనేతకు కేటాయించిన రకాలను కూడా పవర్లూం యజమానులు ఉత్పత్తి చేసి చేనేత ముద్రవేసి విక్రయించడం, సహకార సంఘాలకు ఆప్కో బకాయిలు పెట్టడం, చేనేతకు ప్రభుత్వ సహాయం అందక పోవడంతో వృత్తిరక్షణ కోసం చేనేతలు పెద్దఎత్తున ఆందోళనలు ప్రారంభించారు. ఈ ఆందోళనల నేపథ్యంలోనే పవర్లూం యజమానుల ప్రయోజనాలు కాపాడేందుకు 2000సంవత్సరంలో ఎన్డీయే ప్రభుత్వం సత్యం కమిటీని నియమించింది. ఈ కమిటీ చేనేతకు కేటాయించిన రిజర్వేషన్లు రద్దు చేయాలని, మిల్లులకు కేటాయించిన చిలపల నూలుకోటాను రద్దు చేయాలని, చేనేత బడ్జెట్ యేటా తగ్గించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. చేనేత రంగాన్ని నిర్వీర్యంచేసే సత్యం కమిటీ సిఫార్సులకు అనుగుణంగా నూతన జౌళి విధానాన్ని 2000 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టింది. అపెరల్, టెక్స్టైల్ పార్కులను, పవర్లూంరంగం



అభివృద్ధికి పెద్దపీటవేసింది. చేనేత ఉనికికే ఎసరుపెట్టింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 2004 ఆనాటి ఆర్థికమంత్రి రోశయ్య అధ్యక్ష తన కమిటీవేసింది. ఈ కమిటీ పవర్లూం పోటీకి చేనేతరంగం తట్టుకోలేదు. కాబట్టి చేనేత రంగంలో ఉన్నవారిని ఇతర రంగాలకు మళ్లించాలని చెప్పింది. 2006 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం చేనేత జాతీయ ముసాయిదాను ప్రవేశపెట్టింది. ఈ ముసాయిదా రూపకల్పన కోసం వేసిన కమిటీలో సభ్యులుగా అధికారులు, డిజైనరులు, పెద్ద ఉత్పత్తిదారులే తప్పచేనేత కార్మిక సంఘాల నాయకులు, కార్మికులకు ప్రాతినిధ్యంలేదంటే ఎవరి ప్రయోజనాలకోసమన్నది అర్థమవుతుంది. ముసాయిదాలో సత్యం కమిటీ సిఫార్సులను ప్రస్తావించడం జరిగింది. చేనేత వస్త్రాల ఉత్పత్తికి రంగులు, రసాయనాలు, నూలు తప్పనిసరి. 2002లో ఎన్డీయే ప్రభుత్వం నూలుపై 9.2శాతం ఎక్సైజ్ సుంకాన్ని విధించింది. ఇది చేనేత వృత్తిదారులకు హానికరమైంది. చేనేత వృత్తిని సంక్షోభంలోకి నెట్టే ఎక్సైజ్ డ్యూటీని రద్దుచేయాలని దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్లో గ్రామాల్లో సైకిల్ ర్యాలీలు చేశారు. 50రోజుల పాటు నిరాహారదీక్షలు చేశారు. ఆందోళన ఫలితంగా ఎక్సైజ్ డ్యూటీని కేంద్రం రద్దు చేసింది. అంతవరకు వసూలు చేసిన 400 కోట్ల రూపాయలు తిరిగి చెల్లించింది. వివిధ రూపాల్లో చేనేతవృత్తిని సంక్షోభంలోకి నెట్టే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతూనే ఉన్నాయి. అందులో భాగమే రంగులు, రసాయనాలు, నూలు ధరల నియంత్రణ నుంచి కేంద్రప్రభుత్వం తప్పుకుంది. ఫలితంగా వాటి ధరలు విపరీతంగా పెరిగాయి. గత సంవత్సరం వీటి ధరలు30 నుంచి 40 శాతం పెరిగాయి. ఈ పెరుగుదల వలన చేనేత వస్త్రాల ధరలు పెరిగి ప్రజల కొనుగోళ్లు తగ్గినిల్వలు పేరుకుపోయాయి. యూపిఏ ప్రభుత్వాన్ని మించి ఎన్డీయే ప్రభుత్వం చేనేత రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నది. నామమాత్రంగా ఉన్న బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధిస్తున్నది. 2014-15 బడ్జెట్లో 621.57 కోట్లు కేటాయించగా 2020-21 బడ్జెట్లో 344.87 కోట్లకు తగ్గింది. 2023-24 వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లో కూడా చేనేత రంగానికి మొండిచేయి చూపింది. అధికార మార్పిడి జరిగిన ప్రారంభ సంవత్సరాల్లో ఐదు కోట్ల కుటుంబాలు చేనేత వృత్తిపై జీవించగా నేడు 30.44 లక్షలకు తగ్గాయి. కుటుంబ ఆదాయం ఐదువేల రూపాయల కన్నా తక్కు వగా ఉంది. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణలో భాగంగా జులై 2021లోఅఖిలభారత చేనేత బోర్డును మోడీ ప్రభుత్వంరద్దు చేసింది. 2017 జిఎస్టీ 12 శాతం నూలుపై విధించింది. తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఐదు శాతం తగ్గించింది. ఇప్పుడు మరలా 12 శాతం విధించి 2022 నుంచి అమలు చేస్తానని చెప్పి తీవ్ర వ్యతిరేకత రావడంతో అమలును వాయిదా వేసినా త్వరలోనే అమలు జరుపుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. జిఎస్టీ పెంచడం వలన నూలుధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గత మూడు నెలల క్రితం మూడు నుంచి నాలుగు వేల మధ్య ఉన్న కిలో పట్టుధర నేడు ఆరువేల రూపాయలకు చేరింది. ఆ మేరకు చీరెల, పంచెల ధరల పెరుగుదల ఉంటుంది. ఫలితంగా ప్రజలచే వాటి కొనుగోలు తగ్గటంతో మాస్టర్ వీవర్స్ ఉత్పత్తిని తగ్గిస్తున్నారు. వృత్తిదారుల ఉపాధి తగ్గి ఆదాయం కోల్పోయి కుటుంబ పోషణ మరింత భారంగామారుతుంది. జిఎస్టీ పెంపును పూర్తిగా ఉపసంహరించాలని, చేనేత వృత్తిదారులు కోరుకుంటున్నారు. ●



# బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి పూలే సేవలు చిరస్మరణీయం

**-మహాత్మ జ్యోతిరావుపూలేకు ఘనంగా నివాళులర్పించిన నగర మేయర్**





విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి మహాత్మ జ్యోతిరావుపూలే సేవలు చిరస్మరణీయమని నగర్ మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. మంగళవారం ఆమె అద్భుదయవాది జ్యోతిరావుపూలే 196వ జయంతి సందర్భంగా గ్రీన్ పార్క్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి జీవీఎంసీ కమిషనర్ పి రాజబాబు విశాఖ జాయింట్ మిగతా7లో

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో రీజనల్ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

59వ వార్డు లక్ష్మీనగర్ నందు వార్డు కార్పొరేటర్ పుర్రెపూర్ణ సురేష్, వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ ఇంచార్జి పుర్రె సురేష్ ఆధ్వర్యంలో ఆడారి ఆనంద్‌కుమార్, చైర్మన్ సూక్ష్మ, చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవలాప్మెంట్ కార్పొరేషన్ , విశాఖ పశ్చిమ నియోజకవర్గం పర్యవేక్షణలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ ,వైసీపీ రీజనల్ మిగతా7లో







# విశాఖ వైసీపీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమాలు





విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా బీసి విభాగం అధ్యక్షులు మాన్యాల శ్రీనివాస్ నిర్వహణ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి టీటీడీ చైర్మన్ , పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి పూల మాలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళల కోసం మొదటగా పోరాటం చేసిన వ్యక్తి మహాత్మా జ్యోతి రావుపూలే అని అన్నారు. మగవారితో సమానంగా మహిళలు తలయెత్తుకు తిరగాలి అని కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే మిగతా7లో

# జగన్‌పాలనకు జనం బ్రహ్మారథం

**-ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఏ ప్రిల్ 11, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మా నమ్మకం నువ్వే జగన్ అంటూ 8296082960 నంబర్‌కు మొదటి మూడు రోజుల్లోనే 20లక్షలకు పైగా మిస్డ్ కాల్స్ నమోదు కావడం జగన్‌పాలనపైప్రజల నమ్మకాన్ని అద్దం పడుతోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా మంగళవారం మిగతా7లో

# అనకాపల్లి టీడీపీ ఎంపీ అభ్యర్థిగా చింతకాయల ఖరార్..

**-వచ్చే ఎన్నికలలో అత్యంత కీలక బాధ్యతలు**



విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

అనకాపల్లి టీడీపీ ఎంపీ అభ్యర్థిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఖరార్ అయినట్లుగా తెలుస్తుంది. నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అత్యంత కీలక బాధ్యతలు వహిస్తున్న నేపథ్యంలో చింతకాయల విజయ్‌కు వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టబోతున్నారు. పార్టీలో విజయ్ కీలక బాధ్యతలు తీసుకొని కార్యకర్తలకు ట్రైనింగ్ క్లాసెస్ తో పాటు పార్టీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి విజయ్ కుటుంబాన్ని ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ప్రజా పక్షాన పోరాడుతున్న విజయ్‌కి అత్యంత పాత్ర ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. ఉన్న త చదువులు చదివిన విజయ్ గళం పార్లమెంట్‌లో వినిపించబోతుందని తెలుగుదేశం నాయకులు జోష్యం చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు త్వరలో ప్రకటించబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం అని తెలుస్తొంది.

విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో

# ప్రయాణీకుల ట్రాఫిక్ పెరిగింది

**-విమానరాకపోకలు 41.13 శాతం**



విశాఖపట్నం, ఏప్రిల్ 11,ప్రభాతవార్త

ది విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో 55.14శాతం పాసింజర్‌ల ట్రాఫిక్ పెరిగిందని, దీంతోపాటు 41.13 శాతం ఫైనాన్సియల్ ఇయర్‌లో ఎయిర్‌క్రాఫ్ట్ మూవ్‌మెంట్ 2022-2023,దీనికి సంబంధించిన పూర్తి వివరాలు:విశాఖపట్నం నుంచి ఎఫ్‌వై-2122 వెర్సస్ ఎఫ్‌వై-22-23. ఎయిర్‌క్రాఫ్ట్ మూవ్‌మెంట్స్‌లో భాగంగా14,852ఎయిర్‌క్రాఫ్ట్‌ల ద్వారాఎఫ్‌వై 22-23లో 20961గా ఉండగా, ఈ రెండింటి వ్యత్యాసం 6109గా ఉంది ఎఫ్‌వై 21-22లో 41.13 శాతం ఉంది.దీనిలో భాగంగా ఎఫ్‌వై 21-22 విమానప్రయాణికులు 1610483, ఎఫ్‌వై-22-23లో 2498454కాగా వీటి వ్యత్యాసం 887971గా ఉంది. దీని వ్యత్యాసం 55.14 శాతంగా ఉందని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు.దీనిలో భాగంగా ఏప్రిల్‌లో ఎఫ్ఐ 21-22 డొమస్టిస్ 1238,ఇంటర్నేషనల్45, డొమస్టిక్ ఎఫ్‌వై 22-23 1722 మొత్తం 1767 మేలో ఎఫ్‌వై-2122 డొమెస్టిక్ 652, ఇంటర్నేషనల్ ఎఫ్‌వై 22-23 45, డొమస్టిక్ 1686 మొత్తం 1722 జూన్ ఎఫ్‌వై 21,22 592, మొత్తం 592, ఇంటర్నేషనల్ 43, డొమెస్టిక్ 1,826, మొత్తం1869, జూలైలోఎఫ్‌వై-2122లో డొమెస్టిక్‌లో 908 మొత్తం 908, ఎఫ్‌వై-22-23 ఇంటర్నేషనల్ 46, డొమెస్టిక్ 1599 మొత్తం1645, ఆగస్టు ఎఫ్‌వై 21,22 1,236 మొత్తం1236 ఎఫ్‌వై 22-23 ఇంటర్నేషనల్38, డొమస్టిక్ 1732, మొత్తం1770 సెప్టెంబర్ ఎఫ్‌వై-21-22 ఇంటర్నేషనల్ 1, మొత్తం 1235, ఎఫ్‌వై 22-23 ఇంటర్నేషనల్ 46,డొమస్టిక్1496, మొత్తం 1542, అక్టోబర్‌లో ఎఫ్‌వై-21-221 ఇంటర్నేషనల్ 1, డొమెస్టిక్1372, మొత్తం 1373, ఎఫ్‌వై 22-23 ఇంటర్నేషనల్47, డొమెస్టిక్ 1621, మొత్తం 1668. నవంబర్ ఎఫ్‌వై 21-22 ఇంటర్నేషనల్ 1, డొమెస్టిక్ 1552 మొత్తం 1553, ఎఫ్‌వై 22-23 ఇంటర్నేషనల్ 39, డొమెస్టిక్ 1553, మొత్తం1592, డిసెంబర్ ఎఫ్‌వై 21-22 ఇంటర్నేషనల్ 8, డొమెస్టిక్ 1688 మొత్తం1696, ఎఫ్‌వై 22-23 ఇంటర్నేషనల్ 44,డొమెస్టిక్ 1778, మొత్తం 1822, జనవరి ఎఫ్‌వై 21,-22 ఇంటర్నేషనల్ 0, డొమెస్టిక్ 1490, ఎఫ్‌వై 22-23 ఇంటర్నేషనల్ 48, డొమెస్టిక్ 1819 మొత్తరం 1867, మార్చి ఎఫ్‌వై 21-22 ఇంటర్నేషనల్ 29, డొమెస్టిక్ 1592, మొత్తం 1621, ఎఫ్‌వై 22-23ఇంటర్నేషనల్ 37, డొమెస్టిక్ 1979 మొత్తం 2016 కాగా ఎఫ్‌వై 21-22 ఇంటర్నేషనల్ 64, డొమెస్టిక్ 14788 మొత్తం 14,852, ఎఫ్‌వై 22-23 ఇంటర్నేషనల్ 506, డొమెస్టిక్ 20455 మొత్తం 20961గా విమానాశ్రయ అధికారులు తెలిపారు.

# ఆదర్శనీయుడు జ్యోతిరావు పూలే

**-టీడీపీ నాయకులు పల్లా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మంగళవారం టీడీపీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా ఆయన జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళలు అర్పించారు. ఈసందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయన వెనుకబడిన కులంలో పుట్టినప ్పటికీ ఎక్కడ కూడా వెనుకడుగు వేయకుండా బీసీల అభ్యున్నతికి కృషి చేశారని నేటి రోజుల్లోనే స్త్రీని కూడా సమానత్వం చూడాలని ఒక మంచి దృక్పథంతో స్త్రీల అభ్యున్నతికి కూడా కృషి చేశారని అటువంటి మహానీయుడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు కూడా స్త్రీలకు సమాన హక్కు మిగతా7లో

# రైతుల పొట్టకొడుతున్న మంత్రి గుడివాడ అమర్నాథ్

**-మంత్రి అండతోనే రెచ్చిపోతున్న కబ్జాదారులు-చేసిన అభివృద్ధి ఏమిటో మంత్రి అమర్నాథ్ చెప్పాలి -టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం -మాజీఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీఎమ్మెల్సీ కెఎస్ఎన్‌రాజు**

అనకాపల్లి , ఏప్రిల్ 11,ప్రభాతవార్త

13 వేల మంది రైతుల పొట్టకొడుతున్న ఘనత మంత్రి గుడివాడ అమర్నాథ్‌కే దక్కుతుందని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గానికి ఒక శాపంగా మారారని మిగతా7లో

# లాలంకోడూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

**-యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు**



విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం లాలంకోడూరు సచివాలయం పరిధి రామచంద్రాపురం, లాలంకోడూరు గ్రామలలో ఎలమంచిలి శాసనసభ్యులు యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు) , యువ నాయకులు యు.సుకుమార్‌వర్మ (తేజ) గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ ్ల పరిపాలనలో సంక్షేమ పథకాలు లబ్ధి గురించి వివరిస్తూ ఇంకా మీకు అర్హత వుండి ఏమైన పథకాలు రాలేదా అని అడిగి తెలుసుకుని ప్రభుత్వ అధికారులను తక్షణమే వారి సమస్యలను పరిష్కరించవలసినదిగా అదేశించారు. ఈకార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్ ్స ను చిరుకానుకగా వాలంటీర్లకు తేజ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొన్న డీప్యూటీ సీఎం బూడి



7లో



# ఈపీడీసీఎల్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలు

**ఈపీడిసిఎల్ సిఎండి కె సంతోషరావు**



విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఈపీడీసీఎల్ సిఎండి కె సంతోషరావు పూలే 196వ జయంతి కార్యక్రమాలు మిగతా7లో



# నగరంలో వీధి దీపాల నిర్వహణపై ఫిర్యాదులు అందకూడదు

**-నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**

**-ఎలక్ట్రికల్ విభాగం అధికారులతో సమీక్షించిన మేయర్**



విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

నగరంలో వీధి దీపాలు అన్ని వెలిగేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గొలగాని మిగతా7లో

# అన్ని విధాల అభివృద్ధి చేయాలనే ఉన్నతమైన లక్ష్యం కలిగిన నేత బూడి





విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గానికి ఎనలేని సేవలు అందిస్తున్న బూడి ముత్యాలనాయుడు మిగతా7లో

# వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సింగరేణి డైరెక్టర్లు

**-తెలంగాణా ప్రభుత్వ ఆదేశాలతో విశాఖ చేరుకున్న ప్రతినిధులు -ఈవోఐ సాధ్యాసాధ్యాల్ని పరిశీలించనున్న బృందం-మార్కెటింగ్ అధికారులతో భేటీ**




విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

తెలంగాణాలోని సింగరేణి అధికారులు విశాఖ స్టీల్‌ప్లాంట్ కు విచ్చేశారు. బృందం రావడం మొదలవ్వడంతో భవిష్యత్తులో స్టీల్‌ప్లాంట్ పరిస్థితి ఆశాజనకంగా ఉంటుందా మిగతా7లో



మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా 59వ వార్డు హిమాయల్‌నగర్‌లో పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన ఏపి ఎంఎస్‌ఎంఈ డిసి చైర్మన్ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తదితరులు ( విశాఖపట్నం-ప్రభాతవార్త)

# పెదతీనార్లలో మెగా కంటి వైద్య శిబిరం



నక్కపల్లి, ఏఫ్రిల్ 11 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం పెదతీనార్ల గ్రామపంచాయితీ సర్పంచ్ మైల పల్లిసూర్యారావు, ఎంపీటీసీమేరుగునాగేశ్వరరావు అలాగే డాక్టర్‌తేజ అంజు కంటివైద్యశిబిరం ఆధ్వర్యంలో మంగళవారంఉదయం ఎంపిపిపాఠశాల వద్ద మెగాకంటి వైద్యశిబిరం నిర్వహించారు. 100మందికిపైగా కంటిపరీక్షలనిర్వహించిన ఈవైద్యశిబిరంలో 19మందికి ఆపరేషన్లు అవసరంగా గుర్తించి కాకినాడ అంజుకంటఆసుపత్రికి తరలించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మైలపల్లిశ్రీనివాస్ సుబ్బలక్ష్మిఎంపీటీసి మేరుగునాగేశ్వరరావు, కాకినాడ అంజుఆసుపత్రి డాక్టర్ శ్రద్ధ, స్వావివందన తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార భరోసాను 20వేలకు పెంచాలి

## రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరయ్య



నక్కపల్లి, ఏఫ్రిల్ 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సముద్రంపై అలాగే కాలువలపై చెరువులమీద చేపలు పట్టుకుని జీవనసాగిస్తున్న 14 ఉపకులాలకు సంభంధించిన మత్స్యకారులకు కనీసం మత్స్యకారభరోసాక్రింద ఒక్కొక్క కుటుంబానికి రెండునెలలకు సరిపడా నెలకు రూ10వేలు వంతున రెండునెలలకరూ20వేలు ఇవ్వాలని ఆంధ్రమత్స్యకార జేఏసి రాష్ట్రఅధ్యక్షులు కంబాలఅమ్మోరయ్య డిమాండచేసారు. ఈసంధర్భంగా కంబాలఅమ్మోరియ్య మాట్లాడుతూ మత్స్యసంపద మత్స్యకారుల వలనాశనం కాలేదని ప్రభుత్వాలు అభివృద్ధిపేరిట పారిశ్రామికవేత్తలకు ఒప్పందం కుదుర్చుకుని ఏర్పాటుచేసిన రసాయనిక పరిశ్రమల వల్ల మత్స్యసంపద నాశనం చెందుతున్నట్లు చెప్పారు ఇతరకులాలవారు మావృత్తిని అడ్డుపెట్టుకుని మామత్స్యశాఖలో సబ్సిడీలోన్లు పొంది లక్షలకోటుపెట్టి మరబోట్లు పెట్టుకుని సముద్రంలో చేపపిల్లలు లేకుండా చేస్తున్నారని చెప్పారు. కనుకమత్స్యకారుల పొట్టకొట్టి మమ్మల్ని గ్రామాల్లో వదిలి అన్నమో రామచంద్రా అని మామత్స్యకారుకుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు. ఏప్రభుత్వం వచ్చినా వారికి ఇష్టం వచ్చిన హామీలుఇచ్చి మావలస పేద అమాయక మత్స్యకారులను మభ్యపెట్టి ఓట్లువేయించుకుని మాకు ఇచ్చిఏహామీలను నెరవేర్చకుండా కనీసం మాపూర్వీకుల నుండి పోరాడుతున్న ఎస్టీజాబితా డిమాండ్‌ననెరవేర్చడంలేదని తెలిపారు. ప్రస్తుతం మామత్స్యకారభరోసాను 20వేలకు పెంఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆంధ్రమత్స్యకార జేఏసి రాష్ట్రఅధ్యక్షులు కంబాలఅమ్మోరయ్యఈసంధర్భంగా తెలియచేసారు.

# టిడిపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



పాయకరావుపేట, ఏ ఫ్రిల్ 11 ప్రభాతవార్త

పాయకరావుపేట టిడిపిమండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు ఆధ్వర్యంలో పార్టీనాయకుల కార్యకర్తల సమక్షంలో మంగళవారం జ్యోతిరావుపూలే 196వ జయంతివేడుకలు ఘనంగ నిర్వహిం చారు. మహాత్మాజ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి వందనసమర్పణ గావించారు. టిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు జ్యోతిరావుపూలే సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఈగలసూర్యనారాయణ, పల్లావిలి యంకేరి, సూరాసుబ్రహ్మణ్యం ,చింతకాయలరాం బాబు, చిరుకూరిపేర్రాజు, బొందుకాశీవి శ్వనాథం, జూరెడ్డిప్రసాద్, గుల్లానాగరాజు, వేములపూడిఅప్పారావు, మలిపెద్దివెంకటరమణ, పెదిరెడ్డిపండు, పెన్నింటిసూరిబాబు, గంపలరాజు, దొంగలశ్రీను, దువ్విశ్రీను, బంగారిలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమచెరువుల త్రవ్వకం దారులకు తహాశీల్దార్ హెచ్చరిక

## చెరువుల త్రవ్వకానికి పర్మిషన్ ఎవరు ఇచ్చారో రికార్డులు తీసుకురండి

## అక్రమ చెరువు తవ్వకాలపై పట్టించుకోని పిషరీస్ అధికారులు

వార్త ప్రభావం



పాయకరావుపేట, ఏఫ్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలో నామవరం రెవెన్యూపరిధిలో సుమారు 5ఎకరాలు పంటభూమిని ఎలాంటఅను మతులు లేకుండా చేపల చెరువుల త్రవ్వడంపై తహసిల్ధార్ జయప్రకాష్ సంభందితరైతులకు వార్నింగ్ ఇచ్చారు. ప్రభాతవార్తలో పచ్చనిపంటపొలాలకు తూట్లు ,,నామవరంలోఅక్రమచెరువుల త్రవ్వకం అనేపేరుతో వార్తాకధనం ప్రచురించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన తహసిల్ధార్ జయప్రకాష్ మంగళవారం స్థానిక రెవెన్యూసిబ్బందితో వెళ్ళినామవరం రెవెన్యూపరిధిలోని చెరువులను పరిశీలించారు. అనంతరం చెరువును త్రవ్విన ౖతులతో మాట్లాడుతూ చెరువు త్రవ్వకాలకు పర్మిషన్‌లు ఎవరిచ్చారని పర్మిషన్‌లలేకుండా చెరువులు ఎందుకు త్రవ్వారని రైతులను హెచ్చరించారు. తక్షణం చెరువుభూములకసంభందించిన రికార్డులను తీసుకురావాలని ఆదేశించారు. ఈసంధర్భంగా తహసిల్ధార్‌జయప్రకాష్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ చెరువు రికార్డులను పరిశీలించిన అనంతరం చెరువులకుపరిషన్‌లు లేకపోతే చెరువు త్రవ్వకందారులపై శీఘ్రంగా చర్య తీసుకుంటామని చెప్పారు. కాగా అక్రమచెరువుల త్రవ్వకంపై పిషరీస్ ఎడి విజయకృష్ణను ప్రభాతవార్త ఫోన్‌ద్వారాఅక్రమచెరువుల త్రవ్వకంపై వివరణ కోరగా నామవరంలో చెరువుల త్రవ్వకాలకు తాము ఎటువంటపర్మిషన్‌లు ఇవ్వలేదని చెరువులు త్రవ్విన రైతులకు నోటీసులు జారీచేస్థామని చెప్పారుకాగా మండలంలో అనేక మంది రైతులు అక్రమచెరువులు త్రవ్వుతున్నారన్న విషయంపిషరీస్ ఏడి దృష్టికి తీసుకువెళ్ళగా కొంతమంది చెరువుల త్రవ్వకానికి పర్మిషన్‌లపెట్టుకున్నారని వారికి ఇంకా పర్మిషన్‌లు ఇవ్వలేదని చెప్పారు. పర్మిషన్‌లు ఇవ్వకుండాచెరువులు ఎలా త్రవ్వారని వాటిలో చేప రొయ్యల క్రాఫ్ ఎలా వేసారని ప్రభాతవార్తప్రశ్నించగా అటువంటి వారికి కూడా నోటీసులు ఇస్థామని చెప్పారు. ఇదిలా ఉంటే పాయకరావుపేట మండలంలో నామవరం గ్రామంతోపాటు అనేక గ్రామాలలో ఇష్టంవచ్చినట్లుగా అక్రమంగా చెరువులు త్రవ్వుతుంటే పిషరీస్ అధికారులు చోద్యం చూస్తున్నారు. చెరువుల త్రవ్వకందారులు నుంచి ఎకరానికి కొంత ఎమౌంట్ చొప్పునరేట్ పిక్సుచేసుకుని లక్షలరుపాయలు అక్రమంగా చెరువులు త్రవ్వుతున్న రైతులనుంచిదండుకుంటున్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి అక్రమంగా చెరువునత్రవ్విన రైతులకు పిషరీస్ డిఫార్టుమెంటు నోటీసులు జారీచేసి చేతులు దులుపుకుంటుందినోటీసులు జారీచేసిన తరువాత కూడా చెరువుల అక్రమంగా త్రవ్వితే క్రిమినల్ కేసులుకూడా పెట్టవచ్చు. అయితే పిషరీస్ అధికారులు ఇప్పటివరకూ అక్రమచెరువుల త్రవ్వకందారులపెక్రిమినల్‌కేసులు పెట్టిన సంధర్భాలు ఏమీలేనట్లు తెలిసింది. ఈచెరువుల వల్ల పచ్చపంటపొలాలు బీడుభూములుగా మారిపోతున్నాయి. పిషరీస్ తదితర అధికారుల అవినీతివల్లఅనేకమంది రైతుల భూములు ఎందుకూ పనికిరాకుండా పోవడంతో వీదిన పడిపోతున్నారుఇలాంటి రైతులపట్ల అధికారులకు కనీస కనికరం లేకపోవడం విచారకరం.

# ఉత్తరాంధ్రా వైసిపి కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని కలిసిన పాయకరావుపేట వైసిపి నేతలు

## పలు సమస్యలు అభివృద్ధి పనులపై చర్చ



పాయకరావుపేట, ఏఫ్రిల్ 11 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా వైసిపి ప్రాంతీయ కోఆర్డినేటర్ వైవిసుబ్బారెడ్డిని విశాఖపట్నంలో జెడ్పీటిసి లంకసూరిబాబుమార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ గూటూరుశ్రీనివాస్, మండలపార్టీఅధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు ఆధ్వర్యంలోపలువురు వైసిపి నాయకులు కలిసారు. ఈసంధర్భంగా పాయకరావుపేట మెయిన్‌రోడ్డు, పలఅభివృద్ధికార్యక్రమాలు సమస్యలపై చర్చించారు. పాయకరావుపేట అభివృద్ధికి అన్నివిధాల సహకరిస్థామవైవిసుబ్బారెడ్డి వైసిపి నేతలకు హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపినాయకులు ఇసరపుతాతారావుమణికంఠస్వామి, ధనిశెట్టిబుజ్జి, కాదారామకృష్ణ, గోసలకృష్ణ, కేశనకుర్తిసత్తిబాబు, వేమగిరిలక్ష్మణరావుశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభూ శ్రీ విఘ్నేశ్వరాలయంలో లక్ష్మీగణపతి హోమం



చోడవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో సంకటహర సామూహిక శ్రీ లక్ష్మీగణతి హోమం నిర్వహించారు. పంచామృతభిషేకం మరియు భక్తులకు అన్న సమారధన బాటసారులకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం చైన్మన్ మరియు ధర్మకర్తల మండలి మరియు కార్యనిర్వహణాధికారి భక్తులు సేవకులు వరాళాదాతలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి ఈ పూజలు జరిపించారు.

# దూరదర్శన్ విలేకరిపై దాడి..

## ఖండించిన ఏపీయూడబ్ల్యూజే



నర్సీపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కేంద్రంలో దూరదర్శన్ టీవీ చానల్ విలేకరిగా పనిచేస్తున్న శ్రీనివాస్‌పై జరిగిన దాడిని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సీహెచ్‌బీఎల్ స్వామి, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఉదయం అనకాపల్లి జర్నలిస్టులు ఈ దాడి ఘటనను నిరసిస్తూ అనకాపల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట బైటాయించారు. అనంతరం సీఐ మోహనరావుకు ఫిర్యాదు చేశారు. కొత్తూరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న వ్యవహారాలపై కొన్ని ప్రధాన పత్రికలలో వస్తున్న వార్తలు శ్రీనివాస్ రాయిస్తున్నాడనే అనుమానంతో బీశెట్టి జగన్ తన అనుచరులతో ఈ దాడికి పాల్పడ్డాడని ఆరోపించారు. దాడికి పాల్పడిన జగన్ అతని అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దూరదర్శన్ విలేకరిపై జరిగిన భౌతిక దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అగ్నిబాధితులకు ప్రభుత్వం నిత్యావసర సరుకులు

## పంపిణీ చేసిన ఎంపిపి బడుగురమేష్, తహాశీల్దార్ తిరుమలరావు



కొయ్యూరు, ఏప్రిల్11, ప్రభాతవార్త

మండలంలోని పెదమాకవరం పంచాయితీ, గానుగుల గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో మూడిళ్లుకాలిపోయి మూడు కుటుంబాలు నిరాశ్రయులవడంతో మంగళవారం బాధితకుటుంబాలకు ప్రభుత్వం తరపున నిత్యావసర సరుకులు పంపిణీచేసారు. ఎంపిపి బడుగురమేష్‌బాబు ముఖ్యఅతిధిగా, తహాశీల్దార్ తిరుమలరావు ఆధ్వర్యంలో విఆర్వోలు పండయ్య, రత్నం, పంచాయితీపెద్దలు సమక్షంలో ఈ నిత్యావసరసరుకులు అందజేసారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్‌బాబు మాట్లాడుతూ–ప్రభుత్వం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25వేలు చొప్పున రూ.75వేలు మంజూరైన విషయాన్ని గుర్తుచేసారు. కాగా అగ్నిప్రమాదాల నేపధ్యంలో అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# జోరుగా..గ్రామాల్లో వైసిపి నేతలు హుషారుగా..!

## పలకజీడి, కొత్తపల్లిలో జగనన్న మా భవిష్యత్.. మా నమ్మకం




కొయ్యూరు, ఏప్రిల్11, ప్రభాతవార్త

వైసిపిఅధినేత, సిఎం జగన్ పిలుపుమేరకు గతకొ ద్దిరోజులుగా మండలవైసిపినేతలు ఎంపిపి బడుగుర మేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబా బులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ నేతత్వంలో ఎవరికివారుగా వేర్వేరుగా గ్రామాల్లో 'జగనన్న మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్ర మాలను జోరుగా, హుషారుగా నిర్వహిస్తున్నారు. ఇవదులోభాగంగా మంగళవారం మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ పలకజీడిలో సర్పంచ్ దడాలరమేష్, కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు నేతృత్వంలోనూ, అంతాడ పంచాయితీ కొత్తపల్లిలో చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, డైరెక్టర్ అచ్యుత్, స్థానిక సర్పంచ్ సుర్లచంద్రరావు నేతృత్వంలోనూ జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేర్వేరుచోట్ల జరిగిన ఈ కార్యక్రమాల్లో ఇంటింటికివెళ్లిన వైసిపినేతలు వైసిపిపాలనను ప్రజలకు వివరించారు. అలాగే ప్రతిగడపలో అలాగే మా నమ్మకం నువ్వేజగన్ స్టిక్కర్లను అంటించారు. 2024 ఎన్నికల్లో సిఎంగా మరలా జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు.

# 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిందే!

## గిరిజనేతరుల ఆక్రమణలు తొలగించాలి : ఆదివాసీ జెఎసి



కొయ్యూరు, ఏప్రిల్11, ప్రభాతవార్త

ఐదోషెడ్యూలు ప్రాంతంలో 1/70చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాల్సిన బాధ్యత సంభంధిత అధికారులపై ఉందని ఆదివాసీజెఎసినేతలు అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళిఅర్పించిన ఆదివాసీజెఎసి మండల ప్రతినిధులు మాకాడ బూర్గులయ్య, సాసుంవాణ శ్రీప్రకాష్, కాకరచిన్నారావు, పిట్టలరాజుబాబు తదితరులు మాట్లాడుతూ–ఐదోషెడ్యూలు ప్రాంతంలో 1/70చట్టం అమల్లో ఉండగా గిరిజనుల భూములను గిరిజనేతరులు ఆక్రమించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎటువంటి హక్కు లేనటువంటి గిరిజనేతరులకు భూములపై పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరుచేయడం వెనక ఆంతర్యమేమిటన్నారు. మండలంలోని రావణాపల్లి, సింగవరం, రేవళ్ల తదితర గ్రామాల్లో కొంతమంది గిరిజనులభూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారని గుర్తుచేసారు. ఒకవైపు చట్టాలు, హక్కులు అమలుకొరకు గిరిజనులు ఆందోళనచేస్తుంటే మరవైపు వారి హక్కులు, చట్టాలకు తూట్లు పడుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా 1/70చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని, లేదంటే గిరిజనులు పెద్దఎత్తున ఆందోళనలకు దిగకతప్పదని హెచ్చరించారు.

# కుమ్మేసింది..కుదిపేసింది..!

## మండలకేంద్రంలో ఈదురుగాలులు, ఉరుములతో భారీవర్షం



కొయ్యూరు, ఏప్రిల్11, ప్రభాతవార్త

ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులుతో కూడిన భారీవర్షం కుమ్మేసి, మంగళవారం మండలకేంద్రంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలను కుదుపేసింది. మంగళవారం మధ్యాహ్నంవరకు తీవ్రమైన ఎండతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరి అయిపోయిన ప్రజలు అటుపై అకస్మాత్తుగా మారిపోయిన వాతావరణాన్ని చూసి బెంబేలెత్తిపోయారు. సుమారు గంటపాటు మండలకేంద్రంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీవర్షం కురిసింది. కొన్ని ఇళ్లపైకప్పులు ఎగిరిపోయాయి. అక్కడక్కడ రహదారులకు అడ్డంగా చెట్లుపడి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే జీడిమామిడిఫలసాయం నేలరాలిపోయి రైతులు విచారానికి గురయ్యారు. సుమారు గంటపాటు జనజీవనం పూర్తిగా స్థంభించి పోయింది.

# అగ్నిబాధితులకు తోడుగా లోకులగాంధీ ట్రస్టు



కొయ్యూరు, ఏప్రిల్11, ప్రభాతవార్త

మండలంలోని పెదమాకవరం పంచాయితీ, గానుగుల అగ్నిబాధితులకు ది తోడు లోకులగాంధీ ట్రస్టు ద్వారా మంగళవారం నిత్యావసరసరుకులు పంపిణీ చేసారు. గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో పూరిళ్లు కాలిపోయి మూడు కుటుంబాలు నిరాశ్రయులుగా మారిన విషయం తెలిసిందే. ఈ విషయమై స్పందించిన తోడు ట్రస్టు జనరల్‌సెక్రటరీ మఠంమురళీకృష్ణ, ట్రస్టు గౌరవాధ్యక్షులు లోకులకిరణ్‌మాస్టారు, సభ్యులు అచ్యుతవాణి, సోభాస్, బిజెపి మండలాధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు తదితరులు గానుగుల అగ్నిబాధితులవద్దకు వెళ్లి నిత్యావసరసరుకులు అందజేసారు. అలాగే ప్రభుత్వం ద్వారా తగుసాయం అందించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు ట్రస్టుసభ్యులు భరోసానిచ్చారు.

# ఘనంగా మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి

పెందుర్తి ప్రభాతవార్త –



మహత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జీవీఎంసి 95వ వార్డులో అదే విధంగా 98 వార్డు పాత అడవివరం బి.సి.గురుకుల పాఠశాల లో ప్రిన్సిపల్ దాసరి సత్యారావు ,కృష్ణరాయపురంలో 95వార్డు కార్పోరేటర్ ముమ్మన దేముడు ,మహత్మాజ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన స్మృతికి నివాళులర్పించారు. జీవీఎంసి 95వార్డు కార్పోరేటర్ ముమ్మన దేముడు ,కార్పోరేటర్ మాట్లడుతూ భారత తోలి సామాజిక అసమానతుల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన గోప్ప సంఘసంస్కర్త మహత్మాజ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వై,యస్.ఆర్ కాంగ్రెస్ పార్టి నాయకలు అంగటి సూరిబాబు ,పెంటయ్య ,దాలాయి శ్రీను, ఆబోతు నాయుడు ,అప్పారావు ,శివ, గంగరాజు, లక్ష్మణరావు, తదితరలు పాల్గోన్నారు.

# స్వరూపానందేంద్రనకు కలిసిన బీజేపి ఎంపి జీవీఎల్



పెందుర్తి ప్రభాతవార్త –

రాజ్యసభ సభ్యులు ,భారతీయ జనతా పార్టినేత జీవీఎల్ నర్సింహారావు మంగళవారము విశాఖ శ్రీశారదాపీఠాన్ని సందర్శించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్రను ,ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రలను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. రాజశ్యామలా అమ్మవారి వైశిష్ట్యం గురించి జీవీఎల్ పీఠాధిపతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గంగా పుష్కరాల్లో పాల్గోనాలని కేంద్ర ప్రభుత్వం తరపున ఆహ్వానించారు. ప్రధాని కార్యాలయంతో పాటు ఉత్తరాప్రదేశ్ ప్రభుత్వం తన సూచనలను పరిగణలోకి తీసుకుని అనేక ఏర్పాట్లు చేపట్టిందని స్వరూపానందేంద్ర స్వామికి జీవీఎల్ వివరించారు. అలాగే శ్రీకాశీ తెలుగు సమితి తరపున గంగా పుష్కరాల నిర్వాహక కమిటీ తనను గౌరవాధ్యక్షునిగా ఎన్నుకుని విశేషంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. గంగా పుష్కరాలు సమయంలో ఏప్రిల్ 22వ తేది నుండి మే 3వ తేది మధ్య వారణాసి విచ్చేయాలని పీఠాధిపతులును కోరారు. 12 రోజులపాటు సాగే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఏదో ఒక రోజు హాజరు కావాలని ఆహ్వానించారు. జీవీఎల్ ఆహ్వానానికి స్వరూపానందేంద్ర స్వామి సానుకూలంగా స్పందించారు.

# 12వ వార్డులో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ఆరిలోవ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు స్థానిక 12వ వార్డు ఆరిలోవలోవైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షులు కన్నెటీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆలోచనలుసిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శమని మహాత్మా జ్యోతిరావు పూలే సమాజికఅసమానతలను చేదించిన మహ మనిషని, పూలే దంపతులు చేసిన కృషి ఎనలేనిదనికొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, నాగం మోహన్, రొంగలి శ్రీను, ఎం. కిషోర్‌రెడ్డి,ఎస్. ప్రసాద్ పాల్గొన్నారు.

# వంశీకృష్ణ చేతుల మీదుగా మహా అన్నసంతర్పణ



ఆరిలోవ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు సంజీవ్‌నగర్ కాలనీలో ఉన్న రామాలయం వార్షికోత్సవసందర్భంగా మంగళవారం నెహ్రూ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలోమహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ సి.హెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరై ఆయన చేతుల మీదుగఅన్నసంతర్పణ కార్యక్రమం ప్రారంభించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు సుబ్బరాజు, నల్ల రవికుమార్, గ్రామ సంఘం సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి



జగదాంబ, ఏప్రిల్ 11,ప్రభాతవార్త

రాజ్యాధికారం కోసం బిసిలు అణగారిన వర్గాలు పోరాటం చేయాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్, బిసి నాయకులు కర్రి ఆదిబాబు పేర్కొన్నారు. మంగళవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో విశాఖ జిల్లాకోర్టు బిసి న్యాయవాదులు గుడేపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావుపూలే 196వ జయంతోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. ముందుగా వారు జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి చెందని వారిని అభివృద్ధిచెందేలా మనం కృషి చేయాలన్నారు. డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ కూడా మహాత్మాజ్యోతిరావుపూలేను గురువుగా భావించేవారన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును అమ్ముకోరాదని, వినియోగించుకోవాలన్నారు. రాజకీయ సాంఘిక సమానత్వంతోపాటు రాజా ్యధికారం తీసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో కనీసం 70 స్థానాలైనా సాధిస్తే అది మన విజయంగా భావించాలన్నారు. గెలుపు, ఓటములు తప్పవని, పోటీచేసే ప్రతి ఒక్కరు గెలవరన్న నిజాన్ని తెల్సుకుని, గట్టిపోటీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నర్రావెంకటరమణ, విశాఖజిల్లా బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పైలా శ్రీనివాసరావు, న్యాయవాదులు నమ్మి సన్యాసిరావు, సుబ్బారావు, రాజారావు,కొణతాల అనీల్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు పునరంకితమవ్వాలి

## -జిల్లా సంఘం అధ్యక్షుడు డబ్బీరు కుమారస్వామి



జగదాంబ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మహాత్మాజ్యోతిరావుపూలే బడుగు బలహీన వర్గాలు, మహిలల అభ్యున్నతికిచేసిన కృషి అమోఘమైనదని జాతీయబిసి సంక్షేమ సంఘం నేతలు కొనియాడారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం నేతలుకొనియాడారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం విశాఖజిల్లాకమిటి జిల్లా అధ్యక్షులు డబ్బీర్‌కుమారస్వామి ఆధ్వర్యంలో జిల్లాకోర్టుసమీపంలో గల జ్యోతిరావుపూలే విగ్రహం వద్దపూలే వర్థంతి కార్యక్రమను నిర్వహించారు. ముందుగా పూలే విగ్రహానికి సంఘం నేతలు పూలమాలలు వేసి పాలాభిషేకంచేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగాజాతీయ బిసి సంక్షేమ సంఘం నేతలు డబ్బీర్‌కుమార్‌స్వామి , వారణాసి అన్నాజీరావులుమాట్లాడుతూ పూలే దేశానికిచేసిన సేవలను ప్రశంసించారు. ఆనాడుపైలే చేసిన కృషి ఫలితంగానే నేడు బడుగు బలహీనవర్గాలవారు ఉన్నత స్థాయికి చేరుకోగలిగారన్నారు. మహిళలు విద్యనభ్యసించే విధంగా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు పూలే చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయబిసి సంక్షేమ సంఘం విశాఖజిల్ల యువజన విభాగం అధ్యక్షులు ఉద్దండరావు, వెంకటగిరి, యువజన మహిళా విభాగం జిల్లా ప్రధానకార్యదర్శి ఆశపు శిరీష, నవీన్‌కోణాల, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి

## -బలహీన వర్గాలకు అండగా నిలిచిన జ్యోతీరావు పూలే



జగదాంబ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారాజిల్లాలోనివ్యవసాయ కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించా డని, ఆయనతండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడన్నారు. కాలక్రమేణా పీష్వా పరిపాలనా కాలంలో పూలవ్యాపారం చేయడంవల్ల వారిఇంటిపేరు పూలేగా మారుపచెందిందని దళితసేన రాష్ట్ర నాయకులు పాల్తేటి పెంటారావు, గొల్లమాల అప్పారావు పేర్కొన్నారు. జ్యోతిరావుపూలే చిన్నపుడే మాన వహక్కుల ప్రాధమికసూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించారన్నారు. ఈ బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచిన మహోన్నతుడు జ్యోతిరావుపొలే ఈఅని కొనియాడారు. ఈకార్యక్రమంలో దళితసేన రాష్ట్ర అధ్యక్షురాలు నక్కెళ్ళనాగమణి, దళితసేన సిటి కన్వీనర్ గొల్లమాల మీణా, సిటిప్రెసిడెంట్ పుచ్చాకామేశ్వరరావు, వైస్‌ప్రెసిడెంట్ తాడిఊడి సీతారార్, సిటి మాజీ ప్రెసిడెంటక్కఆరకర శ్రీనివాసరావు, , సిటిసెక్రటరీ పట్నాలఝాన్సీరాణి, సిటిజనరల్ సెక్రటరీ చింత మల్లిఖార్జునరావు, సిటి కోశాధికారి లంకారామారావు, రాంజీ అభ్యుదయ సేవా సంఘం కార్యవర్గం, ఎస్ గోపి హ్యూమన్‌రైట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



అరకులోయ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల జాతీయ సేవా పధకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి పూల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు జ్యోతిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ కుల వివక్షతను, అంటరానితనంను రూపుమాపేందుకు సత్యశోధక సమాజం స్థాపించిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ కె.పద్మలత, పి.చలపతిరావు మాట్లాడుతూ పూలే గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం జీవితాన్ని దారపోసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు, డా.కె.పుష్పరాజు, జి.సుజాత, పి.సుందరిరాణి, ఎవిఆర్ ప్రసాదరావు, ఎన్.నాగేశ్వరరావు, బి.గురయ్య, ఎం.అనితాకుమారి, గోవిందరాజు, ఎస్.రాజు, కె.గోపాలకృష్ణ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో ఇంటింటికి సంక్షేమ కాంతులు
### డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు




మాడుగుల, ఏప్రిల్11, ప్రభాతవార్త

సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనపై ప్రజలు అపారమైన విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం మాడుగులలో నిర్వహించిన జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి డోర్ స్టిక్కర్ అంటించి ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ రానున్న రోజుల్లో జగనన్నను దీవించాలని కోరారు. ఇదివరకు ఎన్నడు కనివిని ఎరగని రీతిలో సంక్షేమ ఫలాలు ప్రభుత్వ సేవలు అర్హుల చింతకే చేరుతుండడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం కలిగి ఉంటే మరో మారు ఆశీర్వదించాలనికోరారు. మాడుగులలో పార్టీ ప్రజాప్రతినిధులు గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ఉప ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు నేరుగా గృహాలను దర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్న అనంతరం సదరు ఇంటి వారి మద్దతుతో వారి-వారి ఇంటికి స్టిక్కర్ అతికించారు. వైసీపీ ప్రభుత్వం పట్ల నమ్మకం ఉన్న వారిని మద్దతుకోరి సెల్ ఫోన్ లకు స్టికర్ అతికించి, కరపత్రాలను అందించి ప్రతిపాదన పుస్తకంలో వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు ఎంపీపీ వి రామ ధర్మజ, బి.శ్రీనివాసరావు, సహకార సంఘ అధ్యక్షుడు పి వెంకట్రావు, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన యోధుడు జ్యోతీరావు పూలే
### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



సామాజిక న్యాయం కోసం, స్త్రీల హక్కుల కోసం, నిరంతరం పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కొనియాడారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకుని నేడు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పరిపాలన సాగుతుందని, ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నిరంతరం సామజిక అభ్యున్నతి కొరకు వైసీపీ ప్రభుత్వం సేవలందిస్తోందని జ్యోతిరావు పూలే 197వ జయంతి పురస్కరించుకుని మంగళవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతి రావు పూలే జయంతోత్సవ వేడుకలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని నాయకులతో కలసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే నిమ్న జాతుల అభ్యున్నతికి, స్త్రీ విద్య, వారి హక్కుల కోసం, నిమ్న జాతుల వారు ఆలయ ప్రవేశాల కోసం నిరంతరం పోరాడి ఫలితం సాధించిన వ్యక్తిగా కొనియాడారు. అలాగే బీసీ కులాల హక్కుల కోసం, రాజ్యాంగ హక్కుల కోసం రాజకీయపరమైన అభివృద్ధి కోసం ఆయన చేసిన పోరాట ఫలితమే నేడు ఆయ వర్గాలు ఫలితాలు అనుభవిస్తున్నాయని చెప్పారు. బీసీ అంటే బ్యాక్ బోన్ అని అలాంటివారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా బీసీల సంక్షేమానికి కృషి జరుగుతుందని మంత్రి చెప్పారు. మాడుగుల నియోజవర్గంలో కూడా బీసీలు గిరిజనులు హరిజనులు ఇతర వర్గాల వారు అభ్యున్నతికి వారి సంఖ్యామానికి కృషి చేస్తున్నామని ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రహదారులు రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని చెప్పారు. సమస్యను పరిశీలించి దానిని పరిష్కరించడమే తన లక్ష్యమని ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. త్వరలో గ్రామాల వారిగా మండలాల వారీగా సమాస ఏర్పాటు చేసి జరిగిన అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ఎం.పోలినాయుడు కూడా జ్యోతిరావు పూలే చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి ధర్మాజ, జెడ్పీటీసీ కే రమణమ్మ, సర్పంచ్ కళావతి, ఎంపీటీసీలు పి విజయలక్ష్మి, షేక్ ఉన్నుషా, మండల కన్వీనర్ బి శ్రీనివాసరావు, డైరీ డైరెక్టర్ సూర్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ కొండలరావు, వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చీడికాడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో మంత్రి ముత్యాలయుడు పాల్గొని నివాళులర్పించారు.

## కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

చోడవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



స్వయంభూ శ్రీ విగ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. 5వ రోజు మంగళవారం పశ్చిమగోదావరి జిల్లాకి భీమవరానికి చెందిన మద్దిరాల సుందర్రామయ్య కామేశ్వరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు కాకినాడకు చెందిన మద్దిరాల ప్రసాద్ ఆర్థికప్రోత్సాహంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దింతపలురు దాతలను అభినందించారు.



## ఘనంగా మోదమ్మ ఘటాల పండుగ

మాడుగుల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మాడుగుల మోదమాంబ కాలనీవాసులు మంగళవారం నిర్వహించిన ఘటాల పండుగ ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది కూడా ఈ కాలనీ వాసులు మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆ విధంగానే ఈ ఏడాది కూడా మంగళవారం సుమారు 300 ఘటాలతో మాడుగుల పురవీధుల్లో పండగ నిర్వహించి అమ్మవారి ఆలయానికి చేరారు. సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎంపీపీ రామధర్మజ, సర్పంచ్ కళావతి, ఎంపీటీసీలు పి విజయలక్ష్మి, ఉన్నీష, పలువురు వార్డు సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం కాలనీలో పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ పండుగ నిర్వహించారు.

## ఢిల్లీలో హత్యకు చోడవరం న్యాయవాదులు నిరసన

చోడవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



ఇటీవల ఢిల్లీలో న్యాయవాదిపై హత్యను నిరసిస్తూ మంగళవారం చోడవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. న్యాయవాదుల రక్షణకు అసెంబ్లీలో బిల్లు పెట్టి రక్షణ కల్పించవలసిందిగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల దేవిడ్ మాట్లాడుతూ ఒక కేసు గురించి వాదించినప్పుడు సాక్ష్యా సాక్ష్యాలు ద్వారా వాదించడం జరుగుతుందని అంతేగాని వ్యక్తిగతంగా ఏమి ఉండదని తెలిపారు. కావున రక్షణకు ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం సింహాచలం నాయుడు ఆర్ ఎస్ పి నాయుడు జి కృష్ణవేణి కె నళిని బి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధులు బహిష్కరిస్తున్నామని తెలిపారు.

## నిరంతర సంక్షేమ పాలకుడు జగన్ ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



గతంలో ఏ పాలకుడు చేయలేని విధంగా నిరంతరం సంక్షేమం కోసం అభివృద్ధి కోసం తపించే ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలో గల రోలుగుంట సచివాలయ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ.. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో కూడా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ప్రజల నుండి వచ్చిన వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత నేత్ర వైద్య శిబిరం

మాడుగుల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మాడుగుల మండలం కింతలి గ్రామంలో సంతబయలు వద్ద ఓం శాంతి వారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 102 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించగా, వారిలో 40 మందిని నేత్ర శస్త్ర చికిత్సలకై ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించనున్నారు. వారందరికీ శంకర్ ఫౌండేషన్ వారు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించి కంటి అద్దాలు అందజేస్తారు. శంకర్ ఫౌండేషన్ క్యాంపు అసిస్టెంట్ మేనేజర్ బి అప్పలసురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఓం శాంతి కార్యదర్శి అప్పన్న దొర డాక్టర్ హరి చందన, కంటి వెలుగు పిఎంఓ పి.నాగలక్ష్మి, సిబ్బంది

## హైడ్రో ప్రాజెక్ట్ మాకు వద్దు.. రైవాడ నీరు రైతులకే : మాడుగుల దేశం ఇన్‌చార్జ్ పివిజి కుమార్



మాడుగుల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పివిజి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అనంతగిరి మండలం, రేగులపాలెం గ్రామంలో ఉలవలగరువుని తన బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రైవాడ నీరు రైవాడ రైతులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదాని గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీకి 1,000 మెగావాట్ల హైడ్రో ప్రాజెక్టు అనంతగిరి మండలం, రేగులపాలెం గ్రామంలో, ఉలవలగరువులో 1000 మెగావాట్ల ప్రాజెక్ట్ పెట్టడంలో అంతర్యం ఏంటి అని ప్రశ్నించారు? దీనిలో ఎన్ని వందల కోట్లు తీసుకున్నారో? మీరు అక్కడ ప్రాజెక్టు పెట్టడం వల్ల సుమారు 1/2 టిఎంసీ ఆవిరి అయిన నీరు తీసుకుంటామని షరతులతో ఈ ప్రాజెక్టు తీసుకుంటారని తెలుస్తుందన్నారు. మరి మీరు 1/2 టిఎంసి పేరుతో, 1 టీఎంసీ తీసుకుంటారో, లేదంటే ఇంకా ఎక్కువ తీసుకుంటారో ఎవరికి తెలుసు. దాని వలన రైవాడ రిజర్వాయర్ కి వచ్చే నీరు తగ్గిపోతుంది కదా? రైతులకు నష్టం జరుగుతుంది కదా, ఒప్పందం ప్రకారం ఇంకా అదనంగా ఇవ్వవలసిన 6,000 ఎకరాలకి వేపాడ, కే కోటపాడు మండలాలకి కనీసం ఒక్క చుక్కనీరు కూడా ఇవ్వలేదన్నారు. అదే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పటికీ 10,000 మెగావాట్లు ఉన్న విద్యుత్తుని 20,000 మెగావాట్లుకీ పెంచి 24 గంటలు ప్రజలకి అందిస్తూ జగన్ ప్రభుత్వం వచ్చినప్పటికీ అప్పజెప్పారు. కానీ ఈ ప్రభుత్వం ప్రజలకి కనీసం కరెంటు ఇవ్వడంలో కూడా విఫలం అయింది. రైతుల పక్షపాతిని అని గొప్పలు చెప్పుకుంటున్న వైయస్సార్ నాయకులు రైతులను నట్టేట ముంచటానికి ఇలాంటి అడ్డగోలు ప్రాజెక్టులు తీసుకువస్తున్నారని ఇన్చార్జ్ పివిజి కుమార్ మండిపడ్డారు. ఇప్పటికే మీ పరిపాలన ప్రజలకి ముఖ్యంగా రైతులకు బాగా అర్థమైంది. ఇంకా ఎంతకాలం ఇలా మోసం చేస్తారు. మీ రోజులు దగ్గరపడ్డాయి. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఓటమి భయంతో ఇలాంటి తప్పులు మీద తప్పులు చేస్తూ ప్రజలకి దూరం అవుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు సభలకు వస్తున్న జన సందోహాన్ని చూసి మతులు భ్రమించి కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారనీ వ్యాఖ్యానించారు. ఇది మంచి పద్ధతి కాదు అని ఇప్పటికైనా బుద్ధిగా వ్యవహరించాలని పివిజి కుమార్ హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుని వెనకకు తీసుకోకపోతే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం అని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టును మాకు వద్దు అని మద్దతుగా ఇన్‌చార్జ్ పివిజి కుమార్, నాయకులతో, స్థానిక రైతులు, గ్రామస్తులతో కలిసి హైడ్రో ప్రాజెక్టు నిర్మిస్తామన్న స్థలం దగ్గర నీటిలో కూర్చొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతల పాత్రు నాయుడు, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షుడు జూరెడ్డి రాము, అనకాపల్లి జిల్లా పార్టీ ఉపధ్యక్షుడు చల్లా నానాజీ, యూనిట్ ఇంఛార్జి వెంకన్న దొర, నియోజకవర్గం బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమర బాబురావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బండారు రామారావు, రైతు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు, రెడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా సాంబమూర్తి, తమడానా ప్రసాద్, బాబ్జి, స్థానికులు పెదకోట మాజీ సర్పంచ్ జంప్రంగి దేముడు, పినకోట ఎంపీటీసీ జాకేరు అప్పల కొండ, సింహాచలం, ఈశ్వరరావు, ఆనంద్, చామంతుల బాలు, తామరబ్బ చిన్న, శంకర్, త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

చింతపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యా అవకాశాలు కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంతల సుబ్బారావు అన్నారు. మంగళవారం మండలం లోని మారుమూల ప్రాంతమైన బలపం పంచాయితీ కోరుకొండ గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంఘంలో బడుగు బలహీన వర్గాల వారికి అభ్యున్నత కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవవలసిన అవసరం ఉందన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు కిలో చిరంజీవి జీకే వీధి మండల అధ్యక్షులు లకె వెంకటరమణ, చింతపల్లి మండల అధ్యక్షులు సాగిన కృష్ణ పడాల్, మాజీ సర్పంచ్ పాంగి పార్వతి, మాజీ ఎంపీటీసీ మర్రి గురుమూర్తి, సీనియర్ నాయకులు కాంతమ్మ, మాజీ సర్పంచులు రాజేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రా మోహన్, సింహాద్రి జోహారు వీరవరం బలపం కోరుకొండ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఈపీడీసిఎల్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలు

5వపేజీ తరువాయి...

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టరుల బి రమేష్ ప్రసాద్, ఎ వి వి సూర్యప్రతాప్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎండి మాట్లాడుతూ జీవితంలో అవమానాలకు కృంగిపోకుండా ధీటుగా ఎదుర్కొని అణగారిని కులాల అభ్యున్నతికి, ముఖ్యంగా స్త్రీ జనోద్ధరణకు విశేష సేవలు చేసి సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమన్నారు. జ్యోతిరావు ఫూలే మొట్టమొదటి మహాత్మ బిరుదాంకితుడన్నారు. స్త్రీలకు అక్షరాస్యత ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని పూలే నమ్మేవారని అందుకే ముందుగా తన భార్య కు విద్యనేర్పి ఆమె ద్వారా ఎంతోమంది మహిళలకు విద్య నేర్పేందుకు అవకాశం కల్పించారన్నారు. అటువంటి మహనీయుని జయంతి వేడుకలు జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు ఎ రవికుమార్, వి విజయలలిత, డి సుమన్‌కళ్యాణి, ఓ సింహాద్రి సి శ్రీనివాసమూర్తి , బి రామచంద్రప్రసాద్, ఎస్ మసిలామణి, ఎం రామకృష్ణ, కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో వీధి దీపాల నిర్వహణపై ఫిర్యాదులు అందకూడదు

5వపేజీ తరువాయి...

హరివెంకటకుమారి జీవీఎంసీ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ విభాగపు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె రెండవ జోన్ ఆరిలోవలో తమ క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు, ఉప కార్యనిర్వహణ ఇంజనీర్లు లక్ష్మోజి, సహాయక ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమాలలో నగరంలో వీధిలైట్లు, అన్ని సక్రమంగా వెలిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వీధిలైట్లపై ఫిర్యాదు లు లేకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని అందుకు ప్రత్యేకంగా వార్డుకు ఎమినిటీ కార్యదర్శిని జోను కు ఒక అసిస్టెంట్ ఇంజనీర్‌ను నియమించి ప్రతిరోజు వారి పరిశీలనో వీధిలైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. వీధిలైట్లు నిర్వహణపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. ప్రతినెల వీధిలైట్ల నిర్వహణ యొక్క లోటుపాట్లను వారి పరిధిలో ఉన్న వార్డు కార్పొరేటర్లకు తెలియపరిచి వారి నుంచి వీధిలైట్లు సక్రమంగా వెలుగతున్నట్లు సర్టిఫికేట్ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరంపై ఉన్న అభిమానంతో నగరాన్ని విద్యుత్ రంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని అందుకు తగ్గట్టుగా విద్యుత్ సక్రమంగా జరిగేటట్లు చూడవలసిన బాధ్యత మన మీదే ఉందని అధికారులు పరోక్షంగా హెచ్చరించారు.

## అన్ని విధాల అభివృద్ధి చేయాలనే ఉన్నతమైన లక్ష్యం కలిగిన నేత బూడి

5వపేజీ తరువాయి...

రాష్ట్రంలో మాడుగులను ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్గంలో మాడుగుల నుంచి ముత్యాలనాయుడు స్థానం సాధించి నేటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో నాయకులు మాట్లాడుతూ బూడి ముత్యాలనాయుడు రూపంలో ఈ స్థానం పొందుకోడం మాడుగుల చేసుకున్న అదృష్టమని ఉపముఖ్యమంత్రి స్థాయిలో ఉండి కూడా సొంత నియోజకవర్గం అభివృద్ధి కోసం తన సర్వ శక్తులు ఒడ్డుతున్నారని ఎంత ఎదిగా ఒదిగి ఉండటం అనే దానికి ముత్యాలనాయుడే నిదర్శనం అని ఉన్నత స్థాయిలో ఉండి కూడా సాధారణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు ముత్యాలనాయుడు అని కొనియాడారు.

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సింగరేణి డైరెక్టర్లు

5వపేజీ తరువాయి...

ఇదంతా రాజకీయ పరిణామాల ఊహాగానాల చర్చ అన్నది కూడా చర్చ జరుగుతోంది నాణ్యమైన ఉక్కుకు అంతర్జాతీయంగా పేరొందిన విశాఖ ఉక్కుపరిశ్రమ ఇటీవల మూలధన సేకరణ కోసం బిడ్‌లను ఆహ్వానించిన విషయం తెలిసిందే! ఈబిడ్డింగ్‌లో పాల్గొనేందుకు తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే నిర్ణయించారు. ఇందులో భాగంగా మంగళవారం విశాఖ ఉక్కు ప్లాంట్‌కు సింగరేణి ప్రతినిధులు బృందాన్ని పంపించారు. ప్రభుత్వ ఆదేశాలతో సింగరేణి కాలరీస్‌కు చెందిన ముగ్గురు డైరెక్టర్ల ప్రతినిధి బృందం మంగళవారం విశాఖకు చేరుకుంది. అయితే స్టీల్‌ప్లాంట్ సీఎండీ ఢిల్లీ పర్యటనకు వెళ్లడంతో కేవలం మార్కెటింగ్ శాఖకు సంబందించిన ఉన్నతాధికారులతో భేటీ కానున్నట్లు తెలుస్తోంది

### ఈవోఐ పరిశీలనకేనా?

సింగరేణి కాలరీస్‌తో జాయింట్ వెంచర్ కింద ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈవోఐ)సాధ్యాసాధ్యాల్ని ఈ బృందం పరిశీలిస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మూలధన సేకరణలో భాగంగా స్టీల్‌ప్లాంట్ ఉత ్పత్తుల్ని కొనుగోలు చేసేందుకు యాజమాన్యం నిర్వహిస్తున్న ప్రతిపాదనలు బిడ్డింగ్‌కు ఈనెల 15లోగా సమ్మతి తెలపాల్సి వుంది. ఈ క్రమంలోనే ఈవోఐ సాధ్యాసాధ్యాలు, స్టీల్‌ప్లాంట్ సేకరించదల్సిన నిధులు వాటిని సమకూర్చడం ద్వారా పొందే ఉత్పత్తులు తదితర వివరాలపై విశాఖ ఉక్కు పరి శ్రమ ఉన్నతాధి కారులతో చర్చలు జరిపేందుకు మాత్రమే సింగరేణి కాలరీస్ ప్రతినిధి బృందం విశాఖ చేరుకుందని తెలుస్తోంది.

## పది విద్యార్ధులకు సైన్సు ప్రశ్నాపత్రంపై అవగాహన పెంచండి
### -జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.వెంకటలక్ష్మమ్మ

అనకాపల్లి, ఏప్రిల్ 11,ప్రభాతవార్త

పది విద్యార్థులకు సైన్సు ప్రశ్నాపత్రంపై అవగాహన పెంచాలని జిల్లావిద్యాశాఖాధికారిణి ఎం.వెంకట లక్ష్మమ్మ మంగళవారం ఒకప్రకటనలో కోరారు. జిల్లాలో గల అన్ని స్కూల్ యాజమాన్యాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులవార్కి, ప్రిన్సిపాల్స్ కు, స్కూల్‌కరస్పాండెన్స్‌ల వారికి ప్రస్తుతం జరుగు తున్న పదో తరగతి సైన్స్ పరీక్షలో ఒకే ప్రశ్నాపత్రంలో ఫిజికల్ సైన్స్‌ప్రశ్నలు, బయోలాజికల్ సైన్స్ ప్రశ్నలు ముద్రిచబడ్డాయన్నారు. ఈ ప్రశ్నాపత్రంలో భాగం ఎ (పార్ట్-ఎ)లో ఫికల్ సైన్స్ ప్రశ్నలుక్రమ సంఖ్య 1 నుండి 16 వరకు, భాగంబి బయోలాజికల్ సైన్స్ ప్రశ్నలుక్రమ సంఖ్య 17 నుండి క్రమ సంఖ్య 33 వరకు ముద్రించబడినట్టు గుర్తించామన్నారు.

## బడుగు బలహీన వర్గాల అద్భుదయానికి పూలే సేవలు చిరస్మరణీయం

5వపేజీ తరువాయి...

కలెక్టర్ విశ్వనాథం, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యుదయానికి మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు నిర్వారామ కృషి ఫలితమే నేటి బడుగు జీవుల అభివృద్ధి ని కొనియాడారు. ఆ విధ్య మహిళా సాధికారిత, కుల వివక్షలపై తిరుగుబాటు బావుట ఎగరవేసి భారతదేశ సమాజంలో నిఖిడికృతమైన ఉన్న అజ్ఞానాన్ని పారద్రోలిన విజ్ఞాన జ్యోతి పూలే అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీనవ ర్గాల కొరకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు అనంతరం జీవీఎంసీ కమిషనర్ పి రాజాబాబు మాట్లాడుతూ గతంలో కుల రాకాసిలో విద్య కు నోచుకునే కుటుంబాలు అధికం గా ఉండేవని, చదువుతోనే మార్పు సాధ్యమని భావించి బడుగు బలహీన వర్గాలు తో పాటు స్త్రీ విద్యకు వారి సంక్షేమానికి బీజం నాటారన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే ఈ పుడమి ఉన్నంతవరకు చిరస ్మరణీయులేన్నారు. ఆనంతరం జాయింట్ కలెక్టర్ విశ్వనాథం మాట్లాడుతూ దేశంలో ప్రజలందరికీ సమాన న్యాయం అవసరమని భావించి అణగారిన వర్గాలకు చేయూత నందించారని జ్యోతిరావు పూలే ఆశయసాధనకై అందరము శ్రమిద్దామని పూలే ఆలోచనలు సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శమని పూలే విధానాలనుదేశం ఆచరిస్తుందని, బహుజన వర్గాలకై పూలే దంపతులు చేసిన కృషి అనలేదని కొనియాడారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ పితాని ప్రసాద్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ సభ్యులు పక్కి దివాకర్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, జోనల్ కమిషనర్ శివప్రసాద్, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీదేవి, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి

5వపేజీ తరువాయి...

కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆదారి ఆనంద్‌కుమార్ వై.వి సుబ్బారెడ్డితో కలిసి 20గడపలను సందర్శించి ప్రతి గృహ యజమానులను ఆప్యాయంగా పలకరించి వారికి జగనన్న ప్రభుత్వం ద్వారా అందుతున్న ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. ప్రభుత్వ పనితీరు పై ప్రశ్నావళి ద్వారా వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికలలో జగనన్న ప్రభుత్వంకు మద్దతు తెలపాలని కోరారు. ప్రతి గృహ యాజమాని సుబ్బారెడ్డికి ఆనంద్‌కుమార్‌తో నూ ఎంతో అప్యాయంగా స్వాగతం పలికారు. జగనన్న ప్రభుత్వం ద్వారా పొందుతున్న లబ్దిని వారే వివరించి, సంతోషంగా జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్ ను అతికించుకున్నారు. ఈకార్యక్రమంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పార్టీ నియోజకవర్గం పరిశీలకులు యస్ ఎ రహమాన్, స్టాండింగ్ కమిటి సభ్యులు పి వి సురేష్, జిల్లా ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ కలిదిండి బద్రినాథ్ కార్పొరేటరుల పుర్రే పూర్ణశ్రీ, ముర్రు వాణి, కొణతాల సుధా, గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ళ శివ గణేష్, మార్కెట కమిటి చైర్మన్ బి ఎస్ కృష్ణ, జెఎఎస్ కనీ ్వనర్లు పిల్ల కన్నబాబు, వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్, గులి గిందల కృష్ణ, ఆదారి శ్రీనివాసరావు, దొడ్డి కిరణ్, , భీశెట్టి గణేష్, ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీలా మాధవి, టెలికాం బోర్డు మెంబర్ సంతోష్, కనకమహాలక్ష్మీదేవస్థానం ట్రస్టీ మల్ల ధనలత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తోనంగి వెంకటరమణి, చుక్కా వరలక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు రేవల్లు సత్యనారాయణ, సోమాధుల సురేష్, దాడి సత్యనారాయణ, నమ్మి శ్రీను, అయితంశెట్టి గోపి, సురాడ అనుదీప్,గుడాల బాబురావు, సచివాలయం కనీ ్వనర్లు గృహ సారధులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు, యువత, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశాఖ వైసీపీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమాలు

5వపేజీ తరువాయి...

మహిళల కోసం పోరాటాల స్ఫూర్తిని తరువాత కొనసాగించిన వ్యక్తి జ్యోతి రావు పూలే ని ఆదర్శంగా తీసుకుని ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలకు 50శాతం పదవులు ఇచ్చిన వ్యక్తి సీఎం జగన్, బీసీల పట్ల మహిళపట్ల సీఎం జగన్ కి ఉన్న అవగాహనే ఈ రోజు సీఎంన మహిళ పక్షపాతి అని అంటున్నారు. రానున్న రోజుల్లో అందరూ సీఎం జగన్‌కి అండగా ఉండాలి. మా నమ్మకం నువ్వే, మా భవిష్యత్తు నువ్వే జగన్ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి అని అన్నారు. ఈకార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శాసన మండలి సభ్యులు పందుల రవీంద్ర బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ వరుదు కళ్యాణి శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, సమన్వయకర్త కె కె రాజు మాజీ శాసనసభ్యుల, చింతలపూడి వెంకటరామయ్య, నియోజకవర్గ పరిశీలకులు జి వెంకటేశ్వరరావు, చొక్కకుల వెంకటరావు, రాష్ట్ర, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు జాన్‌వెస్లీ, రాష్ట్ర బిసి కమిషనర్ సభ్యులు పక్కి దివాకర్, జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పల్లా చిన్నతల్లి, కె వి బాబా, ఆల్ఫాకృష్ణ, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, పార్టీ ముఖ్య నాయుకులు ఉడా రవి, అల్లంపల్లి రాజబాబు మంత్రి రాజశేఖర్, ఐహెచ్ ఫరూక్, ద్రోణంరాజు శ్రీవాత్సవ్ పేర్ల విజయచంద్ర నడింపల్లి కృష్ణరాజు, మొల్లి అప్పారావు, సతీష్ వర్మ , పేడాడ రమణికుమారి, జోనల్ ఇన్ చార్జులు సునీల్ మారుతి ప్రసాద్‌బి పద్మావతి జిల్లా అనుబంధ అధ్యక్షులు ఆడ్దాల కృపజ్యోతి అప్పన్న , బోని శివరామకృష్ణ, బొండా ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఆళ్ళ శంకరరావు, కార్పరేటర్స్ రెయ్యి వెంకటరమణ, అక్కరమాని రోహిణి , శశికల కోఆప్షన్ సభ్యులు ఎండీ షరీఫ్, సేన పతి అప్పారావు పార్టీ యతిరాజులు నాగేశ్వరరావు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పాలనకు జనం బ్రహ్మారధం

5వపేజీ తరువాయి..

ఆయన పలు అంశాలపై స్పందించారు. కార్యక్రమానికి ప్రజల్లో రోజురోజుకు మరింతలా ఆదరణ పెరుగుతోందని ప్రజా సర్వే లో జగన్ పాలనపై ప్రజలు తమ సంతృప్తిని పెద్ద ఎత్తున వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు టోఫెలో శిక్షణ

విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలతో దేశంలో తనకంటూ ప్రత్యేక మార్కును సొంతం చేసుకున్న ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టోఫెల్ పరీక్షలకు శిక్షణ అందించేలా చర్యలు చేపడుతున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు. దీంతో అంతర్జాతీయ వేదికపై ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటనున్నారని అన్నారు. విప్లవాత్మక సంస్కరణలు చేపట్టడంతో పాటు ప్రతి దశలోనూ ప్రభుత్వం చదువులకు అండగా ఉంటోందని అన్నారు.

### స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్స్‌లో ఏపీ టాప్

స్టేట్ ఎనర్జ ఎఫిషియన్సీ ఇండెక్స్ 2021-22 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఎస్ఈఈఐ 2021-22 లో ఆంధ్రప్రదేశ్, కర్నాటక,కేరళ, రాజస్థాన్,తెలంగాణ రాష్ట్రాలు 60పాయింట్లతో లీడింగ్ కేటగిరీలో ఉన్నాయని అన్నారు. ఎస్ఈఈఐ రిపోర్టు ప్రకారం కర్నాటన, ఆంధ్రప్రదేశ్ అస్సాం, ఒడీఘర్‌లు ఆయా రాష్ట్రాల గ్రూపుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాయిని అన్నారు. గత సూచిక తో పోల్చితే తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అత్యుత్తమ ప్రగతి కనబర్చాయని ఆయన అన్నారు.

## రైతుల పొట్టకొడుతున్న మంత్రి గుడివాడ అమర్నాథ్

5వపేజీ తరువాయి..

ఆరోపించారు. తెలుగుదేశంపార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని అన్నారు.మంగళవారం ఆయన అనకాపల్లిమండలం తుమ్మపాల మేజర్‌పంచాయతీలో మోడో రోజు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి అమర్‌నాథ్‌కు ప్రజల నుండి పూర్తి వ్యతిరేకత తేటతెల్లమౌతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి వైకాపా నిరంకుశ పాలనపై ముద్రించిన కరపత్రాలను పంపిణి చేసారు. వైకాపా పాలనలో తుమ్మపాల అంతా మురుగునీటి మయం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేసారు. టిడిపి అధికారంలోకి రాగానే తుమ్మపాలలో మురుగునీటి కాలువలు సమస్య పరిష్కరిస్తాం అని అన్నారు. వైకాపా పాలనతో అన్ని వర్గాల ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విస్సన్నపేట భూములపై నేటికి కలెక్టర్ స్పందించపోవడం దారుణమన్నారు. 57 వేల కోట్లరూపాయలను విద్యుత్ చార్జీలు పేరుతో ప్రజల వద్ద దోచేసారని ఆరోపించారు. అనకాపల్లి నియోజకవర్గంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేసారు. ప్రజలందరూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటు న్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కర్రిబాచి, ఆడారి గోవింద రావు, నడిపల్లిగణేష్, రాపేటి రాంకుమార్, చదరంకాశీ, చినబాబు,జయరాజు, ఆకులశ్రీను, గొర్లెశ్రీను,రమేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శనీయుడు జ్యోతిరావు పూలే

5వపేజీ తరువాయి..

కల్పింరనే విషయం కూడా ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని అన్నారు. నాటి నాయకులు స్ఫూర్తిని తీసుకొని నేడు జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు కూడా ఆయన అడుగుజాడలలోనే పనిచేస్తున్నారని చెప్పారు ఈకార్యక్రమంలో బీసి సెల్ పార్లమెంటరి అధ్యక్షులు తమ్మిన విజయ్‌కుమార్, విల్లూరి చక్రవర్తి, అప్పలనారాయణ, బి త్రినాధరావు కేదార్ లక్ష్మి, ఈతలపాక సుజాత, గనగళ ఊరుకుటి దేవిడ్ అనసూయ మధు, బొట్ట పరదేశి యాదవ్, పొడుగుకుమార్, గుర్రం నూకరాజు, సీఎం రమణ, డోక అప్పలనారాయణ, భరత్‌కేసు, బోయిన రామకృష్ణ, గండి మోహన్ గండి విజయ, పీల వెంకటలక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొన్న డీప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పండుగలో భాగంగా మంత్రి మాడుగులలోని మోద కొండమ్మ అమ్మవారి ఘటాలను ఎత్తుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీపీ పెదబాబు, జెడీ ్పటీసీ రమణమ్మ, సర్పంచ్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు ఘన నివాళులర్పించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



చింతపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావు పూలేకు పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, వైఎస్ఆర్సీపి శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం చింతపల్లి మండలం ఎర్ర బొమ్మల పంచాయతీ కొండవంచల గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి భాగ్యలక్ష్మి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ పోలే ఆశయాలను సాధించాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని, మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆశయాలను సాధిద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన ఆశయాలకు అనుగుణంగా పాలనను అందిస్తున్నారని, పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో సమూల మార్పులకు పూలే ఆదర్శమని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వ వెనుకబడిన వర్గాల వారికి అండదండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ సహకారంతో ఆర్థికపురోభివృద్ధి సాధించి ఎదగాలని కోరారు. చింతపల్లి ఎంపీపీ కోరాబు అనుసూరి దేవి సర్పంచ్ లోతా పండయ్య, ఎంపీటీసీ సెగ్గె సత్తిబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, మండల కన్వీనర్ కురసా తిరుపతి, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాంగి గుణబాబు, వైస్ ప్రెసిడెంట్ సోమరాజు, పెద్దల సెగ్గె కొండలరావు, వైఎస్ఆర్సిపి నాయకులు కొర్ర బాలరాజు, వెల్లనూరు సింహాచలం, బాకూరు బాలరాజు, వెలనూరి రామలింగ పడాల్, వెలనూరి సతీష్ కుమార్, సన్యాసిరావు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిషత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



చింతపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

వైఎస్ఆర్సీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చింతపల్లి మండలం తప్పల మామిడి, కొండవంచుల, జంగంబుడి, ఎర్రబంధ, సాకిలు, మామిడి మానగురువు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులను నేరుగా కలుసుకొని పాలనపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంతో పాటు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కూడా నిర్వహించారు. మొత్తం 337 గడపలను సందర్శించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తెలియజేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ గ్రామాల్లో భాగ్యలక్ష్మి పర్యటిస్తున్న సమయంలో ప్రతి ఇంటా సాదర స్వాగతం లభించింది. చింతపల్లి ఎంపీపీ కోరాబు అనుసూరి దేవి, సర్పంచ్ లోతా పండయ్య, ఎంపీటీసీ సెగ్గె సత్తిబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, మండల కన్వీనర్ కురసా తిరుపతి, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాంగి గుణబాబు, వైస్ ప్రెసిడెంట్ సోమరాజు, సెగ్గె కొండలరావు, వైఎస్ఆర్సిపి నాయకులు కొర్ర బాలరాజు, వెల్లనూరు సింహాచలం, బాకూరు బాలరాజు, వెలనూరి రామలింగ పడాల్, వెలనూరి సతీష్ కుమార్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీల సందర్శనలో నిమగ్నమైన టిడిపి నాయకులు



వి.ఆర్.పురం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజా సంఘాల సభ్యులు, కార్యకర్తలు గ్రామ పంచాయితీల సందర్శనలో నిమగ్నమయ్యారు. మంగళవారం ఆ పార్టీ బృందం మండలంలోని ములకనపల్లి, కుందులూరు, రామవరం గ్రామ పంచాయితీల పరిధిలోని గ్రామాల్లో విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా వారు ఇల్లిల్లు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోకి వెళ్ళిన ఆ పార్టీ బృందానికి ప్రజలు ముఖ్యంగా నీటి సమస్య, పెన్షన్ల సమస్య గురించి చెప్పుకున్నారు. ప్రజలను ఉద్దేశించి జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడారు. వేసవి ప్రారంభంలోనే గ్రామాల్లో తీవ్రమైన నీటి సమస్య ఉందని, ప్రభుత్వ యంత్రాంగం గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కరించాలన్నారు. పెన్షన్ల గురించి వారిని గుర్తించి తక్షణమే అర్హులైన వారందరికి పెన్షన్లు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, నియోజక వర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు బీరబ సూర్యప్రకాష్ రావు, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు ఆకోజు భాగ్యలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు బురకా సారయ్య, కారం శిరమయ్య, బూత్ కన్వీనర్ తెల్లం ప్రభాకర్, కార్యకర్తలు రవ్వా కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



యలమంచిలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయంలో జ్యోతిరావు గోవిందరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ జ్యోతిరావు గోవిందరావు పూలే చిత్రపటానికి పూలమాలలువేసి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా గురైన దళిత బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని అన్నారు. సావిత్రీబాయిని వివాహం చేసుకొని విద్య నేర్పించి మహిళా పాఠశాలలను ఏర్పాటు చేశారని అన్నారు. ఎంపీపీ గోవింద్, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు దొర, మున్సిపల్ వైస్ చైర్మన్, నాగేశ్వరరావు, ఏ.సూర్య, వైఎస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



యలమంచిలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర పితామహాడు జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు యలమంచిలి పట్టణంలో ఘనంగా జరిగాయి. యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పూలే సమాజానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ దళిత గిరిజన బలహీన వర్గాల అభ్యున్నతికి, రాజ్యాధికారసాధనకి పూలే నిర్విరామంగా కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆదిమూర్తి, ఆడారి రమణబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13 నుండి పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాల్లో స్ట్రక్చర్ వాల్యూషన్ సర్వే



కూనవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

కూనవరం మండలంలోని పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాల్లో ఈనెల 13వ తేదీ నుండి స్ట్రక్చర్ వాల్యూషన్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, అనసూయమం గళవారం తెలిపారు. పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాలైన కూనవరం, టేకుల బోరు, కొండ్రాజు పేట, శబరి కొత్తగూడెం, పంద్రాజుపల్లి, పెదార్కూర్, టేకు బాక గ్రామాల్లో సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే బృందాలు ఇంటింటికి వచ్చి నివాస గృహాలు, ఇతర కట్టడాలు, చెట్లు సర్వే నిర్వహిస్తారని ఆమె అన్నారు. ఈ సర్వే బృందాల్లో పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, విలేజ్ అగ్రికల్చర్ అసి స్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, ఫారెస్ట్ బీట్ అధికారులు, ఆర్ అండ్ బి, హౌసింగ్ అధికారులు పాల్గొంటారని వివరించారు. ఇంటి యజమానులు సర్వే బృందాలకు అందుబాటులో ఉండి సంబంధిత ఇంటి పన్ను రసీదులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇతర డాక్యుమెంట్స్ సర్వే రికార్డుల యందు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. పిఎన్ (పేపర్ నోటిఫికేషన్) నందు ఆమోదించబడిన కట్టడాలకు మాత్రమే వర్తించునని అన్నారు.

## సకాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆహార పదార్థాలు : రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్



రంపచోడవరం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలలో ఆహార పదార్థాలు ప్రతి పేదవారికి నిత్యావసర వస్తువులు సకాలంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం రంపచోడవరం మండలంలోని రంప గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని అదేవిధంగా గిరిజన ప్రైమరీ పాఠశాలను రంపచోడవరం గ్రామం పంచాయితీకి సంబంధించిన గాంధీ నగరం అంగన్వాడీ కేంద్రాలని ఫుడ్ కమిటీ చైర్మన్ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ముందుగా రంప గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతి రోజు పిల్లలకు తాజా తాజాగా తయారుచేసిన ఆహార పదార్థాలు గర్భిణులకు, పిల్లలకు సకాలంలో నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలు పెట్టాలని అదేవిధంగా ప్రతిరోజు విద్యార్థులకు గుడ్లు పాలు పిల్లలకు అందజేయాలని ఆయన ఆదేశించారు. రంప గిరిజన ప్రైమరీ స్కూల్‌ను చైర్మన్ పరిశీలించారు. ఈ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది ప్రతిరోజు విద్యార్థులకు గుడ్లు పెట్టుచున్నది లేనిది ఆయన పరిశీలించి ఆరా తీశారు. రంపచోడవరం మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు ప్రాథమిక స్కూలులో పిల్లలకు పెట్టే ఆహార పదార్థాలు సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి, సివిల్ సప్లై డిప్యూటీ డైరెక్టర్ పి.సురేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి ఆర్.శివ ప్రసాద్, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్‌రాజ్, డిఎం సివిల్ సప్లై గణేష్ కుమార్, సిడిపివోలు సంధ్యారాణి. ప్రసన్న కుమారి ఏఎంఓ సి.శ్రీహరి మండల విద్యాశాఖ అధికారి ఎం.సత్యనారాయణ దొర జిసిసి సీనియర్ మేనేజర్ మూర్ల నాగ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



రంపచోడవరం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ఏజెన్సీలోని వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రుణాలు తీసుకున్న మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రంపచోడవరం శాసనసభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి మహిళా సంఘ సభ్యులను కోరారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా పథకం చెక్కులు పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరైనారు. రంపచోడవరం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల పథకంలో భాగంగా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రంపచోడవరం మండలంలోని 640 మహిళా సంఘాల గ్రూపులకు సంబంధించిన 5199 మంది మహిళా సంఘ సభ్యులకు రెండు కోట్ల 24 లక్షల 54 వేల రూపాయలు మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలు పరిష్కరించే విధంగా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వారి సందేశాన్ని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు చదివి వినిపించారు. అనంతరం ఆసరా పథకం ద్వారా మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చినందుకుగాను ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం మహిళా సంఘ సభ్యులు నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి, వైస్ఎంపీపీలు కొమ్మిశెట్టి బాలకృష్ణ, పండ కుమారి, రంపచోడవరం సర్పంచ్ ఎం.బుజ్జయ్య, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, పురం వెంకటేశ్వర్లు దొర సేక్ లాల్ డోకులూరి రత్నం రాజు, కారు కోడి, పోచమ్మ, జే.రామన్న దొర, దండంగి సింహాద్రి, బి.శేఖర్, డి.రామారావు, వి.ప్రసాద్, వంశి, ఎపిడి ఏ.శ్రీనివాసరావు, కాపార పురుతూ రాపాక సుధీర్, ఎం,తమన్న, ఎంపీడీవో ఎం.వి.ఆర్ కుమార్‌బాబు, ఏపిఎం అప్పారావు, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పేరుతో ప్రజల శ్రమను దోచేసుకుంటున్నారు

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మోసపూరిత మాటలతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీల పేరుతో ప్రజల శ్రమను దోచేస్తున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. మంగళవారం నర్సీపట్నం ఎన్జీఒ హోమ్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ అధికారంలోకి వచ్చి ఇప్పటికి ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెను భారం మోపుతున్నారన్నారు. నూతనంగా పెంచిన విద్యుత్ చార్జీల ద్వారా 57వేల కోట్ల అదనపు భారం ప్రజలపై పడుతుందన్నారు. ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచడంతో పాటు డిస్కముల పేరుతో 57వేల కోట్లు అప్పులు తెచ్చారని 57వేల కోట్లు ఎటుపోయాయి ఎవరు లూటీ చేశారని ప్రశ్నించారు. లూటీ కోసమే వినియోగదారులపై విద్యుత్ ఛార్జీలు మోతలు చేస్తున్నారని ఆరోపించారు. గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, టౌన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి శ్రీను మాకవరపాలెం నాయకులు కర్రి సంతోష్, 13వ వార్డ్ ఇన్‌చార్జ్ గూడెపు తాతబాబు, కొత్తకోట రామశేఖర్ కొప్పాక కళ్యాణ్, గొలుగొండ మండల ఎస్సీ సెల్ బోయిన చిరంజీవి, నాతవరం మండల నాయకులు వేగిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పక్షపాతి జ్యోతిరావు పూలేకు నివాళి

### నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి



నర్సీపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

సమాజంలో మహిళలకు సమాన గౌరవం కల్పించాలని తాపత్రయపడిన వ్యక్తుల్లో మొదటి స్థానం జ్యోతిరావు పూలేకే చెందుతుందని నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె తన నివాసంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఆయన 197వ జయంతి సందర్భంగా పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత కల్పించడంలో తాను కూడా ఈ ప్రభుత్వంలో పనిచేస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి తరుణంలో నేటికీ కూడా జిల్లాలోని చాలామంది మహిళా ప్రజా ప్రతినిధుల పరిస్థితి దారుణంగా ఉండడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు. మహిళలను సమాజంలో అందరూ గౌరవించాలని అలా చేసిన్నాడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికా విద్యకు పూలే ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, బాలికల కోసం, వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించారని చెప్పారు. దీనికోసం తన భార్య సావిత్రీబాయిని చదివించి, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిని చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహనరెడ్డి పూలే మార్గాన్ని అనుసరిస్తూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరాయుడు, గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి, గొలుగొండ మండల వైసిపి అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు డిగ్రీ కళాశాలలో జ్యోతిరావు పూలే జన్మదిన దినోత్సవ వేడుక



మోతుగూడెం/చింతూరు, ఏప్రిల్ 11ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోరాజనీతి శాస్త్రం, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జన్మ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కెరత్నమాణిక్యం తెలిపారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే దంపతులు ఆనాటి సమాజంలో ఉన్న దురాచారాలను రూపు మాపటానికి ఎంతగానో కృషి చేశారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగధిపతి అప్పనమ్మ మాట్లాడుతూ పూలే నిమ్న కులంలో పుట్టి కుల వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.హారతి కె.శకుంతల వై.పద్మ, కె శైలజ, ఎం.నాగమోహన్ రావు, కె.శ్రీదేవి సిహెచ్.రాజబాబు కె.శ్రీలక్ష్మి, నునే రమేష్, పి.గౌతమి జి.సాయికుమార్, మౌనిక, ఏడుకొండలు వై.ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

## డొంకరాయిలో జ్యోతిబాయి పూలే జయంతి వేడుక



మోతుగూడెం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

వై.రామవరం మండలం డొంకరాయి గ్రామంలో ఎంపీటీసీ కరకా వెంకటరమణ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్త్రీ పురుష లింగ వివక్షను పూలే తీవ్రంగా వ్యతిరేకించారని, ఆ రోజుల్లోనే మహిళల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి మహిళలు విద్యావంతులు కావాలనే లక్ష్యంతో తన సతీమణిని మొట్టమొదటిగా చదివించి విద్యావంతురాలు చేసి ఉపాధ్యాయురాలు చేసిన గొప్ప మహనీయులని కొనియాడారు. ఆ మహాత్ముని స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే వారసులుగా అందరం పని చేయాలనీ పిలుపునిచ్చారు. శంకర్ శ్రీనివాసరావు నాగఅప్పారావు వర్మ రాజు నాయుడు గుంపెన శ్రీను సూరిబాబు వాసు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్యపై సమీక్ష

### పంచాయితీలలో సమస్యలపై కార్యదర్శులు దృష్టి సారించాలి : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలంలో అన్ని పంచాయితీలలో సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు తెలిపారు. అధికారులతో మిషన్ వాత్సల్య, మంచినీటి శుభ్రత వంటి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. బడి మానేసిన పిల్లలపై గర్భవతులుగా ఉండి ఇబ్బంది పడుతున్న మహిళలపై దృష్టి సారించాలని పివిటిజి సర్వేలపై ఎటువంటి అవకతవకలు లేకుండా సరి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 17వ తారీఖున దేవరాపల్లి పంచాయితీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలంలో దేవరాపల్లి పంచాయితీ సచివాలయ పరిధిలో 17వ తారీకు సోమవారం జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవరాపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణ మూర్తి తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంతో పాటు గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని ఈ కార్య క్రమ ముఖ్య అతిథిగా పాడేరు శాసన సభ్యురాలు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరవుతారు కావున మండలంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య కార్య కర్తలు హాజరయ్యి కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## దమ్ముంటే జగనన్నే మా భవిష్యత్తు దేవరాపల్లిలో నిర్వహించండి

### ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి సవాలు విసిరిన సర్పంచ్ సిరిబల బుజ్జిబాబు



గూడెంకొత్తవీధి ఏప్రిల్ 11, ప్రభాతవార్త

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మికి దమ్ముంటే జగనన్నే మా భవిష్యత్తు కార్యాక్రమం దేవరాపల్లిలో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి నాయకుడు, దేవరాపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు సవాలు విసిరారు. విలేఖర్లతో మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందిన బోయ వాల్మీకులను, బెంతు ఒరియాలను గిరిజన ఎస్టి జాబితాలో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేసి ఆదివాసీ గిరిజనుల జీవితాలు చిన్నాభిన్నం చేయాలనుకొంటే అది మీకు భవిష్యత్తులాగా ఉందా? కొంతమంది పనికిమాలినోళ్ళకు రాజకీయంగా భవిష్యత్తు ఇస్తే అది ప్రజలందరికి ఇచ్చినట్లా? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికీ ఆదివాసీలు అన్ని రంగాల్లో వెనకబడి ఉంటే ఎమ్మెల్యేలకు, ఎంపీ, మిగతా నాయకులకు తెలియడం లేదంటే వారి స్థితిని చూసి జాలి వేస్తుందని, అసెంబ్లీలో తీర్మాణం చేస్తుంటే ఎమ్మెల్యేకు కనిపించలేదా? వినిపించలేదా? అంటూ మండిపడ్డారు. అసెంబ్లీ తీర్మానం బాధనపిస్తుందని మొసలి కన్నీళ్ళు కారుస్తుందని డ్రామాలాపి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఆదివాసీతో కలిసి నిరసన తెలపాలని ఆయన డిమాండ్ చేశారు.

## మావోయిస్టుల కంచుకోటలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహణ

### గిరిజనులకు దుస్తులు వంట సామాగ్రి క్రీడా సామాగ్రి పంపిణీ -ముఖ్యఅతిథిగా హాజరై గిరిజనుల సమస్యలు తెలుసుకున్న అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ -మావోయిస్టు ఉద్యమాలతో ప్రజలతో ఒరిగిందేమీ లేదు అభివృద్ధికి ఆమడ దూరం తప్ప : అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా, మావోయిస్టు కంచుకోటలుగా పేరుగాంచిన గూడెంకొత్తవీధి మండలం మారుమూల గ్రామాలైన పందిరాయి కొత్తగూడెం గ్రామంలో జికెవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, 234ఎఫ్ కంపెనీ బెటాలియన్ కమాండెంట్ బీరేందర్ కుమార్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గిరిజనులకు దుస్తులు, వంట సామాగ్రి, యువకులకు వాలీబాల్, క్రికెట్ కిట్లు అందజేశారు. అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ గిరిజనులతో మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలైన గ్రామాలను అభివృద్ధి చేయుటకు పోలీసు శాఖ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. సిఆర్పిఎఫ్ సారథ్యంలో చేపడుతున్న సివిల్ యాక్షన్ ప్రోగ్రాముల గిరిజన ప్రజలకు చిన్నపాటి సహాయం అందించి మార్పుకు శ్రీకారం చుట్టాలనే ఉద్దేశ్యంతోనే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని, ఆటలతో రాణించి మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలకు పాల్పడుతూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. గిరిజనులకు భోజనం వడ్డించి గిరిజనులతో కలిసి ఆహారం భుజించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి, పోలీసు సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది మహిళా పోలీసులు గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

## చాపరాతిపాలెంలో వైద్య శిబిరం నిర్వహించిన పెదవలస వైద్యులు

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పరిసరాల పరిశుభ్రతపై జాగ్రత్తలు అవసరం: వైద్యాధికారిణి కోమలి



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలంలో పెదవలస పంచాయతీ చాపరాతిపాలెం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. 92 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా బీపీ డయాబెటిస్‌తో బాధ పడుతున్న వారు-22, కాగా జ్వరంతో-8 మంది బాధ పడుతున్నట్టు వైద్యులు నిర్ధారించారు. సమీపంలో అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి పిల్లలను పరిశీలించి సీజనాల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని సూచించారు. ప్రస్తుతం కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండడంతో అందరూ అప్రమత్తంగా ఉండి ఇంటి చుట్టుప్రక్కల సానిటైజేషన్ మాస్కులు ధరించడం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. డా.పి.కోమలి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, హెచ్.వి.రోజ్ గోల్డ్, ఎమ్ఎల్‌హెచ్ పి.అనిషా, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

## గుమ్మిరేవుల సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

### బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేసేది సీఎం జగన్ మాత్రమే : అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలంలో గుమ్మిరేవుల పంచాయితీ సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల వారికి న్యాయం చేసే ఏకైక నాయకుడు సీఎం జగన్ మాత్రమేనని, ఎన్నికలలోకి ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్ర ప్రగతిని ప్రపంచానికి చాటి చెప్పాలనే సంకల్పంతో సీఎం పనిచేస్తున్నారని అన్నారు. పథకాలు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అభివృద్ధి లేదని విమర్శలు చేయడం తగదని విమర్శలు మానుకోవాలని అన్నారు. అందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందించడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అందుకు నిదర్శనం రాబోయే ఎన్నికలలో ప్రజలు బ్రహ్మరథం పట్టి గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, మండల సచివాలయ కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, బీసీ సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి, సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

## సామాజిక సంస్కరణల పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు



మాధవధార, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సామాజిక సంస్కరణల పితామామడుగా మహాత్మా జ్యోతిరావు పూలే కీర్తించబడుతున్నారనీ ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు అన్నారు. దేశం అనే దేహానికి బహుజనులు ప్రాణం, రక్తనాళాలు వంటి వారని ఎలుగెత్తి చాటిన మహనీయులు జ్యోతిరావు పూలే. మనం ఆయన జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాం అని మూల వెంకట్రావు అన్నారు. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారుడుగా, సంఘ సేవకుడిగా పూలే భారతదేశంలో కుల వివక్షతకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజల కోసం పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడారు. ఆధునిక చరిత్రలో తొలిసారిగా ఈ దేశ బహుజనులకు తమ దైన సంస్థగా సత్య సోదక్ సమాజ్ వంటి సంస్థను స్థాపించారు. ప్రతి కులానికి జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ పూలే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించారు. సామాజిక అసమానతలకు విద్యా ఉద్యోగ అవకాశాలు లోపించిన వారికి రిజర్వేషన్ కల్పించాలని ఆనాడే పోరాడి ముందుచూపును ప్రదర్శించిన దర్శనీయుడు, మహనీయుడు మహాత్మారావు జ్యోతిరావు పూలే. 1877వ సంవత్సరంలో కరువు సమయంలో పేద పిల్లలకు ఆహారం అందించే ఆహార కేంద్రాలు ఆరంభించారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి కొరకు విద్యను భాగస్వామి చేసిన మొట్టమొదటి వ్యక్తి మహాత్మా జ్యోతి రావు పూలే ఏ రోజున అయితే మనిషి బానిసగా మారుతాడో అదే రోజు అతనిలో సద్గుణాలు సగం నశిస్తాయన్న గ్రీకు మహాకవి హేమర్ మాటలు స్ఫూర్తితో బహుజన విముక్తి కోసం పూలే జీవితాంతం పోరాడారు. హిందూ అణగారిన వర్గాలకు, హిందూ కులాలకు, బానిసత్వం గురించి అవగాహన కల్పించడమే కాక, భారతదేశానికి విదేశీ పాలన నుంచి స్వతంత్రం కంటే సామాజిక ప్రజాస్వామ్యం ఎంతో అవసరమని గొప్ప సందేశాన్ని ఇచ్చిన మహనీయుడు పూలే అని అటువంటి మహానుభావుడుకు ఆయన జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ తరుపున ఘన నివాళులు అర్పిస్తునామని రాష్ట్ర ఓబిసి కాంగ్రెస్ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు.

## ప్రపంచ అత్యుత్తమ యూనివర్సిటీలో సాయి నిహార్తిశ్రీకి సీటు



భీమునిపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు చిట్టివలస, ఆదర్శ నగర్‌కు చెందిన ముద్దాడ సాయి నిహార్తిశ్రీ ప్రపంచంలో అత్యుత్తమ యూనివర్సిటీలలో ఒకటైన యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్- సియాటల్‌లో హ్యూమన్ సెంటర్డ్ డిజైన్‌లో 2 సంవత్సరాల మాస్టర్స్ డిగ్రీ కోర్సుకు ఎంపికైయింది. ఈ యూనివర్సిటీలో ఉన్న 75 సీట్లకు ప్రపంచ వ్యాప్తంగా 55 వేల మంది విద్యార్థులు పోటీ పడగా అందులో 75శాతం అమెరికా దేశ పౌరులకు రిజర్వు కాగా మిగిలిన 25 శాతం అంటే 19 సీట్లకు ఇతర దేశాల విద్యార్థులు పోటీపడ్డారు. అందులో ఫుల్ టైం కోటాలో మిగిలిన 3 సీట్లలో పోటీని ఎదుర్కొని సీటు సాధించిన అతిపిన్న వయ స్కురాలు నిహార్తిశ్రీ(20) ఇతర యూనివర్సిటీల నుండి ఆఫర్లు. ఆమె ప్రతిభను గుర్తించిన అమెరికాకు చెందిన జార్జియా టెక్ యూనివర్సిటీ, ఇండియనాలోని పర్ద్యూ యూనివర్సిటీ, ఆరిజోనా స్టేట్ యూని వర్సిటీ, కొలరాడాలోని సియు బాండ్లర్ యూనివర్సిటీలు మాస్టర్స్ డిగ్రీకి ఉచితంగా అడ్మిషన్‌లు ఇచ్చేందుకు సంసిద్దత వ్యక్తం చేశాయి. ఆమె ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉజ్జయిని పట్టణంలో అవంతిక విశ్వ విద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ డిజైన్‌లో ప్రోడక్ట్ డిజైన్ కోర్సు నాలుగవ సంవత్సరం విద్య నభ్యసిస్తూ యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి గోల్డ్ మెడల్‌కు ఎంపికైంది. చిన్నతనం నుండి చదువుతో పాటు ప్రాపంచిక విష యాలపై అవగాహన కలిగి ఉండేది. 9వ తరగతిలో చెన్నై మోడల్ యునైటెడ్ నేషన్స్ వేదికగా ఐక్యరాజ్య సమితి జి-8, జి-20 ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రపంచ పేదరిక నిర్మూలన, ఉగ్రవాద నిర్మూలన అనే అంశాలపై ప్రసంగించి ప్రశంసలు పొందింది.

### తల్లిదండ్రుల ప్రోత్సాహం

ఆమె ఇష్ట ప్రకారం చదువుకోవడానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ప్రోత్సహించామని, ఇప్పుడు అమెరికాలో అత్యుత్తమ యూనివర్సిటీల నుండి మాస్టర్స్ డిగ్రీ ప్రవేశానికి ఆహ్వానాలు రావడం గర్వంగా ఉందని ఆమె తల్లిదండ్రులు ముద్దాడ ప్రభాకర రావు (చీఫ్ అసోసియేట్ సంగివలస ఎస్బిఐ బ్రాంచి), ఆదిరెడ్డి రాధ (ఎస్జిటి ప్రభుత్వ పాఠశాల, బోగాపురం(మం.)లు తెలిపారు.

### మహాత్మా జ్యోతిరావు పూలే

# చూపిన మార్గం అనుసరణీయం

### – జనసేన నాయకులు గురాన అయ్యలు





**విజయనగరంటౌన్, ఏప్రిల్11 (ప్రభాత వార్త) :**
మహాత్మ జ్యోతిరావుపూలే జీవితం అందరికీ ఆదర్శమని జనసేన నాయకులు గురాన అయ్యలు పేర్కొన్నారు. స్థానిక జీ.ఎస్.ఆర్.హోటల్ సమావేశ మందిరంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ దేశంలో కులవివక్ష, అంటరాని తనం నిర్మూలనకు కృషి చేసిన తొలి వ్యక్తి పూలే అని కొనియాడారు. శతాబ్దాల నాడే అణగారిన వర్గాల కోసం, స్త్రీ విద్య కోసం చిత్తశుద్ధితో ముందుకు వెళ్లిన జ్యోతిరావు పూలే చూపిన మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు. జ్యోతిబా పూలే ప్రజల హృదయాల్లో నేటికీ నిలిచి ఉన్నారని కొనియాడారు. వారి ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. సమన్యాయ సత్యశోధకులైన మహాత్మా పూలే చెప్పిన మాటలను వల్లె వేయడం కాకుండా వాటిని ఆచరించి చూపించడం జనసేన పార్టీ విధివిధానాల్లో భాగమని తెలియజేశారు. జన సేన మూల సిద్ధాంతాల్లో ఒకటైన కులాలను కలిపే ఆలోచనా విధానం.. పూలే ఆలోచనలకు దగ్గరగా ఉండే సూత్రమన్నారు. ఆ మహనీయుని అడుగు జాడల్లో జనసేన ప్రస్థానం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదాడ మోహన రావు, రవితేజ, త్యాడ రామకృష్ణారావు, ఎంటి రాజేష్, ఎమ్.పవన్‌కుమార్, అప్పలనాయుడు, భార్గవ్, చందూ, సురేష్, హిమంత్ పాల్గొన్నారు.

## ఆర్టీసీకి ప్రాథమిక కిట్లు పంపిణీ చేసిన అనిల్ నీరుకొండ



**విజయనగరం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
ఆర్టీసి బస్సులో అవసరమైన ప్రాథమిక చికిత్స కిట్లను అనిల్ నీరుకొండ (తగరపువలస) ఆసుపత్రి యాజమాన్యం విజయనగరం జిల్లా ఆర్టీసి డిపో అధికారి శ్రీనివాసరావుకు అందచేశారు. మొత్తం 230 ప్రథమ చికిత్స కిట్లను అందించిన అనంతరం ఆసుపత్రి జనరల్ మేనేజర్ వద్దాది గణేష్ మాట్లాడుతూ నిత్యం సామాన్య ప్రజలు ప్రయాణించే ఆర్టీసి బస్సులో అత్యవసర సమయాల్లో ప్రదచికిత్స అవసరాన్ని గుర్తించి బస్సులో ప్రదమ చికిత్స కిట్లని అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆసుపత్రి అధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్టీసి బస్సులో ఏర్పాటు చేసేందుకు ప్రథమ చికిత్స కిట్లను ఆర్టీసి అధికారులకు అందించామని ఈ సందర్భంగా జీఎం గణేష్ వెల్లడించారు. కార్యక్రమంలో అనిల్ నిరుకొండ (తగరపువలస) సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించిన జగదీశ్వరి



**కురుపాం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
మండలంలో నీలకంఠాపురం పంచాయతీ పెద్దగూడలో ప్రమాదవశాత్తు నేల బావిలోపడి సోమవారం మరణించిన ఇద్దరు చిన్నారులు కుటుంబ సభ్యులను కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి మంగళవారం పరామర్శించారు. మరణించిన ఇద్దరు చిన్నారుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి పరామర్శించి ఓదార్చరు. కుటుంబ సభ్యులైన ఆరిక సుభాష్, ఊయక మల్లేష్, ఆమె తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఏ అవసరం వచ్చిన ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్ , మండల పార్టీ మాజీ అధ్యక్షులు చిలకలపల్లి వెంకటరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బెజ్జిపురం శంకరరావు, యూనిట్ ఇన్‌ఛార్జి బెహరా ప్రదీప్, ఆరిక సాయి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం పేరుతో ప్రజలను దోచుకుంటున్నారు



### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల

**శృంగవరపుకోట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
సంక్షేమం పేరుతో వైసీపీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటున్నారని ఎస్.కోట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మంగళవారం ఎస్.కోటలోని శివాలయం వీధిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగేళ్ళలో రాష్ట్రాభివృద్ధి పూర్తిగా తుడిచి పెట్టుకుపోయిందని అన్ని వ్యవస్థలును నాశనం చేశారని ఆమె ఆరోపించారు. ధనార్జనేధ్యేయంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ఉద్యోగవకాశాలు లేక కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో నిరుద్యోగంతో యువత అల్లాడుతుందని తెలిపారు. వైసీపీ నాలుగేళ్ళ పరిపాలనలో రాష్ట్రం 30ఏళ్ళ వెనక్కి వెల్లి పోయిందని ఆరోపించారు. ఇప్పుడు ఏప్రాంతానికి వెళ్ళినా ఇదేం ఖర్మమన రాష్ట్రానికి పట్టిందంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్‌ఎంపీపీ నానిగిరి రమణాజీ,ఐటిడిపిరాష్ట్ర కార్యదర్శి సీహెచ్ కిరణ్, టీడీపీ నాయకులు మల్లేశ్వరరావు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.శ్రీనువాసరావు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం నియోజకవర్గ పరిశీలకుడుగా చింతల



**రామభద్రపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
చింతల రామకృష్ణ రాష్ట్ర తెదేపా కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాకుళం నియోజకవర్గంలో తనను పరిశీలకుడుగా నియమించిన చంద్రబాబు నాయుడు,బేబీ నాయన కృతజ్ఞతలని రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరిని ఏకతాడిపై నడిపించే బాధ్యత నాపై ఉందన్నారు. టీడీపీ గెలుపునకు తన సాయ శక్తుల కృషి చేస్తానని రామకృష్ణ తెలిపారు.

## బలహీన వర్గాల ఆశా కిరణం జ్యోతిబా పూలే



**విజయనగరం టౌన్, ఏప్రిల్11 (ప్రభాత వార్త) :**
బలహీన వర్గాల ఆశా కిరణం మహాత్మా జ్యోతిబా పూలే అని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోము రాంబాబు పేర్కొన్నారు. సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతి పురస్కరించుకొని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విజయనగరంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోము రాంబాబు మాట్లాడుతూ అంటరాని, అట్టడుగు వర్గాల ప్రజలకు సాంఘిక న్యాయం, సమాన హక్కుల కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించిన గొప్ప సంస్కర్త జ్యోతిబా పూలే అని అన్నారు. సామాజిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్న ఆ రోజుల్లో బడుగు బలహీన వర్గాల ఉన్నతి కొరకు దాదాపు 16 పాఠశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. సావిత్రి బాయి పూలేకు విద్య నేర్పంచడమే కాకుండా ఆమెను ఆధునిక భారతదేశంలో ప్రథమ ఉపాధ్యాయినిగా తీర్చిదిద్ది, మహిళల కొరకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. విద్య లేనిదే విజ్ఞానం లేదని, విజ్ఞానం లేనిదే నైతికత లేదని, నైతికత లేనిదే ఐక్యత లేదని, ఐక్యత లేనిదే శక్తి లేనిదని ఈ శక్తి లేకనే అణగారిన వర్గాలు అణచి వేయబడుతున్నాయని ఇలాంటి అనర్థాలకు కారణం అవిద్య అని గుర్తించి, నిరక్షరాస్యతను పారద్రోలడానికి జ్యోతిబా పూలే ఎంతో కృషి చేశారన్నారు. విద్య ఒకటే బానిసత్వం నుంచి దూరం చేస్తుందని అటువంటి విద్యను శ్రద్ధతో అభ్యసించాలని ఈ సమాజానికి గొప్ప సందేశం ఇచ్చారని ఆయన తెలిపారు. అట్టడుగు వర్గాలు, బలహీనవర్గాల మీద జరుగుతున్న అన్యాయాలపై అమానవీయ సంఘటనల మీద పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ప్రకాశరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు కె.గౌరి, కార్యదర్శి ఆర్.రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇన్‌ఛార్జ్ గోకా పైడిరాజు, విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విమానాశ్రయానికి మళ్లీ శంకుస్థాపన సిగ్గుచేటు

### – టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు విమర్శ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి సిఎం జగన్ మోహనరెడ్డి చేతుల మీదుగా మే 3న శంకుస్థాపన జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ రెడ్డి ప్రకటించడం సిగ్గుచేటని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు విమర్శించారు. నెల్లిమర్లలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. నాలుగేళ్ల కిందటే విమానాశ్రయానికి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా 2019 ఫిబ్రవరి 14న శంకుస్థాపన జరిగిందని ఆయన గుర్తు చేశారు. శంకుస్థాపన జరిగిన తర్వాత అధికారంలోనికి వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ల కాలం పూర్తయినా అంగుళం అభివృద్ధి పనులు జరగలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోనికి వచ్చిన తర్వాత రంగులు వేయడం, శంకుస్థాపనలు జరిగిన చోట మళ్లీ శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని ఎద్దేవా చేశారు. విమానాశ్రయానికి సంబంధించి ఇప్పటికీ 420 ఎకరాలకు సంబంధించిన రైతులకు నష్టపరిహారం జరగులేదని ఆయన వివరించారు. కేవలం 60 ఎకరాలకు సంబంధించిన వైసిపి బినామీ రైతులకు చెల్లింపులు క్లియర్‌చేశారన్నారు. సుమారు 150 ఎకరాలకు సంబంధించి కోర్టులో కేసులు వేయడం జరిగిందని ఆయన వివరించారు. మళ్లీ శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయడం హాస్యాస్పదంగా ఉందని బంగార్రాజు విమర్శించారు. మళ్లీ శంకుస్థాపన చేస్తే అయిన పెళ్లికి భాజాలు వాయించినట్లే ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు. మా నమ్మకం జగనన్నే అనే నినాదంతో గ్రామాల్లో ఇళ్ల స్టిక్కర్లు అతికిస్తున్నారని, విమానాశ్రయ నిరాశ్ర యులకు జగనన్న నమ్మకం ఏది? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్షం మూలంగా అన్నమో రామచంద్రా అంటూ భోగాపురం లింగాలవలస మెట్టపైన బిక్కు బిక్కు మంటూ బ్రతుకీడుస్తున్నారని ఆయన వివరించారు. మళ్లీ శంకుస్థాపన చేయడం అభివృద్ధి కిందకు రాదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పూసపాటిరేగ, డెంకాడ మండల కమిటీల అధ్యక్షులు మహంతి శంకరరావు, పల్లె భాస్కరరావు పార్టీ నాయకులు అట్టాడ శ్రీధర్, పసుపులేటి గోపి, వెంపడాపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



**దత్తిరాజేరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**
బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బీసీల సంక్షేమం కోసం పాటు పడిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రమైన సచివాలయంలో వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్ నాయుడు పార్టీ కన్వీనర్ కడుబండి రమేష్‌నాయుడు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మాట్లాడుతూ వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు మహిళల అభుయన్నతి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే అన్నారు. సమాజంలో కులపరమైన వివక్షలు అన్యాయాలను రూపుమాపడానికి ఆయన జీవితాన్ని దారబోసిన మహాత్ముడని కొనియాడారు. స్త్రీలు విద్యాపరంగా రాణించగలిగినాడే సమాజం బాగు పడుతుందన్న కాంక్షతో ఆయన భార్య అయిన సావిత్రిబాయ్‌పూలేను విద్యను నేర్పించి ఉపాద్యాయురాలుగా చేసి స్త్రీలకు విద్యను అందించారన్నారు. నేడు స్త్రీలు అన్ని రంగాల్లో రాణించడానికి కారణం జ్యోతిరావుపూలేనని ఆయన ఆశయ సాధనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు చేరవేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఛైర్మన్ మంత్రి అప్పలనాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ మహాదేవ ఫణేంద్ర, వైసిపి నాయకులు మజ్జి అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే జిల్లా నూతన కమిటీ ఎంపిక



**విజయనగరంటౌన్, ఏప్రిల్11 (ప్రభాత వార్త) :**
ఏపీయూడబ్ల్యూజే అనుబంధ సంస్థ అయిన విజయనగరం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రయాగుల పైడిరాజు కార్యదర్శిగా, ఎ.నరసింహులు ఎంపిక య్యారు. మంగళవారం విజయనగరం ఏపీడబ్ల్యూజే కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక జరిగింది. ఆర్గనైజర్ కార్యదర్శిగా వి.భానుప్రసాద్‌తో పాటు మరో 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా భరద్వాజ్ చక్రవర్తి వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి పి.అప్పారావు విజయనగరం ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు వేదుల సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు జి.వి.ప్రసాద్, ఎలిసెట్ సురేష్‌కుమార్, వి.ఎం.కె.లక్ష్మణరావు, వై.ఎస్.పంతులు, టి.రాధాకృష్ణ జి.త్రినాథ్, భరత్ కుమార్ పాల్గొన్నారు. ఏపీడబ్ల్యూజే అనుబంధ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియాను అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జర్నలిస్టులు అభినందించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
బుధవారం, 12 ఏప్రిల్ 2023

### జిల్లా కలెక్టర్‌కు వీడ్కోలు..

## కొత్త కలెక్టర్‌కు స్వాగతం పలికిన అధికారులు



**విజయనగరం, ఏప్రిల్11 (ప్రభాత వార్త) :**
జిల్లా కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళుతున్న ఎ.సూర్యకుమారి వీడ్కోలు, జిల్లాకు నూతన కలెక్టర్‌గా నియమితులైన నాగలక్ష్మి సెల్వరాజన్ స్వాగత సభ మంగళవారం నగరంలోని ఓ ఫంక్షన్ హాలులో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరిగింది. బదిలీపై వెళుతున్న సూర్యకుమారి, నూతన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ దీపిక పాటిల్, జిల్లా జెడ్జ్ బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



**కొత్తవలస, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో మహాత్మా జ్యోతీరావ్‌పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి నిరంతరం కృషి చేసిన సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతీరావ్ ఫులే అని అన్నారు. తరతరాలుగా అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారిత కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే జీవితం ప్రపంచానికే ఆదర్శమని, విద్య వివక్ష, పేదరికం, ఆర్థిక సమానత్వం నిర్మూలించడానికి పూలే ఎంతో కృషి చేశారని తెలిపారు. సమాజం విద్యాపరంగా ఎదిగినప్పుడే అభివృద్ధి చెందుతుందని కాంక్షించిన దూరదృష్టి కలిగిన సామాజిక తత్వవేత్తని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కొప్పుల వేలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడు బాబు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, జడ్పిటిసిలు నెక్కల శ్రీదేవి, గొర్లె సరయు, వెంకటరావు, కొత్తవలస సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, మెలాస్త్రి అప్పారావు, గోరపల్లి రవి, వార్డు సభ్యులు పూసర్ల రఘు, ఏడుకొండలు, గణేష్, వీజినగిరి సూర్యరావు, రంగరాయపురం సాయి లక్ష్మి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విజయకనకదుర్గ చండీహోమం



**విజయనగరం, కార్పొరేషన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
నగరంలోని మయూరిజంక్షన్ నాగోజీపేట విజయ కనకదుర్గ అమ్మ వారి 23వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం చండీహోమం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు సిడగం రమణ, కుమారి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన చండీహోమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బుధవారం నారికేళ అభిషేకాలు, పంచామృత అభిషేకం, అర్చనలు, పూజలు తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న సమారాధన జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లా వైకాపాలో ఏం జరుగుతోంది..?



### బొత్స వర్గీయులు గరం గరం!!

### గుడివాడ దూకుడుపై అసంతృప్తి!!

### అమీతుమీకి సిద్ధ!!!



**విజయనగరం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వర్గీయులు కోపంతో రగిలిపోతున్నారు. ఆవేశంతో ఊగిపోతున్నారు. తమ అభిమాన మంత్రి బొత్స సత్యనారాయణకు జరుగుతున్న అధికారిక అవమానాన్ని గమనించి తట్టుకోలేకపోతున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఉద్దేశ్యపూర్వకంగానే అవమానానికి గురి చేస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. దీనిపై అమీతుమీ తేల్చుకుందుకు సిద్ధపడుతున్నారు. రానున్న కాలంలో లెక్కలు తేల్చుకోవాలని భావిస్తున్నారు. సొంత జిల్లాలోనే బొత్స సత్యనారాయణకు విలువ లేకుండా చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఇతర నేతల తీరును బహిరంగంగానే ఖండిస్తున్నారు. ఆ నేతల వ్యవహారశైలిపై నిరసన వ్యక్తం చేస్తున్నారు.

**ఇదీసంగతీ!**

జిల్లాలోని భోగాపురంలో అలతర్జాతీయ విమానశ్రయాన్ని నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించి భూసేకరణ కూడా జరుగుతూ ఉంది. ఇప్పటికి ఒక కొలిక్కి వచ్చినట్టే కనిపిస్తోంది. భోగాపురం అంతర్జాతీయ విమానశ్రయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వై.ఎస్.జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ విమానశ్రయం ప్రారంభోత్సవానికి పావులు కదిపారు. చివరికి మే 3వ తేదీన విమానశ్రయ నిర్మాణానికి శంఖుస్థాపన చేసేందుకు తేదీని ఖరారు చేశారు. ఇంతవరకు అంతా బాగానే ఉంది. అయితే ఈ విమానశ్రయం శంకుస్థాపన తేదీని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన వివరాలను విశాఖ జిల్లాకు చెందిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రకటించారు. జిల్లాకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ ఉండగా, పొరుగు జిల్లాకు చెందిన మంత్రి, పైగా ఐటి, పరిశ్రమ, మౌళిక వసతుల శాఖమంత్రి అయిన గుడివాడ అమర్‌నాథ్ ప్రకటించడం బొత్స వర్గీయుల్లో రాజకీయ ప్రకంపనలను రేపింది. శంకుస్థాపన వ్యవహారం బొత్స వర్గీయుల్లో కలకలం కలిగించింది. జిల్లాకు చెందిన మంత్రి బొత్స ఉండగా, మరోమంత్రి చొరవ తీసుకోవడం, మంత్రి బొత్సను రాజకీయంగా ఓవర్‌టేక్ చేయడమేనని బొత్స వర్గీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో జరిగే ప్రతిష్టాత్మక విమానశ్రయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ చెబితే, ప్రకటిస్తే ఆ తీరు వేరుగా ఉండేది. అదేవిధంగా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన వివరాలు కూడా మంత్రి బొత్స తెలియజేస్తే ఇంకా బాగుండేదన్న అభిప్రాయం బొత్స వర్గీయుల్లో వ్యక్తమవుతోంది. ఇదేది కాదని మొత్తం వ్యవహారమంతా జిల్లాకు సంబంధం లేని మరోమంత్రి చేత చెప్పించడం బొత్స వర్గీయులకు పుండు మీద కారం చల్లిన చందంగా తయారైంది. దీనిని బొత్స వర్గీయులు భరించలేక పోతన్నారు. బొత్స సత్యనారాయణను రాజకీయంగా అవమానం చేయడంగానే వారు భావిస్తున్నారు. ఉద్దేశ్యపూర్వకంగా బొత్సని కార్యక్రమాలకు దూరం చేయడమేనని అంటున్నారు. బొత్స వర్గీయుల్లో విమానశ్రయ శంకుస్థాపన అంశం రాజకీయ చిచ్చురేపింది. ఇది పార్టీని ఏ రూపంలో దహించివేస్తోందో మున్ముందు గాని తెలీదు.

**ఆహ్వానాలు లేవు!**

అంతేకాదు జిల్లాకు చెందిన మరికొంతమంది ప్రజాప్రతినిధులకు కూడా ఈ శంకుస్థాపన కార్యక్రమం నేపథ్యంలో జరిగిన ప్రత్యేక సమావేశానికి ఆహ్వానం అందకపోవడంపై వైకాపా శ్రేణుల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. అంతేకాదు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాట్లు, ముఖ్యమంత్రి సభ ప్రాంగణం పరిశీలన వంటి కీలకమైన అంశాలు చోటు చేసుకున్నాయి. విశేషం ఏమిటంటే జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడులకు మాత్రమే అవకాశం లభించింది. వీరివురు ఇటీవలనే వియ్యం పొందిన విషయం తెలిసిందే. వీరికి మాత్రం ఈ విషయంలో అన్ని విధాల అధికారిక సమాచారం చేరుతోంది. మిగిలిన ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు అందిన దాఖలాలు లేవు. అంతేకాదు సమాచారం కూడా లేదు. విచిత్రం ఏమిటంటే నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ సురేష్‌బాబుకు కూడా ఆహ్వానం అందలేదని విశ్వసనీయ సమాచారం. దీంతో అసలు జిల్లాలో ఏం జరుగుతోంది అన్నదానిపై వైకాపా వర్గీయుల్లో చర్చ రోజురోజుకి విస్తృతంగా జరుగుతోంది.

**చోద్యం కాకపోతే మరేమిటి!**

ఈ మొత్తం వ్యవహారం ఇలా ఉంటే అసలు భోగాపురం విమానాశ్రయం శంకుస్థాపన కార్యక్రమం అంతా ఒక చోద్యంగానే ఉంది. ఎందుకంటే గతంలో తెలుగుదేశంపార్టీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమానాశ్రయానికి శంకుస్థాపన చేసేశారు. మళ్ళీ రెండోసారి శంకుస్థాపన కార్యక్రమానికి వైకాపా ప్రభుత్వం చొరవ చూపిస్తోంది. ఒకసారి శంకుస్థాపన అయిన కార్యక్రమానికి మరోసారి శంకుస్థాపన చేయడం ఏమిటని జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఎవరు ఏమనుకుంటే నాకేమి... చేయాల్సింది చేస్తాం అన్నరీతిలో వైకాపా ప్రభుత్వం వ్యవహరించడం గమనార్హం. వాస్తవానికి ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రధానమంత్రి మోడీని ఆహ్వానించనున్నారని ప్రచారం జరిగింది. అయితే గతంలో జరిగిన శంకుస్థాపన నేపథ్యంలో ప్రధానమంత్రి మోడీని ఆహ్వానించడంలో ఔచిత్యంపై అధికారవర్గాల్లో చర్చ జరిగినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో రెండోసారి శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించి కూడా రాజకీయ గందరగోళం నెలకొంది. మొత్తం ఈ తంతుపై బొత్స వర్గీయులు గుర్రుగా ఉన్నారు. అవకాశం కోసం చూస్తున్నారు. తమ నాయకుడుని ఉద్దేశ్యపూర్వకంగా రాజకీయంగా నిర్వీర్యం చేయడంలో ఇదొక భాగంగా వారు భావిస్తున్నారు. అందుకే అమీతుమీ తేల్చుకుందుకు సిద్ధపడుతున్నారు. మరి ఏం జరుగుతుందో వేచిచూడాల్సిందే.

# సంగం వీధిలో కొళాయి నీరు రాక ఇక్కట్లు

## ఏఈ కి ఫిర్యాదు చేసిన మహిళలు వెంటనే చర్యలు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సంగం వీధిలో తాగునీటికి సంబంధించిన సమస్య ఎన్నో రోజులుగా వుంది. దీనిపై ఎంపిడిఓకి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు అక్కడ పలు ఫిర్యాదులు చేస్తూనే వున్నారు. దీనిపై కొత్తగా వచ్చిన ఎంపిడిఓ రూపేష్ దృష్టి పెట్టి వారికి కొళాయి నీరు సక్రమంగా అందించేందుకు గాను కొత్తలైన్ ఏర్పాటు చేశారు దీనిని మంగళవారం ట్రయిల్ రన్ చేయగా గ్రామం మొత్తం నీరు వచ్చి సంగం వీధిలో మాత్రం కుళాయిలు ద్వారా నీరు రాక పోవడం తో ఆ వీధిలో వున్న వారందరు ఆర్‌డబ్ల్యూఎస్ ఆఫీస్‌కి వెళ్లి అధికారుల్ని నిలదీశారు. అప్పుడు అధికారులు వెళ్లి మరోసారి పరిశీలించగా పంప్ ఆపరేటర్ శంకర్ కొత్తలైన్ కి వెళ్లే నీటి వాల్వ్ ఓపెన్ చేయలేదని తెలిసింది. ఆ వాల్వ్‌ని ఏఈ చంద్రకళ సమక్షంలో ఓపెన్ చేయగా కొత్త లైన్ గుండా ఆ వీధిలో అన్ని కొళాయిలకు నీరు అందింది దాదాపు 135 ఇంటింటి కుళాయిలు ఈ వీధిలో వున్నాయి. దీనితో సంగం వీధి ప్రజల నీటి సమస్య తీరినట్లయ్యింది. అయితే ఈ మొత్తం సమస్యకు ప్రధానకారకుడు పంప్ ఆపరేటర్ అని అతనిని తొలగించాలని ప్రజలు పట్టుబట్టారు. దీంతో పంప్ ఆపరేటర్‌ని మార్చేందుకు అధికారులు సిద్ధమవగా ఇక పై ఎటువంటి సమస్య రానీయను అని పంప్ ఆపరేటర్ గ్రామస్థుల దగ్గర చెప్పి ఒప్పించడము తో మరల ఒక అవకాశం ఇచ్చేందుకు అధికారులు ప్రజలు ఒప్పుకున్నారు. ఎప్పటి నుంచో వున్న నీటి సమస్య ఇప్పటికి తీరడంతో అధికారులకు సంగం వీధి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.


# బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి రావు పూలే



**వంగర, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని సేవలందించారని పలువురు వక్తలు కొనియాడారు. వంగర మండల కేంద్రంలో దళిత, బహుజన జేఏసీ ఆధ్వర్యంలో పూలే 197వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ బి.సుందర్‌రావు, మండల విద్యాశాఖ అధికారి వై.దుర్గారావు, దళిత, బహుజన జేఏసీ నేతలు మజ్జి గణపతి, జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సామాజిక మార్పు కోసం జ్యోతిరావు పూలే ఎన్నో ఉద్యమాలు, పోరాటలు చేశారని కొనియాడారు. అగ్రకులాల బానిసత్వం నుంచి అట్టడుగు వర్గాలను విముక్తిని చేయడానికి స్వేచ్ఛ, సమానత్వం, విద్యను అందించడానికి తన భార్య అయిన సావిత్రిబాయి పూలేతో ఎన్నో చారిత్రక కార్యక్రమాలు, పోరాటాలు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో పి.గౌరీ శంకర్రావు, శ్రీనివాసరావు, శంకరరావు, జయలక్ష్మి, సింహాచలం, యజ్జల అప్పలరామ్, జి.రాజు తదితరులు హాజరయ్యారు.

# విజయనగరం సీటును బీసీలకు కేటాయించాలి

## -బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు గదుల డిమాండ్



**విజయనగరం కలెక్టరేట్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** విజయనగరం అసెంబ్లీ సీటును బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమసంఘ అధ్యక్షుడు గదుల వెంకటరావు డిమాండ్ చేసారు.మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను మంగళవారం బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే కలలుగన్న సమ సమాజం రావాలంటే రాజకీయాధికారం ఒక్కటే మార్గమన్నారు. అన్ని వ్యవస్థలకు మూలమైన రాజకీయ వ్యవస్థ ఏ వ్యక్తి చేతిలో ఉంటుందో ఆ వ్యక్తి జాతి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అన్ని సామాజిక రుగ్మతలపైనా పూలే పనిచేసి సమసమాజ స్థాపనకు కృషి చేసారన్నారు. 76సంవత్సరాల విజయనగరం అసెంబ్లీ రాజకీయ చరిత్రలో కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే బీసీలకు అధికారం దక్కిందని,డబ్బై ఏళ్లు ఓసీల ఏలుబడిలో ఉందన్నారు. బీసీలకు కావలసింది నామినేటెడ్, చిన్న చిన్న పదవులు కాదని,బీసీలకు రాజ్యాధికారం అందాల న్నారు. అన్ని రాజకీయ పార్టీలు విజయనగరం అసెంబ్లీ సీటును బీసీలకు కేటాయించి పూలే ఆశయాలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ,ఉపాధ్యక్షుడు రామేశ్వరపు రామారావు, కార్యదర్శి ఎస్ఎస్ రెడ్డి,గువ్వల రవి, నువ్వు వేణు,శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు హద్దే లేదు.. అడ్డే లేదు

## అక్రమ ఇసుక రవాణాపై చోద్యం చూస్తున్న అధికారులు



**మక్కువ,ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మండలంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డే లేకుండా పోతుంది హద్దులు దాటి మరి అక్రమార్కులు అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఉద్యోగులు జీతాల కంటే వీళ్ళ అక్రమార్జన ఎక్కువ కావడంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు కూడా సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. మండలంలోని దేవర సిర్లాం ఇసుక రీచ్ అక్రమార్కులకు వడ్డించిన విస్తరిగా మారింది ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము తక్కువ చేస్తూ అనధికారికంగా ఇసుక రవాణా సాగిస్తున్న ట్రాక్టర్ల యజమానులకు అధికారులు వస్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థానిక సచివాలయానికి చెందిన ఓ ఉద్యోగి అక్రమ రవాణాతో వచ్చిన ఆదాయం ప్రభుత్వం ఇచ్చే జీతం కంటే అధికంగా ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రబుత్వ రిచ్ తోపాటు సువర్ణముఖి నదిలోని సమీపాన ఉన్న రక్షిత మంచి నీటి పథకం పంప్ హౌస్‌కు సుమారు 200 మీటర్ల పరిధిలోని అక్రమ రిచ్ ఉంది. మక్కువ మండలం తో పాటు సీతానగరం పరిధిలోని కొత్తవలస గడ్డలుప్పి తామరకండి గ్రామాలలో ఉన్న అక్రమ ఇసుక రవాణా దారులకు ఆదాయనిధిగా మారింది.

# విద్యలో మంచి ప్రతిభను కనబరచాలి

## టీడీపీ యువనేత గొంప



**శృంగవరపుకోట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** ప్రతీ విద్యార్థి విద్యలో మంచి ప్రతిభను కనబరచాలని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని తిమిడి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు యువనేత గొంపక్రిష్ణ ఉచితంగా మెగా ఫోన్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో పోటీతత్వం ఉండాలని ఉన్నత చదువులపై దృష్టి సారించాలని గొంపక్రిష్ణ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, మండల టీడీపీ పార్టీ కార్యదర్శి రామసత్యం, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న సిఐ కె.రవికుమార్



**రాజాం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** రాజాం టౌన్ సిఐగా తక్కువ కాలంలో బాధ్యతలు చేపట్టి ప్రజా దరణ పొందు తున్న స్థానిక సీఐ సిఐ కె.రవికుమార్ శాంతి భద్రతల విషయంలో గానీ, ట్రాఫిక్ నియంత్రించడంలోగానీ, రాజీపడే పరిస్థితే లేదని తేల్చి చెప్పారు. గతంలో ఆయన ఉపాధ్యాయ వృత్తి చేపట్టి విద్యా ర్థులకు విద్యా బోధన చేసిన ఉత్తమ గురువుగా పేరుపొందారు. ఇప్పుడు ప్రజాసేవ చేయడానికి యూనిఫాం ధరించిన ఓ పోలీసు యోధుడు గతంలో పనిచేసిన అధికారులు కంటే ఈ సీఐ బాగా పనిచేస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు. నగరంలో ఎటువంటి మంచి కార్యక్రమానికి పిలవగానే కాదనుకుంటా వెంటనే ఆ కార్యక్రమానికి హాజరవుతుండడంతో ప్రజల గుండెల్లో మరింత లోతుగా వెళ్లిపోయారు. ఇటువంటి పోలీస్ అధికారిని ఎన్నడూ చూడలేదని స్థానికులు ముక్తకంఠంతో చెబుతున్నారు.


# బానిస బతుకులకు బతుకుబాట చూపిన సంఘ సంస్కర్త పూలే




**గరివిడి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఉద్యమకారుడు, వేల సంవత్సరాల బానిసత్వానికి బతుకుబాట చూపిన సంఘ సంస్కర్త, విలువలు బతికించిన మహో న్నత వ్యక్తి, విద్యాధికులు మహాత్మా జ్యోతిరావ్‌పూలే ఆదర్శమూర్తి అని గరివిడి పశువైద్య కళాశాల అసోసియేషన్ ఢీన్ డాక్టర్ మక్కిన శ్రీను అన్నారు. జ్యోతిరావ్‌పూలే 196వ జయంతోత్సవాలు కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూలమాలు వేసి జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పశువైద్య విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బానిస బతుకులకు వెలుగు దీపం పూలే అని పేర్కొన్నారు. తిరుపతి వెంకటేశ్వ విశ్వవిద్యాలయం ఆదేశాలు మేరకు విద్యార్థులు మధ్య నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఎం.మహేష్ (ప్రథమ), ఎస్.వి.ఎస్ శ్రీప్రవల్లిక (ద్వితీయ) జి.వి.రోషిణి (తృతీయ) బహుమతులు కైవసం చేసుకునానరు. ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని విద్యార్థులకు ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యా వ్యవహారాల అధికారి డాక్టర్ టి.ప్రసాదరావు, ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# కులవివక్ష నిర్మూలనకు పూలే విశేష కృషి

## - టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బంగార్రాజు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** దేశంలో కులవివక్ష, అంటరాని తనం నిర్మూలనకు జ్యోతిబా పూలే విశేష కృషిచేశారని టిడిపి రాష్ట్ర కార్య దర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. బంగార్రాజు ఆధ్వర్యంలో నెల్లిమర్లలోని పార్టీ కార్యాల యంలో మంగళవారం పూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి బంగార్రాజుతో పాటు పార్టీ నియోజక వర్గ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజు మాట్లాడుతూ జ్యోతిబా పూలే ఆదర్శాలను అందరూ అనుసరించాలన్నారు. అణగారిన వర్గాల కోసం, స్త్రీ విద్య కోసం ఆయన ఎంతో కృషి చేశారని బంగార్రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, పూసపాటిరేగ,డెంకాడ మండల కమిటి ల అధ్యక్షులు మహంతి శంకరరావు, పల్లె భాస్కరరావు,బిసి సెల్ కార్యదర్శి దంగాభూలోక, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), పసుపులేటి గోపి, నీలాపు అప్పల రామిరెడ్డి, దాసరి అప్పలస్వామి, వెంపడాపు సూర్యనారాయణ,ఇజ్జురోతు ఈశ్వరరావు, తోగుల్‌రెడ్డి, కింతాడ కళావతి, కాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**శృంగవరపుకోట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** ఢిల్లీలో సీనియర్ న్యాయవాది వీరేంద్ర నార్వల్ హత్యకు నరిసనగా రాష్ట్ర, జిల్లా న్యాయవాద సంఘాల పిలుపు మేరకు ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు విధు లను మంగళవారం బహిష్కరించారు. న్యాయవాదుల నల్ల రిబ్బన్లు ధరించి కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అల్లు సత్యాజీ, కార్యదర్శి డబ్ల్యు.ఎస్.శర్మ తదితరులు మాట్లాడుతూ డిల్లీ న్యాయవాది నరేంద్ర నర్వాల్ హత్య దారుమణమని, ఇది కిరాతక చర్యగా అభివర్ణించారు. దోషులకు వెంటనే శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు రక్షణ చట్టం తక్షణమే రూపొందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి.సూరిదేముడు, గేదెల ప్రకాష్, బి.త్రిమూర్తులు, వియ్యపు రమణ, వారాది ఈశ్వరరావు, టీవిఆర్ మూర్తి, ఆర్.సత్య నారాయణ, బి.సత్యనారాయణ, బి.వెంకటరావు, గేదెల కోమలి, ప్రవీణ్, పిడిది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి



**బొబ్బిలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండలంలో ఎంపిపి శంబంగిలక్ష్మి, శంబంగి వేణుగోపాలనాయుడు ఆధ్వ ర్యంలో మహాత్మజ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయంలో మహాత్మజ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి అంజిలి ఘటించారు. ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు ముందుగా పూల మాలవేసి అంజిలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త ఉద్యమ కారుడైన జ్యోతిరావుపూలే మహారాష్ట్రలో సతారా జిల్లాలో వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు, స్త్రీలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించి వారిహక్కుల కోసం పోరాడిన మహానీయుడన్నారు.కులం పేరుతో తరతరాలుగా సమాజంలో స్త్రీలు అణచివేతకు గువుతున్నారని విద్యావంతులు చేసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి అందరకు ఆదర్శవంతునిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి సంకిలి శాంతకుమారి పాల్గొన్నారు.


# విజయనగరం యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

## - విశేష స్పందనతో రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువత



**విజయనగరంటౌన్, ఏప్రిల్11 (ప్రభాత వార్త) :** స్థానిక కోట జంక్షన్ దగ్గర వద్ద గల విజయ బ్లడ్ బ్యాంక్‌లో మాజీ పార్ల మెంట్ సభ్యులు డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి జన్మదినోత్సవం సందర్భంగా విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. వేసవికాలం దృష్ట్యా రక్త నిల్వలు కొరత కారణంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామాష్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చని తెలియజేశారు. రక్తదానం మహాదానమని, ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేస్తున్నామన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలియజేశారు. ఈ శిబిరాన్ని 86 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. సేకరించిన రక్త నిల్వలు విజయ బ్లడ్ బ్యాంక్‌కి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు అశోక్, సాయి కుమార్, రాయల్ క్యాబ్స్ శరత్, విజయ్, రఘు, వినయ్, వికాస్, రాజు, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ పాల్గొన్నారు.

# మరిన్ని చోట్ల ఫుడ్‌బ్యాంకులు ఏర్పాటు కావాలి



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** నగరంలో వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిరాటంకంగా అన్నదాన కార్యక్రమం అభినందనీయమని నగర పాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు అన్నారు. ఇదేస్ఫూర్తితో మరిన్ని చోట్ల ఫుడ్‌బ్యాంకులు ఏర్పాటు కావాలని ఆయన ఆకాంక్షించారు. నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఫుడ్‌బ్యాంకును మంగళవారం ఆయన పరిశీలించారు. అన్నదాన కార్యక్రమం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనే స్వయంగా పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సలహాలు, సూచనలతో ఫుడ్‌బ్యాంకులు ఏర్పాటు కావడం ఎంతో సంతోషదాయకమన్నారు. వైసీపి నగర అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ నగరంలో ఏర్పాటైన ఐదు ఫుడ్‌బ్యాంకుల ద్వారా ప్రతీరోజూ ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్‌బ్యాంకు నిర్వాహకులు ఇప్పిలి శ్రీనివాసరావు, సింహాద్రి శంకరరావు, నామాల సర్వేశ్వరరావు, వేముల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుపై పోలీసుల దాడి.. 12మద్యం బాటిళ్ల స్వాధీనం



**వేపాడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండలంలోని నీలకంఠరాజపురం పంచాయతీ శివారు భర్తవానిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్‌షాపుపై మంగళవారం వల్లంపూడి పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ కె.రాజేష్ సారథ్యంలో జరిగిన దాడిలో 12మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న కొల్లి బంగారయ్యను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసామని ఎస్ఐ రాజేష్ తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు వైసీపీతోనే సాధ్యం



**దత్తిరాజేరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** అభివృద్ధి, సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వంతో సాధ్యమని వైసిపి నాయకులు అన్నారు జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు మంగళవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. సరయివలస గ్రామంలో జెసిఎస్ కన్వీనర్ ఫణీంద్ర, పార్టీ కన్వీనర్ రమేష్ నాయుడు, బీసీ సెల్ ఛైర్మన్ మంత్రి అప్పలనాయుడు ఆధ్వర్యంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగన్ చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించి జగన్ స్టిక్కరును ఇంటింటికి అతికించారు. సీఎం ఇచ్చిన పథకాలు. ప్రతి ఇంటికి చేరాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నేడు గడపగడప కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మీ గ్రామానికి ఎటువంటి సమస్యలున్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తే మీ సమస్యలకు పరిష్కారం చేస్తారని తెలిపారు. ఇంత అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి మరి ఎవరు ఉండరని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వైసీపీ నాయకులు పాపారావు మురళి గృహ సారధులు వాలంటీర్లు పాల్గొన్నారు.

# దాసు పేటలో ఉచిత పశు వైద్య శిబిరం



**దత్తిరాజేరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల దాసు పేట గ్రామంలో పసుపు విజ్ఞాన బడి ఉచిత పశువైద్య శిబిరాన్ని మంగళ వారం నిర్వహించామని పశు వైద్యా ధికారి డాక్టర్ అవినాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 86 పశువులకు. ఉచిత వైద్య పరీక్షలు చేసి కృత్రిమ గర్భధారణ కార్యక్రమంలో భాగంగా పాడిపశువులకు ఎద ఇంజక్షన్ ఉచితంగా ఈ నెల నుండి జూలై 31వ తేదీ వరకు వేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వేసవికాలంలో పశువులను సాయంత్రం వేళల్లో మాత్రమే బయటికి మేతకు తీసుకెళ్లాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వైసీపీ నాయకుడు సిరిపురం శంకరరావు, రైతులు పాల్గొన్నారు.

# చెరువులో పడి వ్యక్తికి తీవ్ర అస్వస్థత



**రేగిడి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** మండలం చిన్నసిర్లాం గ్రామానికి చెందిన కుప్పిలి ప్రసాద్ స్నానం కోసం బుడిటిపేట వెళ్లే మార్గంలో ఉన్న చెరువులో మునిగిపోయి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈ విషయం గమనించిన స్థానికులు బయటకు తీసి 108కు సమాచారం అందించారు. రేగిడి 108 సిబ్బంది సంఘటనా స్థలానికి హుటా హుటిన చేరుకుని చెరువులో పడి అస్వస్థతకు గురైన ప్రసాద్‌ను ఈఎంటి మీసాల ఈశ్వరరావు, పైలట్ నారాయణ రావులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం రాజాం జిఎంఆర్ కేర్ ఆసుపత్రికి తరలించారు.

# మెరుగుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ విక్రాంత్



**వీరఘట్టం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండలంలోని రేగులపాడు గ్రామ మాజీ సర్పంచ్ మెరుగుల పెదప్పల నాయుడు మృతి చెందారన్న వార్త తెలుసుకుని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆయన స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఆయన రేగులపాడు గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా వెంకటరమణనాయుడు, సీనియర్ నాయకులు పాలవలస దవళేశ్వరరావు, నీటి పారుదలశాఖ డిఈ దమలపాటి రవికుమార్, చిదిమి సర్పంచ్ దరమలపాటి ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు వైశ్యరాజు గోవిందరాజు ఉన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాల్లో

# కోడూరు సాయి మాస్టారుకు ఘన సత్కారం



**సాలూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** జెచర్ల ఇంద్రాని చారిటబుల్ ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు అట్టహా సంగా నిర్వహించారు. ఈ ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో సాలూరు పట్టణానికి చెందిన వెంకట విద్యాగిరి పాఠశాల కరెస్పాండెంట్ కోడూరు సాయి శ్రీనివాస్ మా స్టారు స్వీయ కవిత గానం చేయడంతో ఎంతోమంది ప్రశంసలు అందుకు న్నారు. అంతే కాకుండా నేటి వ్యవస్థ మార్పులో కవిపాత్ర అనే అంశంపై చర్చాగోష్టిలో పాల్గొన్నారు. ఇంద్ర చారిట బుల్ ట్రస్ట్ వారు సాయి మాస్టర్‌కు జ్ఞాపిక ప్రశంస పత్రంతోపాటుగా దుశ్శాలువతో ఘనంగా స త్కరించారు. తొలి ప్రపంచ రికార్డ్ కవిసమ్మేళనం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్,తెలుగు అసోసియేషన్ నేషనల్ అకాడమీ బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో పాల్గొనడం జరిగిందని మంగళవారం సాయిమాస్టర్ స్థానిక విలేకరులకు తెలిపారు. శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు శ్రీ ప్రతాప్, జెచర్ల ఇంద్రాని చారిటబుల్ అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రాకవేత్త ఇంద్ర, ప్రపంచ అకాడమీ అధ్యక్షులు ఇల్లం గోళ శ్రీ లక్ష్మి కన్వీనర్ గుత్తా హరి, సర్వత్తమ నాయడు, జాతీయ అధ్యక్షులు ప్రతాప్ పాల్గొన్నారు.

# పశు వైద్యానికి మందులు లేవు!



**మెంటాడ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండలంలో జగన్నాథపురం పంచాయతీలో ఎర్రగడ రత్నకుమార్ అనే రైతు ఆవుకు బాగోలేదని తెలియ జేయగా ఆంధ్ర సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ సునీల్ ఆవుని తనిఖీ చేయగా 104 డిగ్రీలు జ్వరం ఉందని రైతుతో చెప్పారు. అయితే దీనికి సంబంధించిన మందులు ప్రభుత్వ వెట్నరీ ఆసుపత్రిలో లేవు అని చెప్పారు.ప్రభుత్వం దగ్గర జ్వరమునకు ఎటువంటి మందులు సప్లై ప్రభుత్వం చేయలేదని స్టాక్ లేదని ప్రైవేట్‌గా తీసుకుని చేయించుకోమని చెప్పారు. దానికి రైతు మీరే చేసేయండి డబ్బులు ఇస్తామని చెప్పగా ఆవుకు ఇంజక్షన్ చేశారు. ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా పశువైద్యమునకు సంబంధించి అనేక కార్యక్రమాలలో ప్రత్యేక దృష్టి సాధించినప్పటికీ సిబ్బంది ఈ రీతిగా ప్రవర్తించడం దురదృష్టకరమని అనేక గ్రామాలలో ప్రజలు బాధను వ్యక్తపరిచారు.చాలా సందర్భా లలో వెటర్నరీ ఆసుపత్రులకు వెళ్ళగా సిబ్బంది కూడా కనిపిస్తే అదృష్టమే సంబంధిత అధికారి సమా వేశంలో ఉన్నారు. అక్కడున్నారు, ఇక్కడున్నారని సాకులు చెప్పిన రోజులు లేకపోలేదు. పశువైద్య నిమిత్తం ప్రభుత్వం పంపించిన మందులను ఎటువైపు వెళుతున్నాయి ఎక్కడికి వెళ్తున్నాయని అనేక గ్రామాలలో రైతుల ఆందోళన చెందుతున్నారు. డాక్టర్ చంద్రశేఖర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా ప్రభుత్వం సకాలంలో అన్ని రకాల మందులు సరఫరా చేస్తున్నారని ఎందుకలా అయ్యిందో మెంటాడ డాక్టర్‌ను వివరణ అడిగి తెలియజేస్తానని సమాధానం దాటవేశారు.ఆవులు చనిపోయిన ఇన్సూరెన్స్ కు సంబంధించిన ఫైల్ అన్ని మాపై అధికారులకు పంపించామన్నారు.



## రిజర్వాయర్లు గల్లంతైన విద్యార్థి ఆచూకీ లభ్యం

ఆనందపురం, ఏప్రిల్11, ప్రభాతవార్త

ఆనందపురం మండలం గంభీరం రిజర్వాయర్లో సోమవారం తరుణ్ కుమార్ విద్యార్థి గల్లంతైన విషయం మనకు తెలిసిందే సోమవారం నుండి గాలింపు చర్యల్లో భాగంగా 15 మంది ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందితో మంగళవారం ఉదయం 10:30 సమయంలో రిజర్వాయర్లు విద్యార్థి మృతదేహం లభ్యమైందని ఆనంద పురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు తెలిపారు. గాలింపు చర్యలలో భాగం గా ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందితోపాటు సిఐ రామచంద్రరావు, ఎస్ఐ శ్యాంసుందర్ పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు. విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆనందపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ఆనందపురం మండలం వెల్లంకి ఎన్హెచ్-16 రోడ్డు ఎర్నిమాంబ గుడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఆనందపురం వైపు నుండి తగరపువలస వైపు వెళ్తున్న టాటా ఏసీ రోడ్ రిపేర్ చేస్తున్న కారణంగా మధ్యలో సిమెంట్ దిమ్మలు పెట్టి ఉన్నందున టాటా ఏసీ డ్రైవర్ స్పీడ్గా నిర్లక్ష్యంగా టాటా ఏసీ నడిపి సిమెంట్ డివైడర్ దిమ్మను బలంగా ఢీకొన్నాడు. ఈ ఘటనలో టాటా ఏసీ బోల్తా పడింది. టాటా ఏసీ నడిపిన వ్యక్తి పీతల మహేష్ (38) యాదవ కులం మారికవలస అను అతను టాటా ఏసీ కిందపడి ప్రమాద స్థలంలోనే చనిపోయాడు. క్యాబిన్లో ఉన్న ఇద్దరు వ్యక్తులకు చిన్నచిన్న గాయాలయ్యాయి. ఇరువురిని చికిత్స నిమిత్తం108లో ఎన్నారై హాస్పిటల్కి తరలించారు. ఎస్సై రఘురాం చర్యలు చేపట్టి మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రి తరలించారు. కేసు నమోదు చేసి ఆనందపురం సిఐ రామచంద్రరావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

## లోడగలవానిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

### పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు : ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



ఆనందపురం మండలం, లొడగలవానిపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ ముందుగా పంచాయితీలో ఉన్న ప్రజలను జగన్మోహన్ రెడ్డి పథకాలు లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆశాదీపం అన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకం అందరికీ అందిస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా పాలన సాగించడంలో జగన్మోహన్ రెడ్డికి మించిన నాయకుడు లేడని తండ్రికి తగ్గ తనయుడని ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బంక సత్యం, వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, సర్పంచ్ లోడగల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ లోడగల రమణ, రౌతు వెంకట్రావు, పాండ్రంగి అప్పారావు, బంటు బిల్లి మణిశంకర్ నాయుడు, బొట్ట రామకృష్ణ, ఎమ్మార్వో రామారావు, ఎంపీడీవో లవరాజు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య

## విశాఖ జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా జె.ఎం.నాయుడు



పీఎం పాలెం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య విశాఖ జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా జె.ఎం.నాయుడు (ఏపిపిటిడి) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్టమెంట్ ప్రధాన కార్యదర్శిగా జి.టి.వి.సుదర్శన్ పట్నాయక్ను నియమిస్తూ ఆ సంఘ రాష్ట్ర చైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖలో జరిగిన 70 అనుబంధ సంఘాల ఎ.పి.జి.ఇ.ఎఫ్ సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్న జిల్లా కార్యవర్గాన్ని ఆయన అనుమతిస్తూ ప్రకటించారు. విశాఖ జిల్లా ఎపిజిఇఎఫ్ జిల్లా అధ్యక్షులుగా జై.ఎం.నాయుడు, ప్రధాన కార్యదర్శిగా జి.టి.వి. సుదర్శన్ పట్నాయక్ కన్వీనర్గా ప్రొ.పుల్లారావు, వర్కింగ్ ప్రెసిడెంట్గా కరుణాకర్రావు, ఉపాధ్యక్షులుగా నీలాపు శ్రీనివాస్, వేణుగోపాల్రెడ్డి, ఉమామహేశ్వరరావు, కార్యదర్శులుగా విష్ణుమూర్తికి, భార్గవ్, వల్లే శ్రీను, హెన్నా కోశాధికారిగా చిరంజీవిని, ప్రచార కార్యదర్శులుగా శ్రీరామమూర్తి, అప్పలనాయుడు, కె.ఎల్.శ్రీనివాస్లు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర నాయకులు పొలాకి శ్రీనివాసరావు, కన్వీనర్ ఖాదర్ బాబా, వైస్ ప్రెసిడెంట్ వ్యవహరించారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి

పీఎం పాలెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మధురవాడ ఏపిఈపీడీసీఎల్ జోన్-2 ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోన్-3, ఆపరేషన్ ఈఈ పోలాకి శ్రీనివాసరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

పీఎం పాలెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మధురవాడ జోన్ కేంద్రంలో గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘ పూర్వ అధ్యక్షుడు కరణం రామ్మోహన నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ గత కార్య కలాపాలు చర్చించి నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. 4 ఏళ్లు కొనసాగే నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా జనరల్ బాడీ సమావేశం ఎన్నుకుంది. గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులుగా ఆనందబాబు గొల్లంగి, వంటాకుల శ్రీనివాసరావు, బండారు అనిల్ కుమార్, కరణం రామ్మోహన నాయుడు, అధ్యక్షుడుగా చలమూరి నాయుడుబాబు, ఉపాధ్యక్షులుగా జక్కన దేముడు నాయుడు, రంధి నాయుడు, సూరెడ్డి సత్యనారాయణ, గుళ్లపల్లి తిరుపతి నాయుడు, గురువు నారాయణరావు, బొబ్బాడ మద్దురావు, కాళ్ల రమణమూర్తి, తానారి రమణ, ప్రధాన కార్యదర్శిగా దొగ్గ దుర్గాప్రసాద్, సహాయ కార్యదర్శులుగా మడక ఈశ్వరరావు, బైపురెడ్డి రమేష్నాయుడు, కొల్లు సత్యనారాయణ, కోశాధికారిగా శిరపరపు గౌరీశంకర్, యూత్ ప్రెసిడెంట్గా దొగ్గ గణేష్లతో కూడిన జంబో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనది నూతనంగా ఎన్నికయిన అధ్యక్షులు చలమూరి నాయుడుబాబు ప్రధాన కార్యదర్శి దొగ్గా దుర్గాప్రసాద్ తెలిపారు.

## తాగునీటి పథకాల నిర్మాణాలలో పక్కా నాణ్యతలు పాటించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు ఏప్రిల్ 11,ప్రభాతవార్త

జల్ జీవన్ మిషన్లో చేపట్టిన తాగునీటి పథకాల నిర్మాణాలలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులతో తాగునీటి పథకాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైపులు, మెటీరియల్స్, ఇతర సామగ్రి కొనుగోలు మంచి నాణ్యతలు పాటించాలని సూచించారు. తాగునీటి పథకం నిర్మాణం పూర్తయ్యాక గ్రామస్తుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. నీటి సరఫరాలో ఎటువంటి లోపాలు ఉండకూడదని అన్నారు. విద్యుత్ సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని వస్తే ట్రాన్స్ కో అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు. పాడేరు డివిజన్ పరిధిలో 3288 స్కీములకు పనులు జరుగుతున్నాయని అన్నారు. నీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎండాలైన తాగు నీటి పథకాలను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. ఇంజనీరింగ్ అధికారులు తాగునీటి పథకాల నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కార్యదర్శికి ఫోన్ చేసిన ఇప్పటి వరకు జరిగిన పనులకు సంబంధించి రూ.28 కోట్ల 50 లక్షల బిల్లులు ఆన్లైన్లో అప్ లోడ్ చేసామని అల్లూరి జిల్లాను ప్రత్యేకంగా భావించి నిధులు విడుదల చేయాలని కోరారు. కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామ రాజు జిల్లాను మిగతా జిల్లాలతో పోల్చకుండా జిల్లా అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా కృష్ణ, పాడేరు డి.ఇ.ఇ.వి. ఎస్. ప్రకాష్, అనంతగిరి డి.ఇ. ఎం.జయరామ్, 11 మండలాల ఏఇఇలు తదితరులు పాల్గొన్నారు.





విశాఖ దక్షిణ నియోజకవర్గం 34వ వార్డులో మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో వైకాపా రీజినల్ కోఆర్డినేటర్ వై సుబ్బారెడ్డితో పాల్గొన్న ఆ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, రామకృష్ణ ఉన్న దృశ్యం. ఆ నియోజకవర్గ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో రామకృష్ణను సత్కరించారు. (సకృష్ణీ-ప్రభాతవార్త)

## మహాత్మా జ్యోతి రావు పులే జయంతి వేడుకలు



పాడేరు ఏప్రిల్11,ప్రభాతవార్త

మహాత్మా జ్యోతి రావు పులే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జ్యోతి రావు పులే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పుల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘసంస్కర్త, సమాజంలో కుల పరమైన వివక్షత రూపమపటానికి తన జివితాన్ని ధారా పోసిన మహాత్ముడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ పి.అంబేద్కర్, కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డి. ఫారం పట్టా భూములను పక్కాగా నమోదు చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు ఏప్రిల్ 11,ప్రభాతవార్త



డి.ఫారం పట్టా భూములను పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో పాడేరు నియోజక వర్గం పరిధిలోని 5 మండలాల తహాశీల్దారులకు, విఆర్ఓలకు డి.ఫారం భూముల గుర్తింపు, రికార్డులు నిర్వహణపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములకు, పట్టా భూములకు ప్రత్యేకంగా ల్యాండ్ పార్సిల్ మ్యాప్లు (ఎల్.పి.ఎం) తయారు చేయాలని స్పష్టం చేశారు. పట్టా భూములు, ఎస్సైన్మెంట్ భూములు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. భూముల రికార్డుల సక్రమంగా నిర్వహించి పూర్తి వివరాలను వెబ్ ల్యాండ్లో నమోదు చేయాలని చెప్పారు. రైతులకు రైతు భరోసా, పంటల భీమా, వ్యవసాయ రాయితీలు పొందే విధంగా తగని చర్యలు చేపట్టాలన్నారు. భూముల రీసర్వే పకడ్బందీగా చేయాలని చెప్పారు. విఆర్ఓలకు పట్టా భూములు, ప్రభుత్వ భూములపై అవగాహన ఉండాలని చెప్పారు. డి-ఫారం పట్టా, ఎస్సైన్డ్ భూముల, సర్వే నంబర్లు, అడంగళ్లో నమోదుపై అవగాహన కల్పించారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, సర్వే ఇన్స్పెక్టర్ ఎస్.నాగేశ్వర రావు, పాడేరు తహాశీల్దారు వి.త్రినాధరావు నాయుడు, జి.మాడుగుల తహాశీల్దార్ అప్పల స్వామి, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జి.కె. వీధి, కొయ్యూరు మండలాల విఆర్ఓలు పాల్గొన్నారు.

## ఇవిఎంలు భద్రపరచడానికి భవనాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్



పాడేరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త

ఇవిఎంలను భద్ర పరచడానికి అవసరమైన భవనాలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాత బాలికల వసతి గృహాన్ని ఇవి ఎం.గొడౌన్గా ఏర్పాటు చేస్తామన్నారు. కుమ్మరిపుట్టు గురుకులం ఎదురుగా ఉన్న మినీ స్టేడియం (ఆర్చరీ శిక్షణ) భవనాన్ని పరిశీలించారు. డిగ్రీ కళాశాల భవనంలో మూడు ప్రభుత్వ కార్యాలయాలలో ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఆర్చరీ శిక్షణ భవనానికి తరలిస్తామని అన్నారు. మిగిలిన రెండు కార్యాలయాలను ఐటిడిఏ కార్యాలయంలో వసతి సౌకర్యం కల్పస్తామన్నారు. ఆర్చరీ శిక్షణా కేంద్రానికి రంగులు వేసి మరుగుదొడ్ల మరమ్మతులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా డిగ్రీ కళశాలలో పరిశీలించిన భవనానికి కిటికీలను పూర్తిగా మూసి వేయాలని సూచించారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ, డి.వి.ఆర్ ఎం.రాజు, పాడేరు తహాశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు, డి.ఇ.ఇ. అనుదీప్ పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

### -బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు

పాడేరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యాలయంలో రాష్ట్ర గిరిజన అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పులా మాల వేసి రాష్ట్ర గిరిజన మోర్చ సభ్యులు సమక్షణ నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు ఈయన బాలహీన వర్గాల దినజన బందూపుడు, సమ సమాజ నిర్మాణ కృషావాలుడు, భవిష్యత్తు తరాలకు సూర్తి ప్రధాతడు అని చెప్పడం జరిగింది. ఆలాగే సమాజంలో కుల వీవక్ష, వెనక బడుగు, బలహీన వర్గాలకు హక్కులకు పోరాటం చేసిన మహా వ్యక్తి ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇన్చార్జ్ కురుసా రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బూత్ అధ్యక్షులు దురు గంగాధర్, పాంగి ఈశ్వరరావు, బూత్ కార్యదర్శి కీల్లో రమేష్ నాయుడు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక రోజు నిరసన దీక్షలను విజయవంతం చేయండి

### స్వార్థ రాజకీయాలకు ఆదివాసులను బలిచేస్తున్నారు -ఆదివాసీ జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర పిలుపు

పాడేరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త



బోయవాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ... ఏప్రిల్ 14న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అంబేద్కర్ విగ్రహాల వద్ద ఒక రోజు నిరసన దీక్ష కార్యక్రమాలు నిర్వహించి తమ వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియజేయాలని ఆదివాసీ జెఏసి ఎఎస్సార్ జిల్లా కన్వీనర్ రామారావు దొర పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు చేపట్టానున్న ఈ దీక్ష శిబిరాలు పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో పాడేరు, చింతపల్లి, అరుకులోయ ప్రధాన కేంద్రాలలో పూర్తిస్థాయి దీక్షలు నిర్వహించాలని మిగతా మండలాలకు ఆయా ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రామారావు దొర కోరారు. స్వార్థ రాజకీయాలకు ఆదివాసులను బలిచేయడానికే రాష్ట్ర ఆదివాసుల జనాభాకంటే అధిక జనాభా కలిగి, విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందిన బోయ వాల్మీకి, బెంతో ఒరియా కులాలని ఎస్టీ జాబితాలో చేర్చడం వలన అదిమాతెగల మనుగడ పూర్తిగా దెబ్బతింటుందని, ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని వెనక్కి తీకోవాలని దొర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గంగరాజు,గంగులయ్య, సుమన్ బుడిదే, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి




పాడేరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త

పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటిక సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పసుపు కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని క్వింటా పసుపును రూ.15 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటా పసుపు ధర సరుకు రూ.4,100 నుండి 5,500 లోపు మాత్రమే కొనుగోలు జరుగుతుందని ఈ నేపథ్యంలో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఎకరానికి కౌలుతో పాటు రూ.1,50,000 నుండి రూ.1,80,000 లవరకు పెట్టుబడి అవుతుందని వచ్చిన దిగుబడిని మార్కెట్లో లభిస్తున్న ధర బట్టి చూస్తే ఎకరానికి లక్ష నుండి ఎనబై వేల వరకు నష్టపోతున్నారని అన్నారు. మద్దతు ధరల ప్రకారం పసుపు కొనుగోళ్ళు వెంటనే ప్రారంభించాలని ప్రస్తుత ఉత్పత్తి ఖర్చుల ప్రకారం స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం కింటా రు.15వేల మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన కళ్ళాలలో వున్న పసుపు తడిసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. గ్రేడింగ్ చేసుకునేందుకు వీలుగా రైతులకు అవసరమైన టార్పాలిన్ పట్టాలను 50% సబ్సిడీపై రైతులకు ఇవ్వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతులపై ఆంక్షలు విధించి ఎగుమతులను ప్రోత్సహించేలా రాష్ట్రప్రభుతం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవాలని అన్నారు. పసుపు అధికంగా పండే ప్రాంతాలలో పసుపు ఆధారిత పాలసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా నాయకులు కే సింహాచలం కూడ రాధాకృష్ణ, డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ వద్దకే రేషన్ అందించాలి

పాడేరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త



జిల్లాలో అంగన్వాడి సెంటర్ వద్దకు రేషన్ సక్రంగా అందడం లేదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.భాగ్యలక్ష్మి తెలిపారు మంగళవారం యూనియన్ జిల్లా కార్యవర్గం సమావేశంలో మాట్లాడారు. అరుకు ప్రాజెక్ట్ మీటింగ్ జరపడం లేదని ప్రతినెల ప్రాజెక్ట్ మీటింగు జరపాలని డిమాండ్ చేశారు ప్రతి ప్రాజెక్ట్ మీటింగ్కి టిఏడిఏ చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ప్రకారం జీతం పెంచాలని డిమాండ్ చేశారు. మినీ సెంటర్ను మెయిన్ సెంట్రల్గా మార్చాలని తెలిపారు. కొన్ని ప్రాజెక్టుల్లో సమావేశాలు జరుపుకోవడానికి షెల్టర్ ఏర్పాటు చేయాలని బాత్రూములు మంచినీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ సమస్యలపై ఈనెల 21వ తేదీన జిల్లా కలెక్టర్ పీడీలను కలిసి విన్నవించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళావతి, ముత్యాలమ్మ, వెంకటలక్ష్మి, కొండమ్మ, పాల్గొన్నారు.

## ద్వీచక్ర వాహనాలు ఢీ.. నలుగురికి తీవ్ర గాయాలు

పాడేరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు మండలం మంగళవారం మధ్యాహ్నం కరకపుట్టు గ్రామ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్వీచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాద సంఘటనలో నలుగురు యువతీ యువకులకు తీవ్ర గాయాలు కావడంతో ప్రమాద ప్రదేశం నుంచి పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి అత్యవసర వైద్య చికిత్సలు వైద్య సిబ్బంది అందజేశారు.

## 26వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కెకె రాజు



విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో 20లక్షలు రూపాయల వ్యయంతో సచివాలయం పరిధి శాంతి పురంలో డ్రైన్లు మరియు కల్వర్టులు నిర్మాణం పనులకు, చిన్నూరు మసీదులో టాయిలెట్స్, వాజుఖానా నిర్మాణంకు సంబంధించి 20లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం 26వ వార్డు ఇంచార్జ్ పీలా వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్ కుమార్రాజు, మాజీ కార్పొరేటర్ పోతు సత్యనారాయణ బులుసు జగదీష్ అనుబంధ సంఘాల జోనల్ ఇంచార్జిలు హెచ్ఐ ఫరూకి, యం సునీల్, రామలింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్ బొడ్డేటి కిరణ్, చిన్నూరు మసీదు ప్రెసిడెంట్ నవాబ్ ఏఈ శ్రీరాంమూర్తి డైరెక్టర్ పాండవ శ్రీను, అమ్మాజీ, శ్యామల, గౌష్య హరి, ఫారూకి, వర్క్ఇన్స్పెక్టర్ అనిల్ సచివాలయం సిబ్బంది, వాలంటీరులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలు



విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మాజ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మహాత్మజ్యోతిరావు పూలే సామాజిక అసమానతలను చేదించిన మహామనిషి అని అన్నారు. పూలే ఆలోచనలు సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శమని బహుజన వర్గాలకై పూలే దంపతులు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, కార్పొరేటర్లు కె అనిల్కుమార్రాజు ఆళ్ల లీలావతి శ్రీనివాస్ రెయ్యి వెంకటరమణ, కె వి యస్ శశికళ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, మహిళా నాయకురాలు రమణికుమారి వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మీ, నీలి రవి, యువజన విభాగం జోనల్ ఇంచార్జి యుం సునీల్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, నార్త్ బీసీ సెల్ ప్రెసిడెంట్ గంగా మహేష్, జెసిఎస్ మండల ఇంచార్జి లు బలుసు జగదీష్, అమర్రెడ్డి, సీనియర్ నాయకులు వసంతల అప్పారావు, గురువోజీ, కోడూరి సుశీల రామ లక్ష్మీ, సుజాత, దమయంతి అమ్మాజి, శ్యామల ఎన్ కుమార్, రాజేశ్వరరావు, చందు రెడ్డి సురేష్ పాల్గొన్నారు.



## 18న సకాలంలో వాహన పన్నులు చెల్లించని వాహనాల వేలం

అగనంపూడి, ఏప్రిల్ 11,ప్రభాతవార్త

సకాలంలో వాహన పన్నులు చెల్లించనివాహనాలు, మోటార్ తనిఖీ అధికారి విధి నిర్వహణలో అపరాధ రుసుములు విధించినవి నేటికి పన్నులు కట్టకుండా వదిలేసిన వాహానాలను ఈనెల 18న 18 వాహానాలను వేలం వేస్తున్నట్టు గాజువాక రవాణా శాఖ అధికారి విజయకుమార్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 500 రూపాయలు డిడితో రవాణాకార్యాలయంలో వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

## వృద్ధులకు పింఛన్లు పంపిణి



అగనంపూడి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

అగనంపూడి కోలనీ పెదమడకలో ఉన్న సర్వహిత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 75 మంది నిరుపేద వృద్ధులు వికలాంగులు, వితంతువులకు ప్రతినెలా ఇస్తున్న పింఛన్లు పంపిణి తో పాటు మరో మూడు నిరుపేద అర్హుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు ముఖ్య అతిధిగా విచ్చేసిన సీనియర్ న్యాయవాది గాజువాక బార్ అసోసియేసన్ అద్యక్షులు సీనియర్న్యాయవాది కెవిస్వామి చేతుల మీదుగా అందచేసినట్టు తెలిపారు. ఫించన్ల పంపిణి కార్యక్రమం అనంతరం ముఖ్య అతిధి స్వామిని దుశ్శాలువతో ట్రస్టు సభ్యులు సత్కరించారు.

## పూలే స్ఫూర్తితో అసమానతలు రూపుమాపుదాం: జిల్లా కలెక్టర్ రవిపట్టన్శెట్టి

అనకాపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మహాత్మా జ్యోతిరావుపూలే ఆదర్శాల ను ఆచరిస్తు సమాజంలో మిగిలి ఉన్న అసమానతలను రూపుమాపేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గుండాలవద్ద గల జివిఎంసి సమావేశం మందిరంలో బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావుపూలే 197వ జయంతోత్సవాలకు ఆయన అధ్యక్షత వహించారు. ఎంపి డాక్టర్ బివిసత్యవతి, జిల్లాకలెక్టర్ ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితమే సమాజం ప్రగతి పథంలో పయనించాలంటే బాలకలకు విద్య అవసరమని గుర్తించి పూలే మహిళలకు పాఠశాల ప్రారంభిం చారన్నారు. అట్టడుగు వర్గాల వారిలో చైతన్యం తీసుకువచ్చి సమాన హక్కులకోసం పోరాడారని తెలిపారు. ఎంపి డాక్టర్ బివి సత్యవతి మాట్లాడుతూ మహాత్మాపూలే సమసమాజ స్థాపనకుకృషి చేసిన మహనీయుడని వారి అడుగు జాడల్లో మనమంతానడవాలన్నారు. భగవంతుడు ఒకడేనని ఆయనను ప్రతివారు ఆరాధించవచ్చని భోధించారని, వర్ణవివక్ష లింగ వివక్ష నిర్మూలనకు కృషిచేసారన్నారు. నాడునేడు కార్యక్రమంతో పేదల వద్దకు కార్పొరేట్ విద్యను తీసుకోవచ్చన్నారు. గృహిణిల పేరిట ఇల్లు ఇస్తున్నారని, అమ్మఒడి, ఆసరా వంఇ అన్ని ఇస్తు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్చైర్పర్సన్ బి వికాహ సత్యవతి, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, జిల్లారెవెన్యూ అధికారి వెంకటరమణ, జిల్లా బిసి సంక్షేమ అధికారి కె.రాజేశ్వరి, తెలుకల కార్పొరేషన్ డైరెక్టర్ జగదీష్కఉమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి నిర్విరామ కృషి

### -ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు



విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నిర్విరామంగా కృషి చేస్తాం దని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు పేర్కొన్నారు. మం గళవారం గాజువాక యూనిట్ సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గాజువాక యూనిట్ గౌరవ అధ్యక్షుడు నగర శాఖ ఉపాధ్యక్షులు పితాని సూర్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర శాఖ అధ్యక్షుడు పి నారాయణ్ ఈసమావేశంలో మాట్లాడుతూ తొలుత జర్నలిస్ట్ సంఘం నాయకుడు కోయిలాడ పరుశురాం స్వాగతం పలికారు. పితాని సూర్యప్రసాద్ గాజువాక ప్రాంతంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇక్కడ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. ఐక్యంగా వుంటూ రాష్ట్రంలోనే ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓను తాము వ్యతిరేకిస్తున్నామని కమిటీలలో జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను ఉపయోగించుకోవడం చైతన్యవంతం కావాలని ఆయన కోరారు. కోవిడ్ కారణంగా మృతి చెందిన జర్నలిస్టులకు ఎటువంటి సహాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్నివేళలా తాము అందుబాటులో వుంటూ వారికి అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. నగర అధ్యక్షుడు పి నారాయణ్ మాట్లాడుతూ గాజుఆవక శాఖ పనితీరును ప్రశంసించారు. ఈప్రాంతంలో జర్నలిస్టుల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవళేశ్వరపు రవికుమార్ మాట్లాడుతూ జర న్లిస్టులు ఖాజా, రామకృష్ణ తదితరులు స్దానిక సమస్యలను పెద్దలకు వివరించారు. యూనియన్ నేతలను యూనియన్ సభ్యులచే ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్, గాజువాక ప్రాంత సీనియర్ జర్నలిస్టులు నారాయణరావు ఎన్ఎస్ఆర్ గుప్తా, శశి,శేషు,బత్తిన రాజు , గౌతమ్,సురేష్, దాస్,రమేష్, శారద, అప్పలరాజు, చిన్న ,దొడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ నిధులతో 230 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పాల్గుణ, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రలు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాల్గొన్న మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా బంగారు మెట్ల పంచాయతీలో ఇప్పటివరకు ఏ గ్రామానికి సరైన రహదారి సదుపాయం గానీ విద్యా వైద్యం త్రాగునీరు వంటి మౌళిక సదుపాయాలను ఆయా గ్రామాలు నోచుకోలేకపోయాయని ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదని జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మన్యం అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించారని అందులో భాగంగా బంగారమెట్ట పంచాయతీలో ఒక కోటి 50 లక్షల రూపాయలు వ్యాయామంతో వివిధ గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించడం జరిగిందని అంతేకాకుండా ఆయా పంచాయతీల్లో రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి పక్కా రహదారి ఉండే విధంగా చర్యలు చేపడతామని అందుకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా ముఖ్యమంత్రి జగనన్నను కోరుతామని ఆయన అన్నారు. అనంతరం బంగారు మెట్ట తుస్తాపల్లి తదితర గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఎంతో మేలు చేస్తున్న జగనన్నకు అందరూ మద్దతుగా నిలవాలని వారు కోరారు. అనంతరం మండల కేంద్రంలో వెలుగు కార్యాలయ ఆవరణలో వెలుగు ఏపిఎం దేవమంగ ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తుంది అన్నారు. మండలంలో మూడో విడత వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 23 పంచాయితీల్లో 374 స్వయం సహాయక సంఘాల అర్హులైన 3369 మంది అక్క చెల్లెమ్మలకు 63 లక్షల 14 వేల 464 రూపాయల చెక్కులను స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మండల వైసిపి అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు ఎంపీపీ అరిసెల సీతమ్మ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకట రమేష్ పెదకూడా సర్పంచ్ బాబురావు గంగాధరం, సుజనకోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి వైసిపి సీనియర్ నాయ కులు కూడా మచ్చలింగం గంపరాయి బాబురావు సుందర్ తిరుపతిరావు రాజారావు గ్రామ సచివాలయ కన్వీనర్లు సన్యాసిరావు వరలక్ష్మి జనం తిరుపతితో పాటు సోషల్ మీడియా కన్వీనర్లు పాంగి పులి రాజు కూడా దాసు, ఎంపీడీవో రమేష్ వెలుగు సిబ్బంది ఏసి ప్రసాద్‌రావు బిఎల్ వైకుంఠరావు ఏపీఎం దేవమంగ బి.దామోదరం, వెలుగు సీసీలు సిబ్బంది స్వయం సహాయక సంఘాల మహిళలు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు




ముంచంగిపుట్టు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చొద్దని, జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య, మండల గిరిజన సంఘం కార్యదర్శి ఎంఎం శ్రీను, గిరిజన సంఘం నాయకులతో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఉమ్మడి జిల్లాల జడ్పీచైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రలను మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలి వద్ద అడ్డుకున్నారు. బోయాలను ఎస్టీ జాబితాలు చేర్పించేందుకు అసెంబ్లీలో తీర్మానించినప్పుడు నోరు మెదపని గిరిజన ఎమ్మెల్యే, ఎంపీలు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. గిరిజనుల జాబితాలో బెంతు ఒరియా బోయ వాల్మీకులను చేపిస్తే ఖబర్దార్ అంటూ, గిరిజన ఎమ్మెల్యే ఎంపీలు గిరిజన పక్షాన నిలబడి పదవులను రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ తీర్మాన ప్రకటనలో నోరు మెదపకుండా గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదనను వ్యక్తపరిచారు. గిరిజన జాతికి ద్రోహం చేస్తున్న గిరిజన ద్రోహులు పదవుల రాజీనామా చేసి ఆదివాసి పోరాటంలో స్వతంత్రంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గిరిజన ప్రాంతంలో భూగర్భ ఖనిజాలుగా నిక్షేపంగా ఉన్న బాక్సైడ్ తవ్వకాలలో భాగంగా బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి జన బల ప్రయోగం కొరకే తప్ప మరొకటి లేదని తీవ్రంగా ఖం డించారు. గిరిజన ప్రాంతంలో గిరిజన అభివృద్ధి కొరకు నియమితులైన గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీలు వైసిపి ప్రభుత్వానికి తొత్తులుగా మారి అధికార దాహంతో గిరిజనుల గొంతు నొక్కుతున్నారని, గిరిజనుల హక్కుల చట్టాలను కాలరాస్తూ గిరిజనులపై అధికారం చూపుతున్నారని ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ 1 పాటు భోయి సత్యనారాయణ, లక్ష్మీపురం సర్పంచ్ కోర్రా త్రినాథ్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి భీమరాజు, గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు గాసిరం దొర, వంతల లైకోన్, రామదాసు, శ్రీను గిరిజన మహిళ సంఘం (ఐద్వా) మండల అధ్యక్షురాలు సీసా విజయలక్ష్మి, మండల కమిటీ సభ్యురాలు సోనియా ఈశ్వరిలతోపాటు గిరిజనులు పాల్గొన్నారు.

# అక్కా చెల్లెమ్మలకు అండగా జగనన్న ప్రభుత్వం

## వైఎస్సార్ ఆసరా వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు డ్వాక్రా అక్క చెల్లెమ్మల కష్టాలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి కళ్లారా చూశారని, వారి కష్టాలను తీర్చాలని ఉద్దేశంతో వాళ్ళ అప్పులన్నింటిని దశలవారీగా ప్రభుత్వమే మాఫీ చేస్తుందని ఇచ్చిన హామీని నేడు నెరవేరుస్తున్నారని విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టులో మంగళవారం వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అక్కా చెల్లెమ్మలు ముఖంలో చిరునవ్వులు చూడాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఇచ్చిన మాట కోసం నిలబడి మూడు దఫాలుగా రుణాలు మాఫీ చేసినటువంటి ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. జగన్మోహన్ రెడ్డిని ప్రజలంతా ఏదైతే నమ్మకాన్ని ఉంచారో ఆ నమ్మకానికి అనుగుణంగానే నేడు ఆయన పాలన కొనసాగుతుందని చెప్పారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, సర్పంచ్ రమేష్, సర్పంచ్ రత్నకుమారి, ఎంపీటీసీ కొండమ్మ, స్థానిక వైసీపీ నాయకులు కృష్ణమోహన్, కొండలరావు, మోహన్, జగన్నాథం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



మాధవధార, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో డా. బొత్స ఝాన్సీ లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ఆమె ప్రసంగిస్తూ ఆధునిక కాలంలో రక్తదానం మృత సంజీవినితో సమానమని, రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని ఆమె పిలుపునిచ్చారు. అలాగే రక్తదానం, దాతకు కూడా అధికారిక ఆయుష్షుని కలిగించగలదని, నూతన రక్తం అభివృద్ధి కావడం ద్వారా తేజం కూడా కలిగించగలదని ఆమె పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 123 యూనిట్లు రక్తం సేకరించారు. ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ్ రావు, కళాశాల సిబ్బందియావన్మంది తమ శుభాకాంక్షలను డా.బొత్స ఝాన్సీ లక్ష్మికి తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి కళాశాల ఎన్.సి.సి.విభాగం, ఎన్.ఎస్.ఎస్ విభాగము సంయుక్త ఆధ్వర్యంలో విజయనగరం రెడ్ క్రాస్, రోటరీ క్లబ్, గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ సంస్థల సహకారంతో కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. వినికిడి లోపం ఉన్న వారికి వినికిడి పరికరాలు, అవిటి వారికి చేయూత కర్రలు, హెచ్‌ఐవి బాధితులకు పౌష్టిక ఆహారం, 100 మంది పేదలకు వస్త్ర దానం, సీతం కళాశాల ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో ప్రేమ సమాజం, కోట జంక్షన్, వివిధ ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## 16 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

# విగ్రహ ప్రతిష్టాపన



భీమునిపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

చిట్టివలస జ్యూట్‌మిల్ రామాలయంలో ఆకెళ్ల సత్యనారాయణ, గణేష్ పంతులు 16 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. వేద పండితులు మంత్రాలతో పూజలు జరిపించారు. ఈ పూజ కార్యక్రమానికి పలువురు పండితులు, భక్తులు, హాజరయ్యి స్వామి వారి దీవెనల కోసం పూజలు చేశారు.

# గ్రామపంచాయతీ సచివాలయం తాటితూరులో ఏకగ్రీవంగా ఎన్నికలు



భీమునిపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

తాటితూరు గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు మంగళవారం గ్రామపంచాయతీ సచివాలయం తాటితూరులో ఎన్నికల అధికారి డా.ఆర్ శ్రీనివాసు ఆధ్వర్యంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. 42 మంది సభ్యులకు గాను 30 మంది హాజరయ్యారు. సంఘ ప్రెసిడెంట్‌గా నక్క నర్సింగరావు, సెక్రటరీగా పల్ల అప్పారావు, ట్రెజరర్‌గా పల్ల రాము, మెంబర్స్ పల్లి గురువులు, పల్ల ఎల్లయ్య, పల్ల రామన్న, పల్ల పెద్దయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ తాటి తూరు సర్పంచ్ సిరుగుడి ఈశ్వర్ సంతోషి, టి.నగరపాలెం సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమి, ఎంపీటీసీ సభ్యులు పల్ల నీలిమ, దుంపల ప్రభాకర్, పల్ల అప్పారావు పాల్గొన్నారు.

# సీఎం జగనన్నతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

## మహిళల అభ్యున్నతే జగనన్న లక్ష్యం -జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం : అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ -ముంచంగిపుట్టు మండలంలో 374 స్వయం సహాయక సంఘాలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత కింద 3369 మంది అక్క చెల్లెమ్మలకు రూ.63 లక్షల 14 వేల 464ల చెక్కులను అందించిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్ పర్సన్



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

సీఎం జగనన్నతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యపడుతుందని అదేవిధంగా మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగనన్న పనిచేస్తున్నారని ఇవన్నీ జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మంగళవారం ముంచంగిపుట్టు మండలంలో అరకు ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా ముంచంగిపుట్టు మండలంలోని బంగారమెట్ట పంచాయితీ తుస్సాపల్లి గ్రామంలో బంగారమెట్ట పంచాయితీ సర్పంచ్ రత్నకుమారి, ఎంపీటీసీ కొండమ్మ మండల వైసిపి అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు, ఎంపీపీ అరిసెల సీతమ్మ ఆధ్వర్యంలో రూ.10 లక్షల జిల్లా పరిషత్ నిధులతో 230 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పాల్గుణ, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రలు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాల్గొన్న మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా బంగారు మెట్ల పంచాయతీలో ఇప్పటివరకు ఏ గ్రామానికి సరైన రహదారి సదుపాయం గానీ విద్యా వైద్యం త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలను ఆయా గ్రామాలు నోచుకోలేకపోయాయని ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదని జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మన్యం అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించారని అందులో భాగంగా బంగారమెట్ట పంచాయతీలో ఒక కోటి 50 లక్షల రూపాయలు వ్యాయామంతో వివిధ గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించడం జరిగిందని అంతేకాకుండా ఆయా పంచాయతీల్లో రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి పక్కా రహదారి ఉండే విధంగా చర్యలు చేపడతామని అందుకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా ముఖ్యమంత్రి జగనన్నను కోరుతామని ఆయన అన్నారు. బంగారు మెట్ట తుస్తాపల్లి తదితర గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు వాలంటీర్లతో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను సమగ్రంగా వివరించారు. ఇంటింటికి వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం స్టిక్కర్లను అతికించారు. మండల కేంద్రంలో వెలుగు కార్యాలయ ఆవరణలో వెలుగు ఏపిఎం దేవమంగ ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తుందన్నారు. మండలంలో మూడో విడత వైయస్సార్ ఆసరా పథకం ద్వారా 23 పంచాయితీల్లో 374 స్వయం సహాయక సంఘాల అర్హులైన 3369 మంది అక్క చెల్లెమ్మలకు 63 లక్షల 14 వేల 464 రూపాయల చెక్కులను స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించారు. ఎమ్మెల్యేతో పాటు జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మండల వైసిపి అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు, ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకట రమేష్, పెదకూడా సర్పంచ్ బాబురావు, గంగాధరం, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు కూడా మచ్చలింగం, గంపరాయి బాబురావు, సుందర్ తిరుపతిరావు, రాజారావు, గ్రామ సచివాలయ కన్వీనర్లు సన్యాసిరావు వరలక్ష్మి జనం తిరుపతితో పాటు సోషల్ మీడియా కన్వీనర్లు పాంగి పులిరాజు కూడా దాసు, ఎంపీడీవో రమేష్ వెలుగు సిబ్బంది ఏసి ప్రసాద్ రావు బిఎల్ వైకుంఠరావు ఏపీఎం దేవమంగ బి.దామోదరం, వెలుగు సీసీలు సిబ్బంది స్వయం సహాయక సంఘాల మహిళలు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారుని కలుస్తూ.. అభిప్రాయం తెలుసుకుంటూ...

## తుస్సాపల్లెలో సాగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ప్రభుత్వం సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి లబ్ధిదారుడినీ వ్యక్తిగతంగా కలుస్తూ ప్రభుత్వ పాలనపైనా సంక్షేమ పథకాల అమలుపైనా వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ బంగారుమెట్ట పంచాయితీ తుస్సాపల్లెలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు గృహసారథులు సచివాలయ కన్వీనర్లతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యుత్తమ పాలనను అందించిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని అన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ప్రతి గడపలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలు కనిపిస్తుందని అన్నారు. తన మన అనే బేధం లేకుండా అర్హత ఒక్కటే ప్రామాణికంగా సాశ్చువేషన్ పద్ధతిలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల అందించినటువంటి ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు.

**ఆనాడు తండ్రి....నేడు కొడుకు**

దివంగత నేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల పక్షాన నిలిచి ఆనాడు ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్సులను ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచారని... నేడు ఆయన తనయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఫ్యామిలీ డా.కాన్సెప్ట్‌ను ప్రవేశపెట్టి కొత్తశకానికి నాంది పలికారని అన్నారు. సాధారణంగా వైద్యుల వద్దకే రోగులు వెళతారు... కానీ రోగుల వద్దకే వైద్యులు వచ్చే కొత్త కాన్సెప్ట్ తీసుకొచ్చినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని అన్నారు. ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అక్కడ బీఎస్సీ నర్సింగ్ చేసినటువంటి వ్యక్తిని మరొక వైద్యులు, ఏఎన్ఎంల సహకారంతో ఆ రెండు వేల మంది ప్రజలకు వైద్యసేవలందించే విధంగా కార్యాచరణ రూపొందించారని చెప్పారు. ఇటువంటి గౌరవ ముఖ్యమంత్రి ఆదరించాల్సిన అవసరం మనందరికీ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంగారమెట్ట సర్పంచ్ రత్నకుమారి, స్థానిక ఎంపీటీసీ కొండమ్మ, ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, సుజన కోట ఎంపిటిసి సుబ్బలక్ష్మి, సుజనకోట సర్పంచ్ రమేష్, స్థానిక వైసీపీ నాయకుల కృష్ణమోహన్, కొండలరావు, మోహన్, జగన్నాథం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీతం కళాశాలలో గ్రామరథాన్ రెండవ రోజు కార్యశాల



మాధవధార, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రామరథాన్‌లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన సదస్సులో ఎల్.ఇ.డబ్ల్యూ.ఎఫ్ అడ్మిన్ ఆర్.యు.నరసింహం, సభ్యులు ఎన్.వి.కె.శేషాద్రి, ఎన్.వేణుగోపాల్, ఏ.లక్ష్మణరావు మొదలైన వారు పాల్గొన్నారు. ఆర్.యు.నరసిహం మాట్లాడుతూ భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాలను ఉదాహరణలతో వివరించారు. ఎన్.వి.కె.శేషాద్రి మాట్లాడుతూ ఆర్టికల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో విపులంగా వివరించారు. ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ వాక్యాలు, ఉపవాక్యాలు, పదబంధాలును గూర్చి, వాటిని ఏ విధంగా ఉపయోగించాలి అనేది ఉదాహరణలతో వివరించారు. ఏ.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సముచ్ఛయము, వాక్యాల సంధిలో సముచ్ఛయమును ఏ విధంగా ఉపయోగిస్తాము అనేది వివరించారు. సాధారణ, ద్వంద్వ, సంక్లిష్ట వాక్యాలు, వాటి అనువాదాన్ని వివరించారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, ఆంగ్ల అధ్యాపకులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేకి నివాళులర్పించిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని పరిష్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజ బాబు వారితోపాటు మూడవ వార్డు కార్పొరేటర్ గంట అప్పలకొండ రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు లోడగల కృష్ణ రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రావు రాష్ట్ర టిఎన్‌టియుసి జనరల్ సెక్రెటరీ నాగోతి శివాజీ విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ట సురేష్, సెక్రెటరీ సోడిపిల్లి నారాయణరావు, పార్లమెంట్ యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ లోడగల జానకిరామ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, చెన్న రాజు కంటుబోతు ఎర్రి నాయుడు, శెట్టిపల్లి గోపి, గొలగాని నరేంద్ర, జగన్నాథం గణేష్ రెడ్డి, నాగేశ్వరరావు, కాసరాపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, వాడమొదల సత్యారావు, మోటూరి కనకరత్నం మరుపల్లి సాయి జ్ఞానేశ్వర్, కనకల అప్పలనాయుడు మారోజు సంజీవ్ కుమార్, వాసుపల్లి పోలమ్మ కాసరాపు నాగరాజు, గండి బోయిన పోలిరాజు, బాబురావు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న

# భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పరిధి తగరపువలస చిట్టివలస జూట్ మిల్ ఆవరణలో 16 అడుగుల శ్రీశ్రీశ్రీ సుబ్రహ్మణ్యే శ్వర స్వామి విగ్రహ ప్రతిష్టకు వెళ్లి ప్రధాన అర్చకులు నరసింహ మూర్తి గురుస్వామితో ప్రత్యేక పూజలు నిర్వ హించి విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన ఏపీ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస నంద సరస్వతి స్వామీజీ ఆశీర్వ చనాలు తీసుకున్న భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు వారితోపాటు విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డి.ఎ.ఎన్.రాజు ఒకటవ వార్డు పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ట సురేష్, విశాఖ పార్లమెంట్ యువత సెక్రటరీ పిల్ల రాజేష్, మరుపల్లి సాయి జ్ఞానేశ్వర్, వెంకటేష్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



భీమునిపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘ సేవకుడైన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు పార్టీ క్యాంప్ ఆఫీస్ నందు భీమిలి జీవీఎంసీ 3వ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు కోంద్రు రామసూరప్పుడు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావుగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో జన్మించారు. పూల తండ్రి గోవిందరావు కూరగాయలు వ్యాపారం చేసేవారని కాలక్రమేనా పీష్వా పరిపాలనలో పూలు వ్యాపారం చేయడం వలన వారి ఇంటి పేరు పూలే గా మారింది. పూలే అంటరాని తనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి సమాన హక్కులను పొందడానికి సత్య శోధక సమాజ్‌ను ఏర్పాటుచేశారు. నిరక్షరాస్యురాలైన తన భార్య సావిత్రిబాయి పూలేకి విద్యభ్యాసం నేర్పించి ఆమెను ఉపాధ్యాయిని చేసి కుల మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి తన భార్యతో కలిసి మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళలకు విద్యను నేర్పించి వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. అటువంటి సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జరుపుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ తమ్మిన రామ లక్ష్మణ్, భీమిలి 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీ నూకాలమ్మ వారి ట్రస్ట్ బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు, వార్డ్ ప్రధాన కార్యదర్శులు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, ఎర్నింటి అచ్చిబాబు, మాజీ కౌన్సిలర్లు కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, వాసుపల్లి ఎల్లాజీరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపర్తి సూర్యప్రకాష్, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, డింగి దుర్గారెడ్డి, ఎచ్చెర్ల హరి, ప్రగడ చంటి, బోని శ్రీను, పీతల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జీవికే యూపీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



రంపచోడవరం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రంపచోడవరం మెయిన్ రోడ్‌లో ఉన్న జీవీకే యుపి స్కూల్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య, పరిషత్ ప్రెసిడెంట్ జి.విశ్వరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ బొజ్జయ్య మాట్లాడుతూ ఈ జీవికే పాఠశాల 1984వ సంవత్సరంలో ప్రారంభించారని ఈ 39 సంవత్సరాల కాలంలో ఎంతోమంది విద్యార్థులు చదువుకుని ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నతమైన స్థానంలో ఉన్నారని తెలిపారు. 39వ యానివర్సరీ ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందకరమని అన్నారు. అనంతరం పరిషత్ ప్రెసిడెంట్, కమిటీ సభ్యులు పాఠశాల సిబ్బంది రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్యను సన్మానించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారికి సర్పంచ్ మంగ బొజ్జయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ ఎస్.భావన్నారాయణ పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అందుబాటులో లేని వైద్యులు...

## నరకం చూస్తున్న రోగులు.... ఇది కోటవురట్ల సిహెచ్‌సి పరిస్థితి..!



కోటవురట్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని (సిహెచ్‌సి) పనిచేస్తున్న వైద్యులు ఇతర విభాగాల సిబ్బందికి సమయపాలనతో పనిలేదు. ఆసుపత్రికి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారు. ఎవరూ చెప్పలేం ఎవరిదారి వారిదే. దీనివల్ల ఆసుపత్రికి వచ్చే రోజులు నరక యాతన పడుతున్నారు. వైద్యులు సమయానికి హాస్పటల్‌కు హాజరు కాకపోవడంతో రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గత కొద్దిరోజులుగా ఇదే పరిస్థితి మంగళవారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు కావస్తున్న వైద్యులు డ్యూటీకి రాలేదు. వీరి నిర్లక్ష్యం వల్ల అస్వస్థకు గురైన రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వైద్యులు రాకపోవడంతో రోగులు వైద్యుల నిర్లక్ష్యం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం 9గం.కు ఆసుపత్రికి రావాల్సిన వైద్యులు 9:30 సమయం దాటిన రాకపోవడంతో వైద్యం కోసం వచ్చిన రోగులు ఏమి చేయాలో తోచిన పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ముఖ్య పర్యవేక్షకులు లేకపోవటం, రోజు ఇదే దుస్థితి రోగులు ఎదుర్కొంటున్నారు. నైట్ డ్యూటీ డాక్టర్ ఉన్న సాయంత్రం ఏడు దాటాక ఎవరైనా రోగులు వచ్చినప్పటికీ కూడా ఓపి చూడని పరిస్థితి. ఆ సమయంలో ఎవరైనా ప్రశ్నించినప్పటికీ వారిపైన వైద్య సిబ్బంది సరైన సమాధానం ఇవ్వడం లేదు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం పేరుకి 50పడకల హాస్పిటల్ అయినా రోగులు ముప్పు తిప్పలు పడుతున్నారు. వైద్యం పైన ఎంత శ్రద్ధ చూపించినప్పటికీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల రోగులకు ఇక్కట్లు తప్పట్లేదు. దీనిపై అధికారులు స్పందించి సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని, సమయానికి వైద్యులు అందుబాటులోఉండేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రశాంతంగా బంగారమ్మపేట గ్రామసభ

## సరిహద్దులు నిర్ణయించిన అధికారులు



నక్కపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలోని బంగారమ్మపేటలో రెవెన్యూ గ్రామానికి సంబందంచి గ్రామసభ మంగళవారం సర్పంచి నరసమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామసభ ప్రశాంతంగా నిర్వహించారు. ముందుగా పంచాయతీ కార్యదర్శి నరసింగరావు, రెవెన్యూ కార్యదర్శి రాంబాబులు పూర్తిస్థాయి రెవెన్యూ వివరాలను ఎంపీడీఓ డి.సీతారామరాజుకు వివరించారు. ఈ మేరకు ఎండిఓ మాట్లాడుతూ 30ఏళ్ల క్రితం గునిపూడి నుండి బంగారమ్మపేట పంచాయితీ ఏర్పాటు చేశారు. అప్పటి నుండి రెవెన్యూ గ్రామంగా గునిపూడి కొనసాగుతుంది. ప్రస్తుత సర్పంచ్ గోసల నర్సమ్మ బంగారమ్మపేట పంచాయితీకి రెవెన్యూ లేదు అనీ ఎంపీడీఓగా మాకు గతంలో తెలియపరచారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, నర్సీపట్నం ఆర్డీవోలకు తెలిపారు. పంచాయితీ డి.పి.ఓ, నక్కపల్లి తహశీల్దార్, మండల సర్వేయర్ ఇరువురు పంచాయితీ సర్పంచులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసిసర్వే హద్దులు వివరించారు. గునిపూడి గ్రామానికి 920 ఎకరాలు, బంగారమ్మపేట గ్రామానికి 844 ఎకరాలు భూమిని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేసేందుకు ఈ గ్రామ సభ ఏర్పాటు చేశామన్నారు. అధికారులు ఈవోపిర్డి వెంకటరమణ, మండల సర్వేయర్ మూర్తి, సెక్రటరీ నరసింగరావు, వి.ఆర్.ఓ బాలు, ఉప సర్పంచ్ చేపల మురళి, సొసైటీ అధ్యక్షులు కొవిరి రమణ, ఎస్సై శిరీష, మాజీ ఎం.పి.టి.సి చేపల రాజగురువు, కొండబాబు, గంగాధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంపద కేంద్రం తనిఖీ



నక్కపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త


చెత్త నుంచి సంపద తయారు చేసే సంపద కేంద్రాన్ని మంగళవారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పరిశీలించారు. మండలంలోని నెల్లిపూడి గ్రామంలో నిర్మిస్తున్న ఈ సంపద కేంద్రాన్ని పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఇఓపిఆర్డి వెంకట్ నారాయణలు కలసి తెలిపారు. వారితోపాటు పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

# రెవెన్యూ రీ సర్వేపై సమీక్ష



నక్కపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలోని రీ సర్వే జరుగుతున్న రెవెన్యూ గ్రామాల్లో విఆర్వోలు బాధ్యత వ్యవహరించాలని తహశీల్దార్ నీరజ సూచించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సర్వే డిటి అశోక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు జరుగుతున్న రీసర్వే వివరాలు జరగాల్సిన రెవెన్యూ గ్రామా లపై సమీక్ష నిర్వహించారు. లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేయాలని కోరారు విఆర్ఓ సంఘ నాయకులు కామరాజు, సతీష్‌తో పాటు పలువురున్నారు.




కోటవురట్ల మండలం లింగాపురంలో మంగళవారం జరిగిన నా నమ్మకం జగనన్న అనే కార్యక్రమంలో ప్రతి కుటుంబాన్ని కలిసి అభిప్రాయాలు సేకరిస్తున్న పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు ఉన్న దృశ్యం. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు రాష్ట్ర పార్టీ ఇక్కడ కార్యదర్శి సీత బాబురాజు దత్తుడులో ఉన్నారు. కోటవురట్ల-ప్రభాతవార్త

# మోడీ సర్కార్ అధికార దుర్వినియోగం చేస్తోంది

## కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఓ జాతీయ మీడియాకు రాసిన వ్యాసంలో ఆమె మోడీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ప్రధాని తన అధికారాలను దుర్వినియోగపరుస్తున్నారని ఆరోపించారు.



బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతల అండతో దేశంలో పెరుగుతున్న ద్వేషం, హింసను ప్రధాని విస్మరిస్తున్నారని విమర్శించారు. మోడీ హయాంలో మతపరమైన పండుగలు బెదిరింపులకు ఆనవాళ్లుగా మారాయి. ప్రజలు ఆనందానికి బదులుగా మతం, ఆహారం, కులం, లింగం, భాష పేరుతో వివక్షకు గురవుతున్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన శాసన, కార్య నిర్వాహక, న్యాయవ్యవస్థలను నిర్వీర్యం చేస్తోంది. ప్రతిపక్షాలపై ప్రధాని నేరుగా తన అధికారాన్ని ప్రదర్శించకపోయినా ప్రభుత్వం తీసుకునే చర్యలు విపక్షాలపై పాల్పడుతున్న దౌర్జన్యాలను ప్రతిబింబిస్తున్నాయి. పార్లమెంటులో ప్రసంగాలను బహిష్కరించి, చర్చలను అడ్డుకుని, చివరకు మెరుపు వేగంతో ఒక కాంగ్రెస్ ఎంపిని అనర్హుడిగా ప్రకటించారు. ఎలాంటి చర్చ లేకుండానే బడ్జెట్‌ను ఆమోదించారు అని సోనియా గాంధీ విమర్శించారు. మోడీ సర్కార్ విపక్ష నేతలపై సిబిఐ, ఇడిలను పురిగొల్పుతోందని సోనియాగాంధీ విమర్శించారు. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా 95 శాతం కేసులు నమోదయ్యాయి. కానీ బిజెపిలో చేరే వారిపై ఉన్న కేసులు మాత్రం ఆవిరై పోతున్నాయి. ప్రభుత్వం నిబంధనలను సవరించి తమకు నచ్చని వార్తలపై చర్యలు తీసుకునేలా చట్టపరమైన అధికారాలను సొంతం చేసుకుంది. ప్రభుత్వంపై విమర్శలు చేయడం శిక్షార్హమైన చర్య కాదని భారత సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల స్పష్టం చేసింది. కానీ ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టింది. చైనా చొరబాటు యత్నాలపై పార్లమెంటులో చర్చ జరగకుండా అడ్డుకుంది. ఈ విషయంలో విదేశాంగ మంత్రి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సోనియా ఆరోపించారు. రాబోయే నెలలు భారత ప్రజాస్వామ్యానికి చాలా కీలకం. పలు రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ తమ ప్రతి సందేశాన్ని ప్రజలకు నేరుగా చేరవేస్తుంది. భారత్ జోడో యాత్రలో కూడా అదే చేసింది. రాజ్యాంగ పరిరక్షణ కోసం భావసారూప్యత కలిగిన పార్టీలతో కాంగ్రెస్ ముందుకు సాగుతుంది అని సోనియాగాంధీ స్పష్టం చేశారు.

# పైలట్ వర్సెస్ గెహ్లాట్




## రాజస్థాన్‌లో సచిన్ పైలట్ నిరసన దీక్ష

**జైపూర్, ఏప్రిల్ 11:** అవినీతిపై పోరాటంచేస్తానని, గత ప్రభుత్వ హయాంలోజరిగిన అవినీతిపై విచారణకు ఆదేశించడంలో ముఖ్యమంత్రిఅశోక్‌గెహ్లోత్ తాత్సా రంచేస్తున్నారని ఆరోపించిన కాంగ్రెస్ రెబెల్‌నేత సచిన్‌పైలట్ జైపూర్‌లో మంగళవారం ఒకరోజు నిరసన దీక్షను నిర్వహించారు. పార్టీ శ్రేణులు మాత్రం ఆయన చర్యను పార్టీ వ్యతిరేక కార్యక్రమంగా పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీపేరు, గుర్తును వినియోగించకుండా సచిన్‌పైలట్ షహీద్ స్మారక్‌స్థల్‌వద్ద ఆయన మద్దతుదారులతో కలిసి నిరసనదీక్ష నిర్వహించారు. పార్టీలో ఆయనకు ప్రత్యర్థి ప్రస్తుతముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌పై ఆయన తీవ్ర వ్యాఖ్యలుచేసారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా హయాంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలపై స్పందించడంలేదని ఆయన పేర్కొన్నారు. ఆయననిర్వహిస్తున్న దీక్షపై కాంగ్రెస్ బ్రాండింగ్ పడకుండా తన ఉద్యమాన్ని పెంచాలనిచూస్తున్నారు. ఈ వివాదాలతోపార్టీ ఆయన్ను బయటికి పంపిస్తుందన్న ప్రచారం కూడా జరుగుతోంది. నిరసనదీక్షకు జవాబుగా ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ఒక విడియోను పోస్టుచేసారు. ఆయన ప్రభుత్వంచేపట్టిన సంక్షేమపథకాలు వివరించారు. పైలట్ ఆరోపిస్తున్న అవినీతి నినాదానికి వ్యతిరేకంగా తమ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమప్రభుత్వమని, ముఖ్యమంత్రి సామాన్యమానవుని ముఖ్యమంత్రి అని పేర్కొంటూ విడియో విడుదలచేసారు. 2029నాటికి రాజస్థాన్ నంబర్‌వన్ రాష్ట్రంగా నిలుస్తుందన్నారు. ధరల పెరుగుదలను ఎన్నికల్లో ప్రత్యేక అంశంగా తెరపైకి తెస్తామన్నారు. ఇద్దరునేతలమధ్య కొట్లాట చివరకు హైకమాండ్‌కు తలనొప్పిగా మారుతోంది. కాంగ్రెస్ పాలిత రెండో రాష్ట్రం అయిన రాజస్థాన్ త్వరలోనే ఎన్నికలకు వస్తోంది. పార్టీ ఇప్పటివరకూ పైలట్ ఉల్లంఘన ధోరణిపై స్పందించలేదు. గత రాత్రి మాత్రం పైలట్‌కు నిరసనదీక్షపై తీవ్రస్థాయి హెచ్చరికలుచేసింది. పార్టీ విధానాలు విరుద్ధంగా పైలట్ దీక్షను నిర్వహించి పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేసారు. కాంగ్రెస్ రాజస్థాన్ ఇన్‌ఛార్జి సుఖ్జీందర్‌సింగ్ రణదావా మాట్లాడుతూ పైలట్, గెహ్లోత్‌లమధ్య వివాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈతరుణంలో నిరసనదీక్ష పార్టీ వ్యతిరేకచర్య అని విమర్శించారు. గడచిన ఐదు నెలలుగా రాష్ట్రానికి ఎఐసిసి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నానని, ఈ అంశాన్ని పైలట్ తనతో ఎప్పుడూ చర్చించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన అత్యంత కీలకమైన నేత అని ఇప్పటికైనాఈ వివాదాన్ని సర్దుబాటుచేసేందుకు యత్నిస్తున్నామని, దీక్షను చేపట్టవద్దంటూ వారించారు. అయితే పైలట్ తన దీక్షతో హైకమాండ్‌పై ఒత్తిడిపెంచుతున్నారు.

రెండున్నరేళ్లకు ఒకరు సిఎం అన్న ఆదేశాలుపోయినందున ఇపుడు రాజస్థాన్‌లో పార్టీకి కీలక వ్యక్తి ఎవరన్నది తేల్చాలని పట్టుబడుతున్నారు. గతప్రభుత్వ అవినీతిపై గెహ్లోత్‌ప్రభుత్వం ఇప్పటివరకూ చర్యలుచేపట్టలేదని, 45వేల కోట్ల గనుల కుంభకోణంపై దర్యాప్తుజరిపిస్తామని హామీ ఇచ్చామని ఇప్పటివరకూ జరగలేదన్నారు. గెహ్లోత్‌కు రెండుసార్లు లేఖలు రాసానని స్పందన లేదని, అందువల్లనే తాను నిరసన దీక్ష నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు పైలట్ తెలిపారు.

## ఫ్యాక్ట్‌చెక్ పేరుతో మీడియా స్వేచ్ఛను అణచివేయొద్దు

### కేంద్రాన్ని తప్పు పట్టిన ఎన్‌బిడిఎ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** నకిలీ వార్తల కట్టడి కోసమంటూ కేంద్రం తీసుకొస్తున్న ఫ్యాక్ట్‌చెక్ విధానంపై న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ అండ్ డిజిటల్ అసోసియేషన్(ఎన్‌బిడిఎ) అభ్యంతరం వ్యక్తం చేసింది. అందుకోసం సమాచార సాంకేతికత(ఐటి) చట్టంలోని నిబంధనలను సవరించడాన్ని తప్పుపట్టింది. ప్రభుత్వ విధాన నిర్ణయాలను, చర్యలను విమర్శించే గొంతులను నొక్కడం కోసమే ఈ నిబంధనలు తీసుకొచ్చారని విమర్శించింది. ఐటి నిబంధనలను మార్చడం రాజ్యాంగంలోని అధికరణం 19(1)(ఎ) కింద మీడియాకుండే భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడం కిందకే వస్తుందని ఎన్‌బిడిఎ పేర్కొంది. సవరించిన నిబంధనల వల్ల డిజిటల్ వేదికలపై ఏదైనా వార్త లేదా సమాచారం విశ్వసనీయతను నిగ్గుతేల్చే అధికారం కేంద్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసే నిజనిర్ధారణ విభాగానికి దఖలు పడనున్నది. దాంతో, ఆ విభాగం సహజ న్యాయ సూత్రాలు పాటించకుండా ఏదైనా వార్తను తప్పుడు, నకిలీ సమాచారం పేరుతో తొలగిస్తే..దాని ప్రభావం న్యూస్ మీడియాపై పడుతుందని ఎన్‌బిడిఎ పేర్కొంది. అది ప్రభుత్వాన్ని విమర్శించే వైఖరిని అణచివేయడం కిందకే వస్తుందని అభిప్రాయ పడింది. భావ ప్రకటనా స్వేచ్ఛను నియంత్రించేందుకు ఈ సవరణ తీసుకొచ్చినట్లు అర్థమవుతోందని పేర్కొంది. ఇప్పటికే పలు మీడియా సంస్థలు సవరించిన నిబంధనలను వ్యతిరేకించాయని గుర్తు చేసింది.

## వచ్చే ఎన్నికల్లో 300కిపైగా స్థానాలు బిజెపికే!

### అస్సోం దిబ్రూఘర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**దిబ్రూఘర్, ఏప్రిల్ 11:** వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ 300కుపైగ ఆలోక్‌సభ స్థానాలు గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. మళ్లీ అధికారంలోకి మేమే వస్తామని ప్రకటించారు. ప్రధానిగా మళ్లీ నరేంద్రమోడీయే బాధ్యతలుచేఉపడతారని ఆయన జోస్యం చెప్పారు. దిబ్రూఘర్‌లోజరిగిన ర్యాలీలో షా మాట్లాడుతూ తమ పార్టీ ఈశాన్యంలో 14 స్థానాల్లో 12 స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తంచేసారు.



మూడోసారి నరేంద్రమోడీ ప్రధాని బాధ్యతలుచేపడతారని ఈసారి 300 సీట్లకుపైగా తాము సాధిస్తామంటూ చెప్పుకొచ్చింది. రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్ర చేపట్టిపూర్తిచేసినా మూడు రాష్ట్రాల్లోజరిగిన అసెంబ్లీఎన్నికల్లో ఘోరంగా విఫలం అయిందని ఆయన చెప్పారు. మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్లలో ఇటీవలే ఎన్నికలు జరిగాయని, బిజెపి త్రిపురలో ప్రభుత్వం ఏర్పాటుచేసిందని, మిగిలిన రెండురాష్ట్రాల్లోను పొత్తులతో సంకీర్ణ ప్రభుత్వాలు వచ్చాయన్న అంశాన్ని గుర్తుచేసారు. బ్రిటన్‌లో రాహుల్ తనపర్యటనలో చేసిన వ్యాఖ్యలపై షా స్పందించారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను పర్యటించిన షా అస్సాంలోని గౌహతికి వచ్చి అక్కడ చర్చలుజరిపారు. విదేశీ గడ్డపై భారత సార్వభౌమత్వంపైప్రశ్నలు గుప్పించి భారత్‌ను కించపరిచారని ఆరోపించారు. దేశం మొత్తంగా కాంగ్రెస్ తుడిచిపెట్టుకునిపోవడం ఖాయమని ఇప్పటికే ఈశాన్యరాష్ట్రాల్లో బయటకు వెళ్లాలని ప్రజలు తలుపులు చూపించారన్నారు. నరేంద్ర మోడీపై వారు ఎన్నివిమర్శలుచేస్తే అది బిజెపి మరింత వృద్ధికి దోహదంచేస్తాయన్నారు. అంతకుముందు అస్సాం అంటేనే ఆందోళనల రాష్ట్రం అని ఉగ్రవాదులున్న రాష్ట్రంగాపేరు పొందిందని, ఇపుడు ఈరాష్ట్రంలో ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారన్నారు. బిహు సంగీతానికి నృత్యాలుచేస్తున్నారని షా పేర్కొన్నారు. గువాహతిలో ఈనెల 14న 11 వేలమందితో కలిపి నృత్యాలుచేసే ప్రదర్శనను ఏర్పాటుచేసారని, ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలోనే ఈ నృత్యాలు జరుగుతాయని షా పేర్కొన్నారు.

## 13న ప్రధాని మోడీ 71వేల మందికి నియామకపత్రాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 13వ తేదీ సుమారు 71 వేలమందికి ఉద్యోగ నియామకపత్రాలు అందచేయనున్నారు. విడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. రోజ్‌గార్‌మేళా జాతాలోభాగంగానే పదిలక్షలమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఇప్పటికే విడతల వారీగా ఉద్యోగనియామకపత్రాలను అందిస్తున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది.



నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనఅనేది ప్రధానిమోడీ అత్యంత కీలకప్రాధాన్యతల్లో ఒకటని వివరించింది. వీటిలో ఎక్కువగా ట్రైన్‌మేనేజర్, స్టేషన్ మాస్టర్,సీనియర్ కమర్షియల్‌కమ్ టికెట్‌క్లర్క్, ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్, స్టెనోగ్రాఫర్, జూనియర్‌అకౌంటెంట్, పోస్టల్ అసిస్టెంట్, ఆదాయపు పన్ను ఇన్‌స్పెక్టర్, టాక్స్ అసిస్టెంట్, సీనియర్‌డ్రాఫ్ట్స్ మాన్, జూనియర్ ఇంజనీర్, అసిస్టెంట్‌ప్రొఫెసర్, టీచర్, లైబ్రేరియన్, నర్సు, ప్రొబేషనరీ అధికారులు, పిఎ, ఎంటిఎస్ వంటి ఉద్యోగాల్లో వీరికి నియామకపత్రాలు అందచేయనున్నారు. కర్మయోగిప్రారంభ్ ద్వారా వీరందరికీ తొలుత శిక్షణ ఇచ్చి పోస్టుల్లో చేరుస్తారని వివరించింది. కర్మయోగి ప్రారంభ కార్యక్రమంలో కొత్త ఉద్యోగుల్లోనైపుణ్యం మెరుగుపరిచేందుకు దోహదంచేస్తుందన్నారు. రోజ్‌గార్‌మేళ అనే వ్యవస్థనుప్రధానిమోడీ ప్రారంభించారు. ఈ స్కీంను గత ఏడాది అక్టోబరు 22న ప్రారంభించారు. వివిధ ప్రభుత్వశాఖల్లో పదిలక్షల ఉద్యోగాలను భర్తీచేసే లక్ష్యంతో ఈ వ్యవస్థను కొనసాగిస్తున్నారని పిఎంఒ వెల్లడించింది.

## 68.50 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు 68.38 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఏప్రిల్ 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.38 లక్షలమంది చనిపోయారు. మరో 39,652 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.78కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.33 లక్షలమంది చనిపోయారు. మరో 6401 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లమందికిపైగా కరోనాసోకి వారిలో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6945 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.17 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయి 15.42 మరణాలు సంభవించాయి. మరో 15,15 కేసులు ఆందోళనకరంగా ఉన్నాయి. రికవరీలు 20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి. ఇక దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికిపైగ ఆకరోనా సోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగామరో 6.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాసోకి వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,703 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,824 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా 1,50,408 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు నివేదికలు ప్రకటించాయి.

## రైతు కొడుకును పెళ్లి చేసుకుంటే వధువుకు రూ.2 లక్షలు!

### కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వింత హామీ

**బెంగళూరు, ఏప్రిల్ 11:** రైతు కొడుకులను వివాహం చేసుకునే మహిళలకు రూ.2లక్షలు ఇస్తానని జెడి నేత హెచ్‌డి కుమారస్వామి హామీ ఇచ్చారు. కోలార్‌లో జరిగిన పంచరత్న ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ఈ మేరకు వింత ప్రకటన చేశారు. ఈ యేడాది జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల 2023ల నేపథ్యంలో అక్కడ రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఓటర్లను ఆకర్షించేందుకు తమదైన శైలిలో ఆయా పార్టీల నేతలు హామీలు ఇస్తున్నారు. ఈ సందర్భంగా కోలారోలో జరిగిన ర్యాలీలో కుమారస్వామి మాట్లాడుతూ రైతు బిడ్డలను వివాహం చేసుకునేందుకు ఆడపిల్లలు సిద్ధంగా లేని పేర్కొంటూ నాకు వినతి పత్రం అందింది. రైతు బిడ్డల పెళ్లిళ్లను ప్రోత్సహించేందుకు యువతులకు రెండు లక్షల రూపాయలు నజరానా ఇస్తాం. మన అబ్బాయిల ఆత్మగౌరవం కాపాడేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నాం అని అన్నారు. ఇదిలా ఉండగా కర్ణాటకలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల రెండో జాబితాను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే 93 మంది అభ్యర్థులను ప్రకటించిన జెడిఎస్ టికెట్ల పంపిణీపై అంతర్గతంగా నెలకొన్ని కలహాలకు ముగింపు పలకాలని భావిస్తోంది. మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ కోడలు భవానీ రేవణ్ణకు హాసన్ నుంచి పోటీ చేసేందుకు టిక్కెట్ ఇవ్వడంపై వివాదం నెలకొంది. అయితే ఆమెకు టిక్కెట్లు ఇచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి సుముఖంగా లేరు. దేవెగౌడ కుటుంబసభ్యులతో సమావేశం ఏర్పాటు చేయగా, సమావేశం ప్రారంభమైన 15 నిమిషాలకే భవాని రేవణ్ణ వాకౌట్ చేశారు. హాసన్ టిక్కెట్‌పై ఇరువర్గాలు పట్టుదలతో ఉన్నట్లు సమాచారం. మరోవైపు బిజెపి ఇప్పటి వరకు జాబితా విడుదల చేయనేలేదు. కాంగ్రెస్ ఇప్పటికే రెండు జాబితాలను విడుదల చేసింది. కర్ణాటకలో ఎన్నికల కమిషన్ నిర్దేశించి షెడ్యూల్ ప్రకారం మే 10వ తేదీన ఒకేవిడతలో కర్ణాటక రాష్ట్రం మొత్తం పోలింగ్ జరగనుంది. ఫలితాలను మే 13న ప్రకటించనున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5670, మృతులు 15 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,68,172

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5670కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,68,172కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,00,079మంది కోలుకోగా 37,093మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,000కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.73 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,50,257కి చేరగా,79,97,130మంది వరకు కోలుకున్నారు. 1,48,460మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,52,134కి చేరింది.అందులో 67,66,734మంది కోలుకున్నారు.71,655మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,79,967కి చేరింది. అందులో 40,37,962 మంది కోలుకున్నారు.40,332మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,99,404కి చేరింది.అందులో 35,59,254 మంది కోలుకున్నారు. 38,051 మంది మరణించారు.

## స్టాలిన్‌కు షాక్..ఆర్ఎస్ఎస్ ర్యాలీకి సుప్రీం లైన్ క్లియర్

**చెన్నై, ఏప్రిల్ 11:** తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఆస్) ర్యాలీలపై మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ స్టాలిన్ సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో తమిళనాట ఆర్ఎస్ఎస్ ర్యాలీలను నిర్వహించుకునేందుకు మార్గం సుగమమైంది.



స్వాతంత్ర్యం వచ్చి 75యేళ్లు పూర్తయిన సందర్భంగా తమిళనాడు వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించాలని ఆర్ఎస్ఎస్ గతేడాది అక్టోబరులో భావించింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి కోరగా, భద్రతా కారణాల రీత్యా స్టాలిన్ ప్రభుత్వం అందుకు నిరాకరించింది. దీంతో ఆర్ఎస్ఎస్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతేడాది నవంబరులో విచారణ చేపట్టిన హైకోర్టు, ఆర్ఎస్ఎస్ ర్యాలీలకు అనుమతినిచ్చింది. అయితే ఇందుకు కొన్ని షరతులు విధించింది. 60 ప్రతిపాదిత ప్రాంతాల్లో నుంచి 44 చోట్ల మాత్రమే ర్యాలీలు నిర్వహించుకోవాలని, అది కూడా ఇండోర్ స్టేడియాలు, హాళ్లలోనే సభలు ఏర్పాటు చేసుకోవాలని సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీచేసింది. అయితే దీనిపై ఆర్ఎస్ఎస్ డివిజన్ బెంచ్‌కు వెళ్లగా, నవంబరు నాటి ఉత్తర్వులను కోర్టు పక్కనబెట్టింది. ఎలాంటి షరతులు లేకుండా ర్యాలీలు నిర్వహించేందుకునేందుకు అనుమతినిస్తూ ఈ యేడాది ఫిబ్రవరి 10న డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. దీంతో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మద్రాసు హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది. ఆర్ఎస్ఎస్ ర్యాలీలను తాము పూర్తిగా వ్యతిరేకించట్లేదని, అయితే నిఘా వర్గాల హెచ్చరికల దృష్ట్యా ప్రతి వీధిలో ర్యాలీలు నిర్వహాజంచుకునేందుకు తాము అనుమతినివ్వలేదని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం, స్టాలిన్ సర్కారు పిటిషన్‌ను కొట్టేసింది. ఆరోగ్యకర ప్రజాస్వామ్యానికి ఇలాంటి ర్యాలీలు, ఆందోళనలు ముఖ్యమని పేర్కొంటూ మద్రాసు హైకోర్టు తీర్పును సమర్థించింది. తమిళనాడులో ఆర్ఎస్ఎస్ ర్యాలీలు నిర్వహించుకోవచ్చని తెలిపింది.

## డ్రోన్లద్వారా అక్రమాయుధాలు సరఫరా ప్రపంచ శాంతికి ముప్పు

### భద్రతా మండలి సమావేశంలో శాశ్వతప్రతినిధి రుచిరా కాంబోజ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** భారత్‌కు పొరుగుదేశాలనుంచి డ్రోన్లసాయంతో అక్రమ ఆయుధాలు సరఫరా అవుతున్నాయని, ఇవి ఉగ్రవాదులకు చేరవేస్తున్నాయని ఐక్యరాజ్యసమితిలోని శాశ్వతప్రతినిధి రుచిరాకాంబోజ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ శాంతి భద్రతలకు ఈ చర్యలు విఘాతం కలిగిస్తాయని అన్నారు. కొన్ని దేశాలు అక్రమ స్వార్థపూరిత ప్రయోజనాలకోసం ఉగ్రవాదాన్ని పెంచపోషిస్తున్నాయని, ఉగ్రవాదులతో కుమ్మక్కయి సరిహద్దుదేశాలకు డ్రోన్లసాయంతో ఆయుధాలను చేరవేస్తున్నాయని, ఈచర్యలు ఎంతోప్రమాదకరమని పేర్కొన్నారు.



ప్రభుత్వాల మద్దతులేకుండా ఇలా అక్రమరవాణాకు వీలుండదని ఆమె చెప్పారు. పాకిస్థాన్‌ను పరోక్షంగా ఆమెప్రస్తావించారు. ఐక్యరాజ్యసమితిభద్రతా మండలికి ఇపుడు రష్యా అధ్యక్షస్థానంలో ఉంది. భద్రతామండలి సమావేశంలోనే కాంబోజ్ ఈ వ్యాఖ్యలుచేసారు. అంతేకాకుండా ఆయుధాల ఎగుమతులు,మిలిటరీ సామగ్రి ఎగుమతులపై ఆయా దేశాల్లోజరిగిన అంతర్జాతీయ ఒప్పందాలనుసైతం ఉల్లంగిస్తున్నాయని ఆమె ధ్వజమెత్తారు. ఈ చర్యలకు ఆదేశాలు, అవికుమ్మక్కవుతున్న ఉగ్రవాద సంస్థలే మూల్యం చెల్లించుకుంటాయన్నారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే ఈచర్యలని వీటిల్ల భౌగోళిక ఉద్రిక్తతలు మరింతగాపెరుగుతాయని వీటినిఅలక్ష్యంచేయకూడదని అన్నారు. ఇలాంటి హెచ్చరికలుఅనేకసార్లు ఎదురయినా సరే భారత్ ధీటుగా ఎదుర్కొన్నదన్నారు. ఉగ్రవాదసంస్థలు చిన్నమొత్తంలోకొనుగోలుచేస్తున్న ఆయుధాలే ఇందుకు ఉదాహరణ అని అయితే వీటికిప్రభుత్వ మద్దతులేకుండా ఎలా అందుతాయన్నారు. ప్రస్తుతం భారత్‌కు సరిహద్దులనుంచి అక్రమంగా ఆయుధాలు సరఫరా అవుతున్నాయని, డ్రోన్లను వినియోగించి వీటిని చేరవేస్తున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగం మద్దతులేకుండా ఇలాంటివి ఎప్పటికీ జరగవని ఆమె స్పష్టంచేసారు. భారత సరిహద్దుల్లో పాకిస్తాన్‌వైపునుంచి వస్తున్న డ్రోన్లను సరిహద్దుభద్రతాదళం సిబ్బంది ఇటీవల కూల్చివేసి ఆయుధాలు, మత్తు పదార్థాలను స్వాధీనంచేసుకున్న సంగతి తెలిసిందే. ఇలాంటి చర్యలను అంతర్జాతీయ వేదికలు నిస్పందేహంగా ఖండించాల్సిందేనని రష్యా ప్రతినిధి వాస్సిలీ నెబెన్‌జియా భద్రతా మండలిలో చెప్పారు. ఇలాంటి ఆయుధాలు ఇపుడుయుద్ధభూమిలో రష్యా స్వాధీనంచేసుకున్నవేనని రష్యా లేదా రష్యాసానుకూల సంస్థలనుంచే సరఫరా అవుతున్నట్లు అమెరికా రాయబారి రాబర్ట్ వుడ్ ప్రత్యారోపణలుచేసారు. రష్యా తాము స్వాధీనంచేసుకున్న ఆయుధాలను వేర్పాటువాదులకు తూర్పు ఉక్రెయిన్‌లో సరఫరాచేస్తోందని ఇలాంటివి ఎంతోప్రమాదకరమని పేర్కొన్నారు. ఇరాన్‌కూడా రష్యాకు మానవరహిత వాహనాలుసరఫరాచేసిందని, ఉత్తరకొరియానుంచి కూడా రష్యాకు ఇదే తరహాలో ఆయుధాలు అందుతున్నాయని ఉక్రెయిన్‌పై ఈ అక్రమ ఆయుధాలతోనే రష్యా దాడులుచేస్తోందన్నారు.

## యుద్ధానికి మేం సిద్ధం : చైనా - తైవాన్‌పై దూకుడు పెంచిన డ్రాగన్



**బీజింగ్,ఏప్రిల్ 11:** తైవాన్ విషయంలో చైనా దూకుడు పెంచింది. చైనా ఇటీవల చేపట్టిన యుద్ధ విన్యాసాలతో ఆ ప్రాంతం మరోసారి ఉద్రిక్తంగా మారింది.' ఆపరేషన్ జాయింట్ స్వర్డ్ పేరుతో తైవాన్ చుట్టూ మూడు రోజులపాటు భారీస్థాయిలో చేపట్టిన సైనిక విన్యాసాలను సోమవారంతో ముగించిన చైనా..తాము యుద్ధానికి సిద్ధమని ప్రకటించింది.' యుద్ధం ఏ క్షణంలో మొదలైనా పోరాడేందుకు మా బలగాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం కోసం జరిగే ప్రయత్నాలతోపాటు, అందుకు మద్దతు ఇచ్చే విదేశాల జోక్యాన్ని తుత్తునియలు చేస్తాం అని చైనా సైన్యం ఓ ప్రకటనలో హెచ్చరించింది. తాజా సైనిక విన్యాసాల్లో చైనా ప్రధానంగా గగనతల పోరాట సామర్థ్యాలపై దృష్టి సారించింది. తొలిసారి జె 15 యుద్ధ విమానాలు అందులో పాల్గొన్నాయి. అవి చైనా నౌకాదళానికి చెందిన విమాన వాహకనౌకల నుంచి ఎగిరి తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. తైవాన్‌ను చుట్టుముట్టి దాడి చేసే సన్నాహాల్లో భాగంగానే వాటిని విన్యాసాల్లో చైనా వినియోగించిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 24 గంటల వ్యవధిలో ఏకంగా 35 యుద్ధ విమానాలు తైవాన్ జలసంధిలోని మీడియన్ లైన్‌ను దాటినట్లు తెలుస్తోంది. వాటిలో జె 16, జె 1, సు 30 తదితర లోహ విహంగాలు ఉన్నట్లు సమాచారం. తాజా విన్యాసాల్లో షాండాంగ్ విమాన వాహకనౌకను కూడా పసిఫిక్ మహాసముద్రంలో చైనా ఉపయోగించింది. యుద్ధం జరిగితే తైవాన్‌కు సాయం చేయడానికి విదేశీ సైన్యాలేవీ రాకుండా అడ్డుకునే ప్రణాళికల్లో భాగంగానే షాండాంగ్ సన్నద్ధతను చైనా పరీక్షించినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. తాజా పరిణామాలపై తైవాన్ రక్షణశాఖ స్పందించింది. వివాదాలు తలెత్తకుండా, పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా ఉండేందుకే తాము ఓర్పుతో వ్యవహరించినట్లు పేర్కొంది.

## క్షీణిస్తోన్న పుతిన్ ఆరోగ్యం

**మాస్కో, ఏప్రిల్ 11:** ఉక్రెయిన్‌పై గత ఏడాది యుద్ధంప్రారంభించినప్పటినుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఆరోగ్యంపై రకరకాల ప్రచారం వ్యాప్తిలోకి వచ్చింది. పుతిన్ ఆరోగ్య సమస్యలపై ఇపుడు ప్రపంచదేశాలుసైతం చర్చించుకునే స్థాయికి ఆయన ఆరోగ్యం చేరింది.



రష్యా అధ్యక్షుడికి విపరీతమైన తలనొప్పి వస్తుంటుందని, చూపు మందగించిందని, నాలుగ కూడా మందకొడితనంతో ఉన్నట్లు వైద్యులు తెలిపినట్లు మెట్రో వార్తాసంస్థప్రకటించింది. రష్యా అధ్యక్షుడు ఆరోగ్యం క్షీణిస్తోందన్న వార్తలపై ఇపుడు తాజా అప్‌డేట్ వెలువడంతో ఈ చర్చలకు తెరపడింది. పుతిన్‌కు రంగురుచి వాసన కూడా తెలియడంలేదని, ఆయన కుడి మోచేయి, కాళ్లకు స్పర్శ తెలియడంలేదని అందువల్ల ఆయనకు అత్యవసరంగా వైద్యచికిత్సలు అవసరమని తెలిపారు. అంతేకాకుండా ఆయనకు స్పర్శజ్ఞానం పాక్షికంగానే ఉందని ఆయన కుడిమోచేయి, కుడికాలువద్ద ఈ పరిస్థితి కనిపిస్తోందని వెంటనే చికిత్స అవసరం అవుతుందని వైద్యుల బృందం ఇప్పటికే ప్రాథమిక చికిత్సచేసారని, వెంటనే మరింత చికిత్సలకోసం సుదీర్ఘకాలం విశ్రాంతికూడా అవసరమని వైద్యులు చెప్పినట్లు సమాచారం. అయితే పుతిన్ విశ్రాంతి తీసుకోడానికి నిరాకరించారని, ఉక్రెయిన్‌పై దండయాత్ర పూర్తి అయ్యేంత వరకూ తనకు విశ్రాంతి ఉండదని చెపుతున్నట్లు తెలుస్తోంది. పుతిన్ ఆరోగ్యంపై ఆయన బంధువులు మరింత ఆందోళన చెందుతున్నారు. గత ఫిబ్రవరిలోనే పుతిన్ అసహజంగానే కాళ్లను కదిలిస్తుండటం కనిపించింది. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకోను కలిసిన సమయంలో పుతిన్ కాళ్లు తరచూ కదుపుతుండటాన్ని వైద్యులు గుర్తించారు. స్పానిష్ న్యూస్ ఏజెన్సీ అయితే పుతిన్ పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారని, కేన్సర్ కూడా ఆయనకు సోకిందని వెల్లడించింది. క్రెమ్లిన్‌నుంచే రహస్య సమాచారం తమకు అందిందని కూడా ఉటంకించింది. పార్కిన్‌సన్ వ్యాధి ఆరంభదశలో ఉందని, క్రమేపీ పెరుగుతూ పోతోందని కూడా పత్రిక కథనం ప్రచురించింది. అయితే రష్యా పుతిన్ విదేయులు మాత్రం పుతిన్ ఆరోగ్యపరంగా పటిష్టంగా ఉన్నారంటూ చెపుతున్నారు.

## ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో ఇడి ముందు హాజరైన తేజస్వియాదవ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్‌యాదవ్ కుమారుడు, బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట మంగళవారం హాజరయ్యారు. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కాంకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయణ్ని ఇడి అధికారులు ప్రశ్నించారు. ఉదయం 10..45 సమయంలో తేజస్వీ ఢిల్లీలోని ఇడి కార్యాలయానికి వెళ్లారు. ఈ కేసుకు సంబంధించి సిబిఐ కూడా గత నెలలోనే తేజస్వీని ప్రశ్నించింది. తనను అరెస్ట్ చేయబోమని సిబిఐ ఢిల్లీ కోర్టుకు చెప్పిన తర్వాత తేజస్వీ విచారణకు హాజరయ్యారు. ఇప్పుడు ఇడి అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. మార్చి 25న తేజస్వీ సోదరి, ఎంపి మీసాభారతిని కూడా ఇడి ప్రశ్నించింది. లాలూప్రసాద్ యాదవ్ రైల్వేమంత్రిగా ఉన్నపుడు కొందరు అభ్యర్థుల వద్ద భూములు తీసుకొని రైల్వే ఉద్యోగాలు ఇప్పించారనే ఆరోపణలొచ్చాయి. దీనినే ల్యాండ్ ఫర్ జాబ్స్‌స్కాంగా పిలుస్తున్నారు. ఈ స్కాం ద్వారా పొందిన ఆస్తుల విలువ రూ.600 కోట్లుగా ఇడి అంచనా వేసింది.

# రెబల్‌స్టార్ ప్రభాస్ 'ప్రాజెక్టు కె'



రెబల్‌స్టార్ ప్రభాస్ ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్టు కె'. క్రియేటివ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో అత్యధిక బడ్జెట్‌తో రూపొందున్న ఇండియన్ మూవీ ప్రస్తుతం సినిమా నిర్మాణ దశలో ఉంది.. యూనిట్ ప్రమోషనల్ కాంపెయిన్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఫ్రమ్ స్క్రాచ్ పేరుతో ఓ ప్రొడక్షన్ పనుల వీడియోను విడుదల చేస్తున్నారు. ఎపిసోడ్1 ప్రత్యేకకంగా రూపొందిచ న చక్రం తయారీని చూపించింది. తాజాగా ఎపిసోడ్ 2 అసెంబ్లింగ్ ది రైడర్స్‌ను విడుదల చేసింది.. రైడర్స్ ఎవరు? చర్చల తర్వాత అది విలన్ ఆర్మీ యూనిఫాం సైన్ అని రివీల్ అవుతుంది.. ఇది సినిమా లో అత్యంత ఖరీదైన భాగమని నిర్మాత తెలిపారు. . దర్శకుడు నాగ్ అశ్విన్ స్క్రిప్టుపై శ్రద్ధ తీసుకున్నారు. ప్రపంచస్థాయి నిర్మాణ ప్రమాణాలతో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. టెక్నికల్‌గా ఈసినిమా మరో లెవల్‌గా ఉండబోతోంది. 50 మెమరబుల్స్ ఇయర్స్ జరుపుకుంటున్న టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని నిర్మాత అశ్వినీదత్ తెలిపారు..బాలీవుడ్ నటి దీపికా పడుకొనే హీరోయిన్‌గా నటిస్తోంది.. బిగ్‌బి అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో కన్పించనున్నారు. ప్రాజెక్టు కె చిత్రం2024 జనవరి 12 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

# 'విడుదల పార్ట్ 1' చాలా గొప్ప సినిమా: అల్లు అరవింద్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తమిల చిత్రం విడుతలై పార్ట్ 1 తెలుగువెర్షప్ 'విడుదల పార్ట్ 1'గా ఈనెల 15న విడుదల కానుంది.. ఇందులో మీడియా ప్రతినిధులకు ఈచిత్రాన్ని ప్రదర్శించారు.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాటా ్లడింది.. నిర్మాత ఎల్రెడ్ కుమార్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని తమిళంలో అరవింద్‌గారు చూసి




అప్రీషియేట్ చేశారని ఈసినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించినందుకు ధన్యవాదాలు అన్నారు, ఇంత అద్భుతమైన సినిమాను వెట్రిమారన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు అన్నారు. కుమరేశన్ పాత్ర కోసం సూరి ఈసినిమాలో చాలా బాగా కష్టపడ్డారాన్నరు. అది మీకు సినిమా చూస్తే అర్థమవుతుందన్నారు. పాప క్యారెక్టర్‌లో భవాని అద్భుతంగా ఒదిగిపోయిందని, మాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో భవానీ శ్రీ, హీరో సూరి, దర్శకుడు వెట్రిమారన్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు మాట్లాడారు.

# 'అదిరిపోయే ఓపెనింగ్స్ వస్తాయని అన్పిస్తోంది'

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మిస్టిక్ థ్రిల్లర్ విరూపాక్ష... సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ దండు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు బి. సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే



అందిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, మలయాల, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. తాజాగా ట్రైలర్‌ను స్టార్ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, దిల్ రాజు చేతులమీదుగా విడుదల చేశారు. దిల్ రాజు మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఈనెల 21న విడుదల అవుతుందన్నారు. ఈచిత్రం కచ్చితంగా పెద్ద సక్సెస్ అవుతుందన్నారు. కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ శ్యామ్ దత్, చిత్ర నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్, సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు మాట్లాడారు.

# ఓటిటిలో రాబోతున్న 'సేవ్ ద టైగర్స్'



డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ నుంచి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాబోతోంది,, గత రెండేళ్లుగా పరంపర , యాంగర్ టిల్స్, ఝాన్సీ అవర్స్ వంటి విభిన్నమైన కంటెంట్‌తో తెలుగు ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తున్న డిస్నీ ప్లస్ ఇపుడు సేవ్ ది టైగర్స్ వంటి మరో మంచి కథతో రాబోతోంది.. ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత, దేవయాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్ అంతరించిపోతున్న పులులను ,మొసళ్లను కాపాడుకుందాం అనేది ఉపశీర్షిక. నటుడిగా మంచి గురించి తెచ్చుకున్న తేజా కాకుమాను ఈచిత్రానికి దర్శకుడు. అనందో బ్రహ్మ, యాత్ర చిత్రాల ఫేం మహి.వి.రాఘవ , ప్రదీప్ అద్వైతం పార్టనర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్ డిస్నీ ప్లాస్ హాట్ స్టార్‌లో స్ట్రీమ్ కానుంది.. ఈసిరీస్‌కు సంబంధించిన విశేషాలను యూనిట్ మీడియాతో పంచుకుంది. జోర్దాన్ సుజాత మాట్లాడుతూ, ఇది నా మోస్ట్ వెబ్‌సిరీస్ అన్నారు. ఇప్పటి వరకు యాంకరింగ్ చేశానని, యాక్టింగ్ చేయటం తొలిసారి అని తెలిపారు. నటి పావని మాట్లాడుతూ, ఈ సిరీస్ తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు. నటుడు అభినవ్ గోమఠం, చైతన్య కృష్ణ, షోరన్నర్ మహి.వి.రాఘవ తదితరులు మాట్లాడారు..

# ధోనీచే 'ఎల్‌జీఎం' మూవీ ఫస్ట్‌లుక్ రిలీజ్



లెజెండరీ ఇండియన్ క్రికెటర్ ఎంఎస్ ధోని, సాక్షి ధోని నిర్మాణ సంస్థ ధోనీఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రాజెక్టు 'ఎల్‌జిఎం'.. ప్రారంభమైనప్పటి నుంచి సినీ అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.. రమేష్ తమిళ్ మణి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలోని ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ క్రికెటర్ ధోని చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. రమేష్ తమిళ్ మణి దర్శకత్వం వహిస్తున్నారు. చిత్ర నిర్మాత వికాస్ హసిజీ హర్షం వ్యక్తం చేస్తూ ఎల్‌జిఎం చిత్రం అద్భుతంగా రూపొందుతోంది.. షూటింగ్ చివరి షెడ్యూల్‌లో ఉన్నామన్నారు. త్వరలో పోస్ట్ ప్రొడక్షన్‌కి వెళ్తామ న్నారు.. ఇది గ్రేట్ జర్నీ అన్నారు.. క్రియేటివ్ ప్రొడ్యూసర్ ప్రియాంషు చోప్రా మాట్లాడుతూ, సినిమాలో చాలా సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. మొత్తం నటీనటులు సిబ్బంది చాలా ప్రతిభావంతులు చాలా ఫ్రెష్ కాన్సెప్ట్‌తో సినిమా రాబోతోందన్నారు.

# 'అన్‌స్టాపబుల్' అన్‌లిమిటెడ్ ఎంటర్‌టైనర్



రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందుతున్న హిలే రియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్.. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్న ఈచిత్రంలో నక్షత్ర, అక్సా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఎ2 బి ఇండియా ప్రొడక్షన్ లో రేజిత్‌రాజు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. టీజర్, ఫస్ట్‌సింగిల్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. తాజాగా ఈచ్త్రిరం నుంచి బేబీ బేబీ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ స్పెషల్ సాంగ్‌ను ధమాకా కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఫుల్ మాస్ ఎనర్జీతో కంపోజ్ చేశారు. కాశర్ల శ్యామ్ లిరిక్స్ అందించారు. పుష్ప ఫేం ఇంద్రావతి చౌహాన్ హుషారుగా ఆలపించారు. ఈసందర్భంగా విజె సన్నీ మాట్లాడుతూ, ఇది చాలా మంచి కథ అన్నారు. ఈసినిమాతో నిర్మాతకు చాలా మంచి పేరు వస్తుందన్నారు. డైమండ్ రత్నబాబుగారు చాలా కష్టపడ్డారానన్రు. తప్పకుండా తగిన ఫలితం దక్కుతుందన్నారు.. నటుడు సప్తగిరి, ఆక్సా ఖాన్, నిర్మాత రిజత్ రావు, దర్శకుడు డైమండ్ రత్నబాబు, విక్రమ్, భీమ్స్, సురేష్ కొండేటి, బిత్తిరి సత్తి తదితరులు మాట్లాడారు.

# నాగచైతన్య 'కస్టడీ' సింగిల్ హెడ్


అక్కినేని నాగచైతనర్య , వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం కస్టడీ.. ఈ ఏడాది విడుదలవుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీస్‌లో ఇదొకటి.. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇపుడు సినిమా మ్యూజిక్ జర్నీని ప్రారంభించారు. ఫస్ట్ సింగిల్ హెడ్ అప్ హై లిరికల్ వీడియో ఇపుడు విడుదలైంది.. లెజెండరీ కంపోజర్ ఇళయారాజ ఆయన కుమారడు యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం



అందిస్తున్నారు.. హెడ్ ఆఫ్ హై థంపింగ్ బీట్‌లు, పవర్‌ఫుల్ లిరిక్స్ మాస్ కాంబో ..ఈ పాట పోలీసులకు ఘనమై ట్రిబ్యూట్‌గా ఉంటుందని తెలిపారు. అరుణ్ కౌండిన్య , అనల్ కోలార్‌లతో పాటు యువన్ శంకర్ రాజా స్వయంగా పాడిన ఈ పాటకు సరస్వతి పుత్రుడు రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. నాగచైతన్య తన గ్రేస్‌ఫుల్ డ్యాన్‌మూవ్స్‌తో పాటలోని ఎనర్జీని మ్యాచ్ చేశారు. జానీ మాస్టర్ కొరియో గ్రఫీ అందించారు.. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలు, సాంకేతి ప్రమాణాలతో భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈచిత్రంలో నాగచైతన్య సరసన కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు..

# నేటితరం అమ్మాయిలకు కనెక్ట్ అవుతుంది: సమంత

ఫ్యాషనేట్ ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందిన పౌరాణిక ప్రేమకథా చిత్రం శాకుంతలం.. ఈ ఎపిక్ లవ్ స్టోరీలో సమంత, దేవ్ మోహన్ జంటగా నటించారు. ఈ విజువల్ వండర్ ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 14న విడుదల కానుంది.. కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా శాకుంతలం చిత్రాన్ని రూపొందించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స బ్యానర్లపై నీలిమ గుణ ఈ పాన్ ఇండియా మూవీని నిర్మించారు. 3డి టెక్నాలజీ విజువల్ వండర్‌గా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన పాటలు,టీజర్‌కు మంచి స్పందనవచ్చింది.. తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఈసందర్భంగా దిల్‌రాజు, సమంత మీడియాతో మాట్లాడారు. సమంత మాట్లాడుతూ, శాకుంతలం కథ గురించి చిన్నపుడు కొంచెంద తెలుసు అన్నారు. ఇది 5వ శతాబ్దంలో రాసిన కథ అన్నారు. అయితే ఇప్పటి మోడ్రన్ అమ్మాయి అయిన తాను ఆ క్యారెక్టర్‌తో రిలేట్ అవుతున్నానని అన్నారు. శకుంతల పాత్ర నేటి అమ్మాయిలకు కనెక్ట్ అవుతుందన్నారు..తాను ప్రతి సినిమాకు నటిగా నా బెస్ట్ ఇస్తున్నానని అన్నారు. ఈ శకుంతల రోల్ చేయటం అనేది నటిగా నాకు ఓ పెద్ద బాధ్యత అన్నారు. దాంతో ముందు భయపడ్డానని, అందుకనే గుణశేఖర్‌గారు అడగ్గానే నో చెప్పానని అన్నారు.. నేను అపుడే రాజీ పాత్ర చేసి వచ్చానని, ఇపుడు చేసే శకుంతల పాత్రలో చాలా అందంగా కన్పించాలని, ప్రతి ఫ్రేమ్‌లో అందంతో పాత్రలో ఓ డిగ్నిటీ, గ్రేస్ కనపడాలన్నారు. నేను



ఆపాత్రకు న్యాయం చేశాననే అనుకుంటున్నాని అన్నారు. అందుకు కారణం నా దర్శకడు, నిర్మాత నా నటపై సంతృప్తిగా ఉన్నారన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, తాను నిర్మాతగా 50 సినిమాలు చేశానని, ప్రొడ్యూసర్‌గా 70శాతం సక్సెస్ రేట్ ఉందన్నారు. ఇన్ని సినిమాలు చేసిన తాను ఇలాంటి డిఫరెంట్ సినిమా చేయాలనే ఉద్దేశ్యంతో ఇందులో పార్ట్ అయ్యా నని అన్నారు. గుణశేఖర్‌గారు మంచి సినిమాను ఆడియెన్స్‌కు అందించాలనకున్నారని, అందులో నేను భాగమయ్యానని అన్నారు. ఈ క్రమంలో నేను ఫైనాన్సియల్‌గా ఏమవుతుందని ఆలోచించలేదన్నారు.

# 'పారిజాత పర్వం' టైటిల్ లుక్

సునీల్, శ్రద్ధాదాస్, చైతన్యరావు, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహేధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న కొత్త చిత్రానికి టైటిల్ ఖారారైంది.. ఈచిత్రానికి 'పారిజాత పర్వం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు.. టైటిల్



పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది. ఓ అమ్మాయికి ముసుగు వేసి చైర్‌లో బంధించినట్టు విడుదల చేసిన టైటిల్ లుక్ పోస్టర్ క్యూరియాసిటీని పెంచింది.. త్వరలోనే మేకర్స్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నారు. ఈచిత్రంలో వైవా హర్ష, శ్రీకాంత్ అయ్యంగార్, సురేఖవాణి, సమీర్, గుండు సుదర్శన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

# 'రుద్రుడు' అందరినీ అలరిస్తుంది: రాఘవ లారెన్స్

యాక్టర్ ,కొరియోగ్రాఫర్,ఫిల్మ్ మేకర్ రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ రుద్రుడు. తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. లారెన్స్ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్, ఎల్‌ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. పిక్సెల్ స్టూడియోస్



ప్రొడ్యూసర్ ఠాగూర్ మధు ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు. ఈచిత్రం ఈనెల 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. రాఘవ లారెన్స్ మాట్లాడుతూ, రుద్రడు కథను దర్శకుడు కతిరేశన్ చాలా అద్భుతంగా చెప్పారన్నారు. అందులో మదర్ సెంటిమెంట్ నా మనసుని చాలా ఆకట్టుకుందన్నారు. నా ప్రతిసినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ఉండేలా చూసుకుంటానని అన్నారు. అదే సమయంలో మాస్, యాక్షన్ మిస్ కాకుండా చూసుకుంటానని అన్నారు. రుద్రుడులో ఫ్యామిలీ, మాస్, యాక్షన్ డ్యాన్స్ అన్నీ ఉంటాయన్నారు. ఏప్రిల్ 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు. కార్యక్రమంలో ప్రియా భవానీ శంకర్, బివిఎస్ఎన్ ప్రసాద్, పుస్కూర్ రామ్మోహన్‌రావు, దామోదర ప్రసాద్, సోహెల్ తదితరులు మాట్లాడారు.

# సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్'



ప్రతిష్టాత్మ నిర్మాణ సంస్థ జిఎ2 పిక్చర్న బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్'. నిర్మాత బన్నీవాసు , దర్శకుడు వెంకటేష్ మహా ఈ సినిమాను ప్రజెంట్ చేస్తున్నారు. జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌లో వస్తున్న సినిమా ఇది. షార్ట్ ఫిల్మ్‌తో కెరీర్ మొదలు కలర్‌ఫొటో సినిమాతోసాలిడ్ హిట్ అందుకున్న సుహాస్ , యూత్ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు మాత్రమే కాకుండా, రీసెంట్‌గా రైటర్ పద్మభూషణ్ వంటి సినిమా చసి ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కూడ ఆయన దగ్గరయ్యారు.. ప్రస్తుతం సుహాస్ చేస్తున్న అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ మూవీ ఇపుడు షూటింగ్ పనులను ముగించుకుని ప్రేక్షకుల ముందుకు రాబోతోంది, ఈచిత్రాన్ని ధీరజ్ మొగిలినేని నిర్మించారు.

## సిరిపురం ఉన్నత పాఠశాలలో పూలే జయంతి వేడుకలు

మందస, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించేందుకు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతిని పొత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలందరూ జ్యోతిరావుపూలే బడుగు, బలహీనవర్గాల విద్య అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్యోతిరావుపూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేసి అందులో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమనాథ్, కరుణాకర్, భీమారావు, సుశాంత్‌కుమార్ రౌళో, ఢిల్లీ, నారాయణరావు, తుంబేశ్వర చౌదరి, రుద్రయ్య, కామేశ్వరరావు, మోహనరావు, తనూజ, శశి, హరితారాణి, రమణారావు, వేణుగోపాల్, జయలలిత తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ ఎక్కడ సీఎం సార్!

మందస, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్స రాలు అయ్యింది. గడచిన నాలుగు సంవత్సరాల్లో ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేవని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగాలు లేవని, యువత ఈ ప్రభుత్వం మీద ఆశలు వదులుకున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి పుక్కళ్ల కామేశ్వరరావు తెలిపారు. కామేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు లక్షల కంటే ఎక్కువ ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని ఇంతవరకు ఎటువంటి ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదల చేయలేదని తెలిపారు. మాకు ఎందుకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వట్లేదని యువత ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేస్తున్నారని నిరుద్యోగ యువత ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి యువతకి ఈ ఖర్మ ఏంటని ఇప్పటికైనా భారీస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వాలని బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు

కొత్తూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పారాపురం గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం జ్యోతిరావుపూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లా డుతూ జ్యోతిరావు పూలే సేవలు మరియు గొప్పతనాన్ని కొనియాడారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో పలువురు దేశ నాయకుల జీవిత చరిత్రలపై విద్యార్థులతో వక్తృ త్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు పారాపురం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు స్థానిక విలేకర్లకు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా పారాపురం గ్రామంలో చేపడుతున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొననున్న పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పారాపురం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బొడ్డేపల్లి కృష్ణారావు అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక అధ్యక్షులు జర్జాన తిరుపతిరావు, గ్రామవాలంటీర్ యజ్జల వినోద్‌కుమార్, కాకి భద్రాచలం, జర్జాన వికాస్, తోలాపు అఖిల్, కింజరాపు ఉపేంద్ర, రేగేటి యశ్వంత్, రేగేటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆదిత్య కళాశాలలో ఐఎల్‌ఎం క్యాంపస్ ఇంటర్వ్యూలు

శ్రీకాకుళం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో బెంగుళూరుకు చెందిన ప్రముఖ సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మేనేజ్‌మెంట్ మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూకు సుమారు 250 మంది విద్యార్థులు హాజరు కాగా 115 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మాట్లాడుతూ తమ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రతి ఏడాది విద్యార్థులకు అత్యుత్తమ కంపెనీల నుంచి అత్యధిక క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహి స్తున్నామని తెలిపారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ మాట్లాడుతూ తమ ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే క్యాంపస్ ఇంటర్వ్యూలకు తగు శిక్షణ అందిస్తున్నామని, తద్వారా వారు వివిధ కంపెనీల క్యాంపస్ ఇంటర్వ్యూలకు అత్యధిక విద్యార్థులు ఎంపిక అవుతున్నారని తెలిపారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ ఎన్.సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బి.ఇ.వి.ఎల్.నాయుడు, డైరెక్టర్ బి.చక్రవర్తి, కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు.



## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఆమదాలవలస, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ఎల్ఎన్‌పేట మండలం కొమ్మువలస గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్‌బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్‌బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ 14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్‌డిఎం హరిప్రసాద్, ఎల్ఎన్‌పేట యూనియన్ బ్యాంకు మేనేజర్ నరేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్ఎల్ సిబ్బంది. సిహెచ్ వెంకటేష్ (చిన్ను), రామారావు నిర్వహించారు.

## అందరికీ న్యాయం చేస్తాం:ఎంపి రామ్మోహన్‌నాయుడు

కంచిలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కంచిలి రైల్వే భూముల్లో నష్టపోయిన వారందరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఎంపి రామ్మోహన్‌నాయుడు అన్నారు. సోమవారం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలిసి రైల్వే జాగలో నివాసం ఉంటున్న గృహస్తులకు అలాగే వ్యాపార సంస్థల ప్రతినిధులతో ఎమ్మెల్యే అశోక్‌తో కలిసి మాట్లాడారు. రైల్వే అధికారులు తమ స్థలాలు ఆక్రమించుకున్నవారికి ఇటీవల నోటీసులు ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా ఈ స్థలాల్లో నివాసం ఉంటున్నామని తమకు ముందుగా తెలియకపోవడంతో అనేక రూపాయలు వెచ్చించి ఇళ్లు, వ్యాపారసంస్థలు నిర్మించుకున్నామని ఎంపీ, ఎమ్మెల్యేల వద్ద మొర పెట్టుకున్నారు. వెంటనే ఈ స్థలాలు ఖాళీ చేయమనడంతో తామంతా ఎంతో నష్టపోతున్నామని చెప్పారు. కరోనా రెండు సంవత్సరాలు బిక్కుబిక్కుమంటూ గడిపామని, ఇప్పుడిప్పుడే వ్యాపార సంస్థలు తొలగించేస్తే అపార నష్టం జరుగుతుందని తామంతా వేరే దిక్కు లేక రోడ్డున పడతామని అన్నారు. రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని పలువురు బాధితులు ఎంపి రామ్మోహన్‌నాయుడును వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ పట్నాయక్, మురళీమోహన్ పట్నాయక్, టి.వి.రమణ, పైల సూర్యనారాయణరెడ్డి, వాసాల రమేష్, కొత్తకోట శ్రీకాంత్, సతీష్, పైల పురుషోత్తంరెడ్డి, పైల రామారావు తదితరులు ఉన్నారు.



## వేరుశెనగ పంట ప్రయోగం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం కోటపాడులో కోత మధుసూదనరావుకు చెందిన వేరుశెనగ పొలంలో మంగళవారం పంట ప్రయోగం చేపట్టారు. విత్తనాభివృద్ధి సంస్థకు తిరిగి విత్తనాలు అందజేసే ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. మండలంలో వ్యవసాయశాఖ, ఏపీ సీడ్స్ సంయుక్తంగా చేపట్టే ఈ కార్యక్రమంలో మండలంలో 30 ఎకరాల్లో కె.6 రకం వేరుశెనగ రకాన్ని పండించి విత్తనాలు సేకరించే విధానంలో ఎఫ్‌సిఓ చైర్మన్ కోట మధుసూదనరావు ఆధ్వర్యంలో ప్రయోగం చేపట్టారు. రుంకు, ఆకుల సతీవానిపేట, సంతబొమ్మాళి, చెట్లతాండ్ర, కోటపాడు గ్రామాల్లో ఈ సందర్భంగా విత్తనాల సేకరణ జరిగింది. ఈసీసీ ప్రయోగం కార్యక్రమంలో డివిజన్ డిప్యూటీ ఎస్ఓ నందా, ఇన్‌చార్జ్ ఎస్ఓ మురళీకృష్ణ ఇన్సురెన్స్ సిబ్బంది ఉపేంద్ర, పిఎం పసల్ బీమా ప్రతినిధి తాతారావు, వీఎఎ అపర్ణ, వాలంటీరు గోవర్ధన్, ఢిల్లీ పాల్గొన్నారు.

## పూలే, అంబేద్కర్ జయంతోత్సవాలను 14వరకు జరపాలి

టెక్కలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతోత్సవాలను ఏప్రిల్ 11 నుంచి 14 వరకు వాడవాడలా జరుపుకుందామని, అగ్రకుల పాలకుల ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామంటూ పలువురు పేర్కొన్నారు. ఈ మేరకు టెక్కలి పట్టణంలోని గొడగలివీధి ముందుగా ర్యాలీ, అనంతరం సభ జరిగింది. జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం కులనిర్మూలన పోరాట సమితి (కెఎన్‌పిఎస్) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కెఎన్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి బెలమర ప్రభాకర్, ఎస్.వి.జగన్నాథం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీడిత కులాలను ఆర్థికంగా, సామాజికంగా దెబ్బకొట్టే విధంగా పాలన సాగిస్తూ సెక్యులర్ దేశంలో కులాల, మతాల కుమ్ములాటలు సృష్టిస్తూ దళిత వ్యతిరేక పాలన సాగిస్తున్నారని అన్నారు. డిటిఎఫ్ నాయకులు కోత ధర్మారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనార్టీలు వామపక్ష, ప్రజాతంత్ర శక్తులంతా ఐక్యంగా భారత రాజ్యాంగం రక్షణకై ఉద్యమించాల్సిన కర్తవ్యంగా భావించి ఆ దిశగా అడుగులు ముందుకు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెఎన్‌పిఎస్ నాయకులు మిస్క కృష్ణయ్య, రాకోటి రాంబాబు, బలగ రేవతి, రెవెన్యూ డిటి రామకృష్ణ, స్వర్ణకారులు సంఘం నాయకులు కేశవ, పికెఎస్ నాయకులు కోళ్ల పాపారావు, ప్రతాప్, గొడగల సంఘం నాయకులు రాము, మోహన్, రామారావు, అప్పన్న, గంగ, లక్ష్మి, వనజాక్షి, రమణమ్మ, పద్మ, సునీత, అశోక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

కంచిలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంఎల్‌సి నర్తురామారావు అన్నారు. మంగళవారం కంచిలి తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గల జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, ఎస్ఆర్‌సిపురం సర్పంచ్ ప్రతినిధి డొక్కరి బలరాం, వైస్ ఎంపీపీ పాలిన చిరంజీవి, ఆర్‌బికె అధ్యక్షులు లద్దుకేశ్వరపాత్రో, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దిమిలిలో వైకాపా నేతల ఆధ్వర్యంలో నువ్వే మా నమ్మకం జగనన్న

కొత్తూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కొత్తూరు మండలం దిమిలి గ్రామంలో సర్పంచ్ దారపు సునీత ప్రతినిధి దారపు రామకృష్ణ సచివాలయం కన్వీనర్లు, గృహసారధుల బృందంతో మంగళవారం నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు గ్రామంలోని ప్రతి గడపను సందర్శించి ప్రజలతో మ మేకమై సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అలాగే మ న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లి ము మ్మర ప్రచారం చేస్తూ రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం నుంచి ప్రస్తుత శాసనసభ్యురాలు రెడ్డి శాంతిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరా రు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధితో సమా కురిగాం సర్పంచ్ సీపాన అశోక్‌కుమార్, కొత్తూరు ఎంపిటిసి మరియు మండల వైకాపా ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, పారాపురం మాజీ సర ్పంచ్ గర్భా క రామారావు, సాయి పంకజ్‌దాస్, కన్వీనర్ యందవ రవికుమార్, వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దంత పంచాయతీని సారవకోట మండలంలో విలీనం చేయొద్దు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గం పరిధి కోటబొమ్మాళి మండలంలోని దంత పంచాయతీని నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలంలో విలీనం చేయవద్దని గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు మండవెల్లి మోహనరావు, చల్ల సింహాచలంల ఆధ్వర్యంలో మంగళవారం సాయంకాలం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా కోటబొమ్మాళి మండలం ఎన్నో విధాలుగా అభివృద్ధి చెందిందని గ్రామం నుంచి మండల కేంద్రానికి రహదారి సౌకర్యం , విద్య, వైద్య తదితర మౌళిక సదుపాయాలు ఉన్నాయన్నారు. కోటబొమ్మాళి, నరసన్నపేట, టెక్కలి, తదితర ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు రవాణా సౌకర్యం అనుకూలంగా ఉందన్నారు. అలాగే బ్యాంకు సేవలురైతులకు ప్రజలకు సౌకర్యంగా ఉందన్నారు. అటు సారవకోట మండలానికి వెళ్లాలనుకుంటే సరైన రహదారి సౌకర్యం కూడా లేదన్నారు. మౌళిక సదుపాయాలు అంతంత మాత్రమే అన్నారు. పాత పంచాయతీ కార్యాలయం నుంచి ప్రధాన వీధి గుండా ప్లేకార్డులుపట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఏది ఏమైనప్పటికి ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శిమ్మ వెంకటరావు, శిమ్మ అప్పారావు, శిమ్మ శ్రీను, నక్క కృష్ణ, దండుపాటి ఆదినారాయణరావు, మాజీ ఎంపీటీసీ చక్రధరరావు, వెలమల అప్పారావు, వెలమల రాము, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ వర్కర్లు, సహాయకులకు ధరఖాస్తులు

జలుమూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలోని మర్రివలస పంచాయతీ దరివాడలకు అంగన్వాడీ వర్కరు, సహాయకులకు ధరఖాస్తులు పెట్టుటకు చివరి తేది 16-4-2023 అని ఐసిడిఎస్ పిఓ రూపలత తెలిపారు. అర్హులైన మహిళా వివాహిత అభ్యర్థులు 11వ తేదీ నుంచి కోటబొమ్మాళి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంనకు ధరఖాస్తులు అందజేసుకోవచ్చని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, అంగన్వాడీ సహాయకులకు 7వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు.

## 16మంది హైరిస్క్ గర్భిణీలు

హిరమండలం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో 84 మంది గర్భిణీలను పరీక్షించి చికిత్స అందించడం జరిగింది. 84 మందిలో 16 మంది గర్భిణీలు హైరిస్క్ గర్భిణీలుగా గుర్తించి ప్రత్యేక చికిత్స తీసుకోవల్సిన జాగ్రత్తలు, ప్రమాదకర సూచనలు, బర్త్‌ప్లానింగ్, సురక్షిత ప్రసవం గురించి వివరించి చెప్పడం జరిగింది. రక్తహీనత సమస్యతో బాధ పడుతున గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి వారికి రక్తం పెరగడానికి ఐరన్ సక్రోజ్ ఇంజక్షన్ పెట్టడం జరిగింది. పోషకాలు, రక్తం పెరగడానికి ఉపయోగపడే పోషకాలు ఉన్న ఆహారపదార్థాలు గురించి ఆరోగ్య అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క గర్భిణీ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, ఎటువంటి ప్రమాద ఘటనలు జరగకుండా చూసుకోవాలని డాక్టర్ సాయిగీత కోరారు. ప్రతి నెలా 9 లేదా 10వ తేదీన జరుగు ఈ కార్యక్రమంనకు అందరూ వినియోగించుకోవాలని, సుఖప్రసవం జరిగి ఆరోగ్యకరమైన బిడ్డలకు జన్మనిచ్చి తల్లిబిడ్డ క్షేమంగా ఉండాలని కోరారు.

## రైతు భరోసా పథకంకు నూతన ధరఖాస్తులకు అవకాశం

బూర్జ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తున్న రైతు భరోసా పథకానికి అర్హులైన వారి నుంచి నూతనంగా ధరఖాస్తుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని బూర్జ మండల వ్యవసాయాధికారి వావిలపల్లి రాజేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రైతులు తమ భూమి వివరాలు గల పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో పాటు స్థానిక రైతు భరోసా కేంద్రంలో గల వ్యవసాయ సహాయకులకు సంప్రదించాలని కోరారు. అలాగే మృతి చెందిన రైతు కుటుంబాల్లోని నామినీ పద్ధతిలో ధరఖాస్తు చేసుకోవడానికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.

## నకిలీ నోట్లు డిపాజిట్‌పై బ్యాంకు సిబ్బందికి ఫిర్యాదు

టెక్కలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

స్థానిక ప్రైవేటు బ్యాంకు (యాక్సిస్ బ్యాంక్)లో గత నెల 29వ తేదీన రాత్రి 7.30 సమయంలో గుర్తు తెలియని వ్యక్తి రూ.44,000 రూపాయలు దొంగనోట్లును బ్యాంకు నగదు జమ యంత్రం ద్వారా వేయడంతో తాజాగా అవి దొంగ నోట్లుగా గుర్తించి మంగళవారం సదరు బ్యాంకు మేనేజర్ సుబ్రహ్మణ్యం టెక్కలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు ఆ నగదు ఏ బ్యాంకు ఖాతాకు జమ అయ్యాయి. దొంగనోట్లు ఎవరివి, సదరు వ్యక్తి లేదా వ్యక్తులు ఎవరు అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు త్వరలో ఉన్నతాధికారుల సమక్షంలో వెల్లడిస్తామని తెలిపారు. బ్యాంకు సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

## సురక్షిత ఆర్కిటిక్ 2023 వ్యాయామ పరిశోధనలు పూర్తి

అరసవిల్లి, ఏప్రిల్11 ప్రభాతవార్త

సేఫ్ ఆర్కిటిక్ 2023 ప్రయోగాత్మక పరిశోధన వ్యాయామాలు రష్యాలోని ఆర్కిటిక్ జోన్‌లోని 9 ప్రాంతాల్లో ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరిగాయి. 2021-23లో ఆర్కిటిక్ కౌన్సిల్‌కు రష్యా అధ్యక్షత వహించడంలో భాగంగా ఈ వ్యాయామాలు జరిగాయి. రష్యన్ ఫార్ ఈస్ట్ మరియు ఆర్కిటిక్ అభివృద్ధి మంత్రిత్వ శాఖమద్దతుతో పౌర రక్షణ, అత్యవసర పరిస్థితులు మరియు ప్రకృతి వైపరీత్యాల పరిణామాల తొలగింపు ఎమెరికాం కోసం రష్యన్ మంత్రిత్వ శాఖ సమన్వయం చేశారు. రోస్‌కాంగ్రెస్ ఫౌండేషన్ చైర్మన్ షిప్ ఈవెంట్‌లను నిర్వహిస్తుంది. 20 కంటే ఎక్కువ ఫెడరల్ ఎగ్జిక్యూటివ్ బాడీలు, పది వ్యాపారాలు మరియు రెండు రాష్ట్రాల సంస్థల ప్రతినిధులు ప్రయోగాత్మక పరిశోధన వ్యాయామాలలో పాల్గొన్నారు.



## బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

మెళియాపుట్టి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలం చాపర గ్రామంనకు చెందిన పట్టపగల గురుమూర్తి (70) తన చిన్నకుమారుడు షన్ముఖరావు ఇంటిలో నందనుయ్యిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి కారణం గత 5 సంవత్సరాల నుంచి తన ఇద్దరు కొడుకులు మధ్య ఆస్తి గొడవలు ఉన్నాయి. మృతుడు గత 5 సంవత్సరాల నుంచి పెద్ద కొడుకు హరిప్రసాద్ దగ్గర ఉండేవాడు. ఈ సంవత్సరం జనవరి నెల నుంచి చిన్నకొడుకు షను ్ముఖరావు దగ్గర ఉంటున్నాడు. చిన్నకొడుకు ప్రతిరోజు తన తండ్రికి మానసికంగా హింసించడం వలన ఆత్మహత్య చేసుకున్నట్లు పెద్దకుమార్తె పట్టపగల పద్మ ఇచ్చి ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పారిశుధ్య లోపంలో కిష్టుపురం


పలాస, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



పలాస మండలం లక్ష్మీపురం పంచాయతీ కిష్టుపురం గ్రామంలో చాలా కాలం నుంచి డ్రైనేజీ క్లియర్ చేయని కారణంగా చిన్న చిన్న వరా ్షలకు కూడా కాలువలు పొంగి రోడ్లపై నుంచి మురికినీరు ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. గృహాల్లో మురికి నీరు కాలువల్లో పూడికతీతలు లేకపోవడంతో నిల్వ ఉన్న మురికినీరు రోడ్డుపై ప్రవహించడంతో దుర్వాసనతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రిపూట విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో దోమల బెడదతో జ్వరాల బారిన పడి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీనిపై వెంటనే పంచాయతీ సెక్రటరీ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దృష్టి సారించి పూడిక తీతా చేపట్టాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## అల్తి గిరిజన ఏరియాలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కొత్తూరు మండలం అల్తి పంచాయతీ పరిధిలో గల తామరగూడ, ఇప్పగూడ దిగువరాయిగూడ, గొక్కురుగూడ, జన్నిగూడ, రేంగూడ గిరిజన గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి విస్తృ త పర్యటన చేశారు. జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా అల్తి ఏరియా గిరిజన తండాలను చుట్టుముట్టి ప్రజలకు జగనన్న సంక్షేమ పథకాల అమలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పథకాల పట్ల ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూస్తే ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా తిరిగి జనగ్మోహన్‌రెడ్డి ఖాయమన్న ధీమాను ఈ సందర్భంగా ఆమె వ్యక్తం చేశారు. ప్రజలు రెండోదఫా ముఖ్యమంత్రిగా జగనన్నను చూడాలని ఉవ్విళ్లూరుతున్నారని ఆమె తెలిపారు. ప్రజల్లో ప్రజా నాయకుడుగా చెరగని ముద్ర వేసుకున్న ఘనత ఒక ్క జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట అల్తి సర్పంచ్ ప్రతినిధి ఎస్.విజయ్‌కుమార్, మండల వైకాపా ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, కురిగాం సర్పంచ్ సీపాన అశోక్‌కుమార్, కొత్తూరు జెడ్పీటిసి కామక త్రినాధరావు, పంకజ్‌దాస్, పారాపురం మాజీ సర్పంచ్ గర్భక రామారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## పారాపురంలో తోట సోదరుల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

కొత్తూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరుకు ఆనుకుని ఉన్న పారాపురం గ్రామంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తోట తులసీదాస్ నాయుడు కుమారులు జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్ మరియు తోట కిరణ్‌కుమార్‌లు ఆధ్వర్యంలో గడచిని రెండు రోజులుగా గ్రామంలో విస్తృ త పర్యటనలు చేస్తున్నారు. ఈ మేరకు ప్రధానంగా గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కలుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల కోసం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతూ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల మనోభావాలు తెలుసుకుంటున్నట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పట్ల స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి పట్ల ప్రజలు చూపిస్తున్న అభిమానం మరువరానిదని తోట సోదరులు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తిరిగి వైకాపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్న ధీమాను ఈ సందర్భంగా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, వైకాపా మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, వైకాపా నేత తోట కిరణ్‌కుమార్, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మినారాయణ, బమ్మిడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ, సచివాలయం కన్వీనర్ యందవ రవికుమార్, లక్ష్మినారాయణ, ఎన్ని కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేదే పంచాయితీ

కవిటి, ఏప్రెల్11ప్రభాతవార్త:



ప్రజల దాహార్తిని తీర్చేదే పంచాయితీ అంటూ కవిటి ఎంపిడిఒ పి సూర్యనారాయణ అన్నారు. ఈమేరకు మంగళవారంనాడు మండలకేంద్రంలో ప్రయాణికుల విశ్రాంతి భవనంనందు స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు అలానే పంచాయితీ అద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసే కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎస్ఐ కె రాము, మాజీ సర్పంచ్ బెందాళం వెంకటేశ్వరరావు, ఎంపిటిసి పూడి నీలాచలం, మండలకోప్సన్ పి శేఖర్, కవిటి అగ్నికులక్షత్రియ నాయుడు పొల్లాయ లక్ష్మణమూర్తి, గ్రామపెద్దలు పొల్లాయి ఉమామహేశ్వరరావు, పిన్నింటి జైరామ్, పంచాయితీ ఇఒ వీరభద్రస్వామి, ఇంజనీరింగ్ అస్టెంట్ భూపతి, సిబ్బంది నూకరాజు, ఉషోదయ ఉపాధ్యక్షులు బెందాళం హరిప్రసాద్‌లతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

కవిటి, ఏప్రెల్11ప్రభాతవార్త:



రాష్ట్రాబివృద్ధి ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యపడుతుందని ఎంఎల్‌సి నర్తు రామారావుతోపాటు స్థానిక ఎంపిపి కడియాల పద్మప్రకాష్, కవిటి మేజర్‌పంచాయితీ సర్పంచ్ పూడి లక్ష్మణరావులు ఘంటాపధంగా తెలిపారు. ఈమేరకు మంగళవారంనాడు క విటి మండలంలో గొర్లెపాడు పంచాయితీలో ఎంఎల్‌సి నర్తు రామారావు, వరఖలో గృహాసారది బెందు జగదీష్, అలానే బైరిపురం ఎంపిపి కడియాల పద్మప్రకాష్, కవిటిపంచాయితీ గొండ్యాలపుట్టుగ, కవిటిమండలకేంద్రంలో పూడి లక్ష్మణరావు అద్వర్యంలో జగనన్నే మా సర్వస్వం అనే కార ్యక్రమము ఇంటింటికి వెల్లి ప్రభుత్వ పధకాలను వివరిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భముగా పలువురు ప్రజలు ప్రభుత్వ పధకాలపై సంతోషం వ్యక్తం చేస్తూ వైసిపి నేతలకు బ్రహ్మారధం పట్టారు. ఈ కార్యక్రమములో సిడిఎప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపిటిసి పూడి నీలాచలం, మండలకోప్సన్ పి శేఖర్, ఎఎంసి ఉపాధ్యక్షులు ఎ.నీలయ్య, సర ్పంచ్ ప్రతినిధి పుల్లట జగదీష్, ఎస్‌పి ప్రవీణ్‌లతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకులు

కవిటి, ఏప్రెల్11ప్రభాతవార్త:



సంఘసంస్కర్త, మహిళా అభ్యుదయవాది, అంటరానితనం నిర్మూలనపై పట్టుసాదించిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే జయంతి ఉత్స వాలును మంగళవారంనాడు కవిటి మండలపరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ఎంపిపి కడియాల పద్మప్రకాష్, ఎంపిడిఒ సూర్యనారాయణ పలువురు పంచాయితీ కార్యదర్శులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భముగా ఎంపిడిఒ సూర్యనారాయణ మాట్లాడుతూ మనమంతా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రయాణిస్తూ నవసమాజాన్ని నిరి ్మంచాలంటూ తెలిపారు. ఈ కార్యక్రమములో పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అధికారపార్టీ ఇసుక బకాసురులు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇసుక బకాసరులు ఎక్కువయ్యారని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆయన మండలంలో పర్యటించారు. కీర్తిపురం వైస్‌సర్పంచ్‌గిన్ని బాలరాజు సమక్షంలో సుమారు 30 కుటుంబాలు తెలుగుదేశంపార్టీలో చేరాయి. వీరిని ఎంపి రామ్మోహన్‌నాయుడు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వలపల నరహరి, జిగిన బెహరా, గిన్ని జోగారావు, బారికో బెహరా, లెంక మురళి, నర్సింగ బెహరా, పుణ్యా బెహరా, తలగాన మన్మధరావు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. తేలుకుంచినకు చెందిన వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దక్కత నూకయ్యరెడ్డి కుమారుడు దక్కత శ్రీనివాస్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. బొడ్డఖాళి నుంచి జనసేన పార్టీ నుంచి లండ విక్కి, భీష్మ, జోగారావు, భాస్కరరావు, ప్రకాష్, శ్రీను, రవిశెట్టి, రాజు తదితరులు పార్టీలో చేరారు. సుమారు 150 మంది కీర్తిపురం, కొళిగాం, పాయితారి, బొడ్డఖాళి, తేలుకుంచి తదితరులు పార్టీలో చేరారు. అనంతరం భిర్లంగిలో 7లక్షల రూపాయల ఎంపి నిధులతో నిర్మించిన పొందర సామాజిక భవనాన్ని ఎంపి రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, సీపాన వెంకటరమణ, మణిచంద్రప్రకాష్, బుడ్డుపు కామేష్, మేరుగు సూర్యనారాయణ, లోపింటి పద్మనాభం, మెండ దాసునాయుడు, సాడి ఢిల్లీ, బెందాళం రమేష్, కాళ్ల జయదేవ్‌యాదవ్, కాళ్ల దిలీప్‌యాదవ్, ఆశి లీలారాణి, దక్కత ఏకాంబరిదేవి, కొండ శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండల రైతు సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



నియోజకవర్గ రైతుకులం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. కార్యదర్శి బుడ్డెపు సోమేశ్వరరెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గిన్ని బాలరాజు, ప్రధాన కార్యదర్శి కాళ్ల ధర్మారావు, ఉపాధ్యక్షులుగా దున్నలోకనాథం, జోగల దిలీప్, యాదవరెడ్డి, ధర్మరాజు, భానోజీరావు, శేఖర్, బాబూరావు, శ్యామసుందర్, సుగ్గు చత్రపతి, హేమంతరావు, ఢిల్లీరావు, మేరుగు నారాయణ, బుద్దాల అప్పన్న, పైల హేమరాజు, తదితరులను ఎన్నుకున్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిపి బోర పుష్ప పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.రామారావు, ఉప్పాడ రాజారెడ్డి, వలపల వెంకటరమణ, గుజ్జు ఢిల్లీరావు, చక్రవర్తిరెడ్డి, బాకి లక్ష్మినారాయణ, లోపింటి దీనబంధురెడ్డి, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, భయ్యాబెజ్జో, చినపాన కొగ్గయ్య తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఓబిసి జిల్లా మోర్చ ప్రధాన కార్యదర్శి మురళీ బెహరా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, హేమ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి దృష్టికి రైల్వే అండర్ పాసెజ్ సమస్య

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



రత్తకన్న ఎల్‌సి గేటు వద్ద రైల్వే అండర్ పాసెజ్ నిర్మాణం కోరుతూ ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు పలువురు వినతిపత్రం అందజేశారు. 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్, మండపల్లి ఎంపిటిసి కాళ్ల గోపి, యువసూర్య చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ ఎం.రాంబాబు, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, తదితరులు వినతిపత్రం అందజేశారు. 15 రోజుల్లో తాను రైల్వే అధికారులకు కలిసేందుకు వెళ్తున్నానని, స్థానికులు తనతో కలిసి వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

# వన్డే ప్రపంచకప్‌కోసం 5 స్టేడియాలు ఆధునీకరణ




## బిసిసిఐ రూ.500 కోట్లు కేటాయింపు

## హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంకోసం 117.17 కోట్లు

**హైదరాబాద్:** భారత్‌వేదికగా ఈ ఏడాదిచివరిలో వన్డే ప్రప్రపంచకప్ జరుగుతోంది. ఈ టోర్నీ ముంగిట భారత క్రికెట్ నియంత్రణ మండలి దేశంలోని ఒక ఐదు క్రికెట్‌స్టేడియాలను పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఇందుకోసం బిసిసిఐ 500 కోట్లు కేటాయించింది. ఈ ఐదు స్టేడియాల్లో హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం కూడా ఉంది. బెంగళూరు, ధర్మశాల, గౌహతి, హైదరాబాద్, కోల్‌కత్తా, లక్నో, ఇండోర్, రాజ్‌కోట్, చెన్నై, ఢిల్లీ,ముంబయి అహ్మదాబాద్‌లు ఆతిథ్యం ఇస్తున్నాయి.

ఇటీవలికాలంలోస్టేడియంలోని కనీసవసతులపై ఫ్యాన్స్‌నుంచి ఫిర్యాదులు పెరిగిపోయాయి. భారత్ ఆస్ట్రేలియాలమధ్య ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో జరిగిన టెస్ట్‌మ్యాచ్‌లోకనీస వసతులు లేవని ఫ్యాన్స్ ఫిర్యాదుచేసారు. ముంబయిలోని వాంఖడే స్టేడియంలోపారిశుధ్యం కరువయిందన్నారు. అరుణ్‌జైట్లీ స్టేడియంకోసం రూ.100 కోట్లు, ఉప్పల్‌స్టేడియంకోసం 117.17 కోట్లు, కోల్‌కత్తా ఈడెన్‌గార్డెన్స్‌కోసం 127.47 కోట్లు, మొహాలిలోని పిసిఎ స్టేడియంకోసం 79.46 కోట్లు, ముంబయి వాంఖడే కోసం 78.82 కోట్లు బిసిసిఐ కేటాయించింది.

ఈనెల 28తో ఐపిఎల్ మ్యాచ్‌లుముగుస్తాయి. ఆ తర్వాత స్టేడియాల్లో రినొవేషన్‌పనులు ఊపందుకుంటాయి. వన్డే ప్రనపంచకప్ టోర్నీ 46 రోజులు జరగనుండగా మొత్తం 48 మ్యాచ్‌లునిర్వహిస్తారు. భారత గడ్డపై చివరిగా 2011లో మాత్రమే వన్డే ప్రపంచకప్ జరిగింది. ఆ టోర్నీలో మహేంద్రసింగ్‌ధోనీ కెప్టెన్సీలో భారత్‌జట్టు విజేతగా నిలిచింది.

# డుప్లెసిస్‌కు రూ.12 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్‌కి 12 లక్షల జరిమానా విధించారు. లక్నో సూపర్‌జెయింట్స్‌తో చిన్నస్వామి స్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో పేలవ బౌలింగ్‌కారణంగా బెంగళూరు టీమ్ ఒక వికెట్ తేడాతో ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన బెంగళూరు టీమ్ 212 పరుగులుచేసినా చివరి బంతికి లక్నోటీమ్ లక్ష్యం ఛేదించింది. సొంతగడ్డపై మ్యాచ్‌కావడం 212 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేని పరిస్థితి రావడంతో మ్యాచ్‌కెప్టెన్ డుప్లెసిస్ ఒత్తిడికిలోనయ్యాడు.

ఆర్సీబీ బౌలర్లు హర్షల్‌పటేల్, కర్ణ్‌శర్మ, పోర్నెల్‌లు బౌలింగ్‌లో లక్నో హిట్టర్లు నికొలస్‌పూరన్, మార్కస్ స్టొయినిస్ వరుససిక్సర్లు కొట్టడంతోపదేపదే ఫీల్డింగ్‌మార్పులతోపాటు బౌలర్లతోనూ చర్చలుజరుపుతూ కనిపించాడు. ఈ క్రమంలోమ్యాచ్ టైమ్ వృధా అయింది. దాంతో స్లో ఓవర్‌రేట్ తప్పిందంకింద డుప్లెసిస్‌కి రూ.12 లక్షలజరిమానా విధించారు. మ్యాచ్‌లోకేటాయించిన సమయంలోపు వేయాల్సిన ఓవర్లకంటే బెంగళూరు టీమ్ ఒక ఓవర్‌తక్కువగా వేసింది.

దాంతో లాస్ట్ ఓవర్‌కి వచ్చే సమయానికే ఆ అంశం గుర్తించిన ఫీల్డ్ అంపైర్లు ఆర్సీబీకి పనిష్మెంట్‌రూపంలో 30 యార్డ్ సర్కిల్ వెలుపల ఉన్న ఐదుగురు పీల్డర్లలో ఒకరిని సర్కిల్‌లోపల ఉంచాలని ఆదేశించారు. ఆ పనిష్మెంట్‌తోపాటు మ్యాచ్‌రిఫరీసూచనమేరకు డుప్లెసిస్‌కి 12 లక్షల జరిమానా విధిస్తూ ఇదే తప్పిదాన్ని రిపీట్‌చేస్తే జరిమానా రెట్టింపు అవుతుందని రిఫరీలు హెచ్చరించారు.

# ఐపిఎల్‌లో అమిత్‌మిశ్రా కొత్త వివాదం



**ముంబయి:** ఐపిఎల్‌లో భారత వెటరన్ స్పిన్నర్ అమిత్‌మిశ్రా కొత్త వివాదాన్ని లేవదీశాడు. ఆర్సీబీజట్టుతోజరిగిన మ్యాచ్‌లో అమిత్‌మిశ్రాతో చాలా ఆలశ్యంగా లక్నోజట్టు కెప్టెన్ కెఎల్‌రాహుల్ బౌలింగ్‌చేయించాడు. ఆర్సీబీ ఓపెనర్లు కోహ్లీ, డుప్లెసిస్‌లు దూకుడుగా ఆడుతుండటంతో లెగ్‌స్పిన్నర్ అమిత్‌మిశ్రాని ప్రనయోగించే సాహసంచేయలేదు. కోహ్లీ, డుప్లెసిస్‌లు ఇద్దరూ కుడిచేతివాటం బ్యాటర్లుకాడంకూడా మరోకారణం. మ్యాచ్‌లో 12వ ఓవర్‌లో బౌలింగ్‌కి వచ్చిన అమిత్‌మిశ్రా మొదటి బంతిని విసరకముందే రూల్‌బ్రేక్‌చేసాడు. కొవిడ్‌ప్రభావం వల్ల బంతికి ఉమ్మిరాయడాన్ని అంతర్జాతీయ క్రికెట్‌మండలి నిషేధించింది. కానీ 40 ఏళ్ల మిశ్రా అది విస్మరించి ఆలవాటులోభాగంగా బంతికి ఉమ్మిరాసి మరీ ఫస్ట్‌బాల్‌వేసాడు. అయినా అంపైర్లు పసిగట్టలేకపోయారు. దాంతో నెటిజన్లు ఓరేంజ్‌లోమిశ్రా మ్యాచ్ అధికారులపై గుస్సా అయ్యారు. కేవలం రెండే ఓవర్లు బౌలింగ్‌చేసిన అమిత్‌మిశ్రా 18 పరుగులు ఇచ్చేసాడు. కోహ్లీని తాను వేసిన మొదటి ఓవర్‌మూడో బంతికే మిశ్రా ఔట్‌చేసాడు. కానీ తర్వాత ఓవర్‌లో గ్లెన్ మాక్స్‌వెల్‌కి బలైపోయాడు. దాంతో మాక్స్‌వెల్‌క్రీజులో ఉన్నంతసేపు మళ్లీ మిశ్రాచేతికి రాహుల్ బంతి ఇవ్వలేదు. ఈమ్యాచ్‌లో లాస్ట్ బాల్‌కి లక్నోటీమ్ ఒక్క వికెట్‌తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే.

# పాయింట్ల పట్టికలో లక్నోజెయింట్ టాప్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 పాయింట్లపట్టికలో ఇపుడు లక్నోసూపర్‌జెయింట్స్ టాప్‌లోకి దూసుకెళ్లింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో సోమవారం రాత్రిజరిగిన మ్యాచ్‌లో ఒక వికెట్‌తేడాతో గెలిచిన లకోన టీమ్ మూడో విజయంతో పట్టికలో ఒకటో నంబరుకు చేరింది. ఈ సీజన్‌లో నాలుగోమ్యాచ్ ఆడినమొదటి జట్టుకూడా ఎల్ఎస్జీయే కావడం విశేషం. పట్టికలో రాజస్థాన్ రాయల్స్ నాలుగు పాయింట్లు, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ నాలుగు, గుజరాత్ టైటాన్స్ నాలుగు టీమ్స్ టాప్ నాలుగుస్థానాల్లో కొనసాగుతున్నాయి. ఈనెల 20వ తేదీ ఐపిఎల్ సీజన్ లీగ్‌దశ మ్యాచ్‌ముగుస్తుండగా అప్పటికి పట్టికలో టాప్ నాలుగో నిలిచినజట్లు ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించనున్నాయి.పట్టికలో ఐదో స్థానంలో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు, ఆ తర్వాత పంజాబ్‌కింగ్‌స నాలుగు, ఆర్సీబీ బెంగళూరు రెండు,సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండు పాయింట్లతోఉన్నాయి. ఈ టీమ్స్ అన్నీ మూడేసి మ్యాచ్‌లు ఇప్పటికే ఆడాయి. పట్టికలో చివరి రెండుస్థానాల్లో ముంబయి ఇండియన్స్, ఢిల్లీకేపిటల్స్ ఉండగా ఈరరెండు టీమ్స్ ఇంకా గెలుపు బోణీ అందుకోలేదు. ఢిల్లలోనిఅరుణ్‌జైట్లీ స్టేడియంలో ఈజట్లమధ్య మ్యాచ్‌ఉంది. ఐపిఎల్‌లో ఐదుసార్లు ముంబయి విజేతగా నిలిస్తే ఢిల్లీకేపిటల్స్ కొన్ని సీజన్లనుంచి మంచి ప్రదర్శనతో వస్తోంది. కానీ ఈ రెండు టీమ్స్ ఈసీజన్‌లో పేలవంగా ప్రారంభం చేసాయి.



# రింకూ ది కింగ్.. పోర్న్‌స్టార్ ట్వీట్

**కోల్‌కత్తా:** ఐపిఎల్‌లో జరిగిన థ్రిల్లింగ్‌మ్యాచ్‌లో గుజరాత్, కోల్‌కత్తాజట్లమధ్య జరిగిన మ్యాచ్ అని చెప్పాలి. చివరి ఓవర్‌లో 28పరుగులు అవసరమైన దశలో కెకెఆర్ యంగ్‌స్టార్ రింకూసింగ్ ఆకాశమే హద్దుగాచెలరేగి ఐదు సిక్సర్లతో కోల్‌కత్తాకు విజయం తెచ్చాడు. అందరూరింకూను ఆకాశానికి ఎత్తేసారు. ఇదేజాబితాలో ఇపుడు ప్రపంచ సెలబ్రిటి మాజీ పోర్న్‌స్టార్ కెంద్రా లస్ట్‌కూడా చేరింది. ఇన్నింగ్స్‌చూసిన ఆమెరింకూను అభినందిస్తూ ట్వీట్‌చేసింది. రింకూ దికింగ్ అని పోస్టుపెట్టింది. దాంతోపాటు ముద్దుపెడుతున్నట్లు ఉన్న ఎమోజీని షేర్‌చేసింది. అలాగే కెకెఆర్‌లోగో బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న ఫోటోకు తన ఫోటోను కూడాచేర్చి ట్వీట్‌చేసింది. ఈఫోటో ఇపుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. కోల్‌కత్తా కేవలం కనిష్టధరకే వచ్చిన రింకూసింగ్ తన ఆటతో ఇపుడు క్రికెట్‌ప్రపంచం దృష్టిలోపడ్డాడు. వరుసగా 5సిక్సర్లుచేసిన కింగ్‌గాసెలబ్రిటీలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# సారొోచ్చారొోచ్చారు!

## ఇద్దరు కెప్టెన్లు కలిసిన వేళ..!



**చెన్నై:** ఐపిఎల్ సీజన్‌లో మరో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌కు రెండుజట్లు సిద్ధం అవుతున్నాయి. ఈనేపథ్యంలోనే రెండు జట్ల కెప్టెన్లు కలిసి మరీ ఫోటోలకు ఫోజులిచ్చి అందరినీ సంతోషపెట్టారు. చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఈ రెండుజట్లు చేపాక్‌లో తలపడుతున్నాయి. ఇప్పటికే రాజస్థాన్ జట్టు చెన్నైకు చేరింది. ఈరెండుజట్లు మూడు మ్యాచ్‌లు ఆడాయి. రెండింటా చెరో విజయం సాధించాయి. నెట్‌రన్‌రేట్ ఆధారంగా పాయింట్లపట్టికలోరాజస్థాన్‌మూడు, చెన్నై ఐదోప్లేస్‌కు వెళ్లింది. చెన్నై తన తొలిమ్యాచ్‌లో గుజరాత్‌చేతిలో ఓటమి పాలయింది. తర్వాత లక్నో,ముంబయి జట్లపై విరుసవిజయాలుసాధించింది. ఢిల్లీని తొలిమ్యాచ్‌లో ఓడించిన రాజస్థాన్ తర్వాత మ్యాచ్ పంజాబ్‌చేతుల్లో ఓడింది. చివరిగా సన్‌రైజర్స్‌పై విజయం సాధించింది. మ్యాచ్‌సందర్భంగా సంజూ శాంసన్‌బృందం చెన్నై ఆటగాళ్లను కలిసింది. అలాగే కెప్టెన్‌ధోనీని సంజుశాంసన్‌కలిసాడు. ఇద్దరూ కలిసిన ఫోటోను ఇన్‌స్టాగ్రామంలో సంజు షేర్‌చేసాడు. సారొచ్చారు అని క్యాప్షన్ తగిలించాడు. ఈ ఫోటో ఇపుడునెట్టింట తెగ వైరల్ అవుతోంది. భారత్‌లో ఉన్న వికెట్‌కీపర్ బ్యాటర్లలో చాలామంది ధోనీని తమ ఐడల్‌గా చెప్పుకుంటారు. సంజూకూడా వారిలో ఒకడు. అందుకే ఇపుడు ఈ ఫోటోకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.

# గ్లోబల్ ఇన్వెస్టర్లు గమనించాలి: ఆర్థిక మంత్రి



**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** భారతదేశంలో ఏమి జరుగుతుందో చూడాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పెట్టుబడిదారులను కోరారు. దేశంలోకి ఒక్క సారి కూడా అడుగుపెట్టని వ్యక్తుల అభిప్రాయాలను పక్కన పెట్టాలని నిర్మలా సీతారామన్ గ్లోబల్ ఇన్వెస్టర్లకు సూచించారు. పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్‌లో జరిగిన ఫైర్‌సైడ్ చాట్‌లో ఆమె భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గురించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల మాదిరిగా భారాన్ని మోస్తోందని అన్నారు. కరోనా తర్వాత ఎకానమీ తిరిగి గాడినపడడానికి భారత ప్రజలు తమ వంతు తోడ్పాటును అందిస్తున్నారని ఆర్థిక మంత్రి వెల్లడించారు. దేశీయ డిమాండ్‌తో పాటు విదేశాలకు ఎగుమతి కోసం వస్తువులను ఉత్పత్తి చేసే కంపెనీలకు పిఎల్ఐ స్కీమ్ కింద ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు నిర్మలమ్మ స్పష్టం చేశారు. ప్రపంచ వాణిజ్యసంస్థ రింత ప్రగతిశీలంగా ఉండాలని, అన్ని దేశాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని, సభ్యులందరికీ న్యాయంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు నిర్మలా అన్నారు. భారత్ ప్రపంచీకరణ ప్రయోజనాలను తిప్పికొట్టాలని కోరుకోవడం లేదన్న నిర్మలమ్మ గ్లోబలైజేషన్ మరింత పారదర్శకంగా మార్చాలని అభిప్రాయపడ్డారు. ఇదే క్రమంలో ముస్లిం జనాభా గురించి అడిగిన ప్రశ్నలకు సూటిగా బదులిచ్చారు. 2014లో డాలర్‌పరంగా 10వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుంచి ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన విషయాన్ని నిర్మలా సీతారామన్ ప్రస్తావించారు. దేశీయ సవాళ్ల మధ్య స్థిరమైన వేగవంతమైన వృద్ధిని నమోదు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. నిర్మాణాత్మక సంస్కరణల విధానం భారతదేశం పెట్టుబడులకు ప్రపంచవ్యాప్తంగా ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారిందని ఆమె తెలిపారు. భారత్ తన ఆర్థిక వ్యవస్థను ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక ప్రవాహాలతో ఏకీకృతం చేసిందని, అదే సమయంలో భారతీయ కుటుంబాలకు ఉన్నత, మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తోందని అన్నారు.

# జోరు తగ్గని సెన్సెక్స్, నిఫ్టీలు




**ముంబై, ఏప్రిల్ 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా ఏడో రోజూ లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు అండగా నిలిచాయి. మరో వైపు దిగ్గజ షేర్లు రాణించడం, ప్రభుత్వ బ్యాంకుల లాభాలు పెరుగుతాయనే అంచనాలు, గత యేడాది నాలుగో త్రైమాసిక ఫలితాలపై సానుకూల సంకేతాలు మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 311.21 పాయింట్లు పుంజుకొని 60,157.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 98.25 పాయింట్లు పెరిగి 17,722.30 పాయింట్ల వద్ద స్థిరపడింది. మారకంలో రూపాయి విలువ 13 పైసలు క్షీణించి రూ.81.12 వద్ద నిలిచింది. కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, మారుతి సుజుకీ, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, టైటాన్ కంపెనీ, సన్‌ఫార్మా వంటి షేర్లు క్షీణించాయి. భారత్‌లో ఎలక్ట్రోలైట్ సొల్యూషన్స్‌ను అందించేందుకు జపాన్‌కు చెందిన ఎంయూ ఐయానిక్‌తో నియోజెన్ కెమికల్స్ ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో నియోజెన్ షేరు మంగళవారం 13.54శాతం పెరిగి 1,605.25 రూపాయల వద్ద నిలిచింది. అదేవిధంగా వరుణ్ బెవరేజెస్ షేర్లు బుధవారంతో ఎక్స్‌డివిడెండ్‌గా మారనున్న నేపథ్యంలో ఈ షేరు 1.27శాతం పెరిగి రూ.1,431.50 వద్ద నిలిచింది.

# అదానీ గ్రూప్ మరో ఘనత



**ముంబై, ఏప్రిల్ 11:** గౌతమ్ అదానీ, అదానీ గ్రూప్‌కు గుడ్‌న్యూస్ వచ్చింది. అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్ దేశంలోని 70 విద్యుత్ కంపెనీలను వెనక్కి నెట్టి విద్యుత్ పంపిణీలో నంబర్-1 కంపెనీగా అవతరించింది. కంపెనీ మెరుగైన పాలన, ఆర్థిక స్థిరత్వం కోసం అదానీ ఎలక్ట్రిసిటీ ఈ గౌరవాన్ని అందుకుంది. సమాచారం ప్రకారం దేశంలోని పవర్ డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీకి సంబంధించిన పవర్ మినిస్ట్రీ 'వార్షిక ఇంటిగ్రేటెడ్ రేటింగ్, ర్యాంకింగ్ 11వ ఎడిషన్‌లో, అదానీ ఎలక్ట్రిసిటీ గ్రేడ్ ఎప్లస్‌తో మొదటి ర్యాంకును, 100కి 99.6 అత్యధిక ఇంటిగ్రేటెడ్ స్కోర్‌ను సాధించింది. అదానీ ఎలక్ట్రిసిటీ బిల్లింగ్ సామర్థ్యం, తక్కువ పంపిణీ నష్టం, సేకరణ సామర్థ్యం, కార్పొరేట్ గవర్నెన్స్‌ను కలిగి ఉన్న పని తీరు అత్యుత్తమంగా 13కి 12.8 స్కోర్ చేసింది. అన్ని ఇతర పారామితులలో కంపెనీ 12కి 11.9 సోర్‌చేసింది. అదే సమయంలో కంపెనీ ఆర్థిక స్థిరత్వం 75 పాయింట్లను పొందింది. డిజిటలైజ్డ్ బిల్ జనరేషన్, పేమెంట్ కస్టమర్‌లకు చెల్లింపులను సులభతరం చేయడానికి యుపిఐ, పేమెంట్ గేట్‌వేలతో భాగస్వామ్యం కలిగి ఉంది. అధునాతన మీటర్ రీడింగ్ టెక్నాలజీ అమలు కారణంగా బిల్లింగ్ లోపాలు తగ్గాయి. విశ్లేషణలు, నిర్వహణ సమాచార వ్యవస్థల ఉపయోగం విద్యుత్ వాడకాన్ని నిరోధించడంలో సహాయపడింది. దీనివల్ల గత రెండేళ్లలో పంపిణీ నష్టం 9.1శాతం నుంచి 6.7శాతానికి తగ్గింది.

# భారత్ ఇంధన మార్కెట్‌పై క్రూడ్ ఎఫెక్ట్!




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఒపెక్ దేశాలు తమ చమురు ఉత్పత్తిని తగ్గించాలని అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కొత్త సంక్షోభానికి దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మొండిగా కొనసాగుతున్న ద్రవ్యోల్బణానికి ఇది ఆజ్యంపోస్తుందని వారంటున్నారు. ఇదివరకే రోజుకు 1.16 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తిని తగ్గించాలని ఒపెక్, రష్యాతో సహా దాని మిత్రదేశాలు నిర్ణయించడంతో బ్యారెల్ చమురు ధర 85 డాలర్లకు చేరుకుంది. ఇది అక్టోబర్ 2022లో ప్రకటించిన రోజుకు రెండు మిలియన్ బ్యారెల్స్ ఉత్పత్తి కోతకు అదనం. ప్రస్తుతం భారత్ తన ఇంధన అవసరాలకోసం 85శాతం ముడి చమురును దిగుమతి చేసుకోవడంపైనే ఆధారపడి ఉంది. ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద వినియోగదారు, చమురు దిగుమతిదారుగా భారత్ కొనసాగుతోంది. ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచడంతో పాటు రూపాయి విలువను తగ్గిస్తుంది. పైగా కరెంట్ ఖాతాలోటును పెంచుతుంది. క్రూడాయిల్ ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కుకు చేరిన నెలల్లో సెన్సెక్స్ రాబడులు బలహీనంగా నమోదయ్యాయని గత గణాంకాలు చెబుతున్నాయి. ధరల పెరుగుదల ఈక్విటీ మార్కెట్లను, వృద్ధి దృక్పథాన్ని దెబ్బతీస్తుందని అవి రుజువు చేస్తున్నాయి. జనవరి 2000 సంవత్సరం నుంచి క్రూడా యిల్ ధరలు 100 డాలర్ల కంటే ఎక్కువ స్థాయిలో కొనసాగినప్పుడు 60 నెలల్లో 35 నెలలు సెన్సెక్స్ ప్రతికూల రాబడులను అందించింది. ప్రస్తుత వాతావరణాన్ని చూస్తుంటే యేడాది చివరి నాటికి మళ్లీ క్రూడాయిల్ ధర బ్యారెల్ 100 డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రోజుకు ఒక మిలియన్ బ్యారెల్స్ సరఫరా తగ్గితే చమురు ధర 20-25 డాలర్ల మేర ప్రభావితం అవుతుందని వారు చెబుతున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ప్రస్తుతం నెమ్మదించిన తరుణంలో ఉత్పత్తి కోతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మరింత హానికరమని హెచ్చరిస్తున్నారు.

# వాణిజ్యం

# అంబానీకి ఆపిల్ కండిషన్స్..



**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన భారత మార్కెట్లపై మొబైల్ దిగ్గజం ఆపిల్ ప్రత్యేక దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా తన ఉత్పత్తుల తయారీని ముందుగా ఇండియాలో మార్చిన ఆపిల్, ఇప్పుడు సొంతంగా స్టోర్లను ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు మరింత చేరువ కావాలని చూస్తోంది. ఈ క్రమంలో ముంబైలో తన మొదటి రిటైల్ స్టోర్ ఏర్పాటుచేస్తోంది. రిలయన్స్ గ్రూప్ అధినేత ముఖేష్ అంబానీకి చెందిన జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో దీనిని ఆపిల్ ఏర్పాటు చేస్తోంది. దీని కోంస ఏకంగా 20,806 చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు తీసుకుంది. ఐదేళ్ల పాటు ఇక్కడే స్టోర్ కొనసాగనుంది. దీనికి ముందు సేల్స్ పెంచుకునేందుకు కంపెనీ నేరుగా తన వెబ్‌సైట్ ద్వారా ఆర్డర్లను స్వీకరించడం ప్రారంభించింది. జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ప్రత్యేకమైన ప్రాంతంలో ఆపిల్ తన స్టోర్‌ను ఏర్పాటు చేస్తోంది. అయితే ఈ ప్రాంతంలో ఇతర పోటీ కంపెనీలైన అమెజాన్, ఫేస్‌బుక్, గూగుల్, ఎల్‌జి, మైక్రోసాఫ్ట్, సోనీ వంటి 22 పోటీ బ్రాండ్‌లకు చెందిన ప్రకటనలు ప్రదర్శించకూడదని ఆంక్షలు పెట్టింది. దీనికోసం నెలకు ఏకంగా రూ.42 లక్షలను అద్దె రూపంలో ఆపిల్ అంబానీ సంస్థకు చెల్లించనుంది. ఈ లెక్కన యేడాదికి అద్దె రూపంలోనే రూ.5 కోట్లను ఆపిల్ చెల్లిస్తుందని వెల్లడైంది. అయితే ప్రతి 3 యేళ్లకు ఒకసారి అద్దె 15 శాతం మేర పెంపు ఉంటుందని తెలుస్తోంది. ఇదే క్రమంలో రెండవ స్టోర్‌ను ఆపిల్ బెంగళూరులో ఏర్పాటు చేస్తోంది. దీని కోసం ఏకంగా 1.16 లక్షల చదరపు అడుగుల ప్రాంతాన్ని కమర్షియల్ బిల్డింగ్‌లో లీజుకు తీసుకుంది. 10 సంవత్సరాలకు కుదుర్చుకున్న ఈ లీజులో నెలకు అద్దె రూ.2.43కోట్లుగా ఉంది. కబ్బన్‌రోడ్‌లోని ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ నిర్మించిన వాణిజ్య భవనంలో ఆపిల్ తన స్టోరును ఏర్పాటు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

# 10 నెలల గరిష్టానికి బిట్‌కాయిన్



**ముంబై, ఏప్రిల్ 11:** క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ విలువ మరోసారి భారీగా పెరిగింది. ఇటీవల కాలంలో చాలా రోజుల పాటు 20వేల డాలర్లలోపే ట్రేడయిన ఈ కాయిన్, గత కొన్నిరోజులుగా పుంజుకుంటోంది. తాజాగా ఒక్కరోజులోనే 6.3శాతం పెరిగి 30వేల మార్కును దాటింది. 2022 జూన్ తర్వాత ఈ మార్కును బిట్‌కాయిన్ దాటడం ఇదే తొలిసారి కావడం విశేషం. బిట్ కాయిన్ సహా మిగిలిన ఇతర క్రిప్టోల విలువలు సైతం పెరిగాయి. అమెరికాలో వరుసగా బ్యాంకులు దివాలా తీయడం, అధిక వడ్డీరేట్లకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ చరమగీతం పాడే అవకాశం ఉండడం వంటి అంశాలు బిట్‌కాయిన్‌లో పెట్టుబడులకు సానుకూలంగా మారినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో గడచిన వారం రోజులుగా బిట్ కాయిన్‌కు వరుసగా కొనుగోళ్ల మద్దతు లభిస్తోంది. మంగళవారం మరో 6.3 శాతం మేర పెరిగింది. దీంతో బిట్‌కాయిన్ మార్కెట్ విలువ 583.4 బిలియన్ డాలర్లకు చేరింది. మరో క్రిప్టో సంస్థ అయిన ఎథిరియం విలువ కూడా 3.7శాతం పెరిగి 1924.3 డాలర్లకు పెరిగింది. మార్కెట్ విలువ కూడా 231.8 బిలియన్ డాలర్లకు చేరింది. డాజీ కాయిన్ కూడా 2.4శాతం మేర వృద్ధి చెంది 0.1 డాలర్లకు, సొలానా ఐదు శాతం పెరిగి 21.3డాలర్ల కు, షిబా ఇను విలువ 2.4శాతం వృద్ధి చెందింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.